

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 47

గురువారం 9-5-2024



భారత్‌లో గూగుల్ వాలెట్
బోర్డింగ్ పాస్‌లు, ఈవెంట్ టికెట్లు భద్రపర్చుకునేందుకు యాప్
- 15లో



ఎయిరిండియాలో సమ్మె
సిక్ లీవ్ పెట్టిన 200 మంది సిబ్బంది.. 100 విమాన సర్వీసులు రద్దు
- 6లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఓటమి భయంతో తారస్థాయికి నైరాశ్యం

బూతులు.. దాడులు.. కుట్రలు

ఘోర పరాజయం ముంగిట బాబు - పవన్ ఆఖరి యత్నాలు

ప్రశాంతంగా ప్రచారం చేస్తున్న మహిళలపైనా పచ్చమూకల దాష్టీకం

- మంచి చేసిన పార్టీకే ఓటేస్తానన్న వృద్ధుడికి ముప్పాళ్లలో బెదిరింపులు
- నీ అమ్మ మొగుడు..! నీ అమ్మమ్మ మొగుడు..! జగన్‌ను చంపితే ఏమవుతుంది..?
- సీఎం జగన్‌పై అనకాపల్లి, బుచ్చిరెడ్డిపాలెం సభల్లో బాబు బూతు పురాణం
- అదే భాషను అనుకరిస్తూ రెచ్చగొడుతున్న పవన్ కళ్యాణ్.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న టీడీపీ, జనసేన రౌడీలు
- మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి భార్యపై రాళ్లు, సీసాలతో టీడీపీ గూండాల దాడి
- ఎస్‌ఐపైనా దాడి.. తలకు తీవ్ర గాయం
- నల్లజర్లలో హోంమంత్రి వనితపై హత్యాయత్నం.. బనగానపల్లెలో కాటసాని రామిరెడ్డి భార్య, కుమారుడిపై దాడి

11లో



నల్లజర్లలో హోం మంత్రి తానేటి వనిత ఉన్న ఇంటిపై టీడీపీ గూండాలతో కలిసి దాడి చేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రాజు



టీడీపీ గూండాల దాడిలో గాయపడిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి, మాజీ ఎంపీపీ చౌడేశ్వరి

ఓటమి తప్పదన్న నిరాశానిస్పృహలు టీడీపీ కూటమిని ఏ స్థాయికి దిగజారుస్తున్నాయంటే... చంద్రబాబు స్థాయి మరిచి, సిగ్గెగ్గులు వదిలి 'అమ్మ మొగుడు.. అమ్మమ్మ మొగుడు' అంటూ అడ్డూఅదుపూ లేకుండా పిచ్చిపట్టినట్లు అరుస్తున్నాడు. వృద్ధుల ఇంటికి పింఛను రాకుండా వారిని మండుటెండల్లో రోడ్లమీదికి తేవటమే కాదు.. భూములు లాక్కున్నారంటూ పచ్చి అబద్ధాలతో చెలరేగుతున్నాడు. రైతులు, విద్యార్థులు, మహిళల ఖాతాల్లో పడాల్సిన నిధులను కుట్రతో అడ్డుకోవటమే కాదు... బాబు, దత్తపుత్రుడు కలిసి కిరాయి గూండాలతో దాడులు చేయిస్తున్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య కావచ్చు... హోంమంత్రి తానేటి వనిత కావచ్చు... ప్రచారానికి వెళుతున్న మహిళా నేతలపై దాడులకు తెగబడుతున్నారు. ఎన్ని చేసినా.. ఇది నారాసురుడికి క్షయిమాక్సే

నల్ల ఖజానా గేట్లు తెరచిన బాబు

ఎన్నికల అక్రమాలకు బరితెగించిన చంద్రబాబు
వరదలై పారుతున్న 'పచ్చ' నోట్లు
రూ.17,500 కోట్లతో పక్కా పన్నాగం

12లో

కూటమి ప్రముఖుల ఎదురీత

కుప్పంలో ఓటమి భయంతో చంద్రబాబు ఆందోళన
పిఠాపురంలో పరాజయం బాటలో పవన్.. హిందూపురంలో బాలకృష్ణకూ షాక్!

11లో

చంద్రబాబు డైరెక్షన్‌లోనే మహిళలపై దాడులు

వైఎస్సార్‌సీపీ నేత వాసిరెడ్డి పద్మ

11లో

అక్కడో మాట.. ఇక్కడో మాట

రాజధానిపై కూటమి ద్విపాత్రాభినయం

ఉత్తరాంధ్రలో ఒకలా.. బెజవాడలో మరోలా
ప్రాంతాల వారీగా మభ్యపుచ్చే ప్రకటనలు
అమరావతి అనేది 20 ఏళ్లు తరువాత మాట..
టీడీపీ పాలనలో రాష్ట్ర అప్పులు రూ.3.5 లక్షల కోట్లకు చేరాయి
విశాఖే రాజధాని గ్రోత్ ఇంజన్ అని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ వ్యాఖ్యలు

3లో



ఈనాడు విజయవాడ ఎడిషన్‌లో మన కలల రాజధాని అమరావతిని కాపాడుకోవడానికి అంటూ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రకటన

విశాఖపట్నం ఎడిషన్‌లో మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికాసం కోసం అంటూ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఇచ్చిన ప్రకటన



మానవాభివృద్ధే నిజమైన అభివృద్ధి



- అదే సీఎం వైఎస్ జగన్ చేశారు
- అభివృద్ధి అంటే పెద్ద పెద్ద బిల్డింగులు కట్టడం కాదు
- పేదలకు ఇచ్చే స్కీములు పప్పుబెల్లాలు కావు
- హ్యూమన్ క్యాపిటల్ కంటే గొప్ప అభివృద్ధి ఏముంటుంది?
- చంద్రబాబు బతుకంతా రెవెన్యూ లోటే.. సంపద సృష్టించిందెక్కడ?.. బాబు దృష్టిలో పేదలంటే ఐదేళ్లకోసారి ఓట్లమ్ముకునే జీవచ్ఛవాలు
- ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పొలిటికల్ బిజినెస్‌మేన్ చిరంజీవి: పోసాని కృష్ణమురళి

5లో

ఏపీలో డబుల్ ఇంజన్

సర్కార్ రావాలి

రాయలసీమలో మాఫియా రాజ్యమేలుతోంది

వైఎస్సార్‌సీపీకి కౌంట్‌డౌన్ మొదలైంది
రాష్ట్ర వికాసమే నా లక్ష్యం
అన్నమయ్య జిల్లా కలికిరిలో ప్రధాని నరేంద్ర మోదీ
విజయవాడలో చంద్రబాబు, పవన్‌లతో కలిసి రోడ్ షో

12లో



విజయవాడ రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ, టీడీపీ, జనసేన అధ్యక్షులు చంద్రబాబు, పవన్

నాడు తిట్లు.. నేడు కౌగిలింతలు!

ఐదేళ్ల క్రితం విజయవాడ రోడ్లపైనా' మోదీ గో బ్యాక్' అంటూ టీడీపీ నేతల నినాదాలు

- మోదీ కరుడుకట్టిన ఉగ్రవాదంటూ బాబు నిందలు
- భార్యను చూసుకోనివాడు దేశాన్ని ఏం చూసుకుంటాడని విసుర్లు.. మోదీ సైతం బాబుపై విమర్శలు
- పోలవరంను ఏటీఎంగా వాడుకుంటున్నారని మండిపాటు.. ఇప్పుడు అధికారమే పరమావధిగా అవకాశవాద రాజకీయాలు.. విస్తుపోతున్న ప్రజలు

16లో

ఇంతంజేసీత్



నన్ను నమ్మండీ! నేను ఇది వరకులా కాను!!

మా పిల్లల చదువులపై

కుట్రలొద్దు బాబూ

పిల్లల ఉన్నత భవిష్యత్‌కు ఇంగ్లిష్ మీడియం తప్పనిసరి అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

- రాష్ట్రంలోని 15,784 ప్రైవేటు స్కూల్స్‌లోనూ ఇంగ్లిష్‌లోనే బోధన
- వీటికి లేని భాషాభిమానం ప్రభుత్వ స్కూళ్లకే వచ్చిందా అని నిలదీత
- ఇప్పుడు పిల్లలకు ఇంగ్లిష్ చదువులు అందించలేకపోతే భవిష్యత్ అంధకారమేనని ఆందోళన
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంస్కరణలను స్వాగతిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు
- ఇంగ్లిష్‌లోనే పరీక్షలు రాస్తున్న 93% పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- కేంద్రం సర్వేలోనూ 90 శాతం పైగా ఇంగ్లిష్ మాధ్యమాన్నే కోరుకున్న వైనం

2లో

తాము ఇంగ్లిష్ చదువుల్లేకే ఎదగలేకపోయామని ఆవేదన



బాబుకు ఇంగ్లిష్ మీడియం కొనసాగించే ఆలోచన లేదు

వైఎస్సార్‌సీపీ ఎన్నారై స్టేట్ కోఆర్డినేటర్ యార్లగడ్డ వెంకటరమణ



సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం కొనసాగించాలనే ఆలోచన చంద్రబాబుకు లేదని వైఎస్సార్‌సీపీ ఎన్నారై స్టేట్ కోఆర్డినేటర్ యార్లగడ్డ వెంకటరమణ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారని ధ్వజమెత్తారు. తొలుత వామపక్షాలతో పొత్తు అని చెప్పి ఆ తర్వాత యూటర్న్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు. సిద్ధాంతాలు, విలువలకంటే అధికారమే పరమావధిగా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్ విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. వైఎస్ జగన్ అంటే ప్రజలకు ఒక నమ్మకం, ఒక భరోసా, విశ్వసనీయత ఉన్నాయన్నారు. లోకేశ్, బాలయ్యలు సొంతంగా ప్రచారం చేసుకుంటున్నారని.. పవన్ మాత్రం జబర్దస్త్ కామెడీ టీమ్‌ను, మెగా హీరోలను రంగంలోకి దింపారని విమర్శించారు.

చంద్రబాబుకు మతిభ్రమించింది: అంకంరెడ్డి నారాయణమూర్తి


చంద్రబాబుకు మతిభ్రమించి సీఎం జగన్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి మండిపడ్డారు. చంద్రబాబును పిచ్చాస్పత్రిలో చేర్పించాలన్నారు. ప్రజలకు ఏమి చేశారో చెప్పకుండా తిట్ల దండకం మొదలుపెడుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు భాష ఆంబోతుల భాషలా ఉందన్నారు. హోంమంత్రి తానేటి వనితపై దాడికి ప్రేరేపించారన్నారు. మాచర్లలో ఎమ్మెల్యే సతీమణి రమ, ఎచ్చర్లలో జెడ్పీటీసీ హేమమాలినిరెడ్డిని టీడీపీ నేతలు దుర్భాషలాడారని మండిపడ్డారు. విజయవాడలో బొండా ఉమా నేతృత్వంలో దళిత మహిళలపై దాడి జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి వాటికి స్వస్తిపలకపోతే ప్రజలే టీడీపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

వడగాడ్పులకు తాత్కాలిక విరామం

సాక్షి, విశాఖపట్నం: తూర్పు రాజస్థాన్ నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు.. మధ్య మహారాష్ట్ర, ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. మరోవైపు తమిళనాడుపై సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ఫలితంగా బుధవారం రాష్ట్రంలో మోస్తరు వర్షాలు కురిశాయి. రానున్న మూడు రోజులు కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు సంభవిస్తాయని.. గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల స్వల్పంగానే ఉండటంతో వడగాడ్పులకు తాత్కాలికంగా కాస్త విరామం లభించనుంది. ఇది రాష్ట్ర ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించనుంది.

దలైలామాకు పీవీ మెమోరియల్ అవార్డు

సాక్షి, న్యూఢిల్లీ: ప్రముఖ బౌద్ధ గురువు దలైలామాకు ప్రతిష్టాత్మక పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డును అందించారు. బుధవారం ధర్మశాలలోని దలైలామా నివాసంలో పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు ప్రదానం జరిగింది. పీవీ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆల్ ఇండియా యాంటీ టెర్రరిస్ట్ ఫ్రంట్ చైర్మన్ మణీందర్‌జీత్ సింగ్ బిట్టా, పీవీ మనవడు పీవీఆర్ కశ్యప్, పీవీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పీవీ స్మారక అవార్డును అందుకోవడంపై దలైలామా హర్షం వ్యక్తం చేశారు.



ప్రధాన నగరాలు, పట్టణాల్లో బుధవారం నమోదైన ఉష్ణోగ్రతలు

నగరం/పట్టణం	గరిష్టం	కనిష్టం
తిరుపతి	40.0	25.0
రెంటచింతల	39.4	26.8
కర్నూలు	39.2	24.2
గుంటూరు	38.0	27.0
ఏలూరు	38.0	25.0
కడప	37.4	22.8
విశాఖపట్నం	37.2	24.2
విజయవాడ	37.0	28.0
ఒంగోలు	35.0	23.0
నెల్లూరు	34.9	23.1
రాజమహేంద్రవరం	31.0	24.0

మా పిల్లల చదువులపై కుట్రలొద్దు బాబూ

- పిల్లల ఉన్నత భవిష్యత్‌కు ఇంగ్లిష్ మీడియం తప్పనిసరి అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- తాము ఇంగ్లిష్ చదువుల్లేకే ఎదగలేకపోయామని ఆవేదన



సాక్షి, అమరావతి: పేదింటి పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదువుకుని తమ పెత్తందారుల పిల్లలకు ఎక్కడ పోటీకు వస్తారోనని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ఎత్తేయడానికి చంద్రబాబు కుట్రలు పన్నుతుండటంపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పిల్లలకు ఉన్నత భవిష్యత్ దక్కాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం చదువులు ఉండాల్సిందేనని వారంతా డిమాండ్ చేస్తున్నారు. తాము ఇంగ్లిష్ చదువుల్లేక జీవితంలో ఎదగలేకపోయామని.. తమ పిల్లలకు ఇలాంటి దుస్థితి తలెత్తకూడదని కోరుకుంటున్నారు. సీఎం వైఎస్ జగన్ తమ పిల్లలకు మేనమామలా ఉంటూ అనేక విప్లవాత్మక సంస్కరణలు, పథకాలు ప్రవేశపెట్టి అత్యుత్తమ విద్యను అందిస్తున్నారని ఘంటాపథంగా చెబుతున్నారు. రాష్ట్రంలోని 15,784 ప్రైవేటు స్కూల్స్‌లోనూ ఇంగ్లిష్‌లోనే బోధన ఉందని గుర్తు చేస్తున్నారు. వాటికి లేని తెలుగు భాషాభిమానం ప్రభుత్వ స్కూళ్ల విషయంలోనే వచ్చిందా.. అంటూ నిలదీస్తున్నారు. తమ పిల్లలకు ఇప్పుడు ఇంగ్లిష్ చదువులు అందకపోతే వారి జీవితం అంధకారమైనట్టేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు తన మేనిఫెస్టోలో 'కేజీ టు పీజీ సిలబస్ రివ్యూ' అనే అంశాన్ని చేర్చడం వెనుక ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను ఎత్తేసే కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు.

నిరుపేదల పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారికి సీఎం వైఎస్ జగన్ ఉత్తమ బోధన, ఇంగ్లిష్ మీడియం చదువులను ఉచితంగా అందిస్తుంటే చంద్రబాబు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడుతున్నారు. పేద పిల్లలకు ఇంగ్లిష్ మీడియం బోధిస్తే మాతృభాష మరుగున పడిపోతుందంటూ మొసలికన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

ఉన్నత విద్యకు ఇంగ్లిష్ తప్పనిసరి

పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులు చదవాలంటే ఇంగ్లిష్‌పై గట్టి పట్టు ఉంటే తప్ప సాధ్యం కాదు. పాఠశాల స్థాయిలో ఇంగ్లిష్ మీడియం లేనివారు ఉన్నత విద్యలో వెనుకబడుతున్నారు. మరికొందరు అర్థం చేసుకోలేక డ్రాపవుట్ కావడమో లేదా సాధారణ డిగ్రీ కోర్సులకు మారిపోవడమో చేస్తున్నారు. వీరిలో ప్రతిభ ఉన్నా ఇంగ్లిష్ భాషపై పట్టులేకపోవడంతో వెనకడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల స్థాయిలో ఇంగ్లిష్ మీడియం చదువుతున్న విద్యార్థులు ఉన్నత విద్యలోనూ అద్భుతంగా రాణిస్తారని విద్యారంగ నిపుణులు చెబుతున్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు ఇచ్చిన ప్రాధాన్యం ప్రభుత్వ పాఠశాలలకు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. దీంతో 2019లో అధికారంలోకి వచ్చాక వైఎస్ జగన్ సర్కారు ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 2020లో రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరించగా.. 97 శాతం మంది ఇంగ్లిష్ మీడియం బోధన తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను 2020–21 విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టింది. విద్యార్థుల్లో ఇంగ్లిష్ భాషా నైపుణ్యాన్ని పెంచేందుకు ద్విభాషా పాఠ్యపుస్తకాలు, డిక్షనరీలను కూడా అందించింది. ఇటీవల ముగిసిన పరీక్షలను దాదాపు 93 శాతం పైగా విద్యార్థులు ఇంగ్లిష్‌లోనే రాశారు. పదో తరగతిలో ఇంగ్లిష్ మీడియం అమలు చేయకున్నా 2.23 లక్షల మంది విద్యార్థులు ఇందులోనే పరీక్షలు రాసిన సంగతి తెలిసిందే. వీరిలో 1.96 లక్షల మందికి పైగా ఉత్తీర్ణత సాధించడం విశేషం. దీన్ని బట్టి ఇంగ్లిష్ బోధనను ఎంత బలంగా కోరుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలోనూ 90 శాతం పైగా ఇంగ్లిష్ మీడియం చదువులనే కోరుకున్నారు.

ఇంగ్లిష్ మీడియం లేకపోతే ఉద్యోగాలు ఎలా?



సరైన ఇంగ్లిష్ చదువులు లేక మేము ఇబ్బందులు పడుతున్నాం. దాన్ని అందకుండా చేస్తే పిల్లలు పెద్దయ్యాక ఎలా బతుకుతారు? ఉద్యోగాలు ఎలా వస్తాయి? జగన్ ప్రభుత్వం ఉచితంగానే ఇంగ్లిష్ మీడియం బోధన అందిస్తోంది. అమ్మఒడి కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పిల్లల చదువులకు ఉపయోగపడుతోంది. మా పిల్లలను ఇంగ్లిష్ మీడియంలోనే చేర్పించాం. ఎలక్ట్రీషియన్‌గా కుటుంబాన్ని పోషిస్తున్న నాకు పిల్లల్ని ప్రైవేట్ స్కూల్లో చదివించడం ఆర్థికంగా భారమే.

– షేక్ బాజీ, నజ్మా, గుంటూరు

ఇంగ్లిష్ మీడియం పేదలకు వరం



కూలి పనులు చేసుకుంటే తప్ప జీవనం గడవని మాలాంటి కుటుంబాలకు పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్చే స్తోమత లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం చదువులు చెప్పించడం మాలాంటి పేదలకు వరం. మా ఇద్దరు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఇంగ్లిష్‌లో మీడియంలో చదువుకుంటున్నారు. ఇప్పుడే పేద విద్యార్థులకు మంచి జరుగుతోంది. కార్పొరేట్ పాఠశాలలకు మించి చదువు చెబుతున్నారు. కొంతమంది నాయకులు ఇంగ్లిష్ మీడియం వద్దని చెబుతున్నారు. మరి వారి పిల్లలను ఏ పాఠశాలలో చదివిస్తున్నారో చెప్పాలి. వారికో న్యాయం, మాకో న్యాయమా?

– రాగోలు విజయలక్ష్మి, వంగర, విజయనగరం జిల్లా

పిల్లల భవిష్యత్‌కు భరోసా



ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధన ద్వారా పిల్లల భవిష్యత్‌కు భరోసా లభిస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో తీసుకొచ్చిన సంస్కరణలు అద్భుతంగా ఉన్నాయి. ఇప్పుడు తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారు. చంద్రబాబు ఇంగ్లిష్ విద్యాబోధనపై ఆరోపణలు చేయడం అన్యాయం. పేదల ఉత్తమ చదువులు అందడం ఆయనకు ఇష్టం లేదు. ఇంగ్లీష్ మీడియంను రద్దు చేయాలని చూస్తున్నారు. అదే జరిగితే ప్రభుత్వ స్కూళ్లు మూతపడే ప్రమాదముంది.

– వాడపర్తి సుబ్బు, కోటనందూరు, కాకినాడ జిల్లా

ఇప్పుడెన్నో సదుపాయాలు



మా చిన్నప్పుడు ఇన్ని అవకాశాలను ఏ ప్రభుత్వం కల్పించలేదు. టీడీపీ ప్రభుత్వంలో అయితే పేద పిల్లలు ఇంగ్లిష్ మీడియం చదువులు దేవుడెరుగు.. అసలు స్కూళ్లనే పట్టించుకోలేదు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేద, మధ్య తరగతి పిల్లలకు ఉచితంగా ఇంగ్లిష్ మీడియంతో పాటు మరెన్నో సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు చంద్రబాబు ఇంగ్లిష్ మీడియం స్థానంలో తెలుగు మీడియం తీసుకువస్తామని చెప్పడం పిల్లల భవిష్యత్‌ను నాశనం చేయడానికే. మా పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివించలేకపోయాను, కానీ జగన్ దయవల్ల మా మనవళ్లు, మనవరాళ్లను ఇంగ్లిష్ మీడియంలో చదివించుకుంటున్నాను.

– కర్రి రామ్‌గోపాల్, నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా

నేడు సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం ఇలా..

ఉదయం కర్నూలు, మధ్యాహ్నం కళ్యాణదుర్గం, రాజంపేటల్లో ప్రచార సభలు

సాక్షి,అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఈ నెల 9న ఎన్నికల ప్రచారాన్ని 3 నియోజకవర్గాల్లో నిర్వహిస్తారని పార్టీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురామ్ బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు కర్నూలు సిటీలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఎస్వీ కాంప్లెక్స్ రోడ్‌లో జరిగే ప్రచార సభలో సీఎం పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అనంతపురం పార్లమెంట్ పరిధిలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం కొల్లపురమ్మ టెంపుల్ రోడ్‌లో జరిగే సభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు రాజంపేట నియోజకవర్గంలోని కోడూరు రోడ్‌లో జరిగే ప్రచార సభలో సీఎం జగన్ పాల్గొననున్నారు.



సోమవారం మచిలీపట్నం సభలో ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్ (ఫైల్)

సైబర్ కేసును సత్వరమే ఛేదించిన సీఐడీ

- సీబీఐ అధికారినంటూ విశ్రాంత ఉద్యోగికి ఆగంతకుడి ఫోన్
- అరెస్టు చేస్తామని బెదిరించి తన అకౌంట్‌కు రూ.10 లక్షలు బదిలీ
- వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసిన బాధితుడు
- స్పందించిన సైబర్ క్రైమ్ విభాగం నగదు బదిలీ కాకుండా ఫ్రీజ్ చేయించిన వైనం

సాక్షి, అమరావతి: సీబీఐ అధికారిని అంటూ ఓ విశ్రాంత అధికారిని మోసం చేసి రూ.10 లక్షలు కొట్టేసేందుకు యత్నించిన ఆగంతకుడికి సీఐడీ(సైబర్ క్రైమ్) పోలీసులు చెక్ పెట్టారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన సదరు అధికారులు ఆ నగదు అతను డ్రా చేసుకోకుండా ఫ్రీజ్ చేయించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన రిటైర్డ్ ఎల్ఐసీ డెవలప్‌మెంట్ అధికారి డీవీ ప్రసాద్‌కు మంగళవారం ఓ ఆగంతకుడు ఫోన్ చేసి తనను తాను సీబీఐ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. ఆయన ఆధార్ నంబర్, బ్యాంకు ఖాతా నంబర్లతో రూ.2కోట్ల మేర మనీ లాండరింగ్ నేరానికి పాల్పడినట్లు తమకు ఫిర్యాదు అందిందని చెప్పాడు. దీనిపై మిమ్ములను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారిస్తామన్నాడు. ఆ మాటలతో ఆందోళన చెందిన డీవీ ప్రసాద్ వెంటనే వారు పంపిన లింక్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యాడు. ఆ ఆగంతకుడు సీబీఐ లోగో ఉన్న దుస్తులు ధరించి విచారణ పేరుతో పలు ప్రశ్నలు సంధించాడు. మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందని..బ్యాంకు ఖాతాలను జప్తు చేస్తామని భయపెట్టాడు. అనంతరం మీ బ్యాంకు ఖాతాలో ఎంత మొత్తం ఉందని ప్రశ్నిస్తే ఆయన సమాధానం చెప్పారు. ఆ ఖాతా నుంచి రూ.10 లక్షలు బదిలీ చేయమని ఆ ఆగంతకుడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతా నంబరు ఇచ్చాడు. అప్పటికే తీవ్ర ఆందోళనలో ఉన్న ఆయన వెంటనే రూ.10లక్షలను ఆ ఖాతాకు బదిలీ చేశారు. మరోసారి విచారిస్తానని ఆ ఆగంతకుడు చెప్పి వీడియో కాన్ఫరెన్స్ ముగించాడు. అప్పటివరకు తీవ్ర ఆందోళనలో ఉన్న డీవీ ప్రసాద్ వెంటనే తేరుకుని వెంటనే తన స్నేహితుడికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పారు. ఆ స్నేహితుడు ఆయన్ని మందలించి, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసుల టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేయమని సూచించారు. దాంతో డీవీ ప్రసాద్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. వెంటనే మంగళగిరిలోని సీఐడీ కార్యాలయంలోని సైబర్ క్రైమ్ విభాగం అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ ఫిర్యాదు మేరకు ఓ ప్రత్యేక నంబరుతో కేసు నమోదు చేశారు. డీవీ ప్రసాద్‌కు ఆగంతకుడు ఫోన్ చేసిన నంబరును ట్రాకింగ్‌లో పెట్టారు. ఆ బ్యాంకు ఖాతా వివరాలను గుర్తించారు. వెంటనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నోడల్ అధికారికి మంగళవారం రాత్రి ఫోన్ చేసి ఆ ఆగంతకుడి బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును ఫ్రీజ్ చేయమని ఆదేశించారు. దాంతో బ్యాంకు అధికారులు ఆ ఖాతాలోని మొత్తాన్ని ఫ్రీజ్ చేశారు. దాంతో ఆగంతకుడు ఆ మొత్తాన్ని డ్రా చేసుకునే అవకాశం లేకుండా నిరోధించారు. అనంతరం సీఐడీ అధికారులు సింగరాయకొండ పోలీసులకు బుధవారం సమాచారమిచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. సింగరాయకొండ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తరువాత సంబంధిత వివరాలను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు పంపించి... ఆ ఆగంతకుడి బ్యాంకు ఖాతాలోని రూ.10లక్షలను బాధితుడు ప్రసాద్ బ్యాంకు ఖాతాకు వచ్చే ఏర్పాటు చేశారు. ఆగంతకుడిపై సైబర్ నేరాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. తన ఫిర్యాదుపై సత్వరం స్పందించిన సీఐడీ సైబర్ విభాగం అధికారులకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఆగంతకుల నుంచి కాల్స్ వస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ అధికారులు సూచించారు.

జిరాక్సులు కాదు.. ఒరిజినల్ డాక్యుమెంట్లే ఇస్తున్నారు

- స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ చేసి జిరాక్సు కాపీలిస్తున్నారనే ప్రచారం అవాస్తవం
- ప్రజలకిచ్చేది ఈ–స్టాంపుల ఒరిజినల్ పత్రాలే
- నిత్యం వేలాది మందికి ఒరిజినల్ డాక్యుమెంట్ల జారీ

సాక్షి, అమరావతి/అక్కిరెడ్డిపాలెం (గాజువాక): స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు జరిగాక ఒరిజినల్ డాక్యుమెంట్లు కాకుండా జిరాక్సు కాపీలు మాత్రమే ఇస్తున్నారనే ప్రచారం పచ్చి అబద్ధమని తేలిపోయింది. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న అనేక మంది తమకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఒరిజినల్ డాక్యుమెంట్లే ఇస్తున్నారని చెబుతున్నారు. వారంతా ఒరిజినల్ డాక్యుమెంట్లను కూడా చూపిస్తున్నారు. ఈ–స్టాంపింగ్ ద్వారా జరిగే రిజిస్ట్రేషన్లకూ ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇస్తున్నారని వినియోగదారులు తెలిపారు. పలుచోట్ల నాన్–జ్యుడీషియల్ స్టాంపు పేపర్లు అందుబాటులో ఉండటంతో అక్కడా రిజిస్ట్రేషన్లు చేసి గతంలో మాదిరిగానే ఒరిజినల్ డాక్యుమెంట్లు జారీ చేస్తున్నారు. ఆస్తి పత్రాలను ప్రభుత్వం వద్దే ఉంచుకుంటారనే ప్రచారం నిజం కాదని రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్న వారికి స్పష్టంగా తెలుస్తోంది.

అనుమానాలు సృష్టిస్తున్న సోషల్ మీడియా ప్రచారం

భూముల రిజిస్ట్రేషన్‌పై సోషల్ మీడియా, టీడీపీ ప్రచారం చేస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్ విన్న వారు మాత్రం అది నిజమేనని భ్రమపడుతున్నారు. అనుమానం ఉన్నవారు ఎవరైనా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళితే.. అక్కడ జరుగుతున్న రిజిస్ట్రేషన్ల తీరు, ఇస్తున్న డాక్యుమెంట్లు ఒరిజినల్సా, జిరాక్సులా అనేది స్పష్టంగా అర్థమవుతుంది. మరో ముఖ్యాంశం ఏమిటంటే స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లకు, ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి అసలు సంబంధమే లేదనే విషయం కూడా అక్కడికి వెళ్లిన వారికి అవగతమవుతోంది. ఎన్నికల నేపథ్యంలో కావాలని ప్రజల్లో అపోహలు సృష్టించడం కోసమే జిరాక్సుల ప్రచారం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

భూ హక్కు చట్టంపై వదంతులు నమ్మొద్దు

ఆస్తి తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్లను చూపుతున్న ఆర్.కృష్ణ



గాజువాక ప్రాంతానికి చెందిన ఈయన పేరు ఆర్.కృష్ణ. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఎంఎస్‌సీ కంపెనీలో పనిచేస్తున్నారు. ఇటీవల గాజువాకలోని ఓ ఆస్తిని ఈయన కొనుగోలు చేశారు. గాజువాక జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. బుధవారం తన ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలను రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. 'ల్యాండ్ టైట్లింగ్‌పై వస్తున్న వదంతులను, సోషల్ మీడియాలో ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని కొందరు వక్రీకరించడంపై అనుమానం వచ్చి సబ్ రిజిస్ట్రార్‌ను వివరణ కోరాను. ఆస్తి హక్కు పత్రాల ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇచ్చారా, జిరాక్స్ డాక్యుమెంట్లు ఇచ్చారా అని అడిగాను. ఈ వదంతులన్నీ అవాస్తవమని సబ్ రిజిస్ట్రార్ చెప్పారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఆస్తి హక్కుదారునైన నాకు ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందజేశారు. సోషల్ మీడియాలో భూ హక్కు చట్టంపై వస్తున్న వదంతులన్నీ అవాస్తవాలే. వీటిని ఎవరూ నమ్మవద్దు' అని చెప్పారు. ఈ విషయాలపై ఓ వీడియో కూడా విడుదల చేశారు.

ఒరిజినల్సే ఇచ్చారు



ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చాను. రిజిస్ట్రేషన్ అయ్యాక ఒరిజినల్ దస్తావేజులు ఇచ్చారు. ఒరిజినల్స్ ఇవ్వడం లేదు, జిరాక్స్ కాపీలు ఇస్తున్నారంటూ కొన్ని టీవీల్లో వస్తున్న వార్తలు నిజం కాదు.

– తాతినేని రామ్మోహనరావు, గోపువానిపాలెం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా

ఆ ప్రచారం నిజం కాదు



నా తల్లితో కలిసి ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం వచ్చాను. పావు గంటలో రిజిస్ట్రేషన్ చేశారు. వెంటనే డాక్యుమెంట్ ఇచ్చారు. రిజిస్ట్రార్ ఆఫీసులో డాక్యుమెంట్ ఇవ్వడం లేదని బయట జరుగుతున్న ప్రచారం నిజం కాదు. మా చేతికి ఒరిజినల్ డాక్యుమెంట్ ఇచ్చారు. – ప్రసాద్, చింతలపూడి, ఏలూరు జిల్లా

ఒరిజినల్ తీసుకున్నాను



నేను భీమునిపట్నం రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో స్థలం కొన్నాను. రిజిస్ట్రేషన్ కోసం వెళితే వెంటనే పూర్తి చేశారు. సబ్ రిజిస్ట్రార్‌ను కలిసి కొత్త విధానంలో డాక్యుమెంట్లు ఇవ్వడం లేదని చెబుతున్నారని అడిగాను. అది అబద్ధమని చెప్పారు. వెంటనే నేను రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఒరిజినల్ డాక్యుమెంట్ ఇచ్చారు.

– శ్రీకాంత్, భీమిలి, విశాఖ జిల్లా

రాష్ట్రంలో బీసీలను గౌరవించింది సీఎం జగనే

- ఓట్లు వేయించుకుని మోసం చేసింది చంద్రబాబే
- 'కూటమి' మాటలు నమ్మి బీసీలు మోసపోవద్దు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు పదవులిచ్చి గౌరవించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చెప్పారు. గతంలో బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని అభివృద్ధి చేస్తామని చెప్పి గెలిచాక బీసీలను బ్యాక్‌వర్డ్ కాస్ట్‌గా అభివర్ణించిన వ్యక్తి చంద్రబాబని విమర్శించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్ అధ్యక్షతన బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సీఎం జగన్.. ఎన్నికలకు ముందు పాదయాత్రలో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రాధాన్యం ఇచ్చి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి.. వాటిని అమలు చేశారని తెలిపారు. ఎన్నికల ముందు బీసీలకు హామీలిచ్చి ఓట్లు దండుకుని మోసం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలంటే.. చేతివృత్తులు చేసుకోవాలని, గొర్లకాడికి పోవాలే అని, వ్యవసాయం చేసుకోవాలె అని, వర్కర్లుగా పనిజేయాలే అని చెప్పేవాడని, జగనన్న ప్రభుత్వంలో బీసీల కులవృత్తుల వారికి డీబీటీ ద్వారా ఆర్థిక సాయం అందించి వారి అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. చంద్రబాబు గారడి మాటలను నమ్మొద్దని సూచించారు. మూడు పార్టీల అతుకుల బొంత టీడీపీదని, ఈ ఎన్నికల్లో ఎలాంటి మాయమాటలకు లొంగకుండా జాగ్రత్తగా ఉండి, 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అన్నా రాంబాబు, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని, బ్యాక్‌బోన్‌గా నిలిపిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. ఏపీఐఐసీ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు వెంగళరావుయాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు మీర్జా షంషేర్ అలీబేగ్, రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు బేబీ రాణి, జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామిగౌడ్, మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు కొండయ్య, నాగరాజుగౌడ్, పీఎల్‌పీయాదవ్, భూపని కాశయ్య, శ్రీనివాసులు, కాశయ్య, చిన్నమస్తాన్, డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జనసేనకు గాజుగ్లాసు గుర్తుపై వెనక్కితగ్గిన టీడీపీ

హైకోర్టు అనుమతి మంజూరు

సాక్షి, అమరావతి: గాజుగ్లాసు గుర్తు విషయంలో తెలుగుదేశం పార్టీ వెనక్కితగ్గింది. తమ పార్టీ, జనసేన, బీజేపీ కూటమిగా త్వరలో జరిగే ఎన్నికల్లో పోటీచేస్తున్నాయని, అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో గాజుగ్లాసు గుర్తును జనసేన పార్టీకే రిజర్వ్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను టీడీపీ ఉపసంహరించుకుంది. ఇప్పటికే ఓటింగ్ ప్రక్రియ మొదలైందని, ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వడానికి రాజ్యాంగం అంగీకరించదంటూ ఎన్నికల సంఘం నివేదించడంతో హైకోర్టు ఆ దిశగా ఉత్తర్వులివ్వడానికి సిద్ధమైంది. దీంతో టీడీపీకి పరిస్థితి అర్థమైంది. తమ పిటిషన్‌ను కొట్టేయడం ఖాయమన్న నిర్ణయానికి వచ్చింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించి, హైకోర్టు అనుమతి కోరింది. వెంటనే హైకోర్టు పిటిషన్ ఉపసంహరణకు అనుమతినిచ్చింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ ఉత్తర్వులిచ్చారు. పొత్తు నేపథ్యంలో గాజుగ్లాసు గుర్తును స్వతంత్ర అభ్యర్థులకుగానీ, గుర్తింపులేని రిజిస్టర్డ్ పార్టీలకుగానీ కేటాయించకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేయాలంటూ టీడీపీ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

పేదల ఇంగ్లిష్ చదువులపై పెత్తందార్లకు కడుపుమంట

వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జునయాదవ్ ధ్వజం



సాక్షి, అమరావతి: పేదింటి బిడ్డలు ఇంగ్లిష్ మీడియం చదువుతుంటే పెత్తందారుల ప్రతినిధి చంద్రబాబు, వారి వద్ద పాలేరుగా పనిచేస్తున్న పవన్‌కు కడుపుమంటుతోందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వై.నాగార్జున యాదవ్ మండిపడ్డారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే ఇంగ్లిష్ మీడియం రద్దుతో పాటు కేజీ టు పీజీ విద్యను రివ్యూ చేస్తామని కూటమి నేతలు చెప్పడం సిగ్గుచేటన్నారు. నాడు–నేడు, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలను రద్దు చేస్తామని నిస్సిగ్గుగా చంద్రబాబు, ఎల్లో మీడియా ప్రచారం చేస్తున్నాయన్నారు. ధర్మవరం సభలోనూ అమిత్‌షా సైతం ఇంగ్లిష్ మీడియంపై అక్కసు వెళ్లగక్కారన్నారు. ఐక్యరాజ్య సమితికి పేదింటి చిన్నారులు వెళ్తుంటే కంటగింపు ఎందుకని నిలదీశారు. సీఎం జగన్ రూ. 73 వేల కోట్లతో ప్రపంచ స్థాయిలో విద్యలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. బాబు హయాంలో కేవలం 34,108 ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. సీఎం జగన్ ఈ ఐదేళ్లలో శాశ్వత ప్రాతిపదికన 2.31లక్షల ఉద్యోగాలిచ్చారని తెలిపారు. కాంట్రాక్టులో 43,923 మందికి, ఔట్ సోర్సింగ్‌లో 3.73లక్షల ఉద్యోగాలు దక్కాయని.. మొత్తంగా 6.38 లక్షల మందికి ప్రభుత్వ రంగంలోనే ఉద్యోగాలు ఇచ్చారన్నారు. బాబు ప్రైవేటు రంగంలో 38 వేలు ఉద్యోగాలు కల్పిస్తే.. సీఎం జగన్ 6.07 లక్షల ఉద్యోగాలు వచ్చేలా చేశారన్నారు. విశాఖ, దావోస్ ఒప్పందాలన్నీ కలుపుకొంటే రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, వాటిలో ఐదారు లక్షల కోట్ల రూపాయల వరకూ పెట్టుబడులు కార్యరూపం దాల్చడంతో సుమారు 6 లక్షల మంది ఉపాధి చేకూరుతుందన్నారు.

ఆ పథకాల నిధుల విడుదలకు ఆదేశాలివ్వండి

ఎన్నికల సంఘం నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించిన మహిళలు

- నిధులు రాకపోతే తీవ్ర ఇబ్బందులు పడతాం
- నాలుగేళ్లుగా ప్రభుత్వం 'వైఎస్సార్ ఆసరా', 'వైఎస్సార్ ఈబీసీ నేస్తం'ను అమలుచేస్తోంది
- నిధుల పంపిణీ ఆవశ్యకతను, అత్యవసరాన్ని వివరిస్తూ ఈసీకి వినతిపత్రాలిచ్చాం
- దానిపై నిర్ణయం తీసుకునేలా ఈసీని ఆదేశించండి
- హైకోర్టును కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- ఈ వినతులపై నిర్ణయం తీసుకోండి.. దానిని ప్రొసీడింగ్స్ రూపంలో మా ముందుంచండి
- ఈసీకి హైకోర్టు ఆదేశం.. తదుపరి విచారణ నేటికి వాయిదా



సాక్షి, అమరావతి: లబ్ధిదారులకు వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధులను విడుదల చేసేందుకు ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతినివ్వకపోవడాన్ని సవాలుచేస్తూ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలైంది. ఈ వ్యాజ్యాన్ని గుంటూరు నగరానికి చెందిన కె. వెంకటదుర్గాదేవి, జె. రత్నకుమారి దాఖలు చేశారు. ఆసరా కింద వెంటనే నిధుల విడుదలకు ఆదేశాలివ్వాలని వారు కోర్టును కోరారు. అలాగే, వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడో విడత నిధులను కూడా విడుదల చేసేందుకు ఈసీ అనుమతినివ్వకపోవడాన్ని సవాలు చేస్తూ గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన డి. శివపార్వతి పిటిషన్ దాఖలు చేశారు. ఈ నిధుల విడుదలకు వెంటనే ఆదేశాలు జారీచేయాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. ఈ రెండు వ్యాజ్యాలపై న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ లంచ్‌మోషన్ రూపంలో బుధవారం అత్యవసరంగా విచారణ జరిపారు.

నిధుల పంపిణీ ఆవశ్యకతపై వినతిపత్రాలిచ్చాం..

అనంతరం.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) చింతల సుమన్ వాదనలు వినిపిస్తూ.. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాల కింద నిధుల పంపిణీకి ఈసీ అనుమతిని నిరాకరించిందన్నారు. లబ్ధిదారుల గుర్తింపు ఎప్పుడో పూర్తయిందని, నిధుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు కూడా చేశామన్నారు. ఈ రెండు పథకాలు కొత్తవి కావని, నాలుగేళ్లుగా అమలవుతున్నాయని చెప్పారు. నిధుల పంపిణీకి బ్రేక్‌వేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధుల పంపిణీ అత్యవసరాన్ని వివరిస్తూ ఎన్నికల సంఘానికి వినతిపత్రాలు ఇచ్చిందన్నారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుని ఆ నిర్ణయాన్ని గురువారం ఉదయం కోర్టు ముందుంచేలా ఈసీని ఆదేశించాలని ఆయన కోరారు.

మీ నిర్ణయాన్ని మా ముందుంచండి..

ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్.. ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆసరా పథకాల కింద లబ్ధిదారులకు నిధుల పంపిణీ విషయంలో అత్యవసరాన్ని వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన వినతిపత్రాలపై తగిన నిర్ణయం తీసుకుని, దానిని ప్రొసీడింగ్స్ రూపంలో తమ ముందుంచాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయన ఆదేశించారు. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. చేయూత, విద్యాదీవెన నిధుల పంపిణీ నిలిపివేతపై దాఖలైన వ్యాజ్యాలతో తాజా వ్యాజ్యాలను జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

మహిళలు ఇబ్బంది పడతారు..

పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. వైఎస్సార్ ఆసరా కింద గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక బృందాలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. నాలుగు విడతల్లో నిధులను విడుదల చేస్తుందన్నారు. ఈ పథకం కింద 7.98 లక్షల స్వయం సహాయక బృందాలకు చెందిన 79.84 లక్షల మంది ఈ నాలుగేళ్లలో రూ.25,570 కోట్ల మేర లబ్ధిపొందారన్నారు. ఇప్పటికే మూడు విడతల కింద రూ.4,551 కోట్ల మేర నిధులు పంపిణీ చేశామని, నాల్గవ విడత కింద రూ.1,843 కోట్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఈ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతిని నిరాకరించిందన్నారు. అలాగే, ఆర్థికంగా వెనుకబడిన మహిళలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈబీసీ నేస్తం కింద రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. మూడు విడతలుగా ఈ మొత్తం చెల్లించారని.. ఇప్పుడు మరో విడత మొత్తం చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే, ఈబీసీ నేస్తం కింద నిధుల పంపిణీకి కూడా ఈసీ అనుమతిని నిరాకరించిందని తెలిపారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక అవసరాలకు అప్పులుచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల ఈ వ్యవహారంలో జోక్యంచేసుకుని నిధుల పంపిణీకి ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

Sakshi.com ఇప్పుడు సరికొత్తగా మీ ముందుకు

'గుడ్ మార్నింగ్... ఇదొక అందమైన మార్నింగ్' అంటూ 16 ఏళ్ల క్రితం తెలుగు లోగిళ్లను.. తాకిన 'సాక్షి'ని తెలుగు ప్రజలందరూ అభిమానపూర్వకంగా మీ మనసుల్లో నిలుపుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకూ వార్తా ప్రపంచంలో ఒంటెత్తు పోకడకు ఫుల్‌స్టాప్ పెడుతూ నాణేనికి మరోవైపును చూపుతూనే ఉంది 'సాక్షి'. ఆల్‌కలర్ పేజీలు, ఏకకాలంలో 23 ఎడిషన్లతో మొదలైన సాక్షి తరువాతి కాలంలో దిన దిన ప్రవర్ధమానమై శాటిలైట్ ఛానెల్, డిజిటల్ మీడియాకూ విస్తరించింది. పాఠకుల అవసరాలు.. మనోభావాలకు తగ్గట్టుగా తనను తాను మలచుకోవడంలో సాక్షి ఎల్లప్పుడూ ముందు వరుసలోనే ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలు, డిజైన్లతో 'సాక్షి' ఛానెల్ ఇటీవలే సరికొత్త రూపు సంతరించుకున్న విషయం మీకు తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు... "Sakshi.com"కు కూడా కొత్త సొబగులు అద్దుతున్నాం.

జర్నలిజం విలువలలో ఏమాత్రం రాజీ పడకుండా... డిజైనింగ్, నావిగేషన్ విషయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మీకోసం మరింత అందంగా తయారైంది మీ వెబ్‌సైట్! కంటికి ఇంపుగా... వార్తలు చదివేందుకు మరింత సులభతరంగా ఉంటుంది ఇది. ఇంటర్నెట్ తాజా పోకడలను ప్రతిబింబించే లుక్ అండ్ ఫీల్, సులభంగా నావిగేట్ చేసుకునే యూజర్ ఇంటర్‌ఫేస్, ఏ డివైజ్‌కైనా అనుకూలంగా మారే రెస్పాన్సివ్ వెబ్‌సైట్, నచ్చిన కంటెంట్‌ను సిఫార్సు చేసే టూల్స్, అంతే కాదు.. వార్తలు చదువుకోవడంతో పాటు హాయిగా మల్టీ మీడియాలో ఫోటోలు, వీడియోలు చూడవచ్చు, గేమ్స్ ఆడుకోవచ్చు. వీటితోపాటే సాక్షి మొబైల్ అప్లికేషన్‌ను కూడా ఆధునీకరించాం. మీరు మొబైల్ యాప్‌లో సాక్షిని ఫాలో అవుతుంటే (ఆండ్రాయిడ్ లేదా iOS) యాప్‌ను ఒక్కసారి అప్‌డేట్ లేదా రీఇన్‌స్టాల్ చేసుకోవడమే తరువాయి. సరికొత్త డిజైన్, లుక్స్‌తో సాక్షి.కామ్ మీ ముందు ప్రత్యక్షమవుతుంది.

దశాబ్ద కాలంగా Sakshi.comని ఆదరిస్తున్న పాఠకదేవుళ్ల మాపై ఉంచిన విశ్వాసాన్ని కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. డిజిటల్ ప్లాట్‌ఫాంల రీడర్‌షిప్‌ను లెక్కించే అధీకృత వ్యవస్థ comscore ప్రకారం .. తెలుగు న్యూస్ వెబ్‌సైట్లలో www.sakshi.com అత్యధిక యూనిక్ విజిటర్స్‌తో చాలాకాలంగా మొదటి స్థానంలో ఉంది. (Source:comscore).

సాక్షి కుటుంబంలో మీరంతా సభ్యులైనందుకు గర్విస్తున్నాం. కొత్త రూపంలో మీ ముందుకొచ్చిన Sakshi.comను ఆశీర్వదించండి.

– ఎడిటర్, సాక్షి మీడియా గ్రూప్

అక్కడో మాట.. ఇక్కడో మాట

రాజధానిపై కూటమి ద్విపాత్రాభినయం

సాక్షి, అమరావతి: ఏ ఎండకు ఆ గొడుగు!.. ఏ రోటికాడ ఆ రోటి పాట! ఏరు దాటాక తెప్ప తగలేయడమే తన ఆనవాయితీ అని టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి మరోసారి విస్పష్టంగా చెప్పింది! ప్రజాక్షేత్రంలో మరోసారి ఘోర పరాజయం ఖాయమని నిర్ధారణకు రావడంతో ఉనికి కోసం ఒక్కో ప్రాంతంలో ఒక్కో డ్రామాలాడుతోంది. రాజధానిపై బుధవారం దినపత్రికల్లో కూటమి ఇచ్చిన ప్రకటనలే ఇందుకు తార్కాణం. ప్రజలను మభ్యపుచ్చి ఓట్లు పొందేందుకు రాజధానిపై ప్రాంతాల వారీగా రెండు రకాల ప్రకటనలు ఇచ్చే స్థాయికి దిగజారింది.

సాధ్యం కాదన్న బాలయ్య అల్లుడు

విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం.శ్రీభరత్ ఓట్ల కోసం విశాఖే రాజధాని గ్రోత్ ఇంజన్ అని పేర్కొన్నారు. అమరావతి రాజధాని కాదని స్పష్టం చేస్తూ.. అమరావతిని అభివృద్ధి చేయాలంటే చాలా పెట్టుబడి అవసరమని ఓ ప్రైవేట్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భరత్ తేల్చి చెప్పారు. అన్ని డబ్బులు వెచ్చించే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. అదే విశాఖ అయితే వేగంగా అభివృద్ధి చెందుతుందని, గ్రోత్ ఇంజన్ ఏమిటనేది చూడాలని వ్యాఖ్యానించారు. గ్రోత్ ఇంజన్ విశాఖతో రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందంటూ ఓట్ల కోసం రెండు నాలుకల ధోరణితో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ పాలనలో రాష్ట్ర అప్పులు మూడున్నర లక్షల కోట్ల రూపాయలకు చేరుకోగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో రూ.వేల కోట్లు పెట్టుబడి పెట్టే స్థితిలో లేదని భరత్ చెప్పారు. అమరావతి అనేది 20 సంవత్సరాల తరువాత మాట అని, అదే విశాఖ మనకు వెంటనే గ్రోత్ ఇంజన్ లాంటిదని బాలకృష్ణ అల్లుడు భరత్ తెలిపారు. టీడీపీతో పాటు బీజేపీ, పవన్ అమరావతే రాజధాని అని చెబుతుండగా విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న భరత్ మాత్రం విశాఖ రాజధాని గ్రోత్ ఇంజన్ అని పేర్కొనటాన్ని బట్టి కూటమి లక్ష్యం ప్రజలను మభ్యపుచ్చి ఓట్లు పొందడమేనని స్పష్టమవుతోంది.

రెండు ప్రాంతాలు.. రెండు నాలుకలు!

తాజాగా ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన సందర్భంగా విజయవాడ, విశాఖ ఎడిషన్లలో ఆయా ప్రాంతాల ప్రజలను మభ్యపుచ్చేలా కూటమి వేర్వేరు ప్రకటనలు ఇవ్వడం గమనార్హం. ఈమేరకు విజయవాడ, విశాఖలో ఈనాడు, హిందూ దినపత్రికల తొలి పేజీల్లో కూటమి ప్రచార ప్రకటనలు జారీ చేసింది. వీటిలో ప్రధాని మోదీతో పాటు బాబు, పవన్ ఫొటోలున్నాయి. విజయవాడ ఎడిషన్‌లో మన కలల రాజధాని అమరావతిని కాపాడుకోవడానికి అంటూ పత్రికల్లో ప్రకటన ఇవ్వగా విశాఖలో మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వికాసం కోసం అంటూ ముగ్గురి ఫొటోలతో ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

ఓ విధానం లేకుండా..

జాతీయస్థాయిలో ఎన్డీఏ కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్న పార్టీలు రాజధాని విషయంలో ఒక విధానం లేకుండా ప్రాంతానికో రకంగా వ్యవహరించడం అంటే ఓటర్లను మోసం చేయడమేనని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఓటమి భయంతోనే ప్రాంతాలవారీగా మభ్యపెడుతున్నట్లు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అమరావతిని రాజధాని చేయాలంటే రూ.లక్షల కోట్లు అవసరమని, అంత ఖర్చు చేసినా చాలా ఏళ్లు పడుతుందని తొలి నుంచీ వైఎస్సార్‌సీపీ వాస్తవిక దృక్పథంతో చెబుతోంది. అదే విషయాన్ని ఇప్పుడు ఓట్ల కోసం భరత్ వల్లె వేయడం గమనార్హం. రాజధాని అమరావతి సాధ్యం కాదని పేర్కొనడం విశేషం. రాష్ట్రంలో విజయవాడ భాగమైనప్పటికీ ఉత్తరాంధ్ర ఎడిషన్లలో మాత్రం అమరావతి ప్రస్తావన లేకుండా ప్రచార ప్రకటనలు జారీ చేయటాన్ని బట్టి ఇదంతా ఓట్ల రాజకీయమేనని స్పష్టమవుతోంది.

పెట్టుబడులకు విశాఖ గేట్‌వే

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో సీఎం వైఎస్ జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ రాజధాని విశాఖలో పెట్టుబడిదారులకు సువర్ణ అవకాశాలను కల్పిస్తుందని రాష్ట్ర పరిపాలన వికేంద్రీకరణ జేఏసీ అధ్యక్షుడు హనుమంతు లజపతిరాయ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ అభివృద్ధికి తయారు చేసిన విశాఖ విజన్ డాక్యుమెంట్ తమను ఎంతో ఆకర్షించిందన్నారు. బుధవారం విశాఖలోని ఓ హోటల్‌లో ఎన్‌ఆర్‌ఐలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్‌ఆర్‌ఐలు తమ పెట్టుబడులను గతంలో హైదరాబాద్‌లో పెట్టేవారని.. ఇప్పుడు వారి పెట్టుబడులకు విశాఖ వేదికవుతుందని లజపతిరాయ్ అన్నారు. ఇకనుంచి విశాఖలో పెట్టుబడులు పెట్టడానికి, ప్రత్యేకంగా ఐటీ రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విశాఖను వైద్య, విజ్ఞాన, వాణిజ్య, పర్యాటక నగరంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని.. ఇది ఎన్‌ఆర్‌ఐ పెట్టుబడులకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్‌ఆర్‌ఐలు రఘు, ఓబుల్‌రెడ్డి, వేణుగోపాల రెడ్డి, కాశీపతి, సురేంద్రనాథ్ రెడ్డి, జేఏసీ సభ్యులు పవన్ కార్తీక్, ఇక్బాల్ పాల్గొన్నారు.

ఆ 48 గంటలు అత్యంత కీలకం

- అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి
- హింసకు, నగదు పంపిణీకి అవకాశం ఉండకూడదు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్



సాక్షి, అమరావతి: నాలుగో దశలో ఈ నెల 13న 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నియమించబడిన కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. బుధవారం న్యూఢిల్లీ నిర్వచన్ సదన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాలుగో దశలో ఏపీ, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, అసోం, గుజరాత్, ఛత్తీస్‌ఘఢ్, గోవా తదితర 14 రాష్ట్రాలతో పాటు జమ్మూ- కశ్మీర్, దాద్రా–నగర్ హవేలి, దామన్–డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. వీటన్నింటిలో ప్రత్యేకించి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను ఎంతో సునిశితమైన రాష్ట్రాలుగా ఎన్నికల సంఘం గుర్తించినట్లు చెప్పారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందు ఉన్న 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. హింసకు అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. ఏపీలో కొన్ని జిల్లాలు ఎంతో సునిశితమైన జిల్లాలుగా గుర్తించినట్లు చెప్పారు. ఎండలు, వడగాడ్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఎండ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లన్నీ షామియానాలతో కవర్ అవ్వాలని, ఓటర్లు కూర్చునేందుకు బెంచ్‌లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి తాగునీరు, ఓ.ఆర్.ఎస్. ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

మోసాలకు బ్రాండ్ అంబాసిడర్లు బాబు, మందకృష్ణ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మయ్య మాదిగ ధ్వజం



బొబ్బిలి: ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయించి, జైళ్లలో పెట్టి ఉద్యమాన్ని అణచివేసిన నయవంచకుడు చంద్రబాబుకు మద్దతివ్వడానికి మందకృష్ణ మాదిగకు సిగ్గు లేదా? అంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మండిపడ్డారు. బుధవారం బొబ్బిలిలో విలేకరులతో మాట్లాడారు. పెత్తందారులు–పేదవర్గాలకు మధ్య జరుగుతున్న ఈ సంగ్రామంలో పేదల సంక్షేమం కోరుకునే వ్యక్తి వైఎస్ జగన్‌కు మాదిగలంతా మద్దతు తెలపాలని కోరారు. అసత్యాలు, అబద్ధాలతో మాదిగలను మోసగించేందుకు చంద్రబాబు, మందకృష్ణ మరోసారి ముసుగేసుకుని వస్తున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో కూటమిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నంబర్ వన్ మోసగాడు, వెన్నుపోటు దారుడంటూ.. తనకు ప్రాణహాని ఉందని మాట్లాడిన మందకృష్ణ ఈ రోజు మళ్లీ అతనితో జట్టు కట్టడం వెనుక ఉన్న ఉద్దేశాలను మాదిగలంతా గ్రహించాలన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. జగన్ గెలుపు పేదవర్గాల గెలుపుగా భావిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ ప్రజలు జగన్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పెంకి సుధాకర్, సురగాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, ఈనాడుపై ఈసీకి ఫిర్యాదు

సాక్షి, అమరావతి: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్న చంద్రబాబుపైన, ఈనాడు పత్రికపైన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, గ్రీవెన్స్ సెల్ చైర్మన్ ఎ.నారాయణమూర్తి, లీగల్ సెల్ నేత కె.శ్రీనివాసరెడ్డి బుధవారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. చంద్రబాబు ఈ నెల 7వ తేదీన పుంగనూరు నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డిపై వ్యక్తిగత, అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు విరుద్ధమని.. అందువల్ల చంద్రబాబుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనాడు దినపత్రికలో సీఎం జగన్‌కు వ్యతిరేకంగా వ్యక్తిగత ప్రతిష్టను హననం చేసే విధంగా కథనాలు రాస్తున్నారని, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా టీడీపీకి అనుకూలంగా ప్రజలను ఓటర్లను ప్రభావితం చేసేలా న్యూస్ ఐటమ్స్ ప్రచురిస్తున్నారని, వాటిని పెయిడ్ ఆర్టికల్స్‌గా పరిగణించాలని కోరారు.

ఏబీ వెంకటేశ్వరరావు పిటిషన్ అనుమతి

సాక్షి, హైదరాబాద్: తనపై రెండోసారి విధించిన సస్పెన్షన్‌ను రద్దుచేయాలని కోరుతూ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వేసిన పిటిషన్‌ను క్యాట్ అనుమతించింది. ఆయన్ని విధుల్లోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్పష్టం చేసింది. సస్పెన్షన్ సమయంలోని అలవెన్సులు, జీతభత్యాలు అందజేయాలని సూచించింది. కేంద్రం అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ నుంచి ఫోన్ ట్యాపింగ్ పరికరాలు తెచ్చినట్లు, అందులో అవినీతి ఆరోపణలు రావడంతో ఏపీ ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును తొలిసారి సస్పెండ్ చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. రెండేళ్లకు మించి ఆలిండియా సర్వీసెస్ అధికారుల సస్పెన్షన్ వద్దంటూ సుప్రీంకోర్టు సూచించడంతో ఆయన్ని సర్కార్ విధుల్లోకి తీసుకుంది. తర్వాత తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రెస్‌మీట్ల ద్వారా ట్యాపింగ్ కేసులో సాక్షులను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు రావడంతో ప్రభుత్వం మరోసారి ఆయన్ని సస్పెండ్ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ వెంకటేశ్వరరావు గత ఏడాది ఏప్రిల్‌లో క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జ్యుడీషియల్ సభ్యురాలు లతా బస్వరాజ్ పట్నే, నాన్–జ్యుడీషియల్ సభ్యురాలు శాలినీ మిస్రా ధర్మాసనం బుధవారం తుది ఉత్తర్వులు వెలువరించింది.

> ఆత్మ అనేది శరీరాన్ని నడుపుతుంది.
> తనను వ్యక్తం చేసుకోవడానికి అవయవాలను వాడుకుంటుంది.
> – బ్రహ్మకుమారీలు

సాక్షి

గురువారం, 9 మే 2024

అన్నీ తెలిసినా అలసత్వమే!

సమస్య తెలుసు... దానికి పరిష్కారమూ తెలుసు... తక్షణమే అందుకు నడుము కట్టకపోతే మానవాళి జీవనానికే ప్రమాదమనీ తెలుసు. అన్నీ తెలిసినా ప్రపంచ దేశాలు ఇప్పటికీ ఒక్కతాటి మీదకు రాలేకపోతున్నాయంటే ఏమనాలి? ప్రపంచాన్ని పీడిస్తున్న ప్లాస్టిక్ కాలుష్యభూతంపై పరిస్థితి సరిగ్గా అదే! సరికొత్త అంతర్జాతీయ ఒడంబడిక నిమిత్తం గత వారం ఒట్టావాలో జరిగిన సమావేశం స్పష్టమైన నిర్ణయాలేమీ తీసుకోకుండానే చప్పగా ముగిసింది. అందరిలోనూ అసంతృప్తి మిగిల్చింది. 192 దేశాల ప్రతినిధులు వారం పాటు సమావేశమై చర్చలు జరిపినా, ఆఖరి రోజున సమావేశాన్ని అర్ధరాత్రి దాకా పొడిగించినా ఫలితం లేకపోయింది. ఒప్పందంపై ఒక నిర్ణయం కుదరలేదు. ప్లాస్టిక్ భూతాన్ని నిరోధించాల్సిన అవసరం ఉందని అధిక భాగం దేశాలు అంగీకరించినప్పటికీ, ఉత్పత్తిపై పరిమితులు విధించడం మీద ఒక్కతాటిపైకి రాలేకపోయాయి. ఇది నిరాశ కలిగించే పరిణామం.

పెట్రోలియమ్ ఉప ఉత్పత్తులైన ప్లాస్టిక్‌లపై దేశాల ఆలోచనలు వేర్వేరుగా ఉన్నాయి. అభివృద్ధి చెందిన అనేక ధనిక దేశాల్లో ప్లాస్టిక్‌ల తయారీ, పంపిణీ పరిశ్రమ జోరుగా సాగుతోంది. సహజంగానే పెట్రోకెమికల్ పరిశ్రమ వృద్ధిచెందిన ఆ దేశాలు, పారిశ్రామిక గ్రూపులేమో ప్లాస్టిక్ ఉత్పత్తిపై పరిమితి విధించాలనే యోచనను వ్యతిరేకించాయి. ప్రస్తుతానికి వాటి మాటే పైచేయి కాగా, ఒడంబడికపై నిర్ణయం అక్కడికి ఆగింది. ప్లాస్టిక్‌పై అంతర్జాతీయ ఒడంబడిక ప్రక్రియ 2022లోనే మొదలైంది. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, వాటి ఉత్పత్తిని ఆపేయడానికి ఒక నిర్ణీత కాలవ్యవధిని నిర్ణయించాలని ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. అందుకోసం ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన అంతర్ ప్రభుత్వ చర్చల కమిటీని ఏర్పాటు చేశాయి. ఈ ఏడాది డిసెంబర్ కల్లా ఒడంబడికను ఖరారు చేయాల్సి ఉంది. అందులో భాగంగానే తాజాగా ఒట్టావాలో నాలుగో విడత చర్చలు జరిగాయి.

ఇవాళ వివిధ రకాల ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోయింది. అందుబాటు ధరల్లో ప్రత్యామ్నాయాలు లేని పరిస్థితి. ఇది పెద్ద ఇబ్బంది. గణాంకాలలో చెప్పాలంటే... ఏటా ప్లాస్టిక్ ఉత్పత్తి 1950లో 20 లక్షల టన్నులుండేది. 2019 నాటికి 4600 లక్షల టన్నులకు చేరింది. వచ్చే 2060 నాటికి అది అంతకు మూడింతలు అవుతుందని అంచనా. దానికి తోడు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నానాటికీ తీసికట్టుగా మారింది. పైపెచ్చు, భూమిలో కలవని ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రస్తుతం ఏటా 740 టన్నులుండగా, రానున్న 2050 నాటికి అది ఏటా 1220 లక్షల టన్నులకు చేరనుంది. విధానపరమైన మార్పులు చేపట్టకుంటే ఇది పెను సమస్యే. అందుకే, వ్యర్థాల లోపభూయిష్ఠ నిర్వహణను వచ్చే 2040 కల్లా సున్నా స్థాయికి తేవాలనేది లక్ష్యంగా ఒడంబడిక ప్రక్రియకు రెండేళ్ళ క్రితమే శ్రీకారం చుట్టారు.

వ్యర్థాలే కాదు... అసలు ప్లాస్టిక్ ఉత్పత్తే పర్యావరణానికి పెను ప్రమాదం. ప్లాస్టిక్ భూమిలో కలసిపోదు గనక పర్యావరణానికీ, ప్రజారోగ్యానికీ పెద్ద దెబ్బ. ప్లాస్టిక్ ఉత్పత్తితో గ్రీన్ హౌస్ వాయువులు వెలువడి భూతాపం పెరుగుతుంది. ప్లాస్టిక్ ఉత్పత్తికి ఉపకరించే పెట్రోకెమికల్స్ తయారీకై శిలాజ ఇంధనాల వెలికితీత, రిఫైనింగ్‌తో ఒక్క 2019లోనే 2.24 గిగా టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను వాతావరణంలోకి వదిలినట్టయిందట. పాత లెక్కల వంతున ఏటేటా 4 శాతం ప్లాస్టిక్ ఉత్పత్తి పెరిగినా సరే, వచ్చే 2050 నాటికి ఇది మూడు రెట్లై ఈ గ్రీన్‌హౌస్ వాయువుల పరిమాణం 6.78 గిగా టన్నులకు చేరుతుంది. ఒడంబడికతో ఈ పరిమాణాన్ని 26 శాతం మేర తగ్గించాలని లక్షించారు. మనం వాడే ప్లాసిక్‌లలో 16వేల రకాల రసాయనాలుంటాయి. వాటిలో కనీసం 4200 విషపూరితమే. వాటి వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలతో 2015లో అమెరికాలో 9200 కోట్ల డాలర్ల పైగా ఖర్చయింది.

ఈ నేపథ్యంలోనే ప్లాస్టిక్‌ల వినియోగం తగ్గించాలనీ, వాటిని రీసైక్లింగ్ చేయాలనీ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కానీ, అవేవీ ఇప్పటి దాకా అనుకున్నంత విజయం సాధించలేదు. ఉత్పత్తిపై పరిమితులు విధించడం కన్నా, వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగంపై దృష్టి పెట్టాలని తాజా భేటీలోనూ ప్రధాన దేశాలు పట్టుబట్టాయి. అయితే, కేవలం వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్‌లతో ప్లాస్టిక్ సంక్షోభానికి ఫుల్‌స్టాప్ పెట్టడం జరగని పని. నిష్ఠురమైనా అది నిజం. ప్రపంచంలో పోగైన ప్లాస్టిక్ వ్యర్థాల్లో 10 శాతమే ఇప్పటి దాకా పునర్వినియోగమైంది. మిగతా వ్యర్థాలన్నీ సముద్రాలు, నేలల్లో మిగిలాయి. ప్లాస్టిక్ ఉత్పత్తి మాత్రం ఏటేటా పెరుగుతూ పోతోంది. అందుకే, ప్లాస్టిక్‌ల ఉత్పత్తిపై నియంత్రణకు ప్రపంచ దేశాలు వీలైనంత తొందరగా ఒక అంగీకారానికి రావాల్సి ఉంది. ఒట్టావా సమావేశంలో కొంత పురోగతి సాధించినట్టు ఐరాస అంటున్నా, అది వట్టి కంటి తుడుపే!

కొన్నేళ్ళుగా మైక్రో, నానో ప్లాస్టిక్‌లు మానవ రక్తంలో, చివరకు గర్భిణుల మావిలోనూ కనిపిస్తున్నాయని శాస్త్రవేత్తల మాట. ఇది ఆందోళనకర పరిణామం. అందుకే, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ చాలదు. ఉత్పత్తిని బాగా తగ్గించడమే దీర్ఘకాలంలో ఉపయోగం. మన దేశం 2022లోనే 'ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు' తీసుకొచ్చి, 19 రకాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించింది. అయితే, ప్రాంతానికో రకం నిబంధనలున్నందున వాటి వినియోగం యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. దీనిపై దృష్టి సారించాలి. ప్రపంచ దేశాలు ఈ ఏడాదిలోనే మరో విడత బుసాన్‌లో సమావేశం కానున్నాయి. అప్పటికైనా అవి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. మొదలైన వందేళ్ళ లోపలే మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ప్లాస్టిక్‌లపై పోరుకు ఒక్క మాట మీద నిలవాలి. ధనిక దేశాలు తమ వాణిజ్య ప్రయోజనాలకు పక్కనబెట్టి మరీ ప్లాస్టిక్ భూతాన్ని పారదోలే పనిలో మిగతా దేశాల చేయి పట్టుకొని ముందుకు నడవాలి. ప్రమాదం తెలుస్తున్నా పట్టించుకోకుండా, పరిష్కారంపై చర్చలను ప్లాస్టిక్ లాగా సాగదీస్తూ పోతే మనకే కష్టం, నష్టం.

బీద పిల్లల గురించి ఆలోచించండి!

అభిప్రాయం



ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ వాళ్ళు గ్రామీణ విద్యా వ్యవస్థను ప్రాంతీయ భాషామయం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పిల్లలు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీలలో ఇంగ్లిష్‌ను క్రమంగా తీసేసి ప్రాంతీయ భాషను, ముఖ్యంగా హిందీని రుద్దుతున్నారు. కానీ పెట్టుబడిదారుల యూనివర్సిటీల్లో ఇంగ్లిష్ భాష, విదేశీ సిలబస్ ద్వారా చదువు చెప్పి తిరిగి దేశ నాయకత్వాన్ని మొత్తం వారి చేతికి అప్పజెప్పే కుట్ర జరుగుతోంది. జగన్ ప్రభుత్వం విద్యా సమానత్వం కోసం అన్ని రకాల కుట్రలకూ వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం చేసి స్కూలు విద్యను మార్చింది. తెలుగుకు ప్రాధాన్యమంటూ ఇంగ్లిష్ మీడియం తీసివేస్తే పూర్తిగా నష్టపోయేది బీసీ, ఎస్సీ, ఎస్టీలు. జాగ్రత్తగా ఆలోచించి ఓటెయ్యకపోతే, బీద పిల్లల భవిష్యత్ అంధకారమౌతుంది.

దేశంలో ఎన్నికలు మొదటిసారి ఓబీసీల (వెనుకబడిన తరగతుల) చుట్టూ తిరుగుతున్నాయి. ఓబీసీల్లో అన్ని శూద్ర కులాలు ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో కొన్ని శూద్ర వ్యవసాయ కులాలు రిజర్వేషన్లలో లేకపోవచ్చు. కొన్ని రాష్ట్రాల్లో ఉండొచ్చు. ఉదాహరణకు రెడ్డి, కమ్మ, కోస్తా కాపు కులాలు రిజర్వేషన్లలో లేవు. కర్ణాటకలో, తమిళనాడులో అన్ని శూద్ర కులాలు రిజర్వేషన్లలో ఉన్నాయి. లింగాయత్, వక్కళిగ, నాయకర్ (పెరియార్ కులం) కులాలు కూడా ఆ రాష్ట్రాల్లో రిజర్వేషన్లలో ఉన్నాయి.

చారిత్రకంగా వర్ణ వ్యవస్థలో నాలుగవ వర్ణం శూద్రులు. వేద కాలంలో వారు బానిసలు. తరువాత వ్యవసాయ, కుటీర పరిశ్రమ, పశుపోషణ వంటి అన్ని ఉత్పత్తి పనులు చేసి దేశాన్ని ఈ స్థితికి తెచ్చింది ఈ కులాలే. క్రమంగా వీరి నుండి విడగొట్టబడి అంటరానివారుగా అణగదొక్కబడ్డవారు దళితులు. వీరు కాక అరణ్య జీవనం నుండి అందరిలో కలిసే ప్రయత్నం చేస్తున్నవారు ఆదివాసులు. ఇంగ్లిష్ మీడియం వంటి సమాన విద్యే ఈ కుల వ్యవస్థను కూల్చుతుందని మనకు ఈమధ్య కాలంలోనే అర్థమవుతోంది. అందుకు మంచి ఉదాహరణ ఈ సంవత్సరం 10వ తరగతిలో ఇంగ్లిష్ మీడియంలో చదువుకున్నవారు ఆంధ్రలో 91 శాతం పాస్ అయితే, తెలంగాణలో 93 శాతం పాసయ్యారు. తెలుగు మీడియంలో చదువుకున్నవారు 80 శాతంగానే పాసయ్యారు.

రిజర్వేషన్ల మాటేమిటి?

అయితే 2024 ఎన్నికల్లో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చడం, అందులో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లను క్రమంగా ఎత్తివేసే సవరణ చెయ్యడం గురించి చర్చ జరుగుతోంది. ఈ భయం బీజేపీ బయట ఉన్న వారికే కాదు, బీజేపీలో ఉన్నవారికి కూడా ఉన్నది. అయితే మరి మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయితే ఆయన బీసీ అని చెబుతున్నారు కనుక ఎలా తీసేస్తారు అనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది? ఆరెస్సెస్ 1950లో రాజ్యాంగాన్ని డాక్టర్ అంబేడ్కర్ ఆనాటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు అందించి అమలు చేసిన నాటి నుండి ఎస్సీ, ఎస్టీలకు అందులో పొందుపర్చిన రిజర్వేషన్ల పట్ల వ్యతిరేకతతో ఉంది. అంతకంటే ముఖ్యంగా 1955లో కాకా కాలేల్కర్ బీసీ రిజర్వేషన్ రిపోర్టును ఆనాటి నెహ్రూ ప్రభుత్వం తిరస్కరించినప్పుడు ఆరెస్సెస్ మంచి పని జరిగింది అనే ధోరణిలో ఉంది.

అయితే 1990లో వీపీ సింగ్ ప్రభుత్వం బీపీ మండల్ రిపోర్టును అమలు చేసినప్పుడు ఆరెస్సెస్/బీజేపీ వ్యతిరేకించాయి. ఆనాడు కాంగ్రెస్ కూడా వ్యతిరేకించింది. కాంగ్రెస్‌లో ఉన్న బీసీ నాయకులు కొంతమందైనా బీసీ రిజర్వేషన్లను సపోర్టు చేశారు. కానీ బీజేపీలో ఉన్న బీసీల్లో ఒక్క ఉమాభారతి తప్ప వేరే ఏ ఒక్క బీసీ లీడర్ కూడా బీసీ రిజర్వేషన్లను సపోర్టు చెయ్యలేదు. నరేంద్ర మోదీ ఆనాడు రిజర్వేషన్లను సపోర్టు చెయ్యలేదు. ఆయన బీసీ అని కూడా ఎవ్వరికీ తెలియదు. గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యాక మాత్రమే ఆయన బీసీగా ప్రచారం ప్రారంభించారు.



2014 ఎన్నికలకు ముందు ఆ ప్రచారాన్ని బాగా పెంచారు. ప్రధానంగా ఆనాడు బీసీల ఓట్లతో ఆయన గెలిచారు. అందుకు ఫలితంగా ఆయనగానీ, బీజేపీ/ఆరెస్సెస్ ప్రభుత్వంగానీ గత పదేండ్లలో బీసీలకు ఏమి ఇచ్చారు? మొత్తం శూద్ర సమాజం బతికేది వ్యవసాయ రంగం మీద. దాన్ని మొత్తంగా గుజరాత్–ముంబయి బడా పెట్టుబడిదారులకు అప్పగించేందుకు ఘోరమైన వ్యవసాయ వ్యతిరేక చట్టాలు తెచ్చారు. శూద్ర/బీసీలు ఇంతో అంతో బతికేది వ్యవసాయ ఉత్పత్తి, వ్యవసాయ మార్కెట్ల మీద. వాటిని బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పాలని చట్టాలు చేస్తే శూద్ర/బీసీ రైతులు ఎంత పోరాటం చేశారో వ్యవసాయదారులందరికీ తెలుసు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పిల్లల స్కాలర్‌షిప్‌లు మొత్తం తగ్గించివేశారు. వీరు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీలలో ఇంగ్లిష్‌ను క్రమంగా తీసేసి ప్రాంతీయ భాషను ముఖ్యంగా సెంట్రల్ యూనివర్సిటీల్లో హిందీని రుద్దుతున్నారు. కానీ పెట్టుబడిదారుల యూనివర్సిటీల్లో కేవలం ఇంగ్లిష్ భాష, విదేశీ సిలబస్ ద్వారా చదువు చెప్పి తిరిగి దేశ నాయకత్వాన్ని మొత్తం వారి చేతికి అప్పజెప్పే కుట్ర జరుగుతోంది.

చాలా విచిత్రంగా ఈ ఎన్నికల్లో ముస్లిం రిజర్వేషన్లను తీసేసి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామంటున్నారు. మోదీ, అమిత్ షా ఈ ప్రచారాన్ని పెద్ద ఎత్తున చేస్తున్నారు. అసలు ముస్లింలకు రిజర్వేషన్లు యూపీ ఎస్సీలో ఉన్నాయా? కొన్ని రాష్ట్రాల్లో 4 శాతం లేదా అంతకంటే తక్కువ ఉన్నాయి. మొత్తం పారిశ్రామిక రంగాన్ని ప్రైవేటీకరిస్తూ, బీసీ, ఎస్సీ, ఎస్టీల పిల్లల్ని ఇంగ్లిష్ మీడియంలో చదువుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ముస్లింలకు తగ్గించేది ఎక్కడ? బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చేది ఎక్కడ?

ప్రధానమంత్రి బీసీని అని చెబుతూ నా సిద్ధాంతం 'సనాతన ధర్మం' అంటే 'వర్ణధర్మం' అంటున్నారు. బీసీలు శూద్ర వర్ణం వారు కదా! సనాతన ధర్మం వారిని దైవ పాదాల నుండి పుట్టించింది కదా! అయినా మళ్ళీ ఈ రాజ్యాంగాన్ని మార్చకుండా శూద్రులందరినీ ఏ దేవుని పాదాల్లో పుట్టిస్తారు? ఈ రాజ్యాంగం ఆ పాదాల, తొడల, భుజాల, తల పుట్టుకను రద్దు చేసి అందరి పుట్టుకను సమానం చేసింది. బీసీ ప్రధానమంత్రి చిన్నప్పుడు చాయ్ అమ్మి ఉండవచ్చు. కానీ మట్టి మోసి, మనుషుల మలాన్ని ఎత్తివేసే పనులు చేసే పిల్లల్ని కనీసం చాయ్ వ్యాపారంలోకి కూడా రానియ్యలేదే! దళితులు చాయ్ చేస్తే ఈ దేశంలో పై కులాలు ఇప్పటికీ తాగడం లేదే! మానవ మనుగడకు మూలం వ్యవసాయం; ఆ పని చేసేవారంతా శూద్ర బీసీలు. వారికి బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు, ఖత్రీలు, కాయస్తులతో సమాన విద్య, సమాన పని హక్కు కల్పించే ఈ రాజ్యాంగాన్ని మార్చకుండా మళ్ళీ సనాతన ధర్మాన్ని స్థాపించడం సాధ్యం కాదు. ఇక్కడే బీసీలు జాగ్రత్తగా ఆలోచించాలి. మే 5న ఆంధ్రప్రదేశ్ బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ, తమ ప్రభుత్వం రాగానే తెలుగుకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. తెలుగుకు ప్రాధాన్యమంటే, ఇంగ్లిషు మీడియం తీసేయడమా? మరి అమిత్ షా తన కొడుకు జయ్ షాను గుజరాతీ మీడియంలో ఎందుకు చదివించలేదు? అదే అమిత్ షా... ధీరూబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్లో మరాఠీ/గుజరాతీ మీడియం ఎందుకు పెట్టించలేదు? ఆంధ్రప్రదేశ్ బీసీ, ఎస్సీ, ఎస్టీలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వెయ్యకపోతే, బీద పిల్లల భవిష్యత్ అంధకార మౌతుంది.

ఓటు వేసే ముందు...

జగన్ ప్రభుత్వం విద్యా సమానత్వం కోసం అన్ని రకాల కుట్రలకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం చేసి స్కూలు విద్యను మార్చింది. ఇంగ్లిష్ మీడియం తీసివేస్తే పూర్తిగా నష్టపోయేది బీసీ, ఎస్సీ, ఎస్టీలు. అమిత్ షా ప్రకటన చాలా ప్రమాదకర హెచ్చరిక. ఈ మధ్య కాలంలోనే మోదీ తమ ఎంపీ అభ్యర్థులందరికీ ఉత్తరాలు రాస్తూ అమిత్ షాను ఆకాశానికి ఎత్తారు. మోదీ తరువాత అమిత్ షానే ప్రధానమంత్రి అనే డైరెక్షన్ ఇచ్చారు. ఆయన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇంగ్లిష్ విద్య రానియ్యకూడదనే పట్టుదలతో ఉన్న వ్యక్తి.

ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాల్లో గ్రామీణ విద్యా వ్యవస్థను ప్రాంతీయ భాషామయం చేశారు. కానీ పెద్ద పెట్టుబడిదారులు వారి పిల్లల్ని ఇంగ్లిష్ తప్ప మరో భాష రాకుండా చూసుకుంటున్నారు. వీరి నేతృత్వంలో రేపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడిస్తే, సమస్త భవిష్యత్ దెబ్బతింటుంది. గుజరాత్‌లో ఎప్పుడైనా ఆంధ్ర పాలకుల నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నడవగా చూశామా! ఆంధ్రప్రదేశ్‌లో కూటమికి ఓటు వేసే ముందు మొత్తం ప్రజలు ఆలోచించాల్సింది ఇదే.

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక కార్యకర్త

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

ఎందుకిలా మాట్లాడతారో!



మాటల్లేవు. బండగా చెప్పాలంటే: శామ్ పిట్రోడా మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్‌ను దెబ్బకొడుతున్నారు. కాంగ్రెస్ స్వీప్ చేయాలనుకుంటున్న దక్షిణ భారత జనాలు ఆఫ్రికన్లుగా కనబడుతున్నారా? తూర్పు భారతీయులు చైనీస్‌లా, పశ్చిమ భారతీయులు అరబ్బుల్లా ఉంటారా?

– తెహసీన్ పూనావాలా, వెంచర్ క్యాపిటలిస్ట్

ఎందుకు సహిస్తావు?



అమెరికా విశ్వవిద్యాలయంలో ఒక యూదు విద్యార్థి అడిగాడు: 'ఒక స్నేహితుడితో సంబంధం తెంచుకోవడానికి ముందు ఎంత యూదు వ్యతిరేక నినాదాలను సహించాలి?' నేను అడిగాను: 'చనిపోయే ముందు ఎంత విషం తీసుకుంటావు?' యూదు వ్యతిరేకత, ముస్లిం బ్రదర్‌హుడ్‌లను ఎంత మాత్రం సహించని యూఏఈ దేశస్థుడిగా నేను గర్వపడతాను.

– అమ్జద్ తాహా, పశ్చిమాసియా రాజకీయాల వ్యాఖ్యాత

ఇండియాలో కొరియా



సంగీతం, సినిమాలు, భాష నుంచి ఆహారం వరకు కొరియా సంస్కృతిని భారతీయులు ఎలా అంగీకరించారో చూడటం ఆసక్తికరం. డెహ్రాడూన్‌లో ఒక కొరియన్ కెఫె ఉంటుందని నేనసలు ఊహించలేదు. కొరియా, ఉత్తరాఖండ్‌లకు చెందిన ఇద్దరు దీన్ని నడుపుతున్నారు. ఇలాంటివి మారుతున్న సంస్కృతినీ, స్థలాలనూ అర్థం చేయిస్తాయి.

– సదాఫ్ హుస్సేన్, షెఫ్

మాకు సంబంధం లేదు!



ఒక పాడ్‌కాస్ట్‌లో భారతదేశ వైవిధ్యాన్ని విశదపరచడానికి శామ్ పిట్రోడా చెప్పిన పోలికలు దురదృష్టకరమైనవి, అంగీకరించ లేనివి. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ మాటలతో ఏ మాత్రం సంబంధం లేదు.

– జైరామ్ రమేశ్, కాంగ్రెస్ నేత

అసలు కారణం



'పరిణతి' సాధించేవరకు మాయావతి తన మేనల్లుడు 'ఆనంద్'ను పార్టీ పదవి నుంచి తొలగించారు. నిజమైన కారణం: నిజాయితీ గల దళిత నాయకుడిగా ఆయన బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడారు.

– షాహిద్ సిద్దిఖీ, ఆర్‌ఎల్‌డీ మాజీ నేత, సంపాదకుడు

ఒప్పుకున్నదే... తప్పంటున్నారు!

ఎన్నికల వేళ చంద్రబాబు, ఆయన ప్యాకేజీ బృందం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చేస్తున్న ప్రచారం అచ్చం 'ఒక బ్రాహ్మణుడు – నలుగురు దొంగల కథ'ను గుర్తు చేస్తోంది. ఈ బిల్లును జగన్ సర్కార్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు టీడీపీ సీనియర్ నేత, పయ్యావుల కేశవ్ స్వాగతించారు. రెండు వందల ఏళ్ల తర్వాత మొదటి సారి భూ సర్వే చేసి భూ యాజమాన్య హక్కులు కల్పించటం విప్లవాత్మక నిర్ణయం అని అభినందించారు. రామోజీ రావు తన ఈటీవీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల ఉన్న ప్రయోజనాలపై ప్రత్యేక కథనాన్నే వెలువరించారు. ఇదంతా పక్కన పెట్టి ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయంగా లబ్ధిపొందడానికి భారీ కుట్రను సిద్ధం చేశారు టీడీపీ అధినేత చంద్రబాబు.

బాబు డైరెక్షన్‌తో ఆయన దత్త పుత్రుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు జగన్ గ్రాబింగ్ యాక్ట్ అంటూ రెచ్చి పోతున్నారు. బాబు సొంత పుత్రుడు లోకేష్ ఇదే స్క్రిప్ట్ తన సభల్లో అప్ప జెప్పటమే కాకుండా ఏకంగా తన వాయి స్‌తో రికార్డ్ చేసి ఐవీఆర్ విధానంలో ఓటర్ల ఫోన్లకు పంపిస్తున్నారు. రిటైర్ అయిన తన వర్గ ఐఏఎస్‌లు ట్వీట్ల రూపంలో అప్పజెప్పిన పని పూర్తి చేస్తున్నారు. సీపీఐ నారాయణ అయితే ఏకంగా ఓ పొలంలో కూర్చుని బాబు స్క్రిప్ట్‌ను అక్షరం పొల్లుపోకుండా చేతిలో పట్టాదారు పాసు పుస్తకం పట్టుకుని మరీ అప్పజెప్పారు.

జగన్ వస్తే ఈ చట్టం పేరుతో మీకు సెంటు ఆస్తి ఉన్నా లాగేసుకుంటాడు అని బాబు బ్యాచ్ ప్రచారం చేస్తోంది. వాస్తవంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకుని రావాలన్న కసరత్తు 1989 నుంచే ప్రారంభం అయ్యింది. పలు ప్రయత్నాల తర్వాత 2019లో ఈ ప్రతిపాదన ఒక కొలిక్కి వచ్చింది. నీతి ఆయోగ్ బిల్లు డ్రాఫ్ట్ కాపీని ఉన్నతాధికారుల కమిటీ నేతృత్వంలో రూపొందించి దేశంలోని అన్ని రాష్ట్రాలకూ పంపించింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం సివిల్ వివాదాల్లో 60 శాతానికి పైగా కేసులు భూ వివాదాలే. బ్రిటిష్ హయాంలో చేసిన భూ సర్వే ప్రకారమే ఇప్పటికీ రికార్డులు కొనసాగుతుండటం కూడా రికార్డుల నిర్వహణ మరింత సంక్లిష్టంగా మార్చింది. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం కోసం ఈ బిల్లును రూపొందించారు. కేంద్రం పంపించిన బిల్లును మన రాష్ట్రం అసెంబ్లీలో చర్చకు పెట్టింది. ఇప్పుడేమో టీడీపీ అధినేత, ఆయన బృందం జగన్‌ను ఒక దోపిడీదారుడుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారు.

వీరు ఇక్కడే కొన్ని కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి ఉంది. ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని అధికారంలో ఉన్న వాళ్లు ప్రజల ఆస్తులను దోచుకునే అవకాశం ఉంటే... ఇటువంటి బిల్లును కేంద్రం ఎందుకు రూపొందించింది? మోదీ, అమిత్ షా కూడా దేశంలోని పేదల భూమిని కబ్జా చేయాలని కుట్ర పన్నారని చంద్ర బాబు చెబుతున్నారా? వీరి భాషలో చెప్పాలంటే పేద ప్రజల ఆస్తులను లూటీ చేయమని, వాళ్ల భూములు లాక్కోమని కేంద్రం అన్ని రాష్ట్రాలకూ సూచించిందా? కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, ప్రధాని మోదీలతో కలిసి రెండు వేర్వేరు ప్రచార సభల్లో పాల్గొన్నప్పుడు వారిని ఎందుకు ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోమని చంద్రబాబు అడగలేదు? పవన్ కల్యాణ్ మోదీతో కలిసి రాజమండ్రిలో వేదిక పంచుకున్న ప్పుడైనా ప్రధానిని ఈ విషయం అడగాలి కదా. ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా ప్రజల్లో అపోహలు సృష్టించి, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వం పట్ల ప్రజల్లో అప నమ్మకం కలిగేలా కుట్రలు పన్నటం రాజకీయాల్లోనే కాదు, మొత్తం సమాజానికి మంచిది కాదు. ఇది అడవి కాదు... చైతన్యవంతమైన సమాజం అని చంద్రబాబు, ఆయన ప్యాకేజీ బృందం అర్థం చేసుకుంటే మంచిది.

– ఆర్‌ఎస్

ఇది... భూ హక్కుకు భరోసా!

విశ్లేషణ



డా॥ నేలటూరి జేసు రత్న కుమార్

ప్రజల భూమి హక్కును కాపాడటం ప్రభుత్వాల రాజ్యాంగ బాధ్యత. ప్రస్తుతం చాలా ఉన్న సివిల్ కేసులకు, క్రిమినల్ కేసులకు కారణం భూమిపై యజమానికి వున్న హక్కును లేక టైటిల్ ను గుర్తించే చట్టబద్ధమైన వ్యవస్థ లేకపోవటం. వారసత్వం, కొనుగోలు, బదిలీ, కేటాయింపు ద్వారా భూమిపై యాజమాన్య హక్కు మార్పిడి జరుగుతుంది. రిజిస్ట్రేషన్ వ్యవస్థ భూమికి సంబంధించిన ఈ బదలాయింపు లావాదేవీలను రిజిస్టర్ చేస్తుంది. అంతేకాని లావాదేవీల ద్వారా పొందిన హక్కును రిజిస్టర్ చేయదు. అందువలన రిజిస్ట్రేషన్ విధానం భూమిపై సంపూర్ణ హక్కుకు రుజువు కాదు. అందుకే ఒకరు భూమిని కొని రిజిస్టర్ చేయించుకుంటే అదే భూమిని మరొకరు రిజిస్టర్ చేయించుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో 'డబుల్ రిజిస్ట్రేషన్' అనే సమస్య ఎక్కువగా వింటున్నాం. 'లాండ్ టైటిలింగ్ చట్టం -2022' ఈ సమస్యకు పరిష్కారం.

పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్, 1బీ ఆడంగల్, మరే ఇతర రెవెన్యూ రికార్డులు కూడా భూమిపై యజమానికి ఉన్న యాజమాన్య హక్కును నిరూపించే పత్రాలు కావు (పి. కిశోర్ కుమార్ వర్సెస్ విట్టల్ కె పట్కర్, 2023). రెవెన్యూ రికార్డుల్లో వివరాలు పొందుపరచే 'మ్యుటేషన్' కేవలం భూమిశిస్తు కట్టటానికి ఉపయోగపడే పత్రం. ఈ మ్యుటేషన్ వలన భూమిపై హక్కులు కల్పించబడవు, ధ్రువీకరించబడవు (సవర్ణి వర్సెస్ ఇందర్ కౌర్, 1996). ఆంధ్ర ప్రదేశ్ (భూమి హక్కులు మరియు పట్టాదార్ పాస్ పుస్తకాలు) చట్టం, 1971 చట్టబద్ధంగా భూములకు సంబంధించిన హక్కుల రికార్డులను తయారు చేయడానికీ, ఆ రికార్డులను నిర్వహించడానికీ ఉద్దేశించిందే కాని యజమానికి భూమిపైన ఉన్న హక్కులను ధ్రువీకరించదు (సీతారామ్ పాటిల్ వర్సెస్ రాంచంద్ర నాగో పాటిల్, (1977). పట్టాదారు పాస్ బుక్ కూడా యాజమాన్య హక్కును నిర్ధారించదు (గౌసియా బేగమ్ వర్సెస్ బసిరెడ్డి రుక్మిణమ్మ, 2013). ఈ దేశంలో ఏ రెవెన్యూ రికార్డు కూడా భూమిపైన యజమానికి వున్న హక్కును లేదా టైటిల్‌ను సంపూర్ణంగా నిర్ణయించదు, నిర్ధారించదు.

భూమిపైన యజమానులకు ఉన్న హక్కులను లేక టైటిల్ కాపాడే విధంగా, భూ యజమానికి ఉన్న హక్కును ధ్రువీకరించి, హక్కు భద్రతకు హామీని ఇచ్చే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 'లాండ్ టైటిలింగ్ చట్టం' చేసింది. ఇది విప్లవాత్మకమైనది. భారత దేశంలో భూ యజమాని హక్కు(టైటిల్)ను చట్టబద్ధంగా గుర్తించిన మొట్ట మొదటి చట్టం ఇది. ఈ చట్టం లాండ్ టైటిలింగ్ అథారిటీనీ, స్థిరాస్తిపై హక్కునూ రిజిస్టర్ చేసే వ్యవస్థనూ ఏర్పాటు చేసి, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిని నియమిస్తుంది. ఈ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతంలో ఉన్న భూమి వివరాలకు సంబంధించిన రికార్డును సిద్ధం చేసి, స్థిరాస్తి గుర్తింపు సంఖ్య కేటాయించి, దాని సరిహద్దులతో రికార్డ్‌లో నమోదు చేసుకోవాలి. ఈ రికార్డులు మూడు రకాలు. 1. రికార్డు ఆఫ్ టైటిల్ 2. రికార్డు ఆఫ్ చార్జ్ 3. వివాదాలలో వున్న భూమి రికార్డు. ప్రారంభంలో తాత్కాలిక టైటిల్ రికార్డును సిద్ధంచేసి, నోటిఫై చేసి, భూ హక్కుదారులకు ఆ రికార్డు పైన వున్న అభ్యంతరాలను స్వీకరించి, ఆ అభ్యంతరాలను నివృత్తి చేస్తారు. ఏ అభ్యంతరం లేని భూముల టైటిల్‌ను రికార్డు ఆఫ్ టైటిల్‌లో నమోదు చేస్తారు. ఈ రికార్డులో నమోదు చేసిన రెండు



సంవత్సరాల తరువాత ఆ భూమిపై ఉన్న హక్కు యజమాని సంపూర్ణ హక్కుగా గుర్తించబడుతుంది. భూమికి సంబంధించి సివిల్ కోర్టులో లేక రెవెన్యూ కోర్టులో అయినా కేసు వుంటే, దాని తీర్పు ప్రకారం రెండు సంవత్సరాల తరువాత కూడా హక్కును నమోదు చేస్తారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న అన్ని రెవెన్యూ రికార్డుల స్థానంలో ఒకే ఒక్క రికార్డు 'రికార్డు ఆఫ్ టైటిల్' అమలులోకి వస్తుంది. ఈ రికార్డు భూ యజమానికి వున్న హక్కును సంపూర్ణ హక్కుగా ఈ చట్టం గుర్తిస్తుంది. భారత దేశంలో భూ యజమాని హక్కును (టైటిల్) చట్టబద్ధంగా గుర్తించిన మొట్టమొదటి చట్టం ఇది.

చట్టంలోని సెక్షన్ 38... భూమి టైటిల్ హక్కుకు సంబంధించిన వివాదాలను సివిల్ కోర్ట్ పరిధి నుండి మినహాయించి, రెవెన్యూ కోర్ట్‌కు బదలాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తమవుతున్నది. ఈ సెక్షన్ రాజ్యాంగ బద్ధతను గూర్చిన వివాదం ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థాన పరిధిలో వుంది. సివిల్ కోర్ట్ అధికారాలను కొనసాగిస్తూ మధ్యంతర వుత్తర్వులు వెలువరించింది హైకోర్ట్. మరో వివాదాస్పద అంశం సెక్షన్ 14 ప్రకారం టైటిల్ రిజిస్టర్‌లో నమోదు కాబడిన లేక నమోదుకాని భూములకు సంబంధించి అభ్యంతరాలు వున్నట్లయితే, సంబంధిత వ్యక్తులు టైటిల్ రిజిస్ట్రేషన్ అప్పిలేట్ అధికారికి అర్జీ పెట్టుకోవాలి. రెవెన్యూ అధికారి అప్పిలేట్ అధికారిగా వుంటాడు కాబట్టి ఈ చట్టం దుర్వినియోగం అవుతుంది అనేది ఒక వాదన. సివిల్ కోర్టులో భూవివాద పరిష్కారం ఆలస్యం అవుతుంది అని ఈ విధానాన్ని ఈ చట్టంలో అమలు చేశారు.

రెవెన్యూ న్యాయస్థానాలు ఈ చట్టంలో కొత్తగా ఏర్పాటు చేసినవి కావు. అనేక ఏళ్లుగా అమలులో వున్న ఈ రెవెన్యూ కోర్టులను ఎప్పుడు ప్రజలు, న్యాయవాదులు వ్యతిరేకించలేదు. అమలుచేసే అధికారులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తారనే అభియోగంతో చట్టాన్ని కొట్టివేయటం న్యాయ శాస్త్ర ప్రాథమిక సూత్రానికి వ్యతిరేకం.

భూమిని కొనుగోలు చేసినప్పుడు ఆ కొనుగోలు లావాదేవీలను రిజిస్టర్ చేయించినట్లే, సంబంధిత అధికారి దగ్గర హక్కును లేక టైటిల్ ను కూడా రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ విధానం భూ యజమానికి వున్న భూమిపై వున్న హక్కుకు రక్షణ, భద్రత. కొనిన స్థలం చుట్టూ కంచ వేయించు, గోడ కట్టు అని మన శ్రేయోభిలాషులు చేసే హెచ్చరికలు ఇక అవసరం లేదు. స్థిరాస్తిని టైటిల్ రికార్డులో నమోదు చేసిన తరువాత, హక్కును కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే. ఈ దేశంలో భూమి కొని దానిని టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేసుకొని విదేశాలకు వెళ్ళి ఎన్ని సంవత్సరాల తరువాత తిరిగి భారతదేశానికి వచ్చినా, వారి భూమి అన్యాక్రాంతం కాదు. ముఖ్యంగా ఈ చట్టం 'సెకండ్ రిజిస్ట్రేషన్' సమస్యకు పరిష్కారం. దీనికి కారణం భూమి కొనిన యజమాని హక్కుకు ఈ చట్టం ప్రభుత్వాన్నే కాపలాదారునిగా చేస్తుంది. ప్రభుత్వం భూమిని పరిరక్షించటంలో విఫలమైనా, టైటిల్‌కి సంబంధించి సమస్య వచ్చినా భూమి యజమానికి ప్రభుత్వం బీమా చెల్లిస్తుంది.

రెవెన్యూ రికార్డు లేకుండా చాలా కాలంగా భూమిని పండించుకుంటున్న బలహీన వర్గాలకు పంపిణీ చేసిన భూమిని కూడా వెంటనే రికార్డు ఆఫ్ టైటిల్‌లో నమోదు చేయాలి. వారి హక్కుకు భద్రత మరియు బీమా కల్పించాలి. ఈ చట్టం అమలు వలన బలహీన వర్గాల ప్రజలకు వారి అనుభవంలో వున్న భూమికి, వారికి బదలాయించే భూమి హక్కుకు భద్రత కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుంది. ఆ విధంగా పేద, బలహీన వర్గాల వారికి కూడా ఈ చట్టం వలన మేలు జరుగుతుంది.

వ్యాసకర్త పూర్వ సహాయ సంచలకులు, ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ । 98857 20777

గ్రహం అనుగ్రహం శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, తిథి: శు.పాడ్యమి ఉ.7.10 వరకు, తదుపరి విదియ, నక్షత్రం: కృత్తిక ప.1.07 వరకు, తదుపరి రోహిణి, వర్జ్యం: తె.4.15 నుండి 6.20 వరకు, దుర్ముహూర్తం: ఉ.9.47 నుండి 10.38 వరకు, తదుపరి ప.2.54 నుండి 3.43 వరకు, అమృత ఘడియలు: ప.10.46 నుండి 12.10 వరకు ; రాహుకాలం: ప.1.30 నుండి 3.00 వరకు, యమగండం: ఉ.6.00 నుండి 7.30 వరకు, సూర్యోదయం: 5.34, సూర్యాస్తమయం: 6.17.

క్లుప్తంగా...

అగ్రస్థానంలో కేశవరెడ్డి విద్యాసంస్థలు

- ఫౌండర్ చైర్మన్ ఎస్.కేశవరెడ్డి

సాక్షి ప్రతినిధి, కడప: కేశవరెడ్డి విద్యాసంస్థలు అగ్రస్థానంలో నిలుస్తున్నాయని ఆ సంస్థల ఫౌండర్ చైర్మన్ ఎస్.కేశవరెడ్డి తెలిపారు. అన్ని ఒడిదుడుకులు అధిగమించి అత్యున్నతస్థాయి ప్రమాణాలతో విద్యను అందిస్తున్నాయని వివరించారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సైతం తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో 10/10 జీపీఏలతో ముందంజలో ఉండడమే దీనికి నిదర్శనమన్నారు. చక్కటి విద్యాప్రమాణాలే కాకుండా పటిష్టమైన ఐఐటీ, మెడిసిన్ ఫౌండేషన్ అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక విద్యాసంస్థ కేశవరెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. భవిష్యత్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లో పాఠశాల విద్యారంగంలో తమ విద్యాసంస్థలు అగ్రస్థానంలో కొనసాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. 'ఆది, శ్రీచైతన్య యాజమాన్యంతో ప్రాణహాని' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన వార్తపై కేశవరెడ్డి స్పందించారు. ఆ వార్త ఇప్పటిది కాదని, వీడియో నాలుగేళ్ల కిందటిదని ఆయన వివరించారు.

ప్రభుత్వాస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

- ఊపిరితిత్తుల్లో చిక్కుకున్న పన్ను తొలగించిన వైనం



లబ్బీపేట (విజయవాడ తూర్పు): విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో ఈఎన్‌టీ విభాగ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈఎన్‌టీ విభాగాధిపతి డాక్టర్ కొణిదె రవి తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన 65 ఏళ్ల సాంబశివరావు తీవ్రమైన దగ్గు, ఆయాసంతో ప్రభుత్వాస్పత్రికి వచ్చారు. ఆయనను ఈఎన్‌టీ వైద్యులు పరీక్షించి వివరాలు తెలుసుకున్నారు. రోగి పై దవడ పన్ను తొలగించే సమయంలో అది ఊడి ఊపిరితిత్తుల్లోకి జారినట్లు నిర్ధారించామని డాక్టర్ రవి తెలిపారు. దీంతో ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులో ఉన్న ఖరీదైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన బ్రాంకోస్కోప్ ద్వారా కుడి ఊపిరితిత్తిలో చిక్కుకున్న పంటిని చాకచక్యంగా బయటకు తీసినట్లు వివరించారు. ఈ రకమైన ఆపరేషన్‌ను నిర్వహించడంతో మత్తు విభాగం వైద్యులు కూడా రోగికి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

'వివేకా హత్యకేసు'పై పిల్ తిరస్కరణ

- కడప కోర్టులో విచారణ జరుగుతుండగా ఎలా పిల్ వేస్తారన్న హైకోర్టు ధర్మాసనం

సాక్షి, అమరావతి: మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఆ కేసు గురించి పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, మీడియా కూడా వాటిని ప్రముఖంగా ప్రచురిస్తోందని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకునేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్‌ను) హైకోర్టు తోసిపుచ్చింది. కడప జిల్లా కోర్టు విచారిస్తున్న ఈ అంశంపై పిల్ దాఖలు చేయడం ఏమిటని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఇది పిల్ కిందకు రాదంటూ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఎన్నికల వేళ వివేకానందరెడ్డి హత్యకేసు నుంచి లబ్ధిపొందేందుకు ఆ కేసు గురించి షర్మిల, సునీత ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, మీడియా కూడా అడ్డగోలుగా వార్తలు ప్రచురిస్తోందని, వీరిని నియంత్రించే విషయంలో ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ఎయిర్‌ఫోర్స్ మాజీ అధికారి చిర్రా శ్రీనివాస రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.

జగన్ రివర్స్ టెండరింగ్‌ని ఎందుకు అడ్డుకోలేదు?

- ప్రధాని మోదీని ప్రశ్నించిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: జగన్ రివర్స్ టెండరింగ్‌ను అడ్డుకోకుండా, పోలవరం ప్రాజెక్టు వినాశనానికి నాంది పలికి ఎత్తుతగ్గించే కుట్రలు కూడా ఎందుకు చేస్తున్నారని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రధాని మోదీని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన మోదీకి రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని చెప్పారు. కడపలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీ ఏపీ ప్రజల మన్‌ కి బాత్ వినాలన్నారు. అందుకు రేడియో గిఫ్ట్‌గా పంపుతున్నట్లు తెలిపారు. విభజన హామీలు నెరవేర్చకుండా పదేళ్లు రాష్ట్రాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్న ప్రధానమంత్రి ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రజల తరఫున చార్జ్‌షీట్ ఇస్తున్నామని, దమ్ముంటే ఏపీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అఫిడవిట్ రాసి ఇవ్వాలని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ చేసిన మోసాలకు 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు తెలిపారు.

మానవాభివృద్ధే నిజమైన అభివృద్ధి

అదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేశారు

- మానవత్వానికి నిలువెత్తు రూపం సీఎం జగన్.. మోసానికి మారు పేరు చంద్రబాబు
- సీఎం జగన్ చేసిన మానవాభివృద్ధి దేశంలో ఎక్కడా జరగలేదు
- తమ్ముడ్ని గెలిపించాలని ప్రజలనడిగే అర్హత చిరంజీవికి లేదు
- వైఎస్సార్‌సీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళి



సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచారని, ఇంతకంటే అభివృద్ధి ఏముంటుందని వైఎస్సార్‌సీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళి చెప్పారు. అభివృద్ధి అంటే పెద్ద పెద్ద బిల్డింగులు కట్టడం కాదని, మానవాభివృద్ధే నిజమైన అభివృద్ధి అన్న విషయం అర్బన్ ఓటర్లు గుర్తించాలని తెలిపారు. రాష్ట్రంలోని పేదలకు సీఎం జగన్ నవరత్నాల సంక్షేమాన్ని పంచుతూ వారిని ఆర్థికంగా అభివృద్ధి పరిచి, విద్య, ఆరోగ్యం, ఉపాధి, భద్రతతో కూడిన మంచి భవితను అందించారని తెలిపారు. హ్యూమన్ క్యాపిటల్ కంటే గొప్ప అభివృద్ధి ఏముంటుందని ప్రశ్నించారు. అదే చంద్రబాబు దృష్టిలో పేదలంటే ఐదేళ్లకో సారి ఓట్లు అమ్ముకునే జీవచ్ఛవాల్లాంటి వారని చెప్పారు. సంపద సృష్టిస్తాం అనే చంద్రబాబు.. ఆయన సీఎం అయినప్పటి నుంచి దిగేవరకు ప్రతి బడ్జెట్‌లో రెవెన్యూ లోటు కనిపిస్తుందని, మరి సంపద ఎక్కడ సృష్టించాడని ప్రశ్నించారు. వైఎస్ జగన్ మానవత్వానికి నిలువెత్తు రూపమైతే, మోసానికి మారుపేరు చంద్రబాబు అని అన్నారు. పోసాని బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'పేదలకు ఇచ్చే స్కీములు పప్పుబెల్లాలు కావు. అవి హ్యూమన్ క్యాపిటల్. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ ఖజానా సొమ్మును పేదలకు పప్పుబెల్లాల్లా పంచడం ఎంతవరకు సబబు అని నన్ను కొందరు అడిగారు. సీఎం జగన్ ప్రభుత్వ ఖజానా ధనాన్ని పేద ప్రజలకు పంచకపోతే ఈ పాటికి చంద్రబాబులాంటి అవినీతిపరుల చేతుల్లో పేదవాళ్ళు నాశనమైపోయుండేవారని నేను వారికి చెప్పాను. ఎందుకంటే.. చంద్రబాబుకు పేదవాళ్లను ఇంకా పేదవాళ్లుగా మిగల్చడమే తెలుసు. అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించేవారికి నా సమాధానం ఏమిటంటే.. ఎత్తైన సిమెంట్ స్తంభాలతో, పెద్ద పెద్ద బిల్డింగులతో అభివృద్ధి ఏమీరాదు. మానవాభివృద్ధి జరగాలి. మనిషనేవాడు జీవచ్ఛవం స్థాయి నుంచి తానొక మనిషిని అని రోడ్డు మీదకొచ్చి చెప్పుకోగలగాలి. ఈ పరిస్థితి చంద్రబాబుకు చేతగానిది. చంద్రబాబుకు తెలిసిందల్లా ఐదేళ్లకోసారి ఎన్నికలనగానే పేదలు, కూలీల దగ్గరకొచ్చి, వారి ఓటుకు విలువ కట్టి, ఓటుకు నోటు పంచడమే' అని చెప్పారు.

అర్బన్ ఓటర్లంతా బాబు మోసాల్ని గుర్తుంచుకోవాలి

'చంద్రబాబు చేసిన మోసాలను అర్బన్ ఓటర్లంతా గుర్తుంచుకోవాలి. సీఎం వైఎస్ జగన్ ఎవరినీ మోసం చేయరన్న విషయాన్ని గుర్తించాలి. ఆయన ఇప్పటివరకు ఎవరినీ దగా చేయలేదు. సీఎం జగన్ పేద, మధ్యతరగతి వర్గాలను అన్ని విధాలుగా పైకి తెచ్చారు. పెత్తందార్లకు సీఎం జగన్ నచ్చడేమో కానీ, పేదలపాలిట ఆయన దేవుడు. మహానేత డాక్టర్ వైఎస్ఆర్ కూడా రైతులు, పేదల పట్ల దేవుడై నిలిచారు కదా? అధికారంలోకి రాగానే రైతుల్ని రుణ విముక్తులను చేశారు. అప్పుడు అందరూ ఆయన్ని అభినందించారు తప్ప పప్పుబెల్లాల్లా పంచిపెట్టారని అనలేదు. ఇప్పుడు సీఎం జగన్ చేసిందీ అదే. ప్రభుత్వం ఉన్నది పేదలను ఆదుకోవడానికే అని నిరూపించారు. ధనవంతులు కొందరు వారి కులాల్లో పేదలను ఆదుకుంటుంటారు. వారి కులాల్లోని పేద పిల్లల చదువులకు డబ్బులిచ్చి ప్రోత్సహిస్తుంటారు. అదే విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పేదల ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేసి, వారి బతుకులు మారుస్తున్నారు. కులం, మతం , ప్రాంతం, రాజకీయం అనేది చూడకుండా ప్రభుత్వ సొమ్మును పేదవాడికి పంచి వారి జీవనప్రమాణాల్ని పెంచడం మంచి సంప్రదాయం. ఓట్ల కోసమే సీఎం జగన్ పేదవాళ్లకు డబ్బులు అకౌంట్లలో వేశారనడం ముమ్మాటికీ తప్పు. గతంలో రూపాయిలో పావలానే పేదవాడికి చేరేది. మిగతాదంతా అవినీతిపరుల జేబుల్లోకి పోయేది. ఇప్పుడు పైసా అవినీతి లేదు. నాలాంటి ఎంతోమంది ధనవంతులకు పేదవాడిని ఆదుకోవాలనే మనసు రావడానికి సీఎం జగనే స్ఫూర్తి' అని చెప్పారు.

ప్రజలకు చిరంజీవి వెన్నుపోటు పొడిచారు

'ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పొలిటికల్ బిజినెస్ మేన్ చిరంజీవి. ప్రజారాజ్యం పార్టీని అమ్మేసుకున్న బిజినెస్‌మేన్ కూడా ఆయనే. ఇప్పుడు తమ్ముడ్ని గెలిపించాలని ప్రజలనడిగే అర్హత చిరంజీవికి లేదు. ఆయనకు రాజకీయం, సినిమా ఒకటే. డబ్బు గానీ, అధికారం గానీ వస్తే చేద్దామని, లేకపోతే ఐదేళ్లు ఖాళీగా ఉండాల్సిన ఖర్మేంటని 18 మంది ఎమ్మెల్యేలను అడ్డంగా అమ్మేసుకుని వెళ్లిపోయిన వ్యక్తి. తప్పు తెలుసుకోని రాజకీయ అనర్హుడు చిరంజీవి' అని పోసాని దుయ్యబట్టారు.

కూటమి చర్యలు అనైతికం

- కొందరు బీఎల్‌ఓలు నిబంధనలు ఉల్లంఘించారు
- ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశాం
- నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి. చిత్రంలో పర్వతరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి

నెల్లూరు (దర్గామిట్ట): కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్నికల వేళ అక్రమాలకు పాల్పడుతున్నాయని నెల్లూరు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విజయసాయిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో కొందరు కూటమి పార్టీ నాయకులు పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించి నిబంధనలు ఉల్లంఘించారని చెప్పారు. టీడీపీ సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ అనుచరుడు పట్టాభిరామిరెడ్డి లాంటి వ్యక్తులు పోలింగ్ జరిగే చోటుకు వెళ్లారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో కొందరు బీఎల్‌ఓలు నిబంధనల్ని ఉల్లంఘించారని తెలిపారు. కొందరు అధికారులు కూటమికి కొమ్ము కాస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నెల్లూరు రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్‌కు ఆధారాలతో ఫిర్యాదు చేశామని చెప్పారు. ఏడుగురు సిబ్బందిపై ఫిర్యాదు చేస్తే ఒకరి మీద చర్య తీసుకున్నారని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికల్లో అక్రమాలకు కొమ్ముకాస్తున్న అధికారులపై ఆధారాలను సేకరిస్తున్నామన్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ రౌడీలని.. వీరికి కొందరు పోలీసులు కొమ్ము కాస్తున్నారని చెప్పారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా ఆయనకు తనవంతు సాయం అందిస్తున్నారన్నారు.

డబ్బులతో గెలవచ్చనుకుంటున్నారు

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో చంద్రబాబు డబ్బున్న వాళ్లకే టిక్కెట్లు ఇచ్చారని మండిపడ్డారు. డబ్బులతో గెలవ వచ్చని వాళ్లు భావిస్తున్నారన్నారు. ఓటుకు రూ.5 వేలు ఇచ్చి దాంతో గెలుస్తానని నారాయణ ధీమా వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల కోసం 1,200 మంది రౌడీలను, నారాయణ సిబ్బంది, విజయవాడ, హైదరాబాద్ నుంచి తీసుకొచ్చారన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

ఆగిరిపల్లి/ పాలకొల్లు అర్బన్: ఏలూరు జిల్లా ఆగిరిపల్లి, చిన్న ఆగిరిపల్లి, కొత్త ఈదర టీడీపీ, బీజేపీకి చెందిన 50 కుటుంబాలు నూజివీడు ఎమ్మెల్యే మేకా అప్పారావు సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు 18వ వార్డు రాజీవ్‌నగర్‌కి చెందిన 70 మంది యువజనులు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.అలాగే, యలమంచిలి మండలం లక్ష్మీపాలెంలో టీడీపీ, జనసేనలకు చెందిన నాయకులు కూడా పార్టీలో చేరారు.



ఎమ్మెల్యే ప్రతాప్ సమక్షంలో చేరినవారు

షర్మిల, సునీత, బీటెక్ రవిలకు కడప జిల్లా కోర్టు షాక్

- వివేకా హత్యకేసు గురించి మాట్లాడొద్దన్న మధ్యంతర ఉత్తర్వుల ఎత్తివేతకు నో
- ఆ ఉత్తర్వుల ఎత్తివేత కోసం వేసిన పిటిషన్లు కొట్టివేత
- ఒక్కొక్కరికి రూ.10 వేల ఖర్చులు విధించిన న్యాయస్థానం
- మధ్యంతర ఉత్తర్వులను షర్మిల బేఖాతరు చేశారన్న వైఎస్సార్‌సీపీ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం
- వివేకా హత్య గురించి మాట్లాడొద్దని పునరుద్ఘాటన
- ప్రధాన వ్యాజ్యంలో విచారణ జూన్ 19కి వాయిదా



సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, కడప: అడ్డగోలు ఆరోపణలు, దుష్ప్రచారంతో మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసును రాజకీయ లబ్ధికోసం వాడుకుంటున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, టీడీపీ పులివెందుల అభ్యర్థి బీటెక్ రవిలకు కడప జిల్లా కోర్టు మరోసారి గట్టి షాక్ ఇచ్చింది. వివేకా హత్యకేసు సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఆ కేసు గురించి మాట్లాడొద్దని, దుష్ప్రచారం చేయవద్దని చంద్రబాబునాయుడు, లోకేశ్, షర్మిల, సునీత, బీటెక్ రవి, పవన్‌కళ్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు ఆ పార్టీల కేడర్‌ను ఆదేశిస్తూ ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసేందుకు కోర్టు నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ షర్మిల, సునీత, బీటెక్ రవి వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న వివేకా హత్యకేసు గురించి మాట్లాడటానికి వీల్లేదని పునరుద్ఘాటించింది. షర్మిల, సునీత, బీటెక్ రవిలకు ఒక్కొక్కరికి రూ.10 వేలు ఖర్చుల కింద విధించింది. ఆ మొత్తాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని వారిని ఆదేశించింది. ఈ మేరకు జిల్లా జడ్జి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. విచారణను జూన్ 19కి వాయిదా వేశారు.

తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారంపై వైఎస్సార్‌సీపీ న్యాయపోరాటం

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రోద్బలంతో వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై షర్మిల, పురందేశ్వరి, పవన్‌కళ్యాణ్, లోకేశ్, వివేకా కుమార్తె సునీతారెడ్డి తదితరులు చేస్తున్న దుష్ప్రచారంపై వైఎస్సార్‌సీపీ కడప జిల్లా కోర్టులో దావా వేసింది. తమ పార్టీతోపాటు పార్టీ అధ్యక్షులు జగన్, కడప ఎంపీ అభ్యర్థితోపాటు పార్టీకి చెందిన వారిపై పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం, అనుచిత వ్యాఖ్యలు చేయకుండా షర్మిల, చంద్రబాబు, సునీతారెడ్డిలను నిరోధించాలంటూ వైఎస్సార్‌సీపీ కడప జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారించిన జిల్లా కోర్టు.. వైఎస్ వివేకా హత్యకేసు విచారణ హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్నందున వైఎస్ అవినాశ్‌రెడ్డిని హంతకుడిగా ఆరోపిస్తూ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని చంద్రబాబు, షర్మిల, సునీత, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి, బీటెక్ రవి తదితరులను ఆదేశిస్తూ గతనెలలో తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. అవినాశ్‌రెడ్డిని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రక్షిస్తున్నారంటూ చేస్తున్న దుష్ప్రచారాన్ని కూడా ఆపాలని తేల్చిచెప్పింది. జగన్‌మోహన్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డిలపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాల నుంచి తక్షణమే తొలగించాలని ఆదేశించింది.

కడప కోర్టులోనే తేల్చుకోవాలన్న హైకోర్టు ధర్మాసనం

జిల్లా కోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాలంటూ షర్మిల, సునీత, బీటెక్ రవి హైకోర్టును ఆశ్రయించారు. అదే సమయంలో మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ కడప జిల్లా కోర్టులో వేర్వేరుగా అనుబంధ పిటిషన్లు వేశారు. షర్మిల తదితరుల వ్యాజ్యాలపై విచారించిన హైకోర్ట్ ధర్మాసనం కడప కోర్టు ఉత్తర్వుల్లో జోక్యానికి నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వుల ఎత్తివేత కోసం కడప కోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన నేపథ్యంలో అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. షర్మిల తదితరుల అనుబంధ వ్యాజ్యాలపై కడప జిల్లా కోర్టు మూడు రోజులుగా విచారిస్తోంది. వైఎస్సార్‌సీపీ తరఫున పిటిషన్ వేయడంపై షర్మిల తదితరుల న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. తమ వ్యాఖ్యల వల్ల నష్టం వాటిల్లిందని భావిస్తే జగన్‌మోహన్‌రెడ్డి లేదా అవినాశ్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయాలే తప్ప పార్టీ జిల్లా అధ్యక్షుడు కాదని చెప్పారు. ఈ వాదనలను వైఎస్సార్‌సీపీ న్యాయవాదులు ఎం.నాగిరెడ్డి, కె.సుదర్శన్‌రెడ్డి తోసిపుచ్చారు. తాము ఇచ్చిన ఆధారాలతో సంతృప్తి చెందినందునే కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందని చెప్పారు. చంద్రబాబు, షర్మిల, సునీత తదితరుల తప్పుడు ఆరోపణలు ప్రజల్లోకి వెళితే ఓట్లపరంగా వైఎస్సార్‌సీపీకి నష్టం కలుగుతుందని, అందుకే పార్టీ తరఫున పిటిషన్ వేశామని తెలిపారు. వివేకా హత్యకేసు గురించి మాట్లాడవద్దని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన తరువాత కూడా షర్మిల తదితరులు ఆ కేసు గురించి మాట్లాడారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో బుధవారం జిల్లా జడ్జి కోర్టు హాల్లోనే ఉత్తర్వులను వెలువరించారు. నాగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి వాదనలతో జడ్జి ఏకీభవించారు. మధ్యంతర ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ షర్మిల ఆ కేసు గురించి మాట్లాడారన్న వారి వాదనను పరిగణనలోకి తీసుకున్నారు. మధ్యంతర ఉత్తర్వుల ఎత్తివేతకు నిరాకరిస్తూ.. షర్మిల, సునీత, బీటెక్ రవి దాఖలు చేసిన అనుబంధ పిటిషన్లను కొట్టేశారు.

షర్మిలా.. మా బకాయిలిచ్చేయ్!

- వైఎస్సార్ జిల్లా గుర్రాలచింతలపల్లెలో నిలదీసిన స్థానికులు
- అనిల్‌కుమార్ పేరు చెప్పి కొండలరావు మైనింగ్ వాహనాలను బాడుగకు తీసుకున్నాడు
- గట్టిగా అడిగితే మీ పేరు చెప్పి బెదిరిస్తున్నాడు
- దాదాపు రూ.4 కోట్లు ఎగ్గొట్టారు
- తమకు న్యాయం చేయాలంటూ షర్మిలను డిమాండ్ చేసిన బాధితులు



సాక్షి ప్రతినిధి, కడప: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ జిల్లా గుర్రాలచింతలపల్లెకు వచ్చిన ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలను స్థానికులు అడ్డుకున్నారు. అనిల్‌కుమార్ స్నేహితుడినంటూ కొండలరావు అనే వ్యక్తి తమను మోసం చేశాడని మండిపడ్డారు. మైనింగ్ వాహనాలు బాడుగకు తీసుకొని.. దాదాపు రూ.4 కోట్ల వరకు బకాయి పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డబ్బుల గురించి కొండలరావును ప్రశ్నిస్తే 'ఇది షర్మిల కంపెనీ' అంటూ బెదిరిస్తున్నాడని వాపోయారు. వెంటనే తమ బకాయి డబ్బులివ్వాలని నిలదీశారు. వివరాలు.. వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం చాబలి గ్రామంలో బెనిటా ఇండస్ట్రీస్ లిమిటెడ్ పేరిట 163 ఎకరాల్లో ఐరన్ ఓర్ లీజు లభించింది. వేణుగోపాల్ డైరెక్టర్‌గా ఉన్న ఆ కంపెనీ 203, ఆదిత్య ఎలైట్, బి.ఎస్.మక్తా, సోమాజిగూడ, హైదరాబాద్ అడ్రస్‌లో ఉంది. ఏపీఆర్ 2278 నంబర్‌తో మంజూరైన లీజు గడువు 2024 నవంబర్ 9వ తేదీ వరకు ఉంది. ఈ ఐరన్ ఓర్ గనుల్లో పదేళ్లుగా జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలను స్థానికంగా కొండలరావు అనే వ్యక్తి చూసేవాడు. అతను షర్మిల భర్త అనిల్‌కుమార్‌కు స్నేహితుడిగా చెప్పుకుంటూ.. స్థానికంగా పరిచయాలు పెంచుకున్నాడు. ఇక్కడి వారి నుంచి టిప్పర్లు, ట్యాంకర్లు, బుల్‌డోజర్లు తీసుకొని మొదట్లో నెలవారీ బాడుగలు సక్రమంగా చెల్లించేవాడు. ఆ తర్వాత బకాయిలు పెండింగ్ పెడుతూ వచ్చాడు. అవి కోట్లాది రూపాయలకు చేరుకోవడంతో స్థానికులు డబ్బుల గురించి కొండలరావును అడగడం మొదలుపెట్టారు. అతను పట్టించుకోకపోవడంతో రెండేళ్ల క్రితం మాచునూరు గ్రామస్తులు కంపెనీ ప్రాంగణంలో ధర్నా చేశారు. అప్పట్లో సగం డబ్బులు చెల్లించి.. మిగిలినవి తర్వాత ఇస్తానని చెప్పాడు. అనంతరం ఆ డబ్బుల గురించి నిలదీయగా.. 'షర్మిల కంపెనీ ఇది. తమాషా చేస్తున్నారా.. డబ్బులిస్తాం. వెయిట్ చేయండి' అంటూ బెదిరించాడు. ఈ నేపథ్యంలో ఆరు నెలల నుంచి కొండలరావు కంపెనీ వైపు రావడమే మానేశాడు. ట్రాన్స్‌పోర్ట్, టిప్పర్లు, ట్యాంకర్లు, బుల్‌డోజర్లు.. ఇలా బాడుగకు ఇచ్చిన అందరివీ కలిపి దాదాపు రూ.4 కోట్లకు పైబడి ఎగ్గొట్టినట్లు బాధితులు వాపోయారు.

మాకు న్యాయం చేయండి..

ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన షర్మిలను బాధితులు గౌరీశంకర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి నిలదీశారు. ఆమె స్పందిస్తూ.. తనకు ఆ కంపెనీతో సంబంధం లేదని స్పష్టం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

షర్మిల, అనిల్ పేర్లు చెప్పడం వల్లే ఇన్నాళ్లు ఆగాం



బెనిటా మైన్స్‌లో టిప్పర్లు, బుల్‌డోజర్లు, ట్యాంకర్లు బాడుగకు పెట్టుకొని బకాయిలివ్వలేదు. 6 నెలలుగా కొండలరావు ఇక్కడికి రావడం లేదు. వైఎస్ కుటుంబానికి విధేయులమైన మేము షర్మిల, అనిల్ వల్లే ఇంతకాలం కొండలరావు ఏం చెప్పినా భరించాం. అదే విషయాన్ని షర్మిల దృష్టికి తీసుకెళ్లాం. నా ఒక్కడికే రూ.6.5 లక్షలు చెల్లించాల్సి ఉంది. మహేశ్వరరెడ్డితో కలిపి రూ.11 లక్షలు ఇవ్వాలి. మాచునూరు, ఆర్వేటిపల్లె చాబలి, రాజంపేట, ఇతర ట్రాన్సుపోర్టర్లు అందరికీ బకాయి పెట్టారు. దాదాపు రూ.4 కోట్లకు పైగా ఇవ్వాల్సి ఉంది. షర్మిల, అనిల్ పేర్లు చెప్పి బెదిరించారు. లేదంటే మైనింగ్ కార్యకలాపాలను అడ్డుకొని బకాయిలు రాబట్టుకునేవాళ్లం.
– గౌరీశంకర్‌రెడ్డి, గుర్రాలచింతలపల్లె

అమెరికాలో ఉద్యోగాలకు 24 మంది ఎంపిక

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన 24 మంది విద్యార్థులకు అమెరికాకు చెందిన యునైట్ సంస్థలో ఉద్యోగాలు లభించాయి. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల నుంచి నలుగురు, మహిళా ఇంజినీరింగ్ కళాశాల నుంచి ఆరుగురు, ఏయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి 14 మంది విద్యార్థులను ఈ సంస్థ ఎంపిక చేసింది. వీరికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో యునైట్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీధర్ అబ్బవరం నియామక పత్రాలు అందజేశారు.

ప్రజలు మార్పును కోరుకుంటున్నారు



ఇంటర్వ్యూ

అబద్ధాలు, మోసపూరిత విధానాలతో దేశ ప్రజలు విసుగెత్తిపోయారు

ప్రధాని నరేంద్ర మోదీకి ధైర్యం ఉంటే ప్రజల సమస్యలపై మాట్లాడాలి

ఇంటర్వ్యూలో ప్రియాంక గాంధీ

రాయ్‌బరేలీ: కేంద్ర ప్రభుత్వ పెద్దలు చెబుతున్న అబద్ధాలు, మోసపూరిత విధానాలతో దేశ ప్రజలు విసుగెత్తిపోయారని, వారంతా మార్పును కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల సమస్యలు, రైతన్నలు వెతలు, నిరుద్యోగుల దుర్భర బతుకుల గురించి మాట్లాడకుండా, కేవలం అనవసర విషయాలు మాత్రమే మాట్లాడుతున్నారని విమర్శించారు. గతంలో జరిగిన పరిణామాలపై వాస్తవాల ఆధారంగా కాకుండా కేవలం సొంత ఊహలపై ఆధారపడి ఎన్నికల ప్రసంగాలు చేస్తున్నారని, ప్రజలంటే ఆయనకు గౌరవం లేదని తప్పుపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గంలో తన సోదరుడు రాహుల్ గాంధీ విజయం కోసం శ్రమిస్తూ ఎన్నికల ప్రచారంలో తీరికలేకుండా ఉన్న ప్రియాంక గాంధీ బుధవారం పీటీఐ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రధాని మోదీకి నిజంగా ధైర్యం ఉంటే దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగం కష్టాలపై మాట్లాడాలని సవాలు విసిరారు. ప్రియాంక ఇంకా ఏం చెప్పారంటే..

బీజేపీ అంచనాలు తల్లకిందులే..

మీడియాలో గానీ, రాజకీయ ప్రచార వేదికలపై గానీ ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదు. తమ కష్టనష్టాలపై చర్చ జరగాలని, పరిష్కార మార్గాలు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. నిరుద్యోగాన్ని రూపుమాపడానికి, ధరలు తగ్గించడానికి, రైతులు, కార్మికుల సంక్షేమానికి, తమ కష్టాలు కడతేర్చడానికి ప్రభుత్వం ఏం చేసిందో తెలుసుకోవాలని వారు ఆశిస్తున్నారు. దేశంలో 'మార్పు' గాలులు బలంగా వీస్తున్నాయి. ఎన్డీయేకు 400 సీట్లు, బీజేపీకి సొంతంగా 370 వస్తాయని ఆ పార్టీ నేతలు అంటున్నారు. చివరకు వారి అంచనాలన్నీ తల్లకిందులవుతాయి.

మోదీ సమాధానం చెప్పగలరా?

దేశంలో నిరుద్యోగం గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. ప్రధాని మోదీ ఈ సమస్యను పట్టించుకోకుండా, కాంగ్రెస్ వస్తే ప్రజల ఆస్తులు లాక్కుంటారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం ఏయే సంస్థలను నిర్మించిందో, ఏయే పథకాలను సొంతంగా ప్రారంభించిందో నరేంద్ర మోదీ చెప్పగలరా? కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన పథకాల పేర్లు మార్చడం తప్ప ఆయన చేసిందేముంది?

రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం..

ఈ ఎన్నికల్లో 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలే ప్రకటిస్తున్నారు. వారి ఆటలు సాగనివ్వం. రాజ్యాంగాన్ని కచ్చితంగా కాపాడుకుంటాం. మనకు ఓటు హక్కు రాజ్యాంగమే ఇచ్చింది. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు రాజ్యాంగమే ఇచ్చింది. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగమే బలోపేతం చేసింది. రాజ్యాంగాన్ని మార్చేసి, ప్రజల హక్కులు కాలరాస్తామంటే మేము సహించబోము.

ప్రధానమంత్రి కాబట్టి నవ్వలేకపోతున్నాం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల ఇళ్లు, బంగారం, భూములు, గేదెలు దోచుకుంటారని ప్రధానమంత్రి అంటున్నారు. నిజంగా ప్రధానమంత్రి కాకుండా ఇంకెవరైనా ఇలాంటి మాటలు మాట్లాడితే బిగ్గరగా నవ్వుకునేవాళ్లం. ప్రధానమంత్రి పదవికి గౌరవం ఇవ్వాలి కాబట్టి దురదృష్టవశాత్తూ నవ్వుకోలేకపోతున్నాం. అబద్ధాలను కూడా నిజాలుగా ప్రజలను నమ్మించడంలో నరేంద్ర మోదీ ఆరితేరిపోయారు.



ఎన్నికల విచిత్రం

ముంబై నార్త్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ బుధవారం స్థానికంగా రోడ్ షో చేపట్టారు. ఆయనకు మద్దతుగా ప్రధాని మోదీ మాస్క్ ధరించి పాల్గొన్న ఓ అభిమాని.

శామ్ పిట్రోడా మరో దుమారం

- దక్షిణ భారతీయులు ఆఫ్రికన్లలా కనిపిస్తారు
- ఈశాన్య ప్రాంతాల ప్రజలు చైనీయుల్లా ఉంటారు
- పశ్చిమ ప్రాంతాల జనం అరబ్బుల్లాగా, ఉత్తరాది ప్రజలు శ్వేతజాతీయుల్లాగా ఉంటారు
- ఓవర్‌సీస్ కాంగ్రెస్ చైర్మన్ వివాదాస్పద వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: అమెరికాలో అమల్లో ఉన్న వారసత్వ పన్ను తనకు బాగా నచ్చిందని, అది న్యాయంగా ఉందని వ్యాఖ్యానించి రాజకీయ వివాదానికి తెరతీసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శామ్ పిట్రోడా ఆ గొడవ సద్దుమణగ ముందే మరో దుమారం సృష్టించారు. దక్షిణ భారతదేశ ప్రజలు ఆఫ్రికన్లలా ఉంటారని ఆయన చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పిట్రోడాను సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తప్పుపట్టారు. తాజాగా ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శామ్ పిట్రోడా మాట్లాడుతూ... భారత్ విభిన్నమైన దేశం అని అభివర్ణిస్తూ కొన్ని పోలికలను ప్రస్తావించారు. అవే ఆయనను ఇప్పుడు ఇరకాటంలోకి నెట్టేశాయి. ''మనది లౌకిక దేశం. బ్రిటిష్ పాలకులపై మన స్వాతంత్ర్య సమరయోధులు సాగించిన పోరాటాల వల్ల భారత్ లౌకిక దేశంగా ఆవిర్భవించింది. ప్రపంచవ్యాప్తంగా మనది ఉత్తమమైన ప్రజాస్వామ్య దేశం. 75 ఏళ్లుగా ప్రజలు సంతోషకరమైన వాతావరణంలో కలిసిమెలిసి జీవిస్తున్నారు. అక్కడక్కడా జరిగిన చిన్నపాటి గొడవలను పక్కనపెడితే ఇక్కడెంతో వైవిధ్యం, భిన్నత్వం కనిపిస్తాయి. భారత్‌లో ఈశాన్య ప్రాంతాల ప్రజలు చైనీయుల్లా, పశ్చిమ ప్రాంతాల జనం అరబ్బుల్లాగా, ఉత్తరాది ప్రజలు శ్వేత జాతీయుల్లాగా, దక్షిణాది ప్రజలు ఆఫ్రికన్లలా కనిపిస్తారు. అది పెద్ద విషయం కాదు. ఏది ఎలా ఉన్నప్పటికీ మనమంతా సోదర సోదరీమణులం. దేశంలోని విభిన్నమైన భాషలు, మతాలు, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను మనం పరస్పరం గౌరవించుకుంటున్నాం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మన మూలాల్లోనే ఉన్నాయి'' అని శామ్ పిట్రోడా చెప్పారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రధాని మోదీ సహా బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. మరోవైపు పిట్రోడా వ్యాఖ్యలతో తమ పార్టీకి సంబంధం లేదని కాంగ్రెస్ వివరణ ఇచ్చింది.

పిట్రోడా రాజీనామా.. ఆమోదించిన అధిష్టానం

తన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీయడంతో శామ్ పిట్రోడా ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ చైర్మన్ పదవికి బుధవారం రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కాంగ్రెస్ అధిష్టానం వెంటనే ఆమోదించింది. రాజీనామా చేయాలన్నది పిట్రోడా సొంత నిర్ణయమని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ చెప్పారు.

'ఇండియా' కూటమి సిగ్గు పడాలి

నిర్మల ధ్వజం

న్యూఢిల్లీ: పిట్రోడా వ్యాఖ్యలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఖండించారు. ''నేను దక్షిణ భారతదేశం నుంచి వచ్చా. నేను భారతీయురాలిగా కనిపిస్తా. నా బృందంలో ఈశాన్య రాష్ట్రాలకు చెందినవారు సైతం సభ్యులుగా ఉన్నారు. వారంతా భారతీయులుగానే కనిపిస్తారు. నా సహచరులైన పశ్చిమ ప్రాంతాల ప్రజలు కూడా భారతీయులుగానే కనిపిస్తారు. రాహుల్ గాంధీకి గురువైన ఓ జాత్యహంకారికి మాత్రం భారతీయులు ఆఫ్రికన్లు, చైనీయులు, అరబ్బులు, శ్వేతజాతీయులుగా కనిపిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల అసలు రంగు బయటపడింది. అందుకు వారికి కృతజ్ఞతలు చెప్పాలి. విపక్ష 'ఇండియా' కూటమి సిగ్గు పడాలి'' అని నిర్మలా సీతారామన్ ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోనియా గాంధీ కుటుంబంతో పిట్రోడాకు దశాబ్దాలుగా అనుబంధం ఉందని చెప్పారు. పిట్రోడాను ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ చైర్మన్ పదవి నుంచి తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. దక్షిణ భారత ప్రజలను ఆఫ్రికన్లతో పోలుస్తూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై నాలుగు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించాలని అన్నారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడు భారతదేశ ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలను హేళన చేస్తూ మాట్లాడుతుంటారని, దీని వెనుక శామ్ పిట్రోడా సలహాలు ఉంటాయని రాజీవ్ చంద్రశేఖర్ ఆరోపించారు.

దురదృష్టకరం: జైరామ్ రమేశ్

శామ్ పిట్రోడా వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ స్పందించారు. ఇండియాలోని వైవిధ్యాన్ని వర్ణిస్తూ పిట్రోడా ప్రస్తావించిన పోలికలు దురదృష్టకరమని పేర్కొన్నారు. అవి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని చెప్పారు. పిట్రోడా అభిప్రాయాలతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

మూడోదశ పోలింగ్ 65.68 శాతం

న్యూఢిల్లీ: సవరించిన గణాంకాల ప్రకారం మూడోదశ లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ దాదాపు 65.68 శాతమని ఎన్నికల కమిషన్ తెలిపింది. బుధవారం రాత్రి 10 గంటల వరకు అందిన వివరాల మేరకు 65.68 శాతం వచ్చిందని, ఈ గణాంకాలను సిబ్బంది అప్‌డేట్ చేస్తూనే ఉంటారని వివరించింది. మూడోదశలో మంగళవారం 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 93 సీట్లకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.

65 ఏళ్లలో 7.8 శాతం తగ్గిన హిందూ జనాభా

న్యూఢిల్లీ: భారత్‌లోని హిందువుల జనాభా తగ్గుతోందని, మైనార్టీల జనాభా క్రమంగా పెరుగుతోందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి అధ్యయనంలో తేలింది. 1950 నుంచి 2015 మధ్య దేశంలోని మొత్తం జనాభాలో హిందువుల జనాభా 7.8 శాతం తగ్గినట్లు వెల్లడయ్యింది. 1950లో దేశ జనాభాలో హిందువులు 84 శాతం మంది ఉండగా, 2015 నాటికి దాదాపు 78 శాతానికి పడిపోయినట్లు అధ్యయనం వెల్లడించింది. ఇదే సమయంలో మొత్తం జనాభాలో ముస్లింల జనాభా 9.84 శాతం నుంచి 14.09 శాతానికి చేరింది.

ఏనుగు దాడిలో కెమెరామన్ మృతి

పాలక్కాడ్: జనావాసాలకు సమీపంలోకి వచ్చిన ఏనుగుల గుంపును చిత్రీకరిస్తున్న క్రమంలో బుధవారం కేరళకు చెందిన మాతృభూమి ఛానల్ కెమెరామన్ దుర్మరణం పాలయ్యాడు. మలంబుజా– కంజికోడ్‌ల మధ్య ఏనుగుల గుంపు నదిని దాటుతుండగా మాతృభూమి ఛానల్ బృందం వాటిని చిత్రీకరించే ప్రయత్నం చేసింది. ఏనుగుల గుంపు వీరి వాహనంపైకి దూసుకువచ్చింది. రిపోర్టర్, డ్రైవర్‌లు దూరంగా పరుగెత్తగా, కెమెరామన్ ఏవీ ముకేష్ (34) అక్కడే చిక్కుకుపోయాడు. ఓ ఏనుగు ముకేష్‌పై దాడి చేయగా తీవ్ర గాయాలతో చనిపోయాడు.

అస్ట్రాజెనెకా టీకాలు వెనక్కి

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా తాము సరఫరా చేసిన కోవిడ్ టీకాలను వెనక్కి తీసుకుంటున్నట్లు యూకేకు చెందిన ఫార్మా కంపెనీ అస్ట్రాజెనెకా వెల్లడించింది. కోవిడ్ అప్‌డేటెడ్ వ్యాక్సిన్లు పెద్ద సంఖ్యలో మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయని, అందుకే వాణిజ్య కారణాలతో తమ టీకాలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలియజేసింది. అస్ట్రాజెనెకా కంపెనీ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో కోవిడ్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. అస్ట్రాజెనెకా టీకాతో దుష్ప్రభావాలు తలెత్తుతున్నట్లు కోర్టుల్లో కేసులు నమోదవడంతో న్యాయ విచారణ జరుగుతోంది.

'సూపర్ సీఎం' పాండియన్!

ఒడిశాలో చక్రం తిప్పుతున్న తమిళ తేజం
- నవీన్ వారసుడంటూ చర్చలు
- విపక్షాల లక్ష్యం ఆయనే

వి.కార్తికేయన్ పాండియన్. వయసు 49. వదులు చొక్కా, సాదాసీదా ప్యాంటు, కాళ్లకు చెప్పులు. అత్యంత నిరాడంబరమైన ఆహార్యం. కానీ ఒడిశా సీఎం, బిజూ జనతాదళ్ చీఫ్ నవీన్ పట్నాయక్ తర్వాత రాష్ట్రమంతటా ఆ స్థాయిలో మారుమోగుతున్న పేరు. నవీన్ వెనుక ఆయనే ప్రధాన చోదక శక్తి. అత్యంత నమ్మకస్తుడు కూడా. ఇటీవలే ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి బీజేడీలో చేరారు. ప్రభుత్వాధికారిగా 'సూపర్ సీఎం' అని, పార్టీలో చేరాక 'నంబర్ టూ'అని ముద్రపడ్డారు. పట్నాయక్ సలహాదారుగా, ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ 5టీ చైర్మన్‌గా కేబినెట్ హోదాలో ఉన్నారు. బీజేడీ ప్రధాన ప్రచారకర్తగా దూసుకుపోతున్నారు. ప్రధాని మోదీ మొదలుకుని రాహుల్ గాంధీ దాకా పాండియన్‌నే లక్ష్యం చేసుకుని విమర్శలు చేస్తున్నారంటే ఒడిశా ఎన్నికలను ఆయన ఎంతగా ప్రభావితం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు! పట్నాయక్ రాజకీయ వారసునిగా కూడా పాండియన్ పేరు మారుమోగుతోంది...

పాండియన్‌ది తమిళనాడులోని మదురై. 2000 బ్యాచ్ పంజాబ్ కేడర్ ఐఏఎస్ అధికారి. ఒడిశాకు చెందిన ఐఏఎస్ అధికారి సుజాత రౌత్‌ను పెళ్లాడారు. అలా 2002లో ఒడిశా కేడర్‌కు మారడం ఆయన కెరీర్‌లో కీలక మలుపు. ధర్మగఢ్ సబ్ కలెక్టర్‌గా ఒడిశాలో కెరీర్ ప్రారంభించారు. సీఎం సొంత జిల్లా మయూర్‌భంజ్, గంజాం కలెక్టర్‌గా చేశారు. 2011 నుంచి 12 ఏళ్లు పట్నాయక్ వ్యక్తిగత కార్యదర్శిగా చేశారు. ఆయనకు అత్యంత నమ్మకస్తునిగా మారారు. ఒడియా అనర్గళంగా మాట్లాడుతూ పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకూ చేరువయ్యారు. 2023లో వీఆర్‌ఎస్ తీసుకుని బీజేడీలో చేరారు. నాటినుంచి పార్టీ నిర్ణయాలన్నింట్లోనూ ఆయనదే కీలక పాత్ర. 2014, 2019ల్లోనూ పట్నాయక్ ఎన్నికల వ్యూహాల్లో తెరవెనుక పాత్ర పాండియన్‌దే.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి

ఒడిశాలో నవీన్ ప్రజాదరణకు మూల కారణమైన ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలన్నింటి వెనకా ఉన్నది పాండియనే. సాధారణంగా యంత్రాంగంపై రాజకీయ ఆధిపత్యం దేశమంతటా ఉండే సమస్య. ఒడిశా మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం నుంచి వాటిపై స్పందన తెలుసుకునే దాకా అంతా ఐఏఎస్‌ల మయం. ఇందుకోసం పాండియన్ సారథ్యంలో ఐఏఎస్‌ల బృందమే పని చేసింది! ఒడిశాలో బజ్‌వర్డ్‌గా మారిన 5టీ (బృంద కృషి, సాంకేతికత, పారదర్శకత, పరివర్తన, సమయం) సూత్రధారి కూడా పాండియనే. 2019 నుంచి అధికారులకు, ప్రాజెక్టులకు ఇదే మార్గదర్శి! దీనిలో భాగంగా నాలుగేళ్లలో ఏకంగా 460 రకాల ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లోకి వచ్చాయి.



హెలికాప్టర్ వివాదం..

ప్రభుత్వ వ్యవహారాలతో పాటు రాజకీయంగానూ బీజేడీలో అడుగడుగునా పాండియన్‌దే జోక్యం. 2019 ఎన్నికల్లో పార్టీ వ్యూహాలు, ఎత్తుగడల నుంచి టికెట్ల పంపిణీ దాకా అన్నింటా ఆయనదే ప్రధాన భూమిక! అధికారిగా ఉంటూ ప్రభుత్వ హెలికాప్టర్‌లో 30 జిల్లాల్లోనూ పాండియన్ సుడిగాలి పర్యటన చేయడం తీవ్ర వివాదం రేపింది. ఇవి బీజేడీ ర్యాలీల్లా ఉన్నాయంటూ విపక్షాలు దుయ్యబట్టాయి. ఆలిండియా సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించారంటూ ఆయనపై కేంద్రానికి బీజేపీ ఫిర్యాదు కూడా చేసింది! పాండియన్ పెత్తనంపై బీజేడీలోనూ అసమ్మతి మొదలైంది. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆయన సీఎం పక్కనే ఉండటమే గాక ఒక్కరే సమావేశాలూ నిర్వహించడం, మంత్రులను కూడా పక్కకు పెట్టడం తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. అయినా పట్నాయక్ పట్టించుకోలేదు. పైగా పాండియన్‌ను విమర్శించినందుకు బీజేడీ ఉపాధ్యక్షురాలు, ఎమ్మెల్యే సౌమ్య రంజన్‌ను పదవి నుంచి తొలగించారు!

నవీన్ వారసుడు...?!

నవీన్ పూర్తిస్థాయిలో 'ఒడియా అస్తిత్వ' నినాదాన్ని ఎత్తుకునేలా చేసింది పాండియనే. దాంతో విపక్షాల విమర్శలకు ఆయనే లక్ష్యంగా మారారు. ''పాండియన్ వల్ల ఒడియా ఉనికే ప్రమాదంలో పడింది. సమీప భవిష్యత్తులో బయటి వ్యక్తి ఒడిశా పాలకుడుగా మారే ప్రమాదముంది'' అంటూ విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. బీజేపీ కూడా బీజేడీని ఎదుర్కోవాలంటే పాండియన్‌ను ఎదుర్కోవాలన్న ఆలోచనకు వచ్చింది. అందుకే ఆయన 'బయటి వ్యక్తి' అంటూ ప్రధాని మోదీ సహా బీజేపీ నేతలంతా పదేపదే విమర్శిస్తున్నారు. ''ఒడియా అస్మిత (ఆత్మగౌరవం) ప్రమాదంలో పడింది. ప్రజలు దీన్ని ఎక్కువ కాలం సహించబోరు'' అని మోదీ ఇటీవల స్థానిక ప్రచార సభలో అన్నారు. పాండియన్ మాత్రం వీటిని తేలిగ్గా తోసిపుచ్చుతున్నారు. ''నవీన్ పట్నాయక్ విలువలకు నేను సహజ వారసుడిని. ఒడిశా నా కర్మభూమి. పాతికేళ్లుగా ఇక్కడే పని చేస్తున్నా. నా భార్య, పిల్లలూ ఇక్కడివాళ్లే. ఒడిశా ప్రజలు నన్ను తమ వ్యక్తిగా ప్రేమిస్తున్నారు'' అంటారు!

– సాక్షి, న్యూఢిల్లీ

ఎయిరిండియాలో ఆకస్మిక సమ్మె

- సిక్ లీవ్ పెట్టిన 200 మంది సిబ్బంది
- 100 విమాన సర్వీసులు రద్దు
- ప్రయాణికుల పడిగాపులు

న్యూఢిల్లీ: టాటా గ్రూప్ యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సిబ్బంది మూకుమ్మడిగా సెలవు పెట్టడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. యాజమాన్యం వైఖరికి నిరసనగా క్యాబిన్ క్రూలోని 200 మందికి పైగా సిబ్బంది మంగళవారం రాత్రి సిక్ లీవ్ పెట్టారు. హఠాత్తుగా చోటుచేసుకున్న పరిణామంతో ఎయిరిండియా 100 వరకు దేశీయ, అంతర్జాతీయ సర్వీసులను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఫలితంగా, కోచి, కాలికట్, ఢిల్లీ, బెంగళూరు తదితర విమానాశ్రయాల్లో సుమారు 15 వేల మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. సర్వీసుల రద్దు విషయం కొందరికి సెక్యూరిటీ తనిఖీలు కూడా పూర్తయ్యాక ఆఖరి నిమిషంలో తెలిపారు. దీంతో, వారు ఎయిరిండియా తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన కొన్ని సర్వీసులు ఆలస్యంగా నడిచాయి. వేసవి రద్దీ దృష్ట్యా మార్చి చివరి వారం నుంచి రోజూ 360 సర్వీసులను నడుపుతోంది. టాటా గ్రూప్‌నకే చెందిన విస్తారాను ఎయిరిండియాతో, అదేవిధంగా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌ను ఏఐఎక్స్ కనెక్ట్‌తో విలీనం చేయాలన్న నిర్ణయం క్యాబిన్ క్రూలోని సీనియర్ల అసంతృప్తికి కారణమైందని భావిస్తున్నారు. నిర్వహణ లోపం సీనియర్ ఉద్యోగుల నైతికతను దెబ్బతీసిందని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ తెలిపింది. విమాన సర్వీసుల రద్దుపై బుధవారం కేంద్ర పౌరవిమాన యాన శాఖ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నుంచి వివరణ కోరింది. సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు ఎయిరిండియా ప్రతినిధి తెలిపారు. రద్దయిన సర్వీసులకు టిక్కెట్ చార్జీలను వాపసు చేస్తామని, కోరిన పక్షంలో మరో తేదీకి ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేస్తామని వివరించారు.



అధికారులు విడుదల చేసిన ముష్కరుల ఫొటోలు

ఐఏఎఫ్ కాన్వాయ్‌పై దాడి ఘటన..
ముగ్గురు ముష్కరుల గుర్తింపు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఈ నెల 4వ తేదీన భారత వైమానిక దళం కాన్వాయ్‌పై దాడికి పాల్పడిన ముగ్గురు ముష్కరులను భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ ఘటనలో విక్కీ పహాడే అనే కార్పొరల్ మృత్యువాతపడగా ఆయన సహచరులు మరో నలుగురు గాయాలపాలయ్యారు. ఉగ్రవాదులను పాక్ ఆర్మీ మాజీ కమాండో ఇలియాస్, పాక్‌కే చెందిన ఉగ్రవాది హదూన్, లష్కరే తోయిబా కమాండర్ అబూ హమ్జా(30) అని తేలింది. కాల్పుల సమయంలో వీరివద్ద అత్యాధునిక అసాల్ట్ రైఫిళ్లయిన అమెరికా తయారీ ఎం4, రష్యా తయారీ ఏకే–47 ఉన్నట్లు తేలింది. స్థానికుల సమాచారం మేరకు ముగ్గురి పోలికలున్న చిత్రాలతో అధికారులు పోస్టర్లను విడుదల చేశారు. వీరిలో హమ్జా ఆచూకీ తెలిపిన వారికి రూ.10 లక్షల రివార్డు ప్రకటించారు.

ఎలక్షన్ బీట్

మోదీజీ... భయపడ్డారా?

- అంబానీ- అదానీలు టెంపోల్లో డబ్బు ఇస్తారని మీకు తెలుసంటే..
- ఇది మీకు వ్యక్తిగత అనుభవమా?
- ప్రధాని మోదీపై రాహుల్ ధ్వజం



న్యూఢిల్లీ: అంబానీ– అదానీలతో కాంగ్రెస్‌కు ఒప్పందం కుదిరిందని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ తిప్పికొట్టారు. 'నమస్కారం మోదీజీ.. మీరు భయపడ్డారా?' అని రాహుల్ ఓ వీడియో సందేశంలో ప్రశ్నించారు. 'సాధారణంగా మీరు అంబానీ, అదానీల గురించి అంతర్గతంగా, తెరవెనుక మాట్లాడుతారు. కానీ మొదటిసారిగా ఇవాళ మీరు అంబానీ, అదానీల పేర్లను బహిరంగంగా తీసుకున్నారు' అని రాహుల్ అన్నారు. ఎన్ని టెంపో లోడ్ల నల్లధనం కాంగ్రెస్‌కు ముట్టింది? ఏం ఒప్పందం కుదిరింది? రాత్రికి రాత్రే అంబానీ– అదానీలపై ఆరోపణలు ఆగిపోయాయి' అని ప్రధాని మోదీ బుధవారం వేములవాడ సభలో ప్రశ్నించారు. ప్రధాని విమర్శలకు బదులిస్తూ 'వారు టెంపోల నిండా డబ్బులిస్తారని కూడా మీకు తెలుసు. అంటే మీకు వ్యక్తిగతంగా ఇది అనుభవమేనా?' అని రాహుల్ నిలదీశారు. ఒక పనిచేయండి.. అంబానీ, అదానీలపైకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని పంపాలని ప్రధాని మోదీని కోరారు. కాంగ్రెస్ పార్టీకి వారు నల్లధనమిచ్చారనే దానిపై సాధ్యమైనంత త్వరగా లోతైన దర్యాప్తు పూర్తయ్యేలా చూడాలన్నారు. వారిపైకి ఈడీని పంపడానికి భయపడొద్దన్నారను. బీజేపీ అవినీతి టెంపోకు డ్రైవర్ ఎవరో, హెల్పర్ ఎవరో మొత్తం దేశానికి తెలుసన్నారు.

దోస్త్ దోస్త్ న రహా!: ఖర్గే

న్యూఢిల్లీ: మూడు విడతల పోలింగ్ తర్వాత తన పీఠం కదులుతోందని ప్రధాని నరేంద్ర మోదీకి అర్థమైందని, అందుకే సొంత స్నేహితులపై దాడికి దిగారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో ఇది సూచిస్తోందని పేర్కొన్నారు. 'పరిస్థితులు మారుతున్నాయి. దోస్త్ దోస్త్ న రహా...! (స్నేహితులు స్నేహితులు కాకుండా పోయారు). లోక్‌సభ ఎన్నికల్లో మూడు దశల పోలింగ్ ముగిసిన తర్వాత ఈరోజు ప్రధాని తన సొంత స్నేహితులపైనే విమర్శలకు దిగారు. దీనిబట్టి స్పష్టంగా అర్థమవుతోంది ఏమిటంటే మోదీ పీఠం కదులుతోంది. ఫలితాలకు ఇదే అసలైన సంకేతం' అని ఖర్గే ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ యువరాజు ఐదేళ్లుగా అదానీ– అంబానీలపై ఆరోపణలు గుప్పించారు. ఇప్పుడు అకస్మాత్తుగా ఎందుకో వారి పేరెత్తడం లేదు. ఎన్ని లోడ్ల నల్లధనం మీరు వారి నుంచి తీసుకున్నారు. షెహజాదా సమాధానం చెప్పాలి అని ప్రధాని నరేంద్ర మోదీ వేములవాడ సభలో ప్రశ్నించారు. దీనికి ఖర్గే బదులిచ్చారు. 'హమ్ దో... హమారా దో' అనే మోదీ ఇప్పుడు సొంత బిడ్డలనే కాదంటున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు.

బీజేపీ ఓట్లు కొంటోంది: మమత

కోల్‌కతా: బీజేపీ ఓటర్లకు డబ్బులిచ్చి ఓట్లను కొంటోందని టీఎంసీ చీఫ్, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఒక్కో ఓటుకు రూ.5 వేలు, రూ.10 వేలు, ఇంకా రూ.15 వేలు కూడా ఇస్తోందన్నారు. ఆరాంబాగ్‌లో బుధవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మమత మాట్లాడారు. 'గతంలో సీపీఎంకు చెందిన అసాంఘిక శక్తులే ప్రస్తుతం బీజేపీ నాయకులు. మళ్లీ అప్పటి అరాచకపాలన రాకూడదనుకుంటే బీజేపీకి ఓటేయకుండా ఉంటే చాలు. ఢిల్లీలో అధికార సమీకరణాలు మారాలి. మార్పు రావాలి'అని ఆమె వ్యాఖ్యానించారు.

రక్షకులు, భక్షకుల మధ్యే పోటీ: అఖిలేశ్

షాజహాన్‌పూర్: ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలను రాజ్యాంగ మథనంగా సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అఖిలేశ్ యాదవ్ అభివర్ణించారు. ఇందులో ఒకవైపు రాజ్యాంగ రక్షకులు, మరోవైపు రాజ్యాంగ భక్షకులు ఉన్నారని పేర్కొన్నారు. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పేదలకు రిజర్వేషన్ల రక్షణ కోసం జరుగుతున్న ఎన్నికలని ఆయన తెలిపారు. అఖిలేశ్ బుధవారం షాజహాన్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు.

రాహుల్ మజిలీ ఇక ఇటలీయే: షా

లఖీంపూర్ ఖేరి/హర్దోయి/కన్నౌజ్: పాకిస్తాన్ ఎజెండాతో వస్తున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి రాయ్‌బరేలీలో ఓటమి ఖాయమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఆయన తదుపరి మజిలీ ఇటలీ మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. యూపీలోని లఖీంపూర్ ఖేరి, హర్దోయి, కన్నౌజ్‌లలో బుధవారం జరిగిన ఎన్నికల ర్యాలీల్లో మంత్రి మాట్లాడారు. 'అమేథీ నుంచి వయనాడ్‌కు వెళ్లారు. ప్రస్తుతం బరిలో ఉన్న రాయ్‌బరేలీలో ఆయన పరాజయం ఖాయం. ఆయన ఎక్కడికి వెళ్లినా ఓటమి తప్పదు. ఇక రాహుల్‌కు మిగిలింది ఇటలీయే. ఆయన సెటిల్ కావాల్సిందిక అక్కడే'అని అమిత్ షా ఎద్దేవా చేశారు.

పంజాబ్‌లో బీఎస్పీకి షాక్

చండీగఢ్: పంజాబ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ)కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ హోషియార్‌పూర్ లోక్‌సభ స్థానం అభ్యర్థి రాకేశ్ సోమన్ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)లో చేరిపోయారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. మాన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆకర్షితుడై పార్టీ మారుతున్నట్లు ప్రకటించారు.

ఐదో విడత బరిలో..695 మంది

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 సీట్లకు ఈ నెల 20వ తేదీన ఐదో విడతలో పోలింగ్ జరగనుంది. మొత్తం 49 సీట్లకుగాను 1,586 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 3వ తేదీతో నామినేషన్ల పరిశీలన పూర్తికాగా 749 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించామని ఈసీ తెలిపింది. బరిలో మొత్తం 695 మంది అభ్యర్థులున్నట్లు బుధవారం వెల్లడించింది. ఒక్కో నియోజకవర్గానికి సరాసరిన 14 మంది పోటీలో ఉన్నారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
గురువారం । 9 । మే । 2024



భద్రత కట్టుదిట్టం

లబ్బీపేట: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం రోడ్ షో సందర్భంగా పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ ఆంక్షలతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



నిష్పక్షపాతంగా పోలింగ్ విధులు

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని పోలింగ్ అధికారులకు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చెప్పారు.

-8లో▸



	కనిష్ఠం	గరిష్ఠం
మచిలీపట్నం	29	34
గుడివాడ	28	36
నందిగామ	22.9	35.9
జగ్గయ్యపేట	25.6	39

న్యూస్‌రీల్

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన భక్తులు బుధవారం రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. విజయవాడ బ్యాంక్ కాలనీకి చెందిన వంగా వెంకటరెడ్డి కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఆలయ అధికారులను కలిసి నిత్యాన్నదానానికి రూ.1,01,116 విరాళాన్ని అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించగా, ఏఈవో ఎస్.రమేష్‌బాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను సమర్పించారు.

వేద విద్యార్థులకు వార్షిక పరీక్షలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన స్మార్త పాఠశాలలో వేద విద్యార్థులకు బుధవారం నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. పోరంకిలోని స్మార్త పాఠశాలలో నిర్వహిస్తున్న వార్షిక పరీక్షలను ఆలయ ఈవో కేఎస్ రామరావు ప్రారంభించారు. ప్రశ్నాపత్రాలను పరిశీలించి విద్యార్థులకు అందజేశారు. ఉత్తీర్ణత సాధించిన వారిని పై తరగతులకు పంపిస్తామని, కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. అగిరిపల్లి వేద పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు లక్ష్మీ నరసింహమూర్తి పరీక్షల పర్యవేక్షణ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలని ఈవో ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు షణ్ముఖశాస్త్రి, ఈఈ ఎల్. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): 2024–26 విద్యా సంవత్సరానికి ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో ప్రవేశానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించామని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, ఐటీఐ అడ్మిషన్ల కౌన్సెలింగ్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఎం.కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు జూన్ 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు భర్తీ చేసేటప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత విద్యార్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు వెళ్లి వెరిఫికేషన్ చేయించుకోవాలని చెప్పారు. 8వ తరగతి ఉత్తీర్ణులు అయిన వారికి కూడా ఐటీఐలో కొన్ని కోర్సుల్లో ప్రవేశానికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఇతర వివరాలకు 0866–2475575, 94906 39639, 77804 29468 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

క్రీడలతో విద్యార్థులకు క్రమశిక్షణ

డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్



రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): క్రీడల్లో పాల్గొనటం ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక ధృడత్వం వస్తుందని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ తెలిపారు. రైల్వే మినీ స్టేడియంలో పిల్లలకు ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ క్యాంప్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర ఏ పాటిల్ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ రైల్వే ఉద్యోగుల పిల్లలు రూ.500, ఇతరుల పిల్లలు రూ.1000 చెల్లించి శిక్షణలో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు. క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్ తదితర విభాగాల్లో శిక్షణ ఇస్తామన్నారు. సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వాలేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ ప్రశాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వం



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. అడుగడుగునా ప్రజలు అవినాష్‌కు బ్రహ్మరథం పట్టారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని మహిళలు ముక్తకంఠంతో నినదించారు. - ఆటోనగర్



ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 41వ డివిజన్‌లో ఎంపీ అభ్యర్థి కేశినేని నాని కుమార్తె శ్వేత, ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జై జగన్, జై కేశినేని, జై ఆసిఫ్ నినాదాలతో ప్రదర్శనంతా మార్మోగింది. - గాంధీనగర్



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 60వ డివిజన్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలు వెలంపల్లికి బ్రహ్మరథం పట్టారు. వాంబే కాలనీలోని ఓ టిఫిన్ బండి వద్ద మైసూరు బోండాలు వేయిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు. - అజిత్‌సింగ్‌నగర్

డాబుశౌరి కబుర్లు...

ఓటమి భయంతో బెంబేలు

- పిట్టలదొరను మించేలా హామీలు
- చేసింది గోరంత.. చెప్పుకునేది కొండంత
- ఈసారి గెలిస్తే అద్భుతాలు చేస్తానంటూ కబుర్లు
- రెచ్చగొట్టే వ్యాఖ్యలతో లబ్ధి పొందే యత్నం



ఎస్పీ కార్యాలయంలోకి తన అనుచరులతో గేట్లు తోసుకుని లోనికి పోతున్న బాలశౌరి (ఫైల్)

సాక్షి ప్రతినిధి, విజయవాడ: జనసేన మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి బాలశౌరిని ఓటమి భయం పట్టి పీడిస్తోంది. ఈ గండం నుంచి గట్టెక్కేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఎంత ప్రయత్నించినా పార్టీ మారిన ఆయనపై ఓటర్లలో సానుకూలత కనపడడం లేదు. ద్వితీయశేణి నాయకులకు గాలం వేసి, అడ్వాన్స్ ఇచ్చి కండువాలు కప్పుతూ హైప్ క్రియేట్ చేసే యత్నాలు బెడిసికొడుతున్నాయి. ఒకవేళ వారు పార్టీలో చేరినా తరువాత వారి గురించి పట్టించుకోకపోవడంతో వారు బయటికి చెప్పుకోలేక, లోలోన కుమిలిపోతున్నారు.

రోజురోజుకూ పడిపోతున్న బాలశౌరి గ్రాఫ్

మచిలీపట్నం జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి మచిలీపట్నం పరిధిలో రోజురోజుకూ గ్రాఫ్ పడిపోతుండటంతో ఫ్రస్టేషన్‌కు లోనవుతున్నారు. దీంతో పిట్టలదొరను మించేలా హామీలు గుప్పిస్తున్నారు. ఐదేళ్లు ఏమీ చేయలేని ఆయన ఈ సారి గెలిపిస్తే అద్భుతాలు చేస్తానంటూ ఓటర్లకు గాలం వేస్తున్నారు. కులాలు, మతాలు, వర్గాల వారీగా విడగొట్టి లబ్ధి పొందాలని చూసినా ప్రయోజనం లేకపోవడంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలకు తెరతీయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. చివరి అస్త్రంగా కులాల మధ్య చిచ్చు పెట్టి, ఆ మంటల్లో చలి కాచుకోవాలని చూస్తున్నారు. వీటన్నింటిని ఓటర్లు గమనిస్తూ సరైన సమయంలో బుద్ధి చెప్పేందుకు ఎదురుచూస్తున్నారు. ఓటమి భయం వెంటాడుతుండటంతో, వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారాల్లో , తమ అనుచరులతో గొడవ పెట్టుకొనేలా చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు.

పిట్టలదొర వాగ్దానాలు

మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ఎంపీగా ఈ పని చేశాను అని వల్లభనేని బాలశౌరి చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటి లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మచిలీపట్నం పోర్టు, మెడికల్ కాలేజీ తన గొప్పతనమే అని డబ్బా కొట్టుకుంటున్నారు. సీఎస్ఆర్ నిధులతో అక్కడక్కడా కమ్యూనిటీ భవనాలు నిర్మాణాలకు శంకుస్థాపనలు మాత్రమే జరిగాయి. ఈ ఐదేళ్లలో ఏమీ చేయలేని బాలశౌరి ఈ సారి గెలిపిస్తే అన్నీ చేసేస్తానని హామీలు గుప్పించడం పట్ల ఓటర్లు ముక్కున వేలేసుకుంటున్నారు.

ఓటమి భయంతో రెచ్చగొట్టే చర్యలు

మచిలీపట్నం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు, మాజీ మంత్రి సింహాద్రి సత్యనారాయణరావు తనయుడు సింహాద్రి చంద్రశేఖరరావు ఎన్నికల బరిలో ఉన్నారు. ఓటమి ఖాయమని భావించిన బాలశౌరి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో లబ్ధి పొందేందుకు చూస్తున్నారు. నాలుగు రోజుల క్రితం మచిలీపట్నంలో బాలశౌరి వేటాడుతాం, వెంటాడుతాం అంటూ యువతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపింది. తొలి నుంచి ఆయన వ్యవహార శైలి అలానే ఉంది. ఆయన ఏపార్టీలో ఉన్నా తనకంటూ వర్గాలను ఏర్పాటు చేసుకోవడం వారితో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పనులు చేయించడం వాటి ద్వారా లబ్ధి పొందడం పరిపాటి. మచిలీపట్నంలో ఎస్పీ కార్యాలయానికి తన అనుచరులతో వెళ్లి పోలీసులు వారిస్తున్నా వినకుండా గేట్లను తోసుకుని వెళ్లారు. చేతులు మడిచి రౌడీలా అరుస్తూ నానా హంగామా చేశారు.

టీడీపీ నేతలు కలసి రాకపోవడంతో నైరాశ్యం

తనకు రాజకీయ జీవితం ఇచ్చిన వైఎస్సార్ సీపీని కాదని స్వార్థ ప్రయోజనాల కోసం జనసేనలో చేరిన బాలశౌరికి టీడీపీ నాయకుల నుంచి ఆశించిన మేర మద్దతు రావడం లేదు. దీంతో ఆయన నైరాశ్యం చెంది మతాలు, వర్గాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నుంచి బహిష్కరించిన నేతలు, ఆ పార్టీ పక్కన పెట్టిన నేతలకు డబ్బుల ఎరచూపి జనసేనలో చేర్చుకుంటున్నారు. ఓటర్లను ఎలాంటి ప్రభావం చూపని ఈ నేతలకు సామాజిక మాధ్యమాల్లో విస్తృతం ప్రచారం ఇచ్చి లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా జనసేనకు ఆదరణ లభించక పోవడంతో బాలశౌరి కుట్ర రాజకీయాలకు తెరతీస్తున్నారు.

ఈ ప్రశ్నలకు బదులేవి?

ఎదురుమొండి, ఎడ్లంక గ్రామాలకు వారధి నిర్మిస్తానని చెప్పే బాలశౌరి రెండుసార్లు ఎంపీగా పనిచేసినా ఎందుకు పట్టించుకోలేదు.

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకి పేరు వస్తుందన్న అక్కసుతో ఎదురుమొండి వారధి టెండర్లు జరగకుండా అడ్డుకున్నది ఎందుకు?
- దివిసీమ తీర ప్రాంత సముద్రపు కరకట్టను ఆధునికీకరిస్తానని హామీ ఇస్తున్న బాలశౌరి గత ఐదేళ్లు ట్రక్కు మట్టి కూడా ఎందుకు వేయించలేక పోయావు.
- నాచుగుంట రహదారి నిర్మాణం చేస్తానని చెబుతున్న బాలశౌరి తెనాలి, మచిలీపట్నం ఎంపీగా ఉండి ఎందుకు ఉద్దరించలేదు.
- తీర ప్రాంత రహదారులు అభివృద్ధి చేస్తామని చెప్పి ఏ ఒక్క రోడ్డుకు నిధులు ఎందుకు తీసుకురాలేదు.

1,128 సీ-విజిల్ ఫిర్యాదుల పరిష్కారం

జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు సీ-విజిల్ ద్వారా 1,131 ఫిర్యాదులు అందాయని, వాటిలో 1,128 పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) తదితర మార్గాల ద్వారా మొత్తం 2,867 ఫిర్యాదులు రాగా 2,782 పరిష్కార ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. మిగిలినవి పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ (1950) ద్వారా 571 ఫిర్యాదులు రాగా 571 పరిష్కారం పూర్తయిందన్నారు. ఎన్‌జీఎస్‌పీ ద్వారా 911 ఫిర్యాదులు రాగా 840 పరిష్కరించినట్లు తెలిపారు. అదే విధంగా వాట్సాప్ నంబరు (9154970454) ద్వారా 48 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో 46, కాల్ సెంటర్ (0866–2570051) ద్వారా 27 ఫిర్యాదులు రాగా 27 పరిష్కరించినట్లు వెల్లడించారు. కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ద్వారా 87 ఫిర్యాదులు రాగా 82, సీఈవో మెయిల్స్ ద్వారా 16 ఫిర్యాదులు రాగా 14 పరిష్కరించినట్లు వివరించారు. జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో మీడియా మానిటరింగ్ ద్వారా 76 అంశాలకు సంబంధించి 74 పరిష్కరించినట్లు చెప్పారు. ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేకంగా దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరిస్తున్నామన్నారు.

రాసలీలల రామ్మోహన్!

- విజయవాడ 'తూర్పు' టీడీపీ అభ్యర్థి గద్దె బాగోతం
- సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్న మహిళలతో వాట్సాప్ చాట్‌లు
- ఓటుతో బుద్ధి చెబుతామంటున్న మహిళలు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహనరావు మహిళలపై లైంగిక వేధింపుల వ్యవహారం బట్టబయలైంది. పలువురు మహిళలతో అసభ్యకరంగా చాటింగ్ చేసినట్టు వెల్లడైంది. ప్రస్తుతం వాట్సాప్ చాటింగ్, స్క్రీన్ షాట్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విజయవాడలోని వివిధ వాట్సాప్ గ్రూపుల్లో, ఫేస్ బుక్ పేజీల్లో, ఇన్‌స్టాగాం వేదికల్లో అవి చక్కెర్లు కొడుతుండటంతో ఆయన లీలలపై తూర్పు నియోజకవర్గ ఓటర్లు ముక్కున వేలేసుకుంటున్నారు. మహిళా ఓటర్లయితే గద్దెకు గుణపాఠం చెబుతామని స్పష్టం చేస్తున్నారు. ఇన్నాళ్లకు గద్దె నిజస్వరూపం బట్ట బయలైందని టీడీపీ వర్గీయులే వ్యాఖ్యానించిడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనకు 15 ఏళ్లుగా అనుచరుడిగా ఉన్న ఒకరు ఆయన రాసలీలల వ్యవహారాలను ఆధారాలతో సహా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం విజయవాడ నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల గద్దె ప్రధాన అనుచరుడు మహిళలను వేధింపులకు గురిచేసి, దాడి చేయడంతో పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఏకంగా గద్దె వాట్సాప్ చాటింగ్ వెలుగులోకి రావడంతో టీడీపీ ఆత్మరక్షణలో పడింది. ఇప్పటికే తూర్పు నియోజక వర్గంలో గద్దె గ్రాఫ్ పడిపోవడంతో తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వాట్సాప్ చాటింగ్స్ వ్యవహారం వెలుగులోకి రావడంతో తూర్పు నియోజకవర్గంలో టీడీపీ ఓటమి ఖాయమని ఆ పార్టీ నాయకులే తేల్చిచెబుతున్నారు.

కొలికపూడికి ప్రజా ప్రతిఘటన

- తిరువూరు నియోజకవర్గంలో కొలికపూడిని ఒప్పుకోని ప్రజలు
- ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిన వైనం
- ఆయన తీరుపై సర్వత్రా నిరసన
- టీడీపీ సామాజిక వర్గ నేతల్లోనే తీవ్ర అసంతృప్తి
- డబ్బులు ఆశ చూపి ప్రలోభాలకు తెర
- చీప్ ట్రిక్స్‌ను తిప్పికొడుతున్న ఓటర్లు



టీడీపీ సమావేశంలో నాయకులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న కొలికపూడి (ఫైల్)

సాక్షి ప్రతినిధి, విజయవాడ: తిరువూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆయన దురుసు స్వభావం, అహంకారపూరిత ధోరణి ఓటర్లను మరింత దూరం చేస్తోంది. గతంలో ఆయన ట్రాక్ రికార్డు సైతం ప్రజల్లో భయందోళన రేకెత్తిస్తోంది. దీంతో పార్టీల కతీతంగా సామాన్య ఓటర్లు సైతం ఈయనను ఎమ్మెల్యేగా భరించగలమా అనే చర్చ సాగుతోంది. టీడీపీ సామాజికవర్గ నేతలు సైతం కొలికపూడి విషయంలో కినుకు వహిస్తున్నారు. కొలికపూడి సైతం వారిని కలుపుకొనిపోకుండా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాలను టీడీపీ నేతలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో కొలికపూడి గ్రాఫ్ రోజు రోజుకు దిగజారిపోతోంది. దీంతో చివరి అస్త్రంలా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి, తమ వైపు తిప్పుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కుట్రలను సైతం పసిగట్టిన ఓటర్లు తిప్పికొడుతుండటంతో ఆయన విలవిల్లాడుతున్నాడు. ప్రతి సారీ ఎన్నికల సమయంలో పారాచ్యూట్ నేతలను తెచ్చి తమవైపు రుద్దుతున్నారని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, చినబాబుకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధం అవుతున్నారు.

హంగామా చేసి...

టీడీపీ అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేసినట్లు కలరింగ్ ఇచ్చారు. ఏకొండూరు మండలంలో తాగు నీరు సజావుగా సరఫరా అవుతున్నా, గిరిజనులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని పాదయాత్ర పేరుతో రెండు కిలోమీటర్లు కూడా నడవకుండానే హడావిడి చేసి అభాసుపాలయ్యారు. మూడునెలల తరువాత రాష్ట్రంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలన్నీ కూల్చివేస్తామని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. నియోజకవర్గంలోని ప్రజల నుంచి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వచ్చింది. డ్రెయినేజీలో ఉన్న కప్పలను పట్టి కూర వండి పంపిస్తాను తినండి అంటూ మున్సిపల్ అధికారులను కించపరిచేలా సందేశం పంపారు. ఆర్యవైశ్యుల సమావేశంలో మిగతా కులాలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలు వివాదం అయ్యాయి. పదో తరగతి పరీక్ష కేంద్రంలోకి వెళ్లి ప్రచారం చేసి, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారు. ఇలా కొలికిపూడి శ్రీనివాస్ నియోజకవర్గంలో ప్రవేశించినప్పటి నుంచి వివాదాలకు కేంద్ర బిందువుగా మారారు. గంపలగూడెం మండలం మంచిరాలపాడులో కొలికపూడికి మహిళల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. ఆయన ప్రచారంలో భాగంగా నోటి దురుసుతో సైకిల్ రావాలి..సైతాన్ పోవాలి.. అని అనగానే అక్కడ ఉన్న మహిళలు గట్టిగా ప్రతిస్పందించారు. ఫ్యానుకే మా ఓటు అంటూ మహిళలు చేతులు చూపుతూ కౌంటర్ ఇచ్చారు. ఊహించని పరిణామం నుంచి వెంటనే తేరుకొని ఇంకా అక్కడ ఉంటే మహిళల నుంచి పరాభవం తప్పదని గ్రహించి రోడ్‌షో చేయకుండానే జారుకున్నాడు.

ప్రలోభాలకు తెర..

ఎన్నికల్లో గట్టెక్కడం కష్టం అనే భావనకు వచ్చిన కొలికపూడి ఏ.కొండూరు మండలంలో గిరిజన తండాలల్లో తొలుత హోలి కానుకల పేరుతో మభ్య పెట్టే యత్నం చేశారు. పలు సామాజిక వర్గాల వారితో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి, వారికి రకరకాల హామీలు గుప్పించారు. స్థలాలు కొని, సామాజిక భవన నిర్మాణాలు చేపడతానని మభ్య పెట్టారు. ఇప్పుడేమో ఎన్నికల తరువాత చూస్తానని నాలుక మడతేశారు. పదో తరగతిలో 500 కు పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.10 వేలు పారితోషికం ఇస్తామని చెప్పి అప్లికేషన్స్ తీసుకున్న తర్వాత ఇప్పుడు ఎన్నికల తరువాత డబ్బులు ఇస్తామని చెబుతున్నాడు. ప్రచారంలో సైతం జనాలు లేకపోవడంతో, ఆ గ్రామాల్లో అద్దె మనుషులను ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని టీడీపీలోని నేతలే పేర్కొంటున్నారు.

ఓటమి భయంతో వసంత బూతు పురాణం

- బ్లేడు బ్యాచ్, లుంగీ బ్యాచ్, కడప రౌడీలు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వైనం
- గంగిరెద్దు, కుక్కినపేను అంటూ సర్నాలపై ఇప్పటికే అవమానకర వ్యాఖ్యలు
- ఐదేళ్లు దేవినేని ఉమాపై వినలేని భాషలో బూతు పురాణం
- ఓటమి ఖాయమనే భావనతో వసంత సహనం కోల్పోతున్నారని చర్చ

జి.కొండూరు: ఎన్నికలు దగ్గరపడే కొద్దీ టీడీపీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకటకృష్ణప్రసాద్ సహనం కోల్పోతున్నారు. పైన పటారం.. లోన లొటారం అన్నట్లు పైకి సౌమ్యుడిగా కలరింగ్ ఇచ్చే వసంత, తన అసలు నైజాన్ని బయటకు ప్రదర్శిస్తున్నాడు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అతి సామాన్యుడు సర్నాల తిరుపతిరావుకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓటమి భయంతో వసంత తన ఎన్నికల ప్రచారాల్లో బూతు పురాణం అందుకుంటున్నారు. గత ఐదేళ్ల పాటు తన ప్రత్యర్థి దేవినేని ఉమామహేశ్వరరావు, ఆయన కుటుంబ సభ్యులపై సగటు మనిషి వినలేని భాషలో బూతు పురాణాన్ని వండివార్చిన వసంత, నేడు మరలా అదే తీరును కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారాల్లో వసంత మాట్లాడుతున్న తీరు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

బ్లేడు బ్యాచ్ అంటూ...

వసంత వెంకటకృష్ణప్రసాద్ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా గత కొన్ని రోజులుగా వైఎస్సార్ సీపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రారంభించారు. సామాన్యుడు సర్నాల తిరుపతిరావుకి నైతికంగా మద్దతిచ్చేందుకు వచ్చిన నాయకులను బ్లేడు బ్యాచ్, లుంగీ బ్యాచ్, కడప రౌడీలు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల సర్నాల తిరుపతిరావుని ఉద్దేశించి గంగిరెద్దు, కుక్కినపేను అంటూ వసంత చేసిన అవమానకర వ్యాఖ్యలు నియోజకవర్గంలో రాజకీయ దుమారాన్నే రేపాయి. ఇటీవల ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన ర్యాలీలో రంగులు మార్చే ఊసరవెల్లిలా మీరు పార్టీలు మారుస్తున్నట్లు బయట చర్చ జరుగుతోందని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు వసంత మాట్లాడిన బూతు పురాణం విని పక్కనే ఉన్న ఆయన అనుచరులే విస్తుపోయారు. ఎన్నికల దగ్గర పడే కొద్దీ తిరుపతిరావుకి పెరుగుతున్న గ్రాఫ్‌తో పాటు సొంత పార్టీలో ఉన్న వర్గపోరు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు డంపు చేసిన మద్యం, నగదు పట్టుబడడంతో ఓటమి ఖాయమని భావించి సహనం కోల్పోతున్నాడు.

ఏం చేస్తాడో స్పష్టత లేదు...

మైలవరం నియోజకవర్గం నుంచి 2019లో ఎమ్మెల్యేగా గెలుపొందిన వసంత వెంకటకృష్ణప్రసాద్ ప్రజలకు ఏనాడూ అందుబాటులో లేరు. ఐదేళ్లపాటు ప్రజా సమస్యలను గాలికొదిలేసిన వసంత, నేడు మరలా పార్టీ మార్చి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతూ నియోజకవర్గానికి తానేమి చేస్తాడో కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితిలో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నిత్యం వైఎస్సార్ సీపీ నాయకులు, సర్నాల తిరుపతిరావు, ముఖ్యమంత్రిపై బూతులు మాట్లాడటం మినహా ఎటువంటి హామీలను ఇవ్వలేకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో వసంత మాట్లాడుతున్న బూతు పురాణం వింటున్న స్థానిక ప్రజలే కాకుండా ఆయన పక్కన ఉంటున్న సొంత పార్టీ నేతలు సైతం ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి నెలకొంది.

క్లుప్తంగా

రాజ్యాంగాన్ని మార్చేస్తామంటున్న కూటమిని ఓడించండి

పి.వి.రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్‌కుమార్



కృష్ణలంక(విజయవాడతూర్పు): ఎస్సీ వర్గీకరణ ద్వారా దళితుల్లో విభజన తీసుకొచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్ర పన్నుతున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని మాలలు ఎన్నికల్లో ఓడించి బుద్ధిచెప్పాలని పి.వి.రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ బస్టాండ్ సమీపంలోని ఓ హోటల్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో ఎస్సీ వర్గీకరణకు పలు రాష్ట్రాలు వ్యతిరేకంగా ఉన్నాయని, కానీ రాజ్యాంగ వ్యతిరేకమైన, సుప్రీంకోర్టు కొట్టివేసిన వర్గీకరణకు చంద్రబాబు మద్దతిస్తూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న 70 లక్షల మంది మాలలు, 10 లక్షల మంది దళిత క్రైస్తవులు కూటమికి వ్యతిరేకంగా ఓటు వేయాలన్నారు. మరోవైపు బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసి దళితుల రిజర్వేషన్లను, ఎస్సీ రిజర్వుడు స్థానాలను తీసేస్తామని మాట్లాడుతుండటం దారుణమన్నారు. వాటిని పట్టించుకోకుండా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ బీజేపీకి అంటకాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవర్గాలకు అందుతున్న ఇంగ్లిషు విద్యను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించడం దారుణమన్నారు. ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.వి.రావు మాల మహానాడు ఏపీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్, లచ్చిమల్ల నరసింహారావు, జాతీయ ఉపాధ్యక్షుడు పెయ్యల పరశురాముడు, నాయకులు జల్లి శ్రీనివాసరావు, పంతగాని సురేష్, శ్యామ్, రేవు శ్రీనివాసరావు, గగన వీరుడు జార్జ్‌రాజు, విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలకోరు చంద్రబాబు

విజయవాడ లోక్‌సభ అభ్యర్థి కేశినేని నాని



తిరువూరు బోస్ సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, పక్కన తిరువూరు అభ్యర్థి స్వామిదాసు, గౌతమ్‌రెడ్డి

తిరువూరు: కలగూర గంప మేనిఫెస్టోలతో చంద్రబాబు ప్రజల్ని మభ్యపెడుతున్నారని, ఆయన అబద్ధాల కోరు అని విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. తిరువూరులో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుతో కలిసి ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ సెంటర్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోల్లో ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చని చంద్రబాబు మళ్లీ ఇప్పుడు అమలుచేయలేని హామీలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయకుండా మోసగించిన, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము ఎగ్గొట్టిన చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కేశినేని విజ్ఞప్తి చేశారు. టీడీపీలో ఉన్నపుడు తమతో అన్ని రకాల అబద్ధాలూ చెప్పించిన చంద్రబాబుకు, జనరంజకపాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పోలికే లేదన్నారు. సచివాలయ వ్యవస్థ రద్దు చేస్తానని చెప్పి యూటర్న్ తీసుకున్న చంద్రబాబు రాజకీయాలకు పనికి రాడన్నారు. అమరావతే రాజధానంటూ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్న చంద్రబాబు రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లను చూసి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. 99 శాతం హామీలను నెరవేర్చి తనపై నమ్మకం ఉంటేనే ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని ధైర్యంగా చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తిరువూరు టీడీపీ అభ్యర్థి ఎక్కడినుంచి వచ్చారో, ఆయనెవరో ఎవరికీ తెలియదని, ఇక్కడికి వచ్చి వ్యాపారుల్ని, వైద్యుల్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, జూన్ 4తర్వాత అడ్రస్ లేకుండా పోతారని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా పార్టీ పరిశీలకుడు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా ల్యాండ్ టైట్లింగ్ చట్టం ప్రవేశపెడితే అది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కితాబు ఇచ్చిన చంద్రబాబు ఎన్నికలు సమీపించడంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..



తిరువూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలతో స్వామిదాసు

తిరువూరు: తిరువూరు నియోజకవర్గంలో బుధవారం 100 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లికి చెందిన కారుమంచి ముత్తయ్య, గోపాలకృష్ణ, నాగరాజుల ఆధ్వర్యాన టీడీపీ గ్రామ నాయకులు తిరువూరులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు సమక్షంలో పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. తిరువూరు 14, 15, 16 వార్డుల్లోని 70 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు.

యార్డులో 70 ,776 బస్తాల మిర్చి విక్రయం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 57,850 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 70,776 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ. 18,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 42,624 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా పోలింగ్ విధులు

ఉంగుటూరు: ఎన్నికల్లో నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా పోలింగ్ విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పీవోలు, ఏపీవోలకు సూచించారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులోని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నియమావళి హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. అలా చేస్తే నిబంధనల్లో పొరపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వహిస్తారన్నారు. రిసెప్షన్ సెంటర్‌కు సకాలంలో హాజరు కావాలని, సహేతుక కారణం ఉంటేనే మినహాయింపు ఇస్తారని చెప్పారు. పొరపాటు జరిగితే అనవసర ఆందోళనకు గురికాకుండా నిజాయతీగా రిపోర్టు చేయాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు ఏఏ రిపోర్టులు, ఎప్పుడెప్పుడు ఏఏ ఫారాల్లో ఇవ్వాలి అనే విషయాలపై ముందుగానే అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఫారంలో కాలమ్స్ చదువుకుని సరైన సమాచారంతో నింపి సకాలంలో కచ్చితమైన రిపోర్టులు ఇవ్వాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్–వీవీ ప్యాట్–కంట్రోల్ యూనిట్లను కనెక్ట్ చేయడంలో సరైన అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గన్నవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, బాపులపాడు తాహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పీవో, ఏపీవోల సందేహాలను నివృత్తి చేస్తున్న కలెక్టర్ బాలాజీ

అధికారుల పాత్ర కీలకం

గుడివాడ టౌన్: సాధారణ ఎన్నికల పోలింగ్‌లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ అధికారుల పాత్ర కీలకమైనదని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పోలింగ్ ముందు రోజే రిసెప్షన్ కౌంటర్‌కు సకాలంలో చేరుకోవాలన్నారు. ఆలస్యంగా వస్తే షోకాజ్ నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. దివ్యాంగులు, గర్భిణులు, కేన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న వారు మినహా మిగిలిన వారంతా సాధారణ ఓటర్లుగానే గుర్తించి వారికి ప్రాధాన్యమివ్వాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి పి. పద్మావతి, ఇతర అధికారులు, పీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

జగన్‌ను గెలిపించేందుకు నాయీ బ్రాహ్మణులు సిద్ధం

నాయీ బ్రాహ్మణ సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రాకర్ల వేణుబాబు

పామర్రు: ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల పూర్తి మద్దతు జగన్‌మోహన్‌రెడ్డికే అని ఆయన్ని మళ్లీ సీఎంను చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని నాయీ బ్రాహ్మణ సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రాకర్ల వేణుబాబు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా పామర్రులోని వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించడమే కాకుండా సమాజంలో గుర్తింపు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటారన్నారు. టీటీడీ బోర్డు డైరెక్టర్ పదవి ఇవ్వడమే కాకుండా రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో నాయీ బ్రాహ్మణులకు గౌరవం ఇచ్చే విధంగా జీవో నం. 50ను విడుదల చేసి సామాజిక భద్రతను కల్పిస్తూ మా గౌరవాన్ని పెంచారన్నారు. దేవాలయాల్లో క్షురకులను ఎండోమెంట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ కనీస వేతనం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కార్పొరేషన్, మార్కెట్ యార్డు చైర్మన్‌లు, డైరెక్టర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీ ఇలా అనేక నామినేటెడ్ పదవుల్లో నాయీ బ్రాహ్మణులకు జగన్ ఎన్నో అవకాశాలు ఇచ్చారని గుర్తు చేశారు.

రానున్న ఎన్నికల్లో చంద్రబాబు తోకను కత్తిరిస్తాం..

గతంలో చంద్రబాబు నాయీ బ్రాహ్మణులను ఉద్దేశించి తోకలు కత్తిరిస్తామని అనుచిత వ్యాఖ్యలు చేశారని దీనికి ప్రతి నాయీ బ్రాహ్మణుడు రానున్న ఎన్నికల్లో బాబు తోకను కత్తిరించడానికి సిద్ధంగా ఉన్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రవేశపెట్టింది మానిఫెస్టో కాదు, మనీ ఫెస్టో అని ఇది ఆమోదయోగ్యం కాకపోవడంతో పీఎం మోదీ దాన్ని అంగీకరించలేదని పేర్కొన్నారు. బీసీలకు మంచి చేసింది జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును, పామర్రు అసెంబ్లీ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని, దానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు కోరిమిల్లి నాగమురళి, బయవరపు దుర్గా ప్రసాద్, ఆముదాలపల్లి సుబ్రమణ్యం, పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

కిడ్నాపైన ఎల్లయ్య మృతదేహం లభ్యం

- 20 రోజుల క్రితం కిడ్నాప్‌నకు గురయ్యాడంటూ జగ్గయ్యపేట స్టేషన్‌లో ఫిర్యాదు
- అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని కాల్చి పూడ్చిపెట్టిన వైనం



వడ్డె ఎల్లయ్య (ఫైల్)



రోదిస్తున్న ఎల్లయ్య కుటుంబసభ్యులు

జగ్గయ్యపేట: కిడ్నాప్‌నకు గురైన తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా సైనికపురి కాలనీకి చెందిన వడ్డె ఎల్లయ్య (58) మృతదేహాన్ని బుధవారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామం అటవీ ప్రాంతంలో పోలీసులు గుర్తించారు. గత నెల 19న జగ్గయ్యపేటలో ఎల్లయ్యను కిడ్నాప్ చేశారంటూ అతని సోదరుడు సతీష్ ఫిర్యాదు చేశారు. స్థానిక సీఐ జానకిరామ్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు సూర్యభగవాన్, పద్మారావు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కోణంలోనే సూర్యాపేట ప్రాంతంలో బంధువులను విచారణ చేశారు. అతను మాజీ నక్సలైట్ కావడంతో పాటు కాంగ్రెస్ నాయకుడిగా ఉండడంతో పోలీసుల సహకారంతో దర్యాప్తును వేగవంతం చేశారు. స్థానికుడు తాడోజు శ్రీకాంత్‌రాజు(చారి)తో పాటు మరి కొంత మంది సాయంతో.. జగ్గయ్యపేటలో భార్యాభర్తల గొడవ ఉందని ఎల్లయ్యను తీసుకువచ్చి అక్కడ ఓ ఇంట్లో హత్య చేసి మృతదేహాన్ని కనిపించకుండా చేసినట్టు బయటపడింది. ఈ నెల రెండో తేదీన శ్రీకాంతరాజు పోలీసులకు చెప్పిన వివరాల ప్రకారం దర్యాప్తు చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

అటవీ ప్రాంతంలో మృతదేహం

ఎల్లయ్య మృతదేహం కోసం శ్రీకాంత్ రాజుకు సహకరించిన వారిని కొన్ని రోజులుగా పోలీసులు విచారణ చేస్తుండటంతో బుధవారం మండలంలో బండిపాలెం గ్రామంలోని అటవీ ప్రాతంలో మృతదేహాన్ని కాల్చిపూడ్చి పెట్టినట్లు చెప్పడంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహాన్ని పెట్రోల్ పోసి సగం కాల్చి పూడ్చిపెట్టడం, ఇది జరిగి 20 రోజులు దాటడంతో గుర్తుపట్టలేని విధంగా ఉంది. అతని శరీరం మీద ఉన్న వస్తువులు ఆధారంగా భార్య యాదమ్మ ఆ మృతదేహాన్ని తన భర్తదిగా గుర్తించింది. జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రి వైద్యులు తహశీల్దార్ శేషగిరి సమక్షంలో పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని అప్పగించారు. మృతుడు ఎల్లయ్యపై పలు హత్య కేసులు నమోదయ్యాయి. శ్రీకాంత్‌రాజు 34 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.

సుపారి ఇచ్చే హత్య చేశారు!

సుపారీ ఇచ్చే తన తండ్రిని హత్య చేశారని ఎల్లయ్య కుమార్తె అమల మీడియా సమావేశంలో భోరున విలపించారు. తన తండ్రిని రాజకీయంగా ఎదుర్కోలేక తాడోజు శ్రీకాంత్‌రాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్య, బొడ్డు కిరణ్, చింతలపాటి మధు, నిర్మల, వాణిశ్రీ హత్య చేయించారని ఆరోపించారు.

క్వారీ గుంతలో పడి అక్కాచెల్లెళ్లు మృతి



దొనబండ రాతి క్వారీ గుంతలో పడి మరణించిన లక్ష్మీజాని, జానీరాధ (అక్కా చెల్లెళ్లు)



దొనబండ రాతి క్వారీలో ఇద్దరు చిన్నారులను బలి తీసుకున్న నీటి గుంత

- దుస్తులు ఉతకడానికి వెళ్లి..
- దొనబండ క్వారీ ప్రాంతంలో విషాద ఛాయలు

దొనబండ(కంచికచర్ల): క్వారీ గుంతలోని నిల్వ ఉన్న నీటిలో దుస్తులు ఉతికేందుకు వెళ్లిన అక్కాచెల్లెళ్లు జారిపడి మృత్యువాత పడ్డారు. ఈ ఘటన బుధవారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలో చోటు చేసుకుంది. ఇన్‌చార్జి ఎస్‌ఐ మహాలక్ష్ముడు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రానికి చెందిన లీవన్ దంపతులు 15 ఏళ్ల క్రితం దొనబండ క్వారీలో కూలి పనులు చేసేందుకు వచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె లీవన్ లక్ష్మీజాని(11), చిన్న కుమార్తె జానీరాధ(10) పరిటాల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 9, 8 తరగతులు చదువుతున్నారు. తల్లిదండ్రులు పని చేసే క్వారీ క్రషర్ సమీపంలో ఓ పెద్ద గుంతలో నీరు నిల్వ ఉంది. దానిలో దుస్తులు ఉతికేందుకు బుధవారం కుమార్తెలిద్దరూ వెళ్లారు.

కాలుజారి నీటిలో పడి.

జానీరాధ ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడింది. ఆమెను కాపాడేందుకు లీవన్ లక్ష్మీజాని నీటిలో దిగింది. లోతు ఎక్కువగా ఉండటంతో మునిగిపోతున్న ఇద్దరు పిల్లలను సమీపంలో ఉన్న లారీ డ్రైవర్లు చూశారు. వారిని కాపాడేందుకు నీటిలో దిగారు. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఈలోగా అక్కడున్న వారు నీటిలో మునిగిపోయిన చిన్నారులను బయటకు తీశారు. అప్పటికే వారు మృతి చెందారు. బిడ్డల మృతదేహాలను చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఘటనతో దొనబండ క్వారీ పరిసర ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. పంచనామా కోసం చిన్నారుల మృతదేహాలను నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బెజవాడలో ప్రధాని మోదీ రోడ్‌షో



లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడలో ప్రధాని నరేంద్రమోదీ బుధవారం రాత్రి రోడ్‌షో చేశారు. గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో విజయవాడ వచ్చిన ఆయన ఎంజీ రోడ్డులో పీవీపీ మాల్ నుంచి బెంజిసర్కిల్ వరకూ రోడ్‌షో నిర్వహించారు.రాత్రి 7గంటలకు ప్రారంభమైన రోడ్డు షో 8గంటల వరకు కొనసాగింది. ఓపెన్‌టాప్ జీప్‌లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లతో కలిసి నరేంద్రమోదీ బెంజిసర్కిల్ వరకూ ప్రజలకు, చేతులు ఊపుతూ అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఆయన ఎలాంటి ప్రసంగాలు చేయలేదు. ప్రధాని మోదీ రోడ్‌షో నేపథ్యంలో పోలీసులు పూర్తిస్థాయిలో సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. ఐదు వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

జెండాలు మేమే సప్లై చేయాలా..!

విజయవాడస్పోర్ట్స్: మోదీ రోడ్ షోకు జనాల తరలింపుతో పాటు బీజేపీ జెండాలు, కండువాలు, టోపీలు సైతం సప్లై చేసే భారాన్ని పూర్తిగా టీడీపీ నాయకులు ఎత్తుకున్నారు. ఇందిరాగాంధీ స్టేడియం వద్ద పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ జెండాలు పట్టుకుని నడుస్తూ.. పార్టీ నాయకులు కనీసం జెండాలు కూడా తెచ్చుకోలేరా అవి కూడా మేమే సప్లై చేయాలా అంటూ నిట్టూర్చారు.

చంద్రబాబు రాజకీయ అంతమే.. పేదల పంతం



మాట్లాడుతున్న మాల మహానాడు అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును రాజకీయంగా అంతం చేయడమే పేదల పంతమని దళిత ప్రజా సంఘాల జేఏసీ పేర్కొంది. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ నిర్ణయించింది. బుధవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో దళిత ప్రజా సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత దళిత, గిరిజన, క్రైస్తవ, ముస్లిం మైనార్టీలపై ఉందన్నారు. పేదలు ఎవ్వరూ బాబును నమ్మి మోసపోవద్దన్నారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల చిట్టిబాబు మాట్లాడుతూ వైఎస్ జగన్ 2019 ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. విజయవాడ నగరం నడి ఒడ్డున 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆత్మగౌరం పెంచారన్నారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బీజేపీ నాయకులు బహిరంగంగానే ప్రకటిస్తున్నారని, అటువంటి వారితో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకుందన్నారు. దళితులను అడుగడుగునా అవమానించిన చంద్రబాబును ఓడించడానికి జేఏసీ ప్రతినిధులు స్టార్ క్యాంపయినర్లుగా పని చేస్తామన్నారు. జేఏసీ ప్రతినిధులు ఊసల ప్రసాద్, గెత్తం విజయకుమార్, పెనమాల నాగకుమార్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయుడి సన్నిధిలో జైపూర్ బీజేపీ ఎమ్మెల్యే

హనుమాన్‌జంక్షన్ రూరల్: నరసాపురం పార్లమెంట్ స్థానానికి బీజేపీ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరిస్తున్న జైపూర్ బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ ధన్‌ఖడ్ బుధవారం జంక్షన్‌లో ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వ్యాపారులతో మాట్లాడారు.

అక్రమంగా నిల్వ చేసిన మద్యం పట్టివేత



పూషడంలో స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

నందిగామ: అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీసాలను బుధవారం నందిగామ ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు తెలిపిన సమాచారం ప్రకారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని నిర్మాణంలో ఉన్న ఓ ఇంట్లో తెలంగాణకు చెందిన 200 కేసుల (9,600) మద్యం సీసాలు నిల్వ చేశారు. దాని విలువ రూ.12.48 లక్షలు ఉంటుందని ఎస్ఈబీ అధికారులు తెలిపారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు పలువురిని అదుపులోకి తీసుకొని మద్యం ఎక్కడి నుంచి తెచ్చారు.. ఎవరు తీసుకొచ్చారు.. అనే అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు కోటేశ్వరరావు తెలిపారు.

ఘంటసాల: మద్యం అక్రమంగా నిల్వచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మొవ్వ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వి.శివరామరాజు అన్నారు. ఘంటసాల మండలం పూషడంలో అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్నారని సీఐ శివరామరాజుకు విశ్వసనీయ సమాచారం అందింది. అడిషనల్ ఎస్పీ జి.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎస్ఈబీ కృష్ణా జిల్లా ఈఎస్ జి.గంగాధరరావు, ఏఈఎస్ జి.పాండురంగారావు పర్యవేక్షణలో బుధవారం ఎస్ఈబీ సిబ్బంది దాడి చేశారు. ఆరు కేసులు 180మి.లీ. పరిమాణం కలిగిన రూ.42,400 విలువైన 288 మద్యం సీసాలు కలిగిన మూడు మూటలను స్వాధీనం చేసుకుని విక్రయదారుడైన భీమ వెంకటేశ్వరరావును అరెస్టు చేశారు. అతన్ని మొవ్వ జెఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ పి.రాజన్ ఉదయ్ ప్రకాష్ ముందు హాజరుపర్చగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు. దాడుల్లో వీఆర్వో తోట రవికుమార్, ఎస్ఈబీ స్టేషన్ ఎస్ఐ పి.హేమ సుస్మిత, హెచ్‌సీ పి.రంగబాబు, సిబ్బంది రాజ్‌కుమార్, అహ్మద్, గోపీనాథ్, ఎక్సైజ్ ఎస్ఐ సుభాని, హెచ్‌సీ డి.రామకృష్ణ పాల్గొన్నారు.



నందిగామ ఎస్ఈబీ సిబ్బంది స్వాధీనం చేసుకున్న మద్యం

ఏమి చేశారో.. అదే చెబుతూ

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ ప్రచారం
- అన్ని వర్గాల నుంచి విశేష ఆదరణ
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండా అని స్పష్టీకరణ
- మాకు మేలు చేసిన అవినాష్ వెంటే ఉంటామంటున్న ప్రజలు



మూడో డివిజన్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న దేవినేని అవినాష్, నాయకులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ జోష్ నడుస్తోంది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఎవరి నోట విన్న అవినాష్ అంటున్నారు. అందుకు కారణం నాలుగున్నరేళ్లుగా నిత్యం ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరించడమే. తాను పర్యటిస్తున్న సమయంలో ఎవరు ఏ సమస్య చెప్పినా, వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అంతేకాదు నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధిని చేసి చూపించారని పేర్కొంటున్నారు. దీంతో తూర్పులో అన్ని వర్గాల ప్రజలు ఈసారి అవినాష్‌కు జై కొట్టేందుకు సిద్ధమయ్యారు. వివక్షకు తావులేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందరికీ అందించారని అన్ని వర్గాల మహిళలు చెబుతున్నారు.

దశాబ్దాల సమస్యలకు పరిష్కారం

నియోజకవర్గంలో ఏ నాయకుడు పట్టించుకోని దశాబ్దాల సమస్యలు పరిష్కరించారంటున్నారు. అందులో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని చెబుతున్నారు. ఐదు దశాబ్దాలుగా ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ కోసం ఎదురు చూశామంటున్నారు. కృష్ణలంక భ్రమరాంబపురం, పటమట రెల్లి కాలనీతో పాటు, ఉడ్‌పేట, బాడవపేటలాంటి పలు ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు క్రమబద్ధీకరణకు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు లబ్బీపేటలో షాదీఖానా నిర్మాణం, కొండ ప్రాంతాల్లో చిట్టచివరి వరకూ విద్యుత్, మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు వంటి అనేక పనులు చేశారని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా కృష్ణానది కరకట్ట ప్రాంత వాసులు ముంపునకు గురికాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయడంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బ్రహ్మరథం పడుతున్న ప్రజలు..

నాలుగున్నరేళ్లుగా ప్రజలకు ఏమి చేశారో అదే చెబుతూ దేవినేని అవినాష్ ప్రజల్లోకి వెళ్తుండగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మంచి చేశాం కాబట్టి ఆదరించాలని కోరుతున్నారు. రానున్న రోజుల్లో ఏమి చేస్తామో కూడా ప్రతి డివిజన్‌కు మీ అవినాష్ అన్న హామీ పేరుతో కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తున్నారు. ఇలా అవినాష్‌తో పాటు, ఆయన సోదరి దేవినేని క్రాంతి, భార్య దేవినేని సుధీరలు ప్రచారం చేస్తూ డివిజన్లలో తిరుగుతుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది.

చెప్పుకునేందుకు ఏమీ లేక..

తూర్పు నియోజకవర్గానికి గద్దె రామ్మోహన్ పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నారు. అయినప్పటికీ ఆయన నియోజకవర్గంలో ఏమి చేశారో చెప్పుకోవడానికి ఏమీ లేదని, అభివృద్ధి లేదు.. సంక్షేమం అంతకంటే లేదని తూర్పు ప్రజలు అంటున్నారు. దీంతో అసత్య ప్రచారం చేస్తున్నారని, గద్దె రామ్మోహన్‌తో పాటు, ఆయన భార్య అనురాధ కాలనీల్లో తిరుగుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఏమి చేశాడో చెప్పుకోలేని దైన స్థితిలో ఇదేమి ప్రచారం అంటూ ప్రజలు చీదరించుకుంటున్నారు. ఏమి చేయకుండా షో చేస్తే ప్రజలు ఓట్లు ఎలా వేస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అవినాష్ గెలుపు తథ్యం..



తూర్పులో దేవినేని అవినాష్ గెలుపును ప్రజలు ఎప్పుడో నిర్ణయించారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు ఎవరూ, సమస్యలను పరిష్కరించేవారు ఎవరో ప్రజలు గుర్తించారు. కరోనాలో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే, ఇంట్లో కూర్చున్న వారికి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. అన్నా అంటే నేనున్నానంటూ భరోసా ఇచ్చే వారికే ప్రజలు మద్దతు ఇస్తారు.

– ఎండీ రిజ్వాన్, అశోక్‌నగర్

మాకు ఎంతో మేలు చేశారు..



నియోజకవర్గంలో ఎస్సీలకు అండగా ఉంటూ, దేవినేని అవినాష్ ఎంతో మేలు చేశారు. గతంలో గద్దె రామ్మోహన్ ఎస్సీలు ఏ సమస్య అడిగినా పట్టించుకునే వారు కాదు. ఆయన ఆఫీసుకు సమస్య చెబుదామని వెళ్లిన వారిని అవమానించిన సందర్భాలు అనేకం. గద్దె చరిత్ర తెలిసిన వారు ఎవరూ ఆయనకు ఓటు వేయరు. పైకి మంచివానిగా నటిస్తూ చీకటి పనులు ఎన్నో చేస్తుంటారు.

– చందా కిరణ్‌తేజ, ఎస్సీ నేత

అభివృద్ధిని చూసి ఓటేయండి



రాణిగారితోటలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న దేవినేని క్రాంతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలో పేదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి కోరారు. రాణిగారితోట, 18వ డివిజన్‌లోని పలు వీధుల్లో ఆమె పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ.. అవినాష్ ఆధ్వర్యంలో ఈ డివిజన్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా దేవినేని అవినాష్‌ను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీబీ సిద్ధార్థ, ఎన్‌ఆర్‌ఐ కళాశాలల మధ్య ఒప్పందం



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు తమ కళాశాల ఆగిరిపల్లికి చెందిన ఎన్‌ఆర్‌ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకున్నామని పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ తెలిపారు. ఈ ఒప్పంద మార్పిడి కార్యక్రమం బుధవారం ఎన్‌ఆర్‌ఐ కళాశాల ఆవరణలో జరిగింది. ఈ ఒప్పందం వల్ల రెండు కళాశాలలు సంయుక్తంగా పరిశోధనలు చేయటం, సాంకేతిక సదస్సులు, సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం, పాఠ్య ప్రణాళికలు రూపొందించడం, నూతన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు బోధించడంతో పాటు అధ్యాపకులకు శిక్షణ ఇస్తామని సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టీఎస్.రవికిరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.నాగభాస్కర్, డీన్ డాక్టర్ కె.వి.సాంబశివరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ డి.సునీత, పీబీ.సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.ఉదయశ్రీ పాల్గొన్నారు.

చంద్రబాబుకు ముస్లింలు తగిన గుణపాఠం చెబుతారు

ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ముస్లిం మైనార్టీల రిజర్వేషన్‌ను తొలగిస్తామని చెబుతున్న బీజేపీ పెద్దలను, నరేంద్ర మోదీని ప్రశ్నించే దమ్ము చంద్రబాబుకు ఉందా అని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా ప్రశ్నించారు. సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని తన కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన గొప్ప వరం నాలుగు శాతం రిజర్వేషన్ అని తెలిపారు. ముస్లిం మైనార్టీలను మోసం చేసేందుకే చంద్రబాబు బీజేపీతో కలిశారని, మైనార్టీల హక్కులను కాలరాసే టీడీపీ–బీజేపీ కూటమికి రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలంతా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. హజ్ యాత్రకు వెళ్లే మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక ప్రోత్సాహం అందించడంతో పాటు అన్ని రంగాల్లో వారికి అధిక ప్రాధాన్యతను కల్పించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఉన్న మైనార్టీలంతా జగనన్న వెంటే నడుస్తారని తెలిపారు.

అవయవదానంపై అవగాహన అవసరం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): అవయవదానంపై అవగాహన అవసరమని రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.సమరం అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమాన్ని ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ.. అవయవదానం మహాదానమని చెప్పారు. అవయవదానంపై అవగాహన లేకపోవటంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రధానంగా నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. మన దేశంలోనే 15 మిలియన్ల అంధులు, 30 మిలియన్ల మంది సరైన కంటిచూపు లేని వారు ఉన్నారన్నారు. నిత్యం అనేక వేల మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. అనేక మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసుల కారణంగా అవయవ దానం చేయటానికి ముందుకు రావటం లేదన్నారు. మనం మరణించిన తరువాత మన కళ్లను దానం చేయటం ద్వారా ఎంతో మంది అంధులకు చూపు ప్రసాదించిన వారమవుతామని చెప్పారు. అవయవ దానాన్ని అందరూ ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. పీవోలు డి.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు, శాంతిబాబు, కల్మాబేగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



ఏపీఐఐసీ కాలనీలో అవినాష్‌కు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

గుణదల(విజయవాడతూర్పు): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. 3వ డివిజన్ పరిధిలోని కామినేని నగర్, విజయలక్ష్మి కాలనీ, రామచంద్ర నగర్ ప్రాంతాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ రూపొందించి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు జనరంజకంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధి విధానాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని చెప్పారు. గడిచిన ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తాయని చెప్పారు.

గద్దెవి బూటకపు మాటలే..

గత పదేళ్లుగా తూర్పు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న గద్దె రామ్మోహన్ కేవలం బూటకపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అవినాష్ విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తాను చేస్తున్నట్లు నమ్మిస్తున్నారని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో కాల్ మనీ, సెక్స్ రాకెట్ వంటి కుంభకోణాలతో పేదల బతుకులను రోడ్డున పడేసిన ఘనత తెలుగు తమ్ముళ్లకే దక్కుతుందన్నారు. గద్దె రామ్మోహన్ ఎమ్మెల్యేగా ఉన్న ఈ పదేళ్లలో తూర్పులో రోడ్లు గానీ, విద్యుత్ గానీ కనీసం తాగునీటి వసతి కల్పించలేదని దుయ్యబట్టారు. ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకునే గద్దెకు ఎన్నికల ప్రచారంలో పాల్గొనే హక్కులేదని అభిప్రాయపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, నాయకులు టి.శ్రీనివాస్, బి.రాజారమేష్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో ప్రచారం

ఆటోనగర్(విజయవాడతూర్పు): స్థానిక 11వ డివిజన్‌లోని ఏపీఐఐసీ కాలనీలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మీకే ఓటు వేస్తామని అవినాష్‌కు కాలనీ వాసులు తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చాలా బాగా జరిగిందని, టీడీపీ వారు చేసిందీ ఏమీ లేదని పలువురు మహిళలు పేర్కొన్నారు. అడుగడుగునా అవినాష్‌కు మహిళలు హారతి పట్టి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ ఈ నెల 13 సోమవారం జరిగే అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)లకు రెండు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రాంతంలో రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.60 కోట్లకు పైగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. రైతు బజారు, హెల్త్‌సెంటరుతో పాటు మసీదు ఏర్పాటుకు రూ.4 కోట్లకు పైగా విలువ చేసిన స్థలాన్ని ఇచ్చామని చెప్పారు. నాడు –నేడు కింద అదనపు తరగతి గదుల నిర్మాణం, పార్కు అభివృద్ధితో పాటు పలు మౌలిక వసతులను కల్పించామని తెలిపారు.

ఏపీఐఐసీ కాలనీని పట్టించుకోని గద్దె

ఏపీఐఐసీ కాలనీని అభివృద్ధి చేయకుండా గద్దె రామ్మోహన్ వదిలేశారని తీవ్రస్థాయిలో అవినాష్ విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాలనీకి వస్తున్నారని.. అభివృద్ధిని విస్మరించిన గద్దెకు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. మూడో డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, పార్టీ సీనియర్ నాయకులు ముసునూరు సుబ్బారావు, జమ్ముల ప్రసాద్, గల్లా సదాశివరావు, అబ్దుల్ రషీద్, షౌకత్, జమాక్ అధ్యక్షుడు చందు, జాన్‌పాడ్, రాజారావు, సత్యనారాయణ, నరసింహారావు, దేవినేని సాంబశివరావు, రాజ్యం, రమణ, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తూర్పులో ముమ్మరంగా ప్రచారం



12వ డివిజన్‌లో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న దేవినేని సుధీర



9వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కేశినేని హైమ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, దేవినేని అవినాష్‌ల కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. అభివృద్ధి, సంక్షేమాన్ని అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు వేసి అందరం మద్దతుగా నిలబడదామని దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర కోరారు. 7, 12 డివిజన్లలో దేవినేని సుధీర, 6, 10 డివిజన్లలో దేవినేని క్రాంతి, 4వ డివిజన్‌లో కోగంటి సింధు, 9వ డివిజన్‌లో కేశినేని హైమ, వేగే నందిత ప్రచారం చేశారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందచేసి వారు ప్రచారం చేశారు. సంక్షేమాన్ని అర్హుల గడప ముందుకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్లు మాధురి, అమర్, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జ్‌లు రవి, నవీన్, హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఓలు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

రిటర్నింగ్ అధికారి రాజు



పెనమలూరులో శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఆర్వో రాజు

పెనమలూరు: ఎన్నికల్లో పీఓలు, ఏపీఓలు విధులు సక్రమంగా నిర్వర్తించాలని పెనమలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.రాజు అన్నారు. పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెనమలూరు నియోజకవర్గానికి చెందిన పీఓలు, ఏపీఓలకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి రాజు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో పీవోలు, ఏపీవోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రారంభమయ్యే ముందు మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఈవీఎం, వీవీ ప్యాట్ సక్రమంగా ఉన్నాయా లేదో చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఉండే ఏజెంట్లకు పాస్‌లు ఉండాలని, నిబంధనల ప్రకారమే పోలింగ్ జరగాలని, ఓటర్లు బహిరంగంగా ఓటు వేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. టెండర్ ఓటు వేయాల్సి వస్తే బ్యాలెట్ ఇవ్వాలన్నారు. రిసెప్షన్ సెంటర్ నుంచి తీసుకు వెళ్లే పోలింగ్ సామగ్రి పోలింగ్ ముగిసిన తర్వాత తిరిగి అప్పగించే వరకు పీఓ, ఏపీఓలదే బాధ్యతన్నారు. మూడు మండలాల తహసీల్దార్లు ప్రసాద్, రామకృష్ణ, గురుమూర్తిరెడ్డి పాల్గొన్నారు.

తలసేమియా వంశపారంపర్య వ్యాధి



పెనమలూరు: తలసేమియా వంశపారపర్యంగా వచ్చే వ్యాధి అని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని న్యూ సిటీ బ్లడ్‌బ్యాంక్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మదన్‌మోహన్ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ మదన్‌మోహన్ మాట్లాడుతూ.. తలసేమియాకు గురైన వారి శరీరంలో ఉండాల్సిన హిమోగ్లోబిన్ తక్కువ శాతంగా ఉంటుందన్నారు. దీని వల్ల రోగి బలహీనపడతారని చెప్పారు. ఫోలిక్ యాసిడ్ ఉన్న ఆహారం తీసుకుంటే తలసేమియా వ్యాధి తగ్గించవచ్చన్నారు. గుడ్డు పచ్చసొన, ఎండిన బీన్స్, చిలకడదుంప, సోయా ఉత్పత్తులు, బఠానీ గింజలు, అరటి పండ్లు తినాలన్నారు. తలసేమియా బాల సేవా పథకం పేద రోగులకు ఆర్థిక సాయం అందిస్తుందని, ఈ పథకం వివరాలకు తనను సంప్రదించాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

రౌడీషీటర్‌పై కేసు నమోదు

పెనమలూరు: కార్‌వాష్ షెడ్డు యజమానిపై దాడి చేసిన టీడీపీ నాయకుడు, రౌడీషీటర్ షేక్ రెహమాన్, మరో పది మందిపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ పంటకాలువ ప్రాంతానికి చెందిన యార్లగడ్డ ఉమామహేశ్వరరావు కానూరు సనత్‌నగర్‌లో కార్ వాష్ షెడ్డు నిర్వహిస్తున్నాడు. అయితే అదే ప్రాంతానికి చెందిన టీడీపీ నేత రౌడీషీటర్ షేక్ రెహమాన్, తన అనుచరులతో వచ్చి కార్ వాష్ షెడ్డు ముందు తన వాహనం ఆపాడు. తన షెడ్డుకు అడ్డంగా కారు తీయాలని ఉమామహేశ్వరరావుకోరాడు. దీంతో ఆగ్రహించిన రెహమాన్, అతని పది మంది అనుచరులు కార్ వాష్ షెడ్డు యజమాని ఉమామహేశ్వరరావుపై దాడి చేశారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

ప్రధాని మోదీకి స్వాగతం

విమానాశ్రయం(గన్నవరం): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బుధవారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం)కు విచ్చేశారు. విజయవాడలో జరగనున్న రోడ్‌షోలో పాల్గొనేందుకు ఆయన తిరుపతి నుంచి సాయంత్రం 6.26కు ఇక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో పీఎంకు బీజేపీ రాష్ట్ర నాయకులు ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి, సుధీష్ రాంబోట్ల, బుచ్చిబాబు, సుబ్రహ్మణ్యం అర్ముగం, పలువురు టీడీపీ, జనసేన నేతలు స్వాగతం పలికారు. ప్రధాని రోడ్‌షో తర్వాత రాత్రి 8.33 గంటలకు తిరిగి ఇక్కడికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): భీమనవారిపేటలోని శ్రీవిజయదుర్గా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం చండీహోమం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకుని స్వామివారి ఆలయంలో రామలింగేశ్వర స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్‌లు స్వామి, అమ్మవార్లకు పూజా కార్యక్రమాలను, యాగశాలలో చండీహోమం, రుద్రాభిషేకాలను నిర్వహించారు. పలువురు ఉభయదాతలు, భక్తులు తమ నామగోత్రాలతో పూజలు జరిపించుకున్నారు. పంచహారతుల సేవ నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

సీఎం జగన్‌తోనే బీసీల జీవితాల్లో వెలుగులు

జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్



కృష్ణలంక(విజయవాడతూర్పు): మన జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బీసీలు అందరూ ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత టీడీపీ హయాంలో చంద్రబాబు బీసీల జీవితాలను చీకటిపాలు చేశారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు న్యాయం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు, సంక్షేమాలు అందించారని గుర్తుచేశారు. నవరత్నాల పథకాలకు అదనంగా డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ఏటా రూ.15 వేల కోట్ల చొప్పున కేటాయించి ఐదేళ్లలో రూ.75 వేల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. బీసీ కేటగిరీల్లోని అన్ని కులాలకు ప్రత్యేకంగా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 45 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు రూ.75 వేలు అందించారని, బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలకు నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వల్లే రాష్ట్రంలోని బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ స్థాయికి ఏపీ విద్యా సంస్కరణలు

ఎన్ఆర్ఐ కూచిభొట్ల కిరణ్



పమిడిముక్కల: అంతర్జాతీయ స్థాయికి ఏపీ విద్యా సంస్కరణలను తీసుకెళ్లిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ఎన్ఆర్ఐ కూచిభొట్ల కిరణ్ అన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించిన ముఖ్యమంత్రి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. వైఎస్సార్ సీపీ తరఫున మండలంలోని వీరంకిలాకు, మంటాడ, కృష్ణాపురం గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి పార్టీ మేనిఫెస్టోను వివరించారు. పేదల పిల్లలకు ఇంగ్లిషు మీడియం చదువులు వద్దని పెత్తందార్లు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. మనబడి నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ, డిజిటల్ ఎడ్యుకేషన్, ఐబీ విద్యను తీసుకురావడంతో పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, కంభపు రాంబాబు, మేరుగ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమంలో సుజనా ప్రైవేట్ సైన్యం

- విజయవాడలో తిష్ట వేసిన సుజనా కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు
- ఓట్ల కొనుగోలు ప్రయత్నాల్లో 200 మంది సిబ్బంది
- నగరంలోని హోటళ్లు, పాతబస్తీలోని పలు చోట్ల మకాం
- గెలవలేమని తెలిసి పెద్ద ఎత్తున ఓట్ల కొనుగోలుకు ప్రణాళికలు



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పోటీచేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సుజనాచౌదరి ఎన్నికల్లో గెలుపు కోసం డబ్బు పంపిణీకి తెరతీశారు. ఇందు కోసం తన ప్రైవేట్ సైన్యాన్ని విజయవాడ నగరంలో మోహరించారు. ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని గుర్తించిన ఆయన ఏదో విధంగా గెలవాలని భావిస్తున్నారు. దీనికి అనుగుణంగా సుజనాచౌదరితో పాటుగా తెలుగుదేశం నాయకులు భారీ ప్రణాళిక రూపొందించారు. నియోజకవర్గంలో సుజనాకు మద్దతు లేని ప్రాంతాల్లో తన సంస్థల్లో పనిచేసే ఉద్యోగులను మోహరించారు. కొత్త వ్యక్తులు నియోజకవర్గంలో డబ్బుల కట్టల పట్టుకొని తిరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

డివిజన్ల వారీగా బాధ్యతలు

నియోజకవర్గంలో ఓట్లను కొనుగోలు చేయడానికి తన కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు 200 మందిని సుజనాచౌదరి నగరంలో దింపారని బీజేపీ నాయకులు చెబుతున్నారు. డివిజన్‌కు పది మంది వరకూ తమ ఉద్యోగుల ద్వారా నగదు పంపిణీ చేయాలని ఆయన భావిస్తున్నారని సమాచారం. అందుకు అనుగుణంగా ఉద్యోగులకు ఆయా డివిజన్ల బాధ్యతలను అప్పగించినట్లు తెలిసింది. ఎస్సీ, మైనార్టీ, ఎస్టీ ఓట్లను కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ఆ వర్గాలు అధికంగా ఉన్న డివిజన్లను ఎంపిక చేసుకొని వాటిపై దృష్టిని పెడుతున్నారు. ఇప్పటికే కొంత మంది నాయకులను సంతలో పశువుల్లా కొనుగోలు చేశారని సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. ఇంత అడ్డగోలుగా నాయకులు అమ్ముడుపోవటం ఇప్పుడే చూస్తున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

హోటళ్లు ఫుల్

నగరంలోని పలు ప్రాంతాల్లో సుజనా సైన్యం బస చేస్తోంది. నిడమానురులోని సుజనా సొంత నివాసంలో కొద్దిమంది షెల్టర్ తీసుకోగా అధిక శాతం మంది వన్‌టౌన్, గొల్లపూడి, బెంజిసర్కిల్ తదితర ప్రాంతాల్లోని హోటళ్లలో తిష్టవేశారు. ఒక సామాజికవర్గానికి చెందిన దుకాణాలు, హోటళ్ల ద్వారా వారు నగదును బయటకు తరలిస్తున్నారని సమాచారం. ఎంత మొత్తం వెచ్చించైనా ఓట్లు కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. అందులో భాగంగా మైనార్టీ, దళిత వర్గాలు నివసించే ప్రాంతాల్లో ఆయా స్థానిక నాయకుల నుంచి ఓటరు లిస్టులను దగ్గర ఉంచుకొని కొనుగోలు చేయాల్సిన ప్రాంతాలను ఎంపిక చేసుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నారు.

సుజనాచౌదరిని తరిమికొడతాం

తమ ఓట్లను కొనుగోలు చేస్తామంటూ తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూసే సుజనాచౌదరిని తరిమికొడతామని దళిత, మైనార్టీ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. సుజనాచౌదరి నగరానికి వచ్చినప్పటి నుంచి దళితులు, మైనార్టీల ఓట్లు కొంటామని మాట్లాడుతున్నారని వారు చెబుతున్నారు. తమ ఓట్లు కొనుగోలు చేసి తద్వారా గెలుస్తానని పదేపదే మాట్లాడటం తమను దిగజార్చటమేనని వారు వ్యాఖ్యానిస్తున్నారు. సుజనాచౌదరి వంటి నేతలకు ఓటు ద్వారా తమ సత్తా చూపుతామని వారు హెచ్చరిస్తున్నారు.

స్విస్ బ్యాంక్‌లో నల్లధనం తెచ్చేదెన్నడు?



గుడ్లవల్లేరు: స్విస్ బ్యాంక్‌లో ఎంతో కాలంగా మూలుగుతున్న దేశంలోని వివిధ రంగాలకు చెందిన ధనవంతుల నల్లధనాన్ని తెచ్చి, పేదలకు పంచిపెడతానని ప్రధాని నరేంద్ర మోదీ 2014లో ఇచ్చిన హామీ ఎందుకు అమలుకాలేదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు లింగం జాన్‌బెన్నీ ప్రశ్నించారు. గుడ్లవల్లేరులోని వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మరోసారి చంద్రబాబుతో పొత్తు పెట్టుకోవటంతో మోదీపై రాష్ట్ర ప్రజలు మరింతగా నమ్మలేక కోల్పోయారని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమం అందిస్తే శ్రీలంక అయిపోతుందన్న బాబు ఇచ్చే హామీలను ప్రజలు నమ్మరని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఏం చెబితే అది చేశారని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌పై విశ్వాసంతో ఆయన్నే మళ్లీ సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పాస్టర్లు ముత్యాల జయరాజు, ఇమ్మానియేలు, ప్రభాకర్, రంగాప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకుడు శాయన దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి కోటలు బద్దలు కొట్టాలి

- పెత్తందార్ల రాక్షసమూకను తరిమికొట్టాలి
- వైఎస్సార్ సీపీ పెనమలూరు అభ్యర్థి జోగి రమేష్
- పలు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



జగన్నాథపురం సభలో మాట్లాడుతున్న మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్

కంకిపాడు: కూటమి కోటలు బద్దలు కొట్టి సంక్షేమ రాజ్యాన్ని సాధించుకోవాలని వైఎస్సార్ సీపీ పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని కోమటిగుంటలాకులు, జగన్నాథపురం, క్రిస్టియన్‌పేట ప్రాంతాల్లో ఆయన బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎంపీపీ పాఠశాల వద్ద గల మరియమాత విగ్రహానికి తొలుత పూలమాల వేసి ప్రార్థనలు చేశారు. అనంతరం కోమటిగుంటలాకులు వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో జోగి రమేష్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం కోసం అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు మేలు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విజయవాడలో అంబేడ్కర్ స్మృతి వనం నిర్మించి జాతికి అంకితమిచ్చారన్నారు. 'ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలి అనుకుంటారా?' అన్న చంద్రబాబుకు ఓటు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్, మోదీ కలిసొచ్చి ప్రజలను మోసం చేసేందుకు కుట్రపన్నారని దుయ్యబట్టారు. వెన్నుపోటు, మోసపూరిత రాజకీయాలకు కళ్లెం వేయాలన్నారు. పెత్తందార్ల కోటను బద్దలు కొట్టి రాక్షస మూకను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి అంతా వైఎస్సార్ సీపీ హయాంలోనే..

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ హయాంలోనే జరిగిందని జోగి రమేష్ అన్నారు. గ్రామాలకు తానే నిధులు సాధించి తెచ్చిపెట్టానని జనసేన ఎంపీ అభ్యర్థి బాలశౌరి చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. కేవలం జగన్ వల్లే ఎన్నికల్లో గెలిచావని గుర్తుపెట్టుకోవాలని, ఏ అభివృద్ధి అయినా అది జగన్‌తోనే ముడిపడి ఉందని స్పష్టంచేశారు. కొందరు కూటమి నేతలు తాను లోకల్ కాదని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లోకల్ అంటే స్థానికంగా ఉండే వాడు కాదని, అండగా నిలబడేవాడని, పెత్తందార్లు ఎప్పటికీ లోకల్ కాదని తేల్చిచెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానన్నారు. ప్రతి కుటుంబానికి సొంతవాడిగా నిలబడి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నేత చలసాని స్మిత గౌతమ్, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, గుర్విందపల్లి చిట్టిబాబు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు, సీహెచ్‌సీ చైర్మన్ మేదంద్రావు కుటుంబరావు, అగ్రిబోర్డు చైర్మన్ చాట్ల విజయ్ బాబు, వైస్ ఎంపీపీ కలపాల ప్రకాష్, ఎంపీటీసీ సభ్యులు చిట్టూరి ప్రసాద్, తోకల ఉమాదేవి, కోనా కిషోర్, సర్పంచ్‌లు జుజ్జువరపు ఎలీషా, పిన్నబోయిన శ్రీనివాసరావు, సిహెచ్ ఆదర్శకుమార్, మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, నాయకులు దండాబత్తిన సుబ్బారావు, సిరివెళ్ల సాగర్, గోగులమూడి అరుణకుమారి, సిరివెళ్ల రామకృష్ణ, కలపాల వజ్రాలు, బిళ్లా వెంకటేశ్వరరావు, కొండవీటి వెంకట సుబ్బారావు, పిన్నబోయిన పరశురామయ్య, చీలి అనిల్, మహేష్, ప్రసాద్, రాజీవ్, చుండూరు మోహన్‌రావు, యార్లగడ్డ సుందరయ్య, బిహెచ్ రాజగోపాల్‌రెడ్డి, అద్దేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం

వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఉదయభాను



చెరువుబజారులో మహిళకు సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థిస్తున్న ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రాన్ని వినూత్నమైన రీతిలో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకుందామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 16వ వార్డు చెరువు బజారులో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. అధికారదాహంతో ఉన్న చంద్రబాబు సీఎం కుర్చీ కోసం అమలు సాధ్యం కానీ ఎన్ని అబద్ధపు హామీలైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. ఎన్ని మాయ మాటలు చెప్పడానికైనా, ఎన్ని మోసాలు చేయడానికైనా ఆయన వెనుకాడరని దుయ్యబట్టారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్వభావం అలాంటిది కాదని, చేయగలిగినదే చెపుతారని, చెప్పిందే చేస్తారని స్పష్టంచేశారు. పాదయాత్రలో చెప్పిన హామీలతో పాటు చెప్పనివి కూడా అమలు చేసి, మళ్లీ మెరుగైన పథకాలతో మేనిఫెస్టోను రూపొందించి మరొకసారి సంక్షేమ పాలనను అందించనున్నారని తెలిపారు. ఐదేళ్లలో ప్రతి ఇంటికీ మేలు జరిగితేనే ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీగా కేశినేని నానీ, ఎమ్మెల్యేగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తన్నీరు నాగమణి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి తన్నీరు నాగేంద్ర, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుంచెపు నారాయణ, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, తాళ్లూరి వెంకటేశ్వర్లు, వేముల విజయ్, ఝాన్సీ, న్యాయవాది పృథ్వీరాజు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష ఉంది.. దారివ్వండి సార్..!

విజయవాడలో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో నేపథ్యంలో పోలీసులు విధించిన కఠిన ఆంక్షలతో నగరప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్రంలోనే ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న విజయవాడలో చదువుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తారు. గురువారం జరగాల్సిన సీఏ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు పోలీసుల ఆంక్షలతో తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ఎంజీ రోడ్డులోని సీఏ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లేందుకు బయలుదేరిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. తమ హాల్ టికెట్లను చూపినా దారి ఇవ్వలేదు. 'సార్ పరీక్ష ఉంది.. చదువుకోవాలి వదలండి..' అంటూ గంటపాటు బతిమిలాడినా పోలీసులు కనికరించలేదు. ఎంజీ రోడ్డులో మోదీ రోడ్‌షో పీవీపీ మాల్ నుంచి బెంజ్‌సర్కిల్ వరకు మాత్రమే ఉంది. ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం సమీపంలో మోదీ పర్యటన లేకపోయినా అటుగా విద్యార్థులను వదలకుపోవడం విమర్శలకు తావిచ్చింది. విధుల్లో ఉన్న మునిసిపల్ కార్మికులను సైతం ఆ మార్గం గుండా వెళ్లేందుకు అనుమతించకపోవడంతో పలువురు పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఘటనలు చోటుచేసుకున్నాయి. –పటమట (విజయవాడ తూర్పు)

అవనిగడ్డలో ఫ్యాన్ ప్రభంజనమే

అవనిగడ్డ: కోవిడ్ కేంద్రం ద్వారా అవనిగడ్డలో వందల మంది ప్రాణాలకు రక్ష.. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అందించిన సేవలు.. 22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారం.. అవనిగడ్డ–కోడూరు రహదారి నిర్మాణం.. ఎదురుమొండి వారధి నిర్మాణానికి టెండర్లు.. అవనిగడ్డలో కిడ్నీ బాధితులకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు.. దాలిపర్రు ఎత్తిపోతల పథకం ద్వారా ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందజేత.. ఈ ఐదేళ్లు సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా పాలన.. వైఎస్సార్ సీపీ పాలనలో అవనిగడ్డ నియోజకవర్గంలో జరిగిన ప్రధాన అంశాలివి. పనిచేసే వ్యక్తులకే పట్టం కడుతూ వస్తున్న అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు రెండోసారి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

రైతుల్లో ఆనందం

గతంలో చంద్రబాబు పాలనలో అవనిగడ్డ నియోజకవర్గంలో 16 వేల ఎకరాలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చారు. దీంతో సొంత భూములు ఉన్నా అవసరానికి ఉపయోగపడక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తనను ఆదరిస్తే నిషేధిత భూముల సమస్య పరిష్కరిస్తానని గత ఎన్నికల్లో సింహాద్రి రమేష్‌బాబు ప్రజలకు వాగ్దానం చేశారు. అందుకు తగ్గట్టుగ్గానే ఎన్నికైన నాటి నుంచి ఈ సమస్యను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేశారు. 2022 అక్టోబర్ 20వ తేదీన అవనిగడ్డలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు పట్టాలు అందేలా కృషిచేశారు. ఎనిమిది ఏళ్లపాటు రైతులు ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు తొలగి వారి జీవితాల్లో ఆనందం కనిపించింది.

సవాల్‌ని నిలబెట్టుకున్నారు

అవనిగడ్డ – కోడూరు రహదారి, ఎదురుమొండి వారధి నిర్మాణం చేయకపోతే 2024లో ఓట్లు అడగటానికి రానని సింహాద్రి రమేష్‌బాబు సవాల్ చేశారు. రూ.16.80 కోట్లతో అవనిగడ్డ – కోడూరు రహదారి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎదురుమొండి వారధిని మంజూరు చేయించారు. 2022 ఏప్రిల్ 13వ తేదీన ప్రభుత్వం మంజూరు జీఓ జారీ చేయగా, గత ఏడాది నవంబర్‌లో రూ.109 కోట్లకు టెండర్లు పిలిచారు. సిట్టింగ్ ఎంపీ వల్లభనేని బాలశౌరి జిమ్మిక్కుల వల్ల టెండర్లు ప్రక్రియ జాప్యం జరిగింది. లేదంటే ఈ పాటికి ఈ పనులు కూడా ప్రారంభమయ్యేవి. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబును ఎదురుమొండి దీవుల ప్రజలు అక్కున చేర్చుకున్నారు.

ప్రతిపక్ష నేతది గెస్ట్‌రోల్

ఇప్పటికి మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మండలి బుద్ధప్రసాద్ ఎప్పుడూ గెస్ట్‌రోల్ పోషించేవారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడం, విపత్తులు, వరదలు, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను పట్టించుకోకపోవడంతో ఓటుతో బుద్ధి చెప్పేందుకు నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు. రాత్రికి రాత్రి మండలి బుద్ధప్రసాద్ పార్టీ మారి గద్దలా ఎమ్మెల్యే సీటును తన్నుకుపోవడాన్ని పదేళ్లుగా జనసేన పార్టీని బలోపేతం చేసిన నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. పైకి కొంతమంది కలిసినట్టు కనబడినా ఆయనకు ఎదురుదెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. టీడీపీ సెకండ్ కేడర్ ప్రచారానికి దూరంగా ఉండటం ఆ పార్టీ నేతలను కలవర పాటుకు గురిచేస్తోంది. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, ఘంటసాల మండలాల్లో నిర్వహించిన రోడ్ షో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపింది.



22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కార పత్రాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్)

పుష్కలంగా సాగు, తాగునీరు

చంద్రబాబు పాలనలో అవనిగడ్డ నియోజకవర్గ రైతులు సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఘంటసాల మండలం దాలిపర్రు, చిలకలపూడి గ్రామాల్లో సక్రమంగా సాగునీరు అందక సాగుచేసిన పంటను పశువులకు వదిలేసిన ఘటనలు ఉన్నాయి. కోడూరు మండలంలో తీర ప్రాంతంలో క్రాప్ హాలిడే కూడా ప్రకటించారు. సింహాద్రి రమేష్‌బాబు ఎమ్మెల్యేగా బాధ్యలు చేపట్టిన రెండో రోజునే ఎదురుమొండి పంపింగ్ స్కీమ్‌ను పరిశీలించి పూడిక తీయించడం ద్వారా సాగు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. గతంలో వేసవి వచ్చిందంటే నాగాయలంక, కోడూరు తీర ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాల్సి వచ్చేది. సింహాద్రి రమేష్‌బాబు చేపట్టిన చర్యల వల్ల ఈ ఐదేళ్లు ట్యాంకర్ల అవసరమే రాలేదు. దాలిపర్రు ఎత్తిపోతల పథకానికి టీడీపీ హయాంలో రూ.10.24 కోట్లతో అంచనాలు వేయగా, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కేవలం రూ.29 లక్షలు ఖర్చుచేసి ఐదు వేల ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందేలా చేశారు.

ఐదేళ్లలో సంక్షేమం, అభివృద్ధికి రూ.1,218 కోట్లు

అవనిగడ్డ నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఐదేళ్లలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు రూ.1,218 కోట్లు ఖర్చు చేశారు. సంక్షేమ కార్యక్రమాలకు రూ.921.69 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.296.54 కోట్లు ఖర్చు చేశారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగానూ పనిచేసిన మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో తిరిగింది చాలా తక్కువే అని చెప్పవచ్చు. అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రతి గడపనూ పలుకరించిన చరిత్ర సింహాద్రి రమేష్‌బాబుది.

కోవిడ్ సమయంలో సేవలకు ప్రశంసలు



కోవిడ్ సమయంలో బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు (ఫైల్)

కోవిడ్ సమయంలో ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబు అందించిన సేవలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. కోవిడ్ క్లిష్ట పరిస్థితుల్లో ప్రతిపక్ష నేత మండలి బుద్ధప్రసాద్ జాడే లేదు. మూడు సార్లు కోవిడ్ బారిన పడినా లెక్కచేయకుండా ఎమ్మెల్యే సింహాద్రి కరోనా బాధిత కుటుంబాలకు కొండంత భరోసా అందించారు. అవనిగడ్డలో కోవిడ్ సెంటర్ ఏర్పాటు చేయించి ఆక్సిజన్, మందులు కొరత లేకుండా వందల మంది ప్రాణాలకు రక్షణగా నిలిచారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడకొల్లు నరసింహారావు, ఎమ్మెల్యే కుమారుడు సింహాద్రి వికాస్, అవనిగడ్డ ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా సహా పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కోవిడ్ సేవలందించి కరోనా బారిన పడ్డారు. ఈ సమయంలో ప్రతిపక్ష నేతలు ఒక్కరు కూడా బయటకు రాలేదు.

ఏడాదిలో సీపీఎస్ సమస్యకు పరిష్కారం

జనసేన అధినేత పవన్‌కల్యాణ్



సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్



పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ బైక్‌తో ఢీకొట్టడంతో గాయపడిన వృద్ధులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు ప్రభుత్వ ఉద్యోగుల సీపీఎస్ సమస్యను పరిష్కరిస్తామని జనసేన అధ్యక్షుడు కొణిదెల పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. హనుమాన్‌జంక్షన్‌లో వారాహి విజయభేరి పేరిట బుధవారం బహిరంగ సభ నిర్వహించారు. స్థానిక విజయవాడ రోడ్డులో హెచ్‌–మార్ట్ వద్ద ఏర్పాటు చేసిన సభకు టీడీపీ, జనసేన జన సమీకరణ చేపట్టినా స్పందన లభించలేదు. దీంతో పవన్ కల్యాణ్ ముందుగా ప్రకటించిన సమయం కంటే నాలుగు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు వచ్చారు. దీంతో అప్పటికే సభాస్థలికి చేరుకున్న పార్టీ శ్రేణులు, అభిమానులు మండుటెండలో అల్లాడారు. గన్నవరం విమానాశ్రయం, మల్లవల్లి ఏపీఐఐసీ భూసేకరణ సమస్యలను పరిష్కరించి, నిర్వాసితులకు న్యాయం చేస్తామని పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. బ్రహ్మయ్య లింగం చెరువును అభివృద్ధి చేసి సాగు, తాగు నీటికి వినియోగిస్తామన్నారు. కూటమి అభ్యర్థులు పలువురు పాల్గొన్నారు.

ఫ్యాన్స్ హడావుడితో పలువురికి తీవ్ర గాయాలు..

పవన్‌కల్యాణ్ అభిమానులు బైక్‌లపై హడావుడి చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద అతివేగంతో బైక్‌పై వచ్చిన యువకులు మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో రెండు బైక్‌లపై ఉన్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పాలశీతల కేంద్రం, పోలీస్‌స్టేషన్ సమీపంలో జరిగిన మరో రెండు ప్రమాదాల్లోనూ నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

చంద్రబాబు డైరెక్షన్‌లోనే మహిళలపై దాడులు

- మహిళలు ఓటు వేసేందుకు రాకుండా భయపెట్టేందుకు కుట్ర
- వైఎస్సార్‌సీపీ నేత వాసిరెడ్డి పద్మ




సాక్షి, అమరావతి: 'ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేమని చంద్రబాబుకు అర్థమైంది. అందుకే అధిక శాతం ఓటర్లు అయిన మహిళలను బెదిరించి ఓటింగ్‌కు దూరంగా ఉంచేందుకు చంద్రబాబు డైరెక్షన్‌లోనే రాష్ట్రవ్యాప్తంగా రెండు, మూడు రోజుల నుంచి మహిళా నేతలపై దాడులకు పాల్పడుతున్నారు..' అని వైఎస్సార్‌సీపీ నేత, ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆమె బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నల్లజర్లలో హోం మంత్రి తానేటి వనితపై దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటు. దళిత మహిళ అయిన తానేటి వనితను కించపరుస్తూ, ఆమెపై దాడిచేసి భయపెట్టి గెలవాలని టీడీపీ నేతలు ప్రయత్నించడం దుర్మార్గం. వారి ఆటలు సాగవు. అత్యంత ప్రజాభిమానం కలిగిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమా, మరికొందరు మహిళలతో కలిసి శిరిగిరిపాడులో ప్రచారం చేస్తుండగా వందమంది టీడీపీ గూండాలు రాళ్లతో దాడిచేశారు. రమాతోపాటు పలువురు మహిళలు గాయపడ్డారు. క్రిమినల్ నేచర్ కలిగిన టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డే ఈ దాడికి ఉసిగొల్పారు. ఎచ్చర్ల నియోజకవర్గంలో జడ్పీటీసీ సభ్యురాలు హేమమాలిని రెడ్డిని టీడీపీ నాయకులు అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. విజయవాడలో సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బొండా ఉమా నేతృత్వంలో దళిత మహిళలపై దాడి జరిగింది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ మహిళా నేతలపై చంద్రబాబు పథకం ప్రకారమే దాడులు చేయిస్తున్నారు. మహిళలు పోలింగ్ బూత్‌కు వస్తే సీఎం వైఎస్ జగన్‌కు ఓటు వేస్తారనే భయంతోనే టీడీపీ నేతలు ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ఓటు వేసేందుకు మహిళలను బయటకు రాకుండా అడ్డుకునే కుట్ర చేస్తున్నారు. చంద్రబాబు కుట్రలు, దాడులకు మహిళలు ఎవరూ భయపడరు. మహిళలు పిడుగుల్లా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేస్తారు. తమ ఓటుతోనే టీడీపీకి బుద్ధిచెబుతారు' అని వాసిరెడ్డి పద్మ చెప్పారు.

కూటమి ప్రముఖుల ఎదురీత

కుప్పంలో గెలుపు కోసం చంద్రబాబు ఆపసోపాలు

- తొలిసారి ఓటమి భయంతో ఆందోళన
- పిఠాపురంలో పరాజయం బాటలో పవన్‌కళ్యాణ్
- హిందూపురంలో బాలకృష్ణకూ షాక్!
- ఆశలు వదిలేసుకున్న సుజనా, సీఎం రమేష్, పురందేశ్వరి
- ఉత్తరాంధ్రలో గంటా, అయ్యన్న, కళా పరిస్థితి కూడా ఇబ్బందికరమే
- ఎంత ఆరాటపడినా తెనాలిలో నాదెండ్ల గెలవడమూ అసాధ్యమే
- ఓటమి అంచుల్లో పలువురు కూటమి ముఖ్య నేతలు
- పైకి మేకపోతు గాంభీర్యమే.. లోలోన ఓటమి భయంతో కలవరం



సాక్షి, అమరావతి : ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఒంటరిగా ఎదుర్కొనే సత్తాలేక గుంపుగా వస్తున్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిలోని ప్రముఖ నేతలు తమ సొంత స్థానాల్లో ఎదురీదుతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడం సంగతి ఎలా ఉన్నా సొంత నియోజకవర్గాల్లోనే వీళ్లంతా ఓటమి బాటలో పయనిస్తుండడం ఆసక్తికరంగా మారింది. పైకి వీరంతా గంభీరంగా పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నా గెలిచే పరిస్థితిలేదని పలు సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును ఎప్పుడూలేని విధంగా కుప్పం ప్రజలు వణికిస్తున్నారు. ఈసారి ఆయన గెలవడం కష్టమనే పరిస్థితి నెలకొనడంతో టీడీపీ అక్కడ ప్రత్యేకంగా దృష్టిసారించినా పెద్దగా మార్పురాలేదని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో కుప్పం మున్సిపాల్టీని చేజార్చుకోవడంతోపాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లోనూ చంద్రబాబు తొలిసారి భంగపడడంతోనే ఆయన ఓటమికి బీజంపడింది. దీంతో కుప్పంలో గెలవడమే తప్ప ఎప్పుడూ నియోజకవర్గాన్ని పట్టించుకోని చంద్రబాబు నియోజకవర్గం చుట్టూ తిరగక తప్పలేదు. ఇప్పుడు ఆయన సతీమణి భువనేశ్వరి కూడా అక్కడే మకాం వేసి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఎప్పుడూ ఆమె ఇలా ప్రచారం చేసిన దాఖలాల్లేవు. శాంతిపురం మండలంలో ఈసారి చంద్రబాబుకు గట్టి షాక్ తగిలే పరిస్థితి ఉంది. బెంగుళూరు నుంచి 200 మంది ఐటీ ప్రొఫెషనల్స్‌ని రెండునెలలుగా కుప్పంలో ఉంచి పనిచేయిస్తున్నా గెలుస్తామనే నమ్మకం చంద్రబాబులో కనిపించడంలేదు. సీఎంగా చేసినప్పుడు కూడా కుప్పం గురించి ఆయన పట్టించుకోలేదనేది స్థానికుల నిశ్చితాభిప్రాయం. ఆయన్ను కుప్పం ప్రజలు ఎనిమిదిసార్లు గెలిపించినా చంద్రబాబు కుప్పంను రెవెన్యూ డివిజన్‌గా చేయలేకపోయారు. వైఎస్ జగన్ వచ్చాక కుప్పం రెవెన్యూ డివిజన్, పోలీసు సబ్‌డివిజన్ ఏర్పాటుచేశారు. ఇన్నాళ్లూ కనీసం కుప్పంలో సొంత ఇల్లు కూడా చంద్రబాబు కట్టుకోలేదు. కేవలం తనకు ఓట్లేసే మిషన్లుగా అక్కడి జనాన్ని ఆయన చూశారు. దీన్నిబట్టే ఆయనకు కుప్పంపై ఎంత ప్రేమ ఉందనే విషయాన్ని అక్కడి ప్రజలు గమనించారు. మరోవైపు.. అభివృద్ధితోపాటు ప్రజలకు ఎలాంటి భేదాలు లేకుండా సంక్షేమ పథకాలు అందడంతో వైఎస్ జగన్‌పట్ల ఆదరణ కనిపిస్తోంది. దీంతో కుప్పంలో చంద్రబాబును ఓటమి భయం వెంటాడుతోంది. ఇవే తన చివరి ఎన్నికలు కాబట్టి తనను గెలిపించాలంటూ ఆయన అభ్యర్థిస్తుండడాన్ని బట్టి ఆయన్ను ఓటమి భయం వెంటాడుతోందని స్పష్టమవుతోంది.

పిఠాపురంలో పవన్‌కు నాన్‌లోకల్ గండం

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా పిఠాపురంలో గెలుపునకు చాలా దూరంలో ఉన్నారు. ఒక్కసారి తనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన దీనంగా ప్రాధేయపడుతున్నా జనం మాత్రం పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడంలేదు. సినిమా స్టార్ కాబట్టి చూడ్డానికి రావడం తప్ప ఓటు వేస్తారా లేదా అనే దానిపై జనసేన నాయకులకే నమ్మకం కలగడంలేదు. నాన్ లోకల్ కావడం, కేవలం కులం ఓట్ల ప్రాతిపదికనే పవన్ అక్కడ పోటీచేస్తుండడం ఆయనకు పెద్ద మైనస్ పాయింట్లుగా మారాయి. పవన్ తమ ఎమ్మెల్యే అయితే ఆయన్ను కలవడం కుదరదని, తమకు ఏమైనా సమస్య వస్తే వెళ్లి చెప్పుకునే అవకాశం ఉండదనే అభిప్రాయం సర్వత్రా నెలకొంది. ఆయన పూర్తిస్థాయి రాజకీయ నేత కాకపోవడంతో ఎంతవరకూ నమ్మవచ్చనే అనుమానాలూ జనంలో ఉన్నాయి. అయితే, జబర్దస్త్ షో ఆర్టిస్టులు, సినిమా వాళ్లు, పలువురు మెగా ఫ్యామిలీ హీరోలు పిఠాపురంలో ఆయనకు అనుకూలంగా ప్రచారం చేస్తూ హడావుడి చేయడం అక్కడి జనానికి వినోదం పంచుతోంది. టీడీపీ ఇన్‌ఛార్జి వర్మ పైకి పవన్ కోసం పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నా, లోపాయకారీగా టీడీపీ కేడర్‌ను సైలెంట్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఎంత హంగామా చేసినా జనంలో మాత్రం పవన్ గెలుపునకు దోహదపడే అంశాలు కనిపించడంలేదు.

ఈసారి బాలయ్యకూ నిరాశే..



హిందూపురంలో నందమూరి బాలకృష్ణ కూడా ఈసారి గట్టెక్కడం కష్టంగా మారింది. మైనారిటీలు ఎక్కువగా ఉండడంతో వారు ఈసారి బాలయ్యకు ఝలక్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు.. కూటమి రెబల్ అభ్యర్థిగా పరిపూర్ణానంద స్వామి టీడీపీ ఓట్లను భారీ సంఖ్యలో చీల్చే అవకాశం ఉంది. అలాగే, టీడీపీ కేడర్, ద్వితీయశ్రేణి నేతల్లోనూ బాలకృష్ణ పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బాలకృష్ణ వల్ల ఉపయోగం లేకుండాపోయిందని బాధపడుతున్నారు. ఆయన ఇక్కడ ఎవరికీ అందుబాటులో ఉండకపోవడం, ఎప్పుడూ నందమూరి కుటుంబాన్ని గెలిపించడమే తప్ప వారిక్కడ లేకుండా తమపై పెత్తనం చేయడంపై వారిలో అసహనం కనిపిస్తోంది. దీనికితోడు వైఎస్సార్‌సీపీ బీసీ అభ్యర్థిని నిలబెట్టడంతో ఆ ఓట్లలోనూ భారీ చీలిక తప్పదంటున్నారు. ఈ పరిస్థితుల్లో బాలకృష్ణ కంచుకోట బద్దలవుతుందని గట్టిగా వినిపిస్తోంది.

ఓటమి అంచున ఉత్తరాంధ్ర ముఖ్యనేతలు..


కళా వెంకట్రావు | గంటా శ్రీనివాసరావు | అయ్యన్నపాత్రుడు | అదితి

ఉత్తరాంధ్రలో టీడీపీ ముఖ్య నేతలైన గంటా శ్రీనివాసరావు, కళా వెంకట్రావు, అయ్యన్నపాత్రుడు, అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితిలు సైతం ఈ ఎన్నికల్లో గెలవడం కష్టంగా మారింది.

- తరచూ నియోజకవర్గాలు మార్చే నేతగా ముద్రపడిన గంటా శ్రీనివాసరావును భీమిలి జనం నమ్మడంలేదు. 2014 ఎన్నికల్లో గెలిపిస్తే భూ కుంభకోణాలతో జనాన్ని భయభ్రాంతులకు గురిచేయడాన్ని వారింకా మరచిపోలేదు. గంటా గెలిస్తే తమ భూములు ప్రమాదంలో పడతాయనే ఆందోళన ఉంది. అలాగే, గెలిచినా నియోజకవర్గాన్ని పట్టించుకోరనే వాదనా ఉంది. వీటికి తోడు విశాఖను పరిపాలనా రాజధానిగా చేసే విషయంలో ఆయన వైఖరిపైనా వ్యతిరేకత వ్యక్తమవుతుండడంతో గంటా గెలవడం సాధ్యంకాదని చెబుతున్నారు.
- నర్సీపట్నంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా ఎదురీదుతున్నారు. వివాదాలు, నోటి దురుసుతనంతో ఆయన ప్రజల ఆదరణ కోల్పోయారు.
- ఎవరూ పోటీచేయడానికి ముందు రాకపోవడంతో చీపురుపల్లి బరిలో నిలుచున్న కళా వెంకట్రావుకు గెలుపు ఆశలేలేవని టీడీపీ శ్రేణులు చెబుతున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణను ఎదురొడ్డి కళా నిలబడడం అసాధ్యమని ఆదిలోనే తేలిపోయింది. ఆయన మొక్కుబడిగానే ప్రచారం చేస్తున్నారు.
- ఇక విజయనగరంలో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి సెంటిమెంటునే నమ్ముకుని తనను గెలిపించాలని కోరుతున్నా స్థానికంగా అంత స్పందన రావడంలేదు. ఆమె గెలిచినా కోటకే పరిమితమవుతారని అందుబాటులో ఉండరనే అభిప్రాయం నెలకొంది. టీడీపీ రెబల్‌గా మీసాల గీత ఉండడం, ఆమె చీల్చే ఓట్లు గణనీయంగా ఉండే అవకాశం ఉండడంతో అదితికి ఓటమి తప్పదంటున్నారు.
- అనకాపల్లిలో జనసేన తరఫున కొణతాల రామకృష్ణ పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఆయన ప్రజలకు దూరమై చాలాకాలం కావడంతో ఇప్పుడు గెలిచి ఏం చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
- రాజమండ్రి రూరల్‌లో గోరంట్ల బుచ్చయ్యచౌదరి, డోన్‌లో కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి గెలుపు అవకాశాలకు దూరంగానే ఉన్నారు.
- మంగళగిరిలో చంద్రబాబు తనయుడు లోకేశ్ ఎంత ప్రయత్నిస్తున్నా గెలుపు ఊపు రావడంలేదు. తాయిలాలపైనే నమ్మకం పెట్టుకున్నా అది కూడా నెరవేరే సూచనలు కనిపించడంలేదు. రెండోసారి మంగళగిరి ప్రజలు ఆయన్ను తిరస్కరిస్తారనే వాతావరణం కనిపిస్తోంది.

సీఎం రమేష్, సుజనా, కిరణ్, పురందేశ్వరి, నాదెండ్ల..


కిరణ్‌కుమార్‌రెడ్డి | సీఎం రమేష్ | సుజనా చౌదరి | నాదెండ్ల మనోహర్

పొత్తులో సీట్లు దక్కించుకుని బీజేపీ తరఫున అనకాపల్లి, రాజమండ్రి, రాజంపేట ఎంపీ స్థానాల నుంచి పోటీచేస్తున్న సీఎం రమేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిలకు గెలుపుపై ఆశలు వదిలేసుకున్నారు. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నుంచి బీజేపీ తరఫున సుజనా చౌదరి, తెనాలి నుంచి జనసేన తరఫున నాదెండ్ల మనోహర్ పరిస్థితి కూడా అలాగే ఉంది. ధనబలం, కులబలంతో గెలవొచ్చని వారు బరిలోకి దిగినా అందుకు అవకాశాలు లేకపోవడంతో వారికి కళ్లెదుటే ఓటమి సాక్షాత్కరిస్తోంది.

బూతులు.. దాడులు.. కుట్రలు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న టీడీపీ, జనసేన రౌడీలు

సాక్షి, అమరావతి/వెల్దుర్తి/ముప్పాళ్ల/సాక్షి, నరసరావుపేట: రూ.కోట్ల కట్టలు వెదజల్లుతున్నా.. అక్రమ మద్యాన్ని ఏరులై పారిస్తున్నా.. కళ్ల ముందు మరోసారి ఘోర పరాజయం స్పష్టంగా కనిపిస్తుండటంతో కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లో ఫ్రస్టేషన్ (నిరాశ, నిస్పృహ) తార స్థాయికి చేరుకుంది. చివరకు అధికార పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మహిళలపై సైతం దాడులు చేసే స్థాయికి దిగజారిపోవడం వారిద్దరినీ ఆవరించిన నైరాశ్యాన్ని రుజువు చేస్తోంది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి నీ అమ్మ మొగుడు..! నీ అమ్మమ్మ మొగుడు..! అంటూ ఈ నెల 6న అనకాపల్లి సభలో చంద్రబాబు బూతు పురాణం లంకించుకోవడంతో మహిళలంతా నివ్వెరపోయారు. అంతకుముందు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన సభలో.. జగన్‌ను చంపితే ఏమవుతుందంటూ టీడీపీ కార్యకర్తలను చంద్రబాబు రెచ్చగొట్టారు. ఒకపక్క ముఖ్యమంత్రి జగన్ తన ఐదేళ్ల పాలనలో తెచ్చిన విప్లవాత్మక సంస్కరణలు, మార్పులను ప్రజలకు వివరిస్తూ, వారినుంచే జవాబులు రాబడుతూ ప్రచారం నిర్వహిస్తుండగా మరోపక్క కూటమి నేతలు చంద్రబాబు, పవన్ దాడులు, దుర్భాషలనే నమ్ముకోవడం వారి వ్యక్తిత్వాలకు ప్రతీకగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పవన్ కళ్యాణ్ సైతం బాబు శైలిని అనుకరిస్తూ వ్యక్తిత్వహననం, దుర్భాషలకు దిగడం తెలిసిందే. దీంతో టీడీపీ, జనసేన రౌడీ మూకలు పేట్రేగుతూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలపై ఇనుపరాడ్లు, రాళ్లు, కర్రలతో దాడులకు దిగుతూ హత్యాయత్నాలకు పాల్పడుతున్నాయి.


పల్నాడు జిల్లా మాదలలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఇళ్లపై రాళ్లతో దాడి చేస్తున్న టీడీపీ శ్రేణులు


దాడిలో పాల్గొన్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు

నల్లజర్లలో 'ముళ్లపూడి', మాచర్లలో 'జూలకంటి' గూండాయిజం

తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో మంగళవారం రాత్రి ప్రచారం ముగించుకుని పార్టీ నేత వెల్లంకి సుబ్రమణ్యం ఇంట్లో భోజనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనితపై టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రాజు, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు నేతృత్వంలో టీడీపీ గూండాలు దాడి చేసి హత్యాయత్నానికి తెగబడ్డారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం సిరిగిరిపాడులో బుధవారం ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య రమాదేవిపై టీడీపీ గూండాలు రాళ్లతో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. పలువురు మహిళలు సైతం గాయపడ్డారు. ఏడు హత్య కేసుల్లో నిందితుడైన మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి టీడీపీ గూండాలను దాడులకు పురిగొల్పారు.

'ఫ్యాన్'కి ఓటేశాడని..!

పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాదలలో టీడీపీ శ్రేణులు రెచ్చిపోయాయి. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హోం ఓటింగ్ ప్రక్రియలో భాగంగా పరిమి పెద్దభూషయ్య అనే వృద్ధుడు వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేందుకు సుముఖత చూపటాన్ని జీర్ణించుకోలేక బెదిరిస్తూ వాదనకు దిగాయి. తనకు కులాలతో పని లేదని, మంచి చేసిన పార్టీకే ఓటు వేస్తానని పెద్దభూషయ్య తేల్చి చెప్పడంతో వాగ్వాదం నెలకొంది. టీడీపీ సానుభూతిపరుడు రావిపాటి నాగేశ్వరరావు కర్రతో దాడి చేయడంతో వైఎస్సార్ సీపీకి చెందిన కానాల పుల్లారెడ్డి తలకు తీవ్ర గాయమైంది. వైఎస్సార్ సీపీకి చెందిన షేక్ దమ్మాలపాటి బాజికి కూడా ఘటనలో గాయాలయ్యాయి. పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.


గాయపడిన షేక్ దమ్మాలపాటి బాజి, కానాల పుల్లారెడ్డి

పచ్చి అవకాశవాదం..

ఎన్నికల్లో సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీని ఒంటరిగా ఎదుర్కొనే సత్తాలేక జనసేనతో జట్టు కట్టి బీజేపీతో కాళ్ల బేరానికి దిగిన చంద్రబాబు దాడులు, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. 2014 ఎన్నికల్లో ఇదే కూటమి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా దగా చేయడం, ఇప్పుడు మళ్లీ జత కట్టటాన్ని ప్రజలు పచ్చి అవకాశవాదంగా గుర్తించారు. మళ్లీ కూటమి ముసుగులో చంద్రబాబు మోసం చేస్తారనే అభిప్రాయం బలంగా నాటుకుపోయింది. దీంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి జనస్పందన కరువైంది. ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాను రప్పించినా ప్రయోజనం కానరాకపోవడంతో ఓటర్లపై ధనాస్త్రాన్ని ఎక్కుపెట్టారు.

నోట్ల కట్టలతో ప్రైవేట్ సైన్యాలు

విదేశాల్లోని తన సామాజిక వర్గానికి చెందిన ఆరు వేల మంది ఎన్నారైలను రప్పించిన చంద్రబాబు వారిని గ్రామాల్లో మోహరించి నోట్ల కట్టలు వెదజల్లుతున్నారు. నెల్లూరు సిటీలో టీడీపీ అభ్యర్థి నారాయణ, విజయవాడ పశ్చిమలో బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి, నరసరావుపేట లోక్‌సభ స్థానంలో టీడీపీ అభ్యర్థి కృష్ణదేవరాయలు, అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తదితరుల ద్వారా నోట్ల కట్టలతో ప్రైవేట్ సైన్యాలను సమాయత్తం చేశారు. ఎన్నికల అధికారులకు భారీ ఎత్తున పట్టుబడుతున్న కోట్ల కట్టలన్నీ టీడీపీ నేతలవే కావడం గమనార్హం. కర్ణాటక, గోవా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, తెలంగాణ నుంచి భారీ ఎత్తున మద్యాన్ని తరలించి ఏరులై పారిస్తున్నారు. ఎన్నికల అధికారులు సీజ్ చేస్తున్న మద్యం డంపులే అందుకు నిదర్శనం. కోట్ల కట్టలను వెదజల్లుతున్నా.. మద్యాన్ని ఏరులై పారిస్తున్నా.. ఎలాంటి ప్రభావం చూపలేకపోవడం, ఘోర పరాజయం కళ్ల ముందు కానరావడంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫ్రస్టేషన్ తారస్థాయికి చేరుకుంది. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను వెంటాడి, వేటాడి రక్తపుటేరులు పారించి భయోత్పాతం సృష్టించడం ద్వారా ఉనికి చాటుకోవాలని ఎత్తు వేశారు. ఈ క్రమంలో టీడీపీ, జనసేన గూండాలను దాడులు, హత్యాకాండకు పురిగొలిపారు.

మాచర్ల ఘటనపై ఈసీ సీరియస్

మాచర్ల నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణితో పాటు పలువురు మహిళలపై టీడీపీ మూకలు దాడులకు తెగబడిన ఘటనను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. మాచర్ల టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.శరత్‌బాబు, వెల్దుర్తి ఎస్సై వంగా శ్రీహరి, కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిన్న మల్లయ్యను బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ముగ్గురూ తక్షణమే విధుల నుంచి రిలీవ్ కావాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

-సాక్షి, అమరావతి

మాచర్ల ఎమ్మెల్యే పీఆర్కే సతీమణిపై దాడి

ఎన్నికల వేళ టీడీపీ అరాచకాలు ఏ స్థాయికి దిగజారాయంటే ఇప్పటివరకు పల్నాడు ప్రాంతంలో మహిళలు, పిల్లలపై దాడులు చేసిన సంస్కృతి లేదు. అలాంటిది మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రోద్బలంతో పచ్చమూకలు బరితెగించాయి. ఎన్నికల ప్రచారం చేస్తున్న మాచర్ల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవితోపాటు పలువురు మహిళలపై బుధవారం రాళ్లు, సీసాలతో దాడులకు దిగి హత్యాయత్నానికి పాల్పడ్డాయి. వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న రమాదేవిపై టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డి కుమారుడు శివారెడ్డి, కల్లం రామాంజిరెడ్డి తమ అనుచరులతో కలసి రాళ్ల దాడికి పాల్పడ్డారు. పీఆర్కే సతీమణి రమాదేవి, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, కౌన్సిలర్ గట్ల అరుణ కుమారి, కో ఆప్షన్ సభ్యురాలు అన్నెం అనంతరావమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. మాజీ ఎంపీపీ చౌడేశ్వరికి చెందిన స్కార్పియో వాహనాన్ని ధ్వంసం చేశారు. అడ్డుకునే యత్నం చేసిన ఎస్‌ఐ శ్రీహరిపై సైతం పచ్చమూకలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ప్రశాంత వాతావరణంలో ప్రచారం చేస్తున్న మహిళలపై దాడులకు దిగటాన్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారు. ప్రజాక్షేత్రంలో గెలవలేక టీడీపీ హింసకు పాల్పడుతోందని మండిపడుతున్నారు. ఏడుగురి హత్య కేసులో నిందితుడైన జూలకంటి బ్రహ్మారెడ్డిని చంద్రబాబు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడంతో ఫ్యాక్షన్ రాజకీయాలు తిరిగి మొదలయ్యాయని పేర్కొంటున్నారు.

జూలకంటివి శిఖండి రాజకీయాలు: రమాదేవి

రాళ్ల దాడిలో రమాదేవికి నుదుట తీవ్ర గాయాలయ్యాయి. కౌన్సిలర్ అరుణకుమారికి చెయ్యి విరిగింది. ఇలాంటి శిఖండి రాజకీయాలను తామెన్నడూ చూడలేదని రమాదేవి మీడియాతో పేర్కొన్నారు. తమ ఇంటి ముందు ప్రచారం చేసినప్పుడు సైతం సంయమనం పాటించామని గుర్తు చేశారు. గెలుపు మీద నమ్మకం లేక బ్రహ్మారెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే పీఆర్కేను ఢీ కొట్టి చూడాలని, మహిళలపై నీ ప్రతాపం ఏమిటని ప్రశ్నించారు. మహిళల రక్తాన్ని కళ్ల చూసిన జూలకంటికి అదే శాపంగా మారుతుందని హెచ్చరించారు.


గాయపడిన ఎస్‌ఐ శ్రీహరి

దౌర్జన్యాలు.. హత్యాయత్నాలు

- నంద్యాల జిల్లా బనగానపల్లె మార్కెట్ వద్ద మంగళవారం ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భార్య కాటసాని జయమ్మపై దాడికి టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి గూండాలను పురిగొల్పారు. ఈ విషయం తెలియడంతో అక్కడకు చేరుకున్న ఆమె తనయుడు ఓబుళరెడ్డిపై కూడా టీడీపీ గూండాలు దాడులకు తెగబడ్డారు. ఈ ఘటనలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కోనేటి దుర్గ, సయ్యద్ అబ్బాస్, ఇంతియాజ్, ఖాజా హుస్సేన్, జమీర్, గుర్రప్ప తీవ్రంగా గాయపడ్డారు.
- అనంతపురం నియోజకవర్గంలో గత నెల 30న ఎన్నికల ప్రచారం నిమితం బైక్‌పై వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు గుజ్జుల నగేష్‌పై టీడీపీ గూండాలు కళ్లల్లో కారం చల్లి కర్రలు, ఇనుపరాడ్లతో హత్యాయత్నానికి పాల్పడ్డారు.
- శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పిచ్చిరెడ్డికొట్టాల గ్రామంలో గత నెల 27న ఎన్నికల ప్రచారానికి వెళ్లిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సోదరుడు తోపుదుర్తి రాజశేఖర రెడ్డి వాహనాలపై టీడీపీ మాజీ మంత్రి పరిటాల సునీత నేతృత్వంలో టీడీపీ గూండాలు దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో వైఎస్సార్‌సీపీ నేత కురుబ ముత్యాలు వాహనంతోపాటు పలు వాహనాలు ధ్వంసమయ్యాయి.
- ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో మిట్టమీదిపల్లి, మాల్యవంతునిపాడు గ్రామాల మధ్య వైఎస్సార్‌సీపీకి చెందిన మూడు ప్రచార రథాలపై టీడీపీ గూండాలు దాడులకు పాల్పడ్డారు. డ్రైవర్లు వీరాంజనేయులు, ఆంథోని, రాజును రాడ్లు, కర్రలతో తీవ్రంగా కొట్టారు.
- శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీసత్యసాయి జిల్లా వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఇదే రీతిలో టీడీపీ, జనసేన రౌడీ మూకలు వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు తెగబడుతూ భయోత్పాతం సృష్టిస్తున్నాయి.

ఓటమి భయంతోనే మహిళలపై టీడీపీ దాడులు

ఎమ్మెల్సీ పోతుల సునీత




సాక్షి, అమరావతి: ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ అధినేత చంద్రబాబు మహిళలపై దాడులు చేయిస్తున్నాడని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత మండిపడ్డారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. దళిత మహిళ.. అందులోనూ రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితపై దాడి చేయడం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో బొండా ఉమా మహిళలపై దాడులకు పురిగొల్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్ రాజకీయ పదవుల్లో మహిళలకు పెద్ద పీట వేసి.. దళితులకు రాజ్యాధికారం కల్పించారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల అభివృద్ధికి కృషి చేశారని వివరించారు. అందుకే టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సీఎం జగన్‌పై కక్ష కట్టాయన్నారు. విద్యార్థులకు విద్యా దీవెన, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, మహిళలకు ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం తదితర పథకాలను రాకుండా చంద్రబాబు అడ్డుపడ్డారని మండిపడ్డారు. మహిళలపై దాడులు చేస్తున్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి మరోసారి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

నల్ల ఖజానా గేట్లు తెరచిన బాబు

ఎన్నికల అక్రమాలకు బరితెగించిన చంద్రబాబు

- వరదలై పారుతున్న 'పచ్చ' నోట్లు
- రూ.17,500 కోట్లతో పన్నాగం
- మాచర్లలో హోలోగ్రామ్‌తో ఓటరు స్లిప్పులు పంపిణీ
- దాని ద్వారా ఓటరుకు రూ.3 వేలు.. మద్యం, మధ్యస్థాయి నేతలకు నగదు అదనం
- మొత్తం నియోజకవర్గానికి రూ.100 కోట్ల ఖర్చుకు స్కెచ్
- ప్రతి నియోజకవర్గంలో మాచర్ల తరహా ప్లాన్.. పోలీసుల తనిఖీల్లో పచ్చ కుట్ర బట్టబయలు
- రామోజీ, నారాయణ, టీడీపీ నేతల సంస్థల ద్వారానే కుతంత్రం అమలు
- టీడీపీ నేతల ఇళ్లల్లో భారీగా పట్టుబడుతున్న అక్రమ నిధులు
- మైలవరం టీడీపీ అభ్యర్థి సన్నిహితుడి ఇంట్లో రూ. కోటి పట్టివేత.. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో పట్టుబడుతున్న 'పచ్చ' నోట్ల కట్టలు
- అవసరమైతే దౌర్జన్యాలు, హత్యలకూ సిద్ధం.. ఇందుకోసం రిటైర్డ్ అధికారులతో ప్రత్యేక టీం



- సాక్షి, అమరావతి

మాచర్ల ఫార్ములానే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని చంద్రబాబు పకడ్బందీ ప్రణాళిక రచించారు. హోలోగ్రామ్‌లు ముద్రించిన ఓటర్ల స్లిప్పులతో ఓట్లు కొనుగోలుకు రంగం సిద్ధం చేశారు. దీంతోపాటు మద్యం, నేతలకు ముడుపులకూ నల్ల ధనాన్ని తరలిస్తున్నట్లు సమాచారం. ఇలా నియోజకవర్గానికి రూ.100 కోట్లు చొప్పున 175 నియోజకవర్గాలకు మొత్తం రూ.17,500 కోట్లు వెదజల్లి ఎన్నికల అక్రమాలకు బరితెగించాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందుకోసం ఎంతకైనా తెగించాలని, ఎంతటి బీభత్సమైనా సృష్టించాలని ఆయన స్పష్టం చేసినట్టు సమాచారం. ఈమేరకు నియోజకవర్గాల్లో దౌర్జన్యాలకు, చివరికి హత్యలకు కూడా తెగించేందుకు టీడీపీ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందుకోసం ఓ రిటైర్డ్ రాష్ట్ర పోలీస్ బాస్, రిటైర్డ్ డీజీ, సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్‌లతో ఓ ముఠాను తయారు చేసి పచ్చ పన్నాగం అమలు బాధ్యతను అప్పగించారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో చంద్రబాబుతో కలసి చదువుకున్న ఓ రిటైర్డ్ ప్రొఫెసర్, ఓ రిటైర్డ్ ఐఏఎస్ (ఈయన చంద్రబాబు కేసుల్లో సహ నిందితుడు కూడా), టీడీపీ ప్రభుత్వంలో సలహాదారుగా వ్యవహరించిన ఆర్థిక నిపుణుడు ఈ కుట్ర అమలు కోసం టీడీపీ నేతలతో సమన్వయం చేస్తున్నట్లు సమాచారం.

రాష్ట్రం అంతటా మాచర్ల ఫార్ములానే!

అంతా చంద్రబాబు, లోకేశ్ కనుసన్నల్లోనే

ఎన్నికల అక్రమాలకు పాల్పడేందుకు నల్ల ధనం తరలింపు వ్యవహారం మొత్తం చంద్రబాబు, లోకేశ్ కనుసన్నల్లోనే సాగుతోంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో యథేచ్ఛగా కుంభకోణాలకు పాల్పడి కొల్లగొట్టిన నిధులను చంద్రబాబు వివిధ షెల్ కంపెనీల ద్వారా తరలించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం ద్వారా కొల్లగొట్టిన నిధులను షెల్ కంపెనీల ద్వారా హైదరాబాద్‌లోని నాలుగు బ్యాంకుల్లో ఉన్న టీడీపీ ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని సీఐడీ అధికారులు ఇప్పటికే ఆధారాలతోసహా గుర్తించిన విషయం తెలిసిందే. అదే విధంగా అమరావతి భూములు, మద్యం, ఇసుక, ఫైబర్ నెట్ తదితర కుంభకోణాల ద్వారా కొల్లగొట్టిన లక్షల కోట్ల రూపాయలను షెల్ కంపెనీల ద్వారా తరలించారు. ఆ అక్రమ ఖజానా నుంచే ప్రస్తుతం ఎన్నికల అక్రమాల కోసం నిధులను వివిధ రూపాల్లో తరలిస్తున్నారన్నది తేటతెల్లమవుతోంది. మార్గదర్శి, నారాయణ, రాయల్ మెరైన్ సీఫుడ్స్, సోమా అగ్రిటెక్, స్వీట్ మ్యాజిక్... ఇలా వివిధ సంస్థల ద్వారా నియోజకవర్గాలకు తరలిస్తున్న వేల కోట్ల రూపాయలు చంద్రబాబు అక్రమ ఖజానా నుంచి మళ్లిస్తున్నవేనన్నది సుస్పష్టం. పోలింగ్‌నాటికి చంద్రబాబు ఇంకెంతగా బరితెగిస్తారో.. ఈ అక్రమాలను ఈసీ, పోలీసులు ఎలా కట్టడి చేస్తారో అన్నది చూడాల్సిందే.



■ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో ఓటర్లకు టీడీపీ పంపిణీ చేస్తున్న ఓటర్ల స్లిప్పులు ఇవి. ఆ ఓటరు స్లిప్పుల మీద హోలోగ్రామ్ ముద్రించారు. డబ్బు ఇచ్చేందుకు ప్రతి బూత్‌కు ఓ ఏజెంటును నియమించారు. ఓటరు స్లిప్పును ఆ ఏజెంటుకు ఇస్తే, ఆయన దానికి స్కాన్ చేసి, ఓటరు ఖాతాలో రూ.3 వేలు వేస్తారు. ఇలా నియోజకవర్గంలోని 1.70 లక్షల మంది ఓటర్లకు ఓటుకు రూ.3 వేలు చొప్పున రూ. 51 కోట్ల పంపిణీకి చంద్రబాబు బరితెగించారన్నది సుస్పష్టం. పోలింగ్ రోజు వరకు మద్యం పంపిణీ, చోటా మోటా నేతలు, బూత్ కమిటీలకు యథేచ్ఛగా డబ్బుల పందేరం అదనం. ఇలా నియోజకవర్గంలో ఎన్నికల అక్రమాలకు చంద్రబాబు రూ.100 కోట్లతో పకడ్బందీ స్కెచ్ వేసినట్టు స్పష్టమైంది. మాచర్లలో పోలీసులు దాడులు చేసి టీడీపీ నేతల ఇళ్లలో ఉన్న ఈ స్లిప్పులను స్వాధీనం చేసుకోవడంతో చంద్రబాబు పన్నాగం బట్టబయలైంది.

ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో మైలవరం టీడీపీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్‌కు అత్యంత సన్నిహితుడు ఆలూరి సురేశ్ బాబు నివాసంలో ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులు తనిఖీ చేసి, రూ.కోటి స్వాధీనం చేసుకున్నారు. ఆయన విజయవాడలోని స్వీట్ మ్యాజిక్ హోటల్స్ భాగస్వామి. మైలవరం నియోజకవర్గంలో ఓట్లు కొనేందుకే ఈ నిధులు అక్రమంగా తరలించినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులకు దొరికింది రూ. కోటే అయినా, స్వీట్ మ్యాజిక్ హోటల్స్ యజమానుల ద్వారా షెల్ కంపెనీలను ఉపయోగించి దాదాపు రూ.10 కోట్ల వరకు తరలించాలని కుతంత్రం పన్నినట్టు భావిస్తున్నారు. మిగిలిన నిధుల కోసం పోలీసులు సోదాలు ముమ్మరం చేశారు.



బుల్లెట్ వెనుక మన మైలవరం.. మన వసంత స్టిక్కర్

ఇటీవలి కాలంలో పట్టుబడ్డ 'పచ్చ' ధనంలో ప్రధానమైనవి మరికొన్ని..

➤ అనంతపురం జిల్లా కదిరిలో టీడీపీ అభ్యర్థి కందికుంట ప్రసాద్ వాహనంలో తరలిస్తున్న రూ.2 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

➤ బాపట్ల టీడీపీ అభ్యర్థి వేగేశ్న నరేంద్రవర్మకు చెందిన రాయల్ మెరైన్ ఫుడ్స్ కంపెనీ కంటైనర్లలో భారీ మొత్తంలో తరలిస్తున్న నగదును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

➤ ఏకంగా చంద్రబాబు రాజగురువు రామోజీ రావుకు చెందిన మార్గదర్శి చిట్‌ఫండ్స్ కార్యాలయాల నుంచే గుట్టుచప్పుడు కాకుండా నల్లధనం పంపిణీ జరుగుతుండటం గమనార్హం. విశాఖపట్నంలో మార్గదర్శి చిట్‌ఫండ్స్ సిబ్బంది అక్రమ నిధులు తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. రాష్ట్రంలోని 37 మార్గదర్శి చిట్‌ఫండ్స్ శాఖల ద్వారా నెలకు రూ.200 కోట్ల టర్నోవర్ అని అక్రమంగా చూపిస్తూ.. కొన్ని నెలలుగా టీడీపీ ఎన్నికల అక్రమాలకు భారీగా నల్లధనాన్ని వెదజల్లేలా సాగిస్తున్న కుట్ర బట్టబయలైంది.

➤ టీడీపీ సీనియర్ నేత, నారాయణ విద్యా సంస్థల అధినేత నారాయణకు చెందిన విద్యా సంస్థల తరఫున ఏర్పాటు చేసిన ఇన్‌స్పైరా కంపెనీ వ్యవహారాల ముసుగులో ఎన్నికల అక్రమాలకు భారీగా నల్లధనాన్ని మళ్లించిన బాగోతం ఇటీవల బట్టబయలైంది. పోలీసులు సోదాల్లో నగదుతోపాటు, షెల్ కంపెనీల ద్వారా భారీగా నల్లధనం తరలించినట్లు వెలుగులోకి వచ్చింది.

➤ బీజేపీ తరఫున పోటీ చేస్తున్న చంద్రబాబు ముఠా సభ్యులు సీఎం రమేశ్, సుజనా చౌదరి నల్లధనం పంపిణీకి ఏకంగా ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పారు. ఓట్ల కొనుగోలు, ఇతర అక్రమాల కోసం సుజనా చౌదరికి ఉమ్మడి కృష్ణా జిల్లా, సీఎం రమేశ్‌కు ఉత్తరాంధ్ర జిల్లాల బాధ్యతలను అప్పగించారు.

➤ బాపట్ల జిల్లా పర్చూరు టీడీపీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు తన నోవా అగ్రిటెక్ కంపెనీ బ్యాంకు ఖాతాల్లోకి అక్రమ నిధులు మళ్లించి, ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డ బాగోతం కూడా డీఆర్ఐ అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. కంపెనీ వ్యాపార లావాదేవీల ముసుగులో ఓట్లు కొనుగోలు, ఇతర ఎన్నికల అక్రమాలకు నిధులు తరలించిన కుతంత్రం ఆధారాలతోసహా బయటపడింది.

ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు లేదేని, ఓటమి ఖాయమని తేలిపోవడంతో చంద్రబాబు తన నల్ల ఖజానా గేట్లు ఎత్తేశారు. పచ్చ నోట్ల వరద పారిస్తున్నారు. ఇందుకు నిదర్శనాలివి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు, ఎన్నికల అధికారుల తనిఖీల్లో తెలుగుదేశం పార్టీ నేతలు, అనుచరుల వద్ద భారీ మొత్తంలో అక్రమ నగదు, కానుకలు పట్టుబడ్డాయి. వెలుగులోకి రాని అక్రమాలు, పట్టుబడకుండా టీడీపీ నేతల వద్ద గుట్టలు గుట్టలుగా ఉన్న అక్రమ సొమ్ముకు లెక్కే లేదు. ఎన్నికల కమిషన్ (ఈసీ)ని బురిడీ కొట్టిస్తూ కొత్తదారుల్లో పచ్చ నోట్లు వెదజల్లుతున్నారు. అందుకోసం షెల్ కంపెనీల నుంచి రామోజీరావుకు చెందిన మార్గదర్శి, నారాయణ విద్యా సంస్థలు, ఇతర టీడీపీ నేతల వ్యాపార సంస్థల్లోకి భారీగా అక్రమ నిధులు మళ్లిస్తున్నారు.

గొల్లపూడిలో దొరికింది పెద్దమొత్తమే!

భవానీపురం (విజయవాడ పశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ అనుచరుడు ఆలూరి సురేష్ ఇంటిపై ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు అధికారుల దాడిలో దొరికింది రూ. కోటి అని చెబుతున్నప్పటికీ, ఇంకా పెద్దమొత్తంలోనే నగదు బయటపడినట్లు భావిస్తున్నారు. సురేష్ ఇంట్లో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు భవానీపురం పోలీసులకు అందిన సమాచారాన్ని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి సుధకు తెలియజేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో గొల్లపూడి టెలికాం కాలనీలోని సురేష్ ఇంట్లో సోదాలు చేశారు. దాదాపు నాలుగు గంటలపాటు సోదాలు చేసి, సురేష్‌ను విచారించారు. సొమ్మును లెక్కించేందుకు కౌంటింగ్ మిషన్ కూడా తెప్పించారు. దీంతో పెద్ద మొత్తమే దొరికి ఉండవచ్చని భావిస్తున్నారు. సాయంత్రం 6.30 తరువాత ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి సుధ బయటకు వచ్చి తమ సోదాలో కోటి రూపాయలు దొరికాయని ముక్తసరిగా చెప్పారు. మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు దాటవేసి వెళ్లిపోయారు. అసలు ఈ డబ్బు సురేష్ వద్దకు ఎలా వచ్చింది, ఇతర విషయాలు గోప్యంగా ఉంచడం అనేక అనుమానాలకు తావిచ్చింది. మైలవరం నియోజకవర్గంలో పంచాయితీరాజ్ డీఈఈగా ఉన్న సుధకు ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్‌తో పరిచయాలు ఉండటం వల్లే ఇంత గోప్యంగా వ్యవహరించారన్న అనుమానాలు కలుగుతున్నాయి. కృష్ణప్రసాద్ ఇదే విధంగా తన సామాజికవర్గానికి చెందిన పలువురి వద్ద పెద్ద మొత్తంలో డబ్బు డంప్ చేసినట్లు సమాచారం.

ఉప్పందించింది దేవినేని ఉమా వర్గమే!

ఎన్టీఆర్ జిల్లా కవులూరుకు చెందిన ఆలూరి సురేష్ కొన్నేళ్లుగా గొల్లపూడిలో శ్రీనివాస లారీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ నడుపుతున్నాడు. గతంలో టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, బొమ్మసాని సుబ్బారావు వెంట ఉండేవారు. వసంత కృష్ణప్రసాద్ టీడీపీలోకి వచ్చి మైలవరం అభ్యర్థిగా పోటీ చేస్తుండటంతో ఆయనకు అనుచరుడిగా మారారు. సురేష్ బుల్లెట్ బైక్ వెనుక నంబరు కూడా లేదు. 'మన మైలవరం..మన వసంత' అని స్టిక్కర్ ఉంది. మైలవరం నియోజకవర్గంలో కృష్ణప్రసాద్‌కు, మాజీ మంత్రి దేవినేని ఉమా వర్గానికి పడదు. దీంతో దేవినేని వర్గమే సురేష్ వద్ద ఉన్న డబ్బు సమాచారాన్ని పోలీసులకు చేరవేసి ఉంటారని భావిస్తున్నారు.

కార్యకర్త ప్రాణాలు తీసిన టీడీపీ జెండా

- విద్యుత్ లైన్‌కు జెండా ఇనుప రాడ్డు తగిలి షాక్‌తో వ్యక్తి మృతి
- మరో ఐదుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



మృతుడు జాఫర్

కలికిరి: టీడీపీ జెండా ఆ పార్టీ కార్యకర్త ప్రాణం తీసిన ఘటన అన్నమయ్య జిల్లాలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పీలేరు నియోజకవర్గం కేవీపల్లి మండలం తిమ్మాపురం కస్బాకు చెందిన ఎనిమిది మంది టీడీపీ కార్యకర్తలు బుధవారం సాయంత్రం కలికిరిలో జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఆటోలో వచ్చారు. సభాస్థలానికి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతంలో ఆటో పార్కింగ్ చేసి సభకు వెళ్లారు. తిరిగి వచ్చేటప్పుడు తమ వెంట టీడీపీ జెండా తెచ్చుకున్నారు. పార్కింగ్ ప్రాంతం నుంచి నగిరిపల్లి–పాళెంకురవపల్లి రోడ్డు వద్దకు చేరుకోగానే ఆటోలో కూర్చుని పట్టుకున్న జెండా ఇనుప రాడ్డు రోడ్డుపక్కనున్న 11కేవీ విద్యుత్ లైన్‌కు తాకింది. దీంతో ఆటోలో ఉన్న ఎనిమిది మంది విద్యుత్ షాక్‌కు గురయ్యారు. వీరి కేకలను గుర్తించిన అక్కడున్న వారు వెంటనే గాయపడ్డ వారిని కలికిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎస్.జాఫర్ (36) మృతి చెందినట్లు నిర్ధారించారు. వారాధి(58)కి తీవ్రగాయాలయ్యాయి. పఠాన్ అఫ్జల్, షేక్ షఫీ, గంగ ప్రసాద్, నాగార్జునలకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మృతుడు జాఫర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆస్పత్రిలో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

డబ్బులు పంచుతున్న టీడీపీ కార్యకర్త అరెస్టు

- రూ.50 వేల నగదు స్వాధీనం

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో ఓటర్లకు డబ్బులు పంచుతున్న టీడీపీకి చెందిన జ్ఞానరాజ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. టూటౌన్ సీఐ ఉలసయ్య కథనం మేరకు.. నగరంలోని వన్నియర్ బ్లాక్ ప్రాంతంలో ఓటర్లకు డబ్బులు పంచుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సీఐ ఉలసయ్య సిబ్బందితో కలిసి దాడులు చేశారు. సీఎంటీ రోడ్డుకు చెందిన జ్ఞానరాజ్ అనే నిందితుడి వద్ద రూ.50 వేల నగదు లభించడంతో అతడ్ని అరెస్టు చేసి, నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి

- అన్నమయ్య జిల్లా కలికిరిలో ప్రధాని నరేంద్ర మోదీ
- విజయవాడలో చంద్రబాబు, పవన్‌లతో కలిసి రోడ్ షో



రోడ్‌షోలో ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్

సాక్షి, అమరావతి/సాక్షి, రాయచోటి/మదనపల్లె: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాయలసీమలో మాఫియా, రౌడీ రాజ్యం ఉందని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీకి కౌంట్‌డౌన్ మొదలయ్యిందన్నారు. సీమ నుంచి అనేక మంది ముఖ్యమంత్రులు వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో బుధవారం నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. రాయలసీమలో గనులు, దివ్యమైన దేవాలయాలు, రైతులు, నైపుణ్యం కలిగిన యువకులతోపాటు ఉపాధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. రాయలసీమ అభివృద్ధితో పాటు ఏపీ వికాసమే తన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేకపోవడంతో ఉపాధి అవకాశాలు లేక యువత వలసవెళ్లే దుస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితి మార్చేందుకు డబుల్ ఇంజన్ సర్కార్ రావాలన్నారు. ప్రజలు చాలా ఆశలతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, అయితే విశ్వాసఘాతుకానికి పాల్పడిందని ఆరోపించారు. పేదలకు కాకుండా మాఫియా అభివృద్ధికి తోడ్పాటునందించిందన్నారు. స్థానికంగా ఉన్న మంత్రి రౌడీయిజానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ తెగిపోయి, 25 నుంచి 30 గ్రామాలు ముంపుకు గురయ్యాయన్నారు. 12 మంది వరకు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా తాగునీటిని అందించేందుకు ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ పథకానికి రాష్ట్రప్రభుత్వం సరైన సహకారం అందించలేదని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టును ఏం చేశారో చెప్పాలన్నారు. రాయలసీమ రైతులకు సాగునీటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. అనేక మంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లారని, వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను ఉన్నానని భరోసా ఇచ్చారు.

కాంగ్రెస్ వస్తే రామమందిరానికి తాళం

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎన్‌డీఏ చేసిన పనులను రద్దు చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ 370 ఆర్టికల్‌ను తెస్తుందని, సీఏఏను రద్దు చేస్తుందన్నారు. పేదలకు తాము ఇస్తున్న ఉచిత బియ్యాన్ని, ఉచిత చికిత్సలను నిలిపివేస్తుందని చెప్పారు. అయోధ్య రామమందిరంపై సుప్రీంఇచ్చిన తీర్పును మార్చడంతోపాటు ఆలయానికి తాళం వేస్తుందన్నారు. అధికారం కోసం దేశాన్ని విభజించేందుకు కూడా సిద్ధపడుతోందని ఆరోపించారు.

రాయలసీమ రైతుల కష్టాలను తీరుస్తాం

రాయలసీమ రైతుల కష్టాలను ఎన్‌డీఏనే మార్చగలదన్నారు. టమాటా రైతులు అధికంగా ఉన్నందున వారి ప్రయోజనాల కోసం క్లస్టర్ ఏర్పాటు చేస్తామన్నారు. పులివెందులలో ఏర్పాటు చేసిన అరటి క్లస్టర్ వల్ల అక్కడి రైతులు ఎంతో ప్రయోజనం పొందారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. రానున్న ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి, ఎఫ్‌పీవోలను ప్రోత్సహిస్తామన్నారు. నంద్యాల–ఎర్రగుంట్ల రైల్వేలైన్ పూర్తయిందని చెప్పారు. కడప–బెంగళూరు రైల్వేలైనుకు ఆమోదం తెలపడంతోపాటు కడప విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దక్షిణాదిలోనూ బుల్లెట్‌రైలు నడుపుతామని తెలిపారు. రాజంపేట, చిత్తూరు, తిరుపతి, కడపల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

విజయవాడలో మోదీ రోడ్ షో

ప్రధాని మోదీ బుధవారం రాత్రి 7.05 గంటల నుంచి గంట పాటు విజయవాడలో రోడ్‌షో నిర్వహించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లతో కలిసి మోదీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు రోడ్ షోను చేపట్టారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధానమంత్రి ముందుకు సాగారు.

బీజేపీ, టీడీపీ, జనసేనను చిత్తుగా ఓడించండి

- సీపీఎం అగ్రనేత సీతారామ్ ఏచూరి



గన్నవరం/సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)/నెల్లూరు (వీఆర్సీసెంటర్): రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు బీజేపీతో పాటు ఆ పార్టీతో పొత్తులు పెట్టుకున్న టీడీపీ, జనసేనను చిత్తు చిత్తుగా ఓడించాలని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బీజేపీతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఎందుకు చేతులు కలిపారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్‌డీఏ విముక్త రాష్ట్రంగా మార్చేందుకు ప్రజలంతా కలిసిరావాలని ఆయన కోరారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలంలోని దావాజిగూడెంలో ఉన్న ఎస్వీఆర్ కల్యాణ మండపంలో ఇండియా వేదిక బలపరిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏచూరి మాట్లాడుతూ...మోదీ పదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు చేసిన మేలు ఏమీ లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, పోలవరం ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వకుండా తీరని ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. బీజేపీ వల్ల దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే హిందుత్వ ఎజెండా అమలు చేసేందుకు రాజ్యాంగాన్ని కూడా పక్కనపెడతారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీల పట్ల విద్వేషాన్ని రెచ్చగొట్టి వివక్షతను కూడా బీజేపీ ప్రదర్శిస్తుందని చెప్పారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో దిగజారిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పి.రామకృష్ణ విమర్శించారు.

బాబు మాటలను నమ్మవద్దు: బృందాకారత్

విభజన చట్టంలోని హామీలను తుంగలో తొక్కి ఏపీ ప్రజలకు తీవ్రంగా ద్రోహం చేసిన బీజేపీతో జతకట్టిన చంద్రబాబు మాయ మాటలను నమ్మవద్దని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్ సూచించారు.సీపీఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి అప్పలనరస, పాడేరు కాంగ్రెస్ అభ్యర్థి బుల్లిబాబు విజయం కోరుతూ బుధవారం పాడేరులో సీపీఎం పార్టీ రోడ్‌షోలో ఆమె మాట్లాడారు.

ఆ పార్టీలను తిరస్కరించండి: బీవీ రాఘవులు

బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. నెల్లూరులోని సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. మోదీకి మద్దతు ఇచ్చే పార్టీలకు కాకుండా కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఆమ్‌ఆద్మీ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ముస్లింలకు రిజర్వేషన్ కల్పించింది వైఎస్సారే

- వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దస్తగిరి



పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న దస్తగిరి, నూర్ భాషా సంఘీయులు

సాక్షి, అమరావతి: ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించి పేద మైనారిటీల అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు దివంగత సీఎం వైఎస్సార్‌యే అని వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దస్తగిరి కొనియాడారు. నూర్‌బాషా సంఘీయులు రూపొందించిన 'జగన్ సాబ్ కె సాత్ నూర్ బాషా కా హాత్..' పోస్టర్‌ను వారే సంఘటితంగా బుధవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విడుదల చేశారు. దస్తగిరి మాట్లాడుతూ 'చంద్రబాబు బీసీలను మోసం చేశారు. బీసీలను ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకున్నారు. సీఎం జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మైనారిటీలపై ఉంది. నూర్ బాషా సంఘీయులకు సీఎం జగన్ ప్రయోజనం కల్పించారు. గతంలో బాబు నూర్ బాషా సంఘీయులను కించపరిచేవిధంగా సంబోధించేవారు. ఇకపై నూర్ బాషా సంఘీయులను కించపరిచేలా ఎవరూ పిలవకూడదని పేర్కొంటూ సీఎం జగన్ ఆర్డర్స్ ఇచ్చారు' అని తెలిపారు.

ముస్లింలకు 4% రిజర్వేషన్లు ఇస్తామని మోదీతో చెప్పించగలరా?

- బాబుకు ఎంపీ మిథున్‌రెడ్డి సవాల్



పుంగనూరు (చిత్తూరు జిల్లా): రాష్ట్రంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డిలు ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పించండి.. అంటూ ఎంపీ మిథున్‌రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం పుంగనూరులో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ నెల్లూరు సభలో తెలిపిన మేరకు రాష్ట్రంలో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. సీఎం ఆదేశాల మేరకు ముస్లింలకు వ్యతిరేకంగా పార్లమెంటులో ఏ చట్టం చేసినా దానిని వ్యతిరేకిస్తామని, ముస్లింలకు అండగా నిలుస్తామని చెప్పారు. ముస్లింలకు టీడీపీ ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. సభలో మోదీ ముందు మాట్లాడకుండా, ప్రచార సభల్లో ముస్లింలకు అది చేస్తాం.. ఇది చేస్తాం.. అంటు మాయమాటలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. జగనన్న చెప్పినట్టు ముస్లింల అభివృద్ధికి, వారి హక్కుల రక్షణకు ఎల్లవేళలా అండగా ఉంటామని మిథున్ స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు ఉమ్మడి పార్టీ అభ్యర్థులు చెబుతున్న మాయమాటలను గమనించి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, జగన్‌ను రెండోసారి సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, రాష్ట్ర జానపదకళల సంస్థ అధ్యక్షుడు కొండవీటి నాగభూషణం తదితరులున్నారు.

బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీకి మద్దతా?

- ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నాగుల్‌మీరా



సాక్షి, అమరావతి: దేశంలో ముస్లింల హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తున్న బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీకి సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మద్దతు ఇవ్వడాన్ని ఏపీ ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్య క్షుడు షేక్ నాగుల్‌మీరా తీవ్రంగా తప్పు బట్టారు. బీజేపీ, టీడీపీ కూటమికి 2014లో, మళ్లీ ఇప్పుడు ముస్లిం పర్సనల్ లా బోర్డు మద్దతు ఇవ్వడాన్ని నాగుల్‌మీరా ఖండిస్తూ ఆయన బుధవారం ప్రకటన విడుదల చేశారు. 'టీడీపీకి 2014లో మద్దతు తెలిపిన లా బోర్డువారు.. మళ్లీ 2024 ఎన్నికల్లోను మద్దతు తెలపడం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయి? రాష్ట్రంలో టీడీపీ పాలనలో 2014–19 మధ్య మహ్మదీయ సంస్థలు, ముస్లింలపై దాడులు జరిగినందుకు మద్దతు తెలిపారా...' అని నాగుల్‌మీరా ప్రశ్నించారు. అదేవిధంగా 'టీడీపీ పాలనలో గుంటూరు సిబార్ డెంటల్ కాలేజీలో వేధింపులు భరించలేక డెంటల్ స్టూడెంట్ ఇమ్రాన్‌ఖాన్ ఆత్మహత్య చేసుకున్నాడు. వినుకొండలో ముస్లిం యువతిని కిడ్నాప్ చేసి వేధించారు. గూడూరులో ముస్లిం బాలికపై లైంగిక వేధింపులు, కడపలో సహాయం కోరిన ముస్లిం యువతిపై టీడీపీ నాయకుడి తండ్రి లైంగిక దాడిచేశాడు. రాజమండ్రిలో మౌజన్ హత్యకు గురయ్యారు. గురజాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలపై టీడీపీ హయాంలో పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. అయినా ఏనాడు మీరు చంద్రబాబును ఎందుకు ప్రశ్నించలేదు' అని నాగుల్‌మీరా నిలదీశారు.

సాక్షి
ఫ్యామిలీ
విజయవాడ
గురువారం ॥ 9-5-2024

అవగాహనే ప్రథమ చికిత్స

ఈ ఫొటోను చూడండి.
ఇందులో ఉన్నది షుగర్ పేషెంట్లు.
ఒకరితో ఒకరు షుగర్ వ్యాధి గురించి మాట్లాడుకుంటూ అవగాహన కల్పించుకుంటున్నారు.
'చికిత్స కంటే అవగాహన ముఖ్యం' అంటారు ప్రియా దేశాయ్.
బెంగళూరులో ఆమె పేదవారి కోసం ఉచిత క్లినిక్‌లు నడుపుతున్నారు.
దయాబెటిస్, బి.పి ఉన్న వారికి సదస్సులు నిర్వహిస్తూ ఉచిత మందులు అందేలా చూస్తున్నారు.
ప్రతి ఉదయం ఈ క్లినిక్‌ల ముందు క్యూ కట్టే పేషెంట్లను చూస్తే ప్రియా సేవ తెలుస్తుంది.





ప్రియా దేశాయ్

సేవ

బెంగళూరులోని శాంతి నగర్‌లో ఉన్న 'అనాహత్' క్లినిక్‌కు వెళితే ఒక బోర్డు మీద ఐదారు రకాల భోజనం ప్లేట్ల ఫొటోలు ఉంటాయి. వాటిలో రొట్టె, కూర, అన్నం, ఇతర కూరలు ఉంటాయి. ప్రతి ప్లేట్ కింద స్టార్లు ఇచ్చి ఉంటారు. ఐదు స్టార్లు ఇచ్చిన భోజనం ప్లేట్‌ను ఆహారంగా తీసుకోవాలని బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లకు సులభంగా అర్థమయ్యేలా చెప్తారు. మీ ప్లేట్‌లో ఏముంది అనేదే మీ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుందని ఈ క్లినిక్‌లో వారానికి రెండుసార్లు జరిగే అవగాహన సదస్సుల్లో తెలియచేస్తారు. ఇలాంటి అవగాహన దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీల తీవ్రతను తగ్గిస్తాయని అంటారు ప్రియా దేశాయ్. ఆమె ఈ క్లినిక్ నిర్వాహకురాలు.

10 వేల మందికి ఒక క్లినిక్

బెంగళూరు జనాభా కోటీ ముప్పై లక్షలకి పైనే. కాని ఇక్కడ మొత్తం 147 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రే ఉన్నాయి. అంటే దాదాపు 80 వేల మందికి ఒక క్లినిక్. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా 30 వేల మందికి ఒక క్లినిక్ ఉండాలి. ఆదర్శవంతమైన పాలనా నిర్వహణ అంటే 10 వేల మందికి ఒక క్లినిక్. ఇలాంటి స్థితిలో పేదలకు ఎలా మంచి వైద్యం అందుతుంది అని అడుగుతారు ప్రియా దేశాయ్. జర్నలిజం అభ్యసించిన ప్రియ తన తల్లి రాణీదేశాయ్ స్ఫూర్తితో వైద్య సేవారంగంలోకి వచ్చారు. అనేక స్వచ్ఛంద సంస్థల్లో పని చేసిన రాణీ దేశాయ్ తన కుమార్తెతో కలిసి 'అనాహత్ క్లినిక్'కు అంకురార్పణ చేశారు. బెంగళూరులో ఉన్న పేదలకు వైద్యం అందించాలనేది అనాహత్ సంకల్పం. నేరుగా క్లినిక్‌కు వచ్చేవారికి వైద్యం అందిస్తూనే హెల్త్ క్యాంప్స్ ద్వారా స్లమ్స్‌లో వైద్య చికిత్స అందించడం అనాహత్ లక్ష్యం. ఇప్పటికి 3 లక్షల మందికి హెల్త్ క్యాంప్స్ ద్వారా వైద్యం అందించారు ప్రియ తన తల్లి రాణీదేశాయ్ చేయూతతో.



బీపీ, షుగర్ బాధితులు

'నగరాల్లో పని చేసే దిగువ ఆదాయ వర్గాల వారు సమయానికి భోజనం చేయరు. ఆహార అలవాట్లు, నిద్రలో క్రమశిక్షణ ఉండదు. శరీరాన్ని పట్టించుకోరు. దానివల్ల బీపీ బారిన పడుతున్నారు. షుగర్ వచ్చిన వారికి షుగర్ వచ్చిన సంగతి కూడా తెలియడం లేదు. మా క్లినిక్‌కు రోజుకు వంద మంది వస్తారు. ఎక్కువ మందికి ఇవే సమస్యలు. మా కౌన్సిలింగ్స్ వల్ల ఎక్కడ ఏ పనిలో ఉన్నా రాత్రి ఎనిమిదికి భోజనం చేయడం నేర్చుకున్నారు చాలామంది' అంటారు ప్రియా దేశాయ్. మిత్రుల దాతల సహాయంతో ఈ క్లినిక్‌ను నడుపుతున్న ప్రియ తగిన సహాయం దొరికితే సేవను విస్తరించవచ్చు అని తపన పడుతుంటారు.

70 రకాల పరీక్షలు

అనాహత్ క్లినిక్‌లో 70 రకాల టెస్ట్‌లు ఉచితంగా చేస్తారు. 100 రకాల మందులు ఉచితంగా ఇస్తారు. వైద్యుల పరీక్ష ఉంటుంది. వీరే కాకుండా ఫిజియోథెరపిస్ట్‌లూ సేవలు అందిస్తారు. 'ఆనంద' అనే కార్యక్రమం ద్వారా సైకియాట్రీ కౌన్సెలింగ్ కూడా ఉంటుంది. 'అన్నింటికంటే ముఖ్యం మేము పేషెంట్స్‌ను ఒక కమ్యూనిటీగా మారుస్తాం. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని ఒక గ్రూప్‌గా చేసి వారే ఒకరితో మరొకరు మాట్లాడుకుని తామంతా ఈ వ్యాధులను ఎదిరించవచ్చు అనే ధైర్యం పొందేలా చేస్తాం' అన్నారు ప్రియ. చికిత్స అందించడం ఎంత ముఖ్యమో వ్యాధి పట్ల అవగాహన, నివారణ అంతే ముఖ్యమని భావిస్తారు ఈ క్లినిక్‌లో. అందుకే బెంగళూరు పేదలు అనాహత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రియను, ఆమె తల్లి రాణి దేశాయ్‌ను అభిమానిస్తున్నారు.

'స్లమ్స్‌లో ఉన్నవారు క్లినిక్స్‌కు రారు. స్లమ్స్‌లో హెల్త్ క్యాంప్స్ విస్తృతంగా... క్రమబద్ధంగా జరగాలి. అప్పుడే దీర్ఘకాలిక వ్యాధులు బయటపడి చికిత్స మొదలవుతుంది. లేకుంటే అనవసర మరణాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే అందరూ ఈ విషయమై ముందుకు రావాలి' అని కోరుతున్నారు ప్రియ.

సెరామిక్ అండ్ గ్లాస్ డిజైనింగ్ కష్టమైనదిగా భావిస్తూ మహిళలు ఈ కళను ఎంచుకోవడానికి వెనుకంజ వేస్తుంటారు.
అలాంటి ఈ కళను ఎంతో ఇష్టంగా ఎంచుకొని, అందులో రాణిస్తోంది తిరువనంతపుర వాసి రోసా శ్రుతి అబ్రహాం.
సాధారణంగా పెద్ద పెద్ద కర్మాగారాల నుంచి భారీగా ఉత్పత్తి అయ్యే సిరామిక్ వస్తువుల గురించి మనకు తెలిసిందే.
అత్యంత వేగవంతమైన ప్రపంచంలో ప్రాచీన కళారూపాల వెనక దాగి ఉన్న నైపుణ్యాన్ని ఈ తరానికి పరిచయం చేస్తోంది రోసా శ్రుతి.



రోసా శ్రుతి అబ్రహం

నైపుణ్యమే పెట్టుబడి



"మురికి పట్టిన ఏప్రాన్, మట్టితో నిండిన చేతులు, చిక్కుబడిపోయినట్టు చిందర వందరగా ఉండే జుట్టు.. రోజులో ఎక్కువ పనిగంటలు ఇలాగే కనిపిస్తాను. అయితే, కొంతకాలంగా వరసగా ఆర్డర్లు పొందుతున్నాను. అందుకే రోజులో ఎక్కువ గంటలు స్టూడియోలోనే ఉండిపోతున్నాను.





అందుకు ఎంతో ఆనందంగా ఉన్నాను. నేను ఓ స్టూడియో ఓనర్ అనేకంటే నా స్టూడియోలో నిరంతరం పనిచేసే ఒక శ్రామికురాలిని అని చెప్పుకోవడానికే ఇష్టపడతాను. స్టూడియో అంటే పెద్దదేమీ కాదు ఒక గది. అయితే, బయట పచ్చదనం ఉంటుంది. నాదైన ఈ ప్రపంచంలో అందమైన సిరామిక్స్, గ్లాస్ డిజైన్స్ రూపొందిస్తుంటాను.

మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత ఏడేళ్లుగా ఈ తయారీని చేపడుతూనే ఉన్నాను. నిజానికి ఇది ప్రతిరోజూ ఒక కొత్త పాఠమే. నా స్టూడియోలో గడిపే ప్రతి క్షణం ఎంతో విలువైనది.

యజ్ఞంలా .. కళారూపాలు

సిరామిక్స్ అండ్ గ్లాస్ డిజైనింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేశాక కొన్ని కంపెనీలలో వర్క్ చేశాను. ఏడేళ్లపాటు వివిధ కంపెనీలలో చేసిన ఉద్యోగాలు నాకు అంతగా సంతృప్తినివ్వలేదు. దీంతో ఉద్యోగంలో సంపాదించిన కొద్ది మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టి ఇంటి దగ్గరే 'కొసావో' పేరుతో ఓ స్టూడియోను ఏర్పాటు చేశాను. ఇప్పుడు ఇదే నాకు జీవనాధారం అయ్యింది. కళాకారిణి నుంచి వ్యవస్థాపకురాలిగా ఎదగడం, నేర్చుకోవడం ... నా ప్రయాణం ఇలాగే కొనసాగించాలనుకుంటున్నాను. ఐదేళ్లుగా ఈ పని ఓ యజ్ఞంలా కొనసాగుతూనే ఉంది. కళారూపాల సృష్టిలోనే కాదు ఇతరులకు బోధించడంలోనూ ఆనందాన్ని, ఆదాయాన్నీ పొందుతున్నాను. అందుకే నా స్టూడియోలో ప్రతిరోజూ అన్ని సీజన్లలోనూ క్లాసులు ఉంటూనే ఉంటాయి. 'ఐదేళ్ల కిందటి వరకు మీరెక్కడ ఉంటారో మాకు తెలియదు, ఇప్పుడు ఎవరిని అడిగినా ఇట్టే చెప్పేస్తారు' అని క్లాసులకు వచ్చినవారు అంటుంటే చిరునవ్వే నా సమాధానంగా ఉంటుంది.





దేనికదే ప్రత్యేకం..

బయట మనకు ఎన్నో రకాల మిషన్ మేడ్ కళారూపాలు లభించవచ్చు. కానీ, వాటిలో ఒక ఆత్మ అంటూ ఉండదు. ఈ కళను ఏ డిజిటల్ పరికరాలతోనూ భర్తీ చేయలేం. వీటి తయారీలో ఓర్పు, పట్టుదల అవసరం. అందుకు మంచి ప్రతిఫలం కూడా లభిస్తుంది. ఉద్యోగంలో మరొకరి కోసం పనిచేస్తున్నప్పుడు మనకు పరిమితులు ఉంటాయి. సొంతంగా ఏదైనా ప్రారంభించాలంటే అందులో నైపుణ్యం అవసరం. వివిధచోట్ల పనిచేసిన అనుభవం కూడా నాకు చాలా సహాయపడింది. అలాగే, విభిన్న వ్యక్తుల నుంచి వారి ప్రవర్తనల నుండి రకరకాల పద్ధతులు, మార్గాలను అర్థం చేసుకోగలిగాను. ఇవన్నీ నన్ను నేను కొత్తగా మలుచుకోవడానికి సహాయపడ్డాయి.



వస్తువుల తయారీని ఫొటోలుగా తీసి, వాటిని ఆన్‌లైన్ ద్వారా కస్టమర్లకు షేర్ చేస్తుంటాను. ఆ తర్వాత రకరకాల పద్ధతుల్లో అనుకున్న రూపానికి తీసుకువస్తాను. ముఖ్యంగా పాత సినిమాలు, డైలాగ్‌ల నుండి ప్రేరణ పొందిన థీమ్‌లతోనూ వస్తువుల తయారీకి ప్లాన్ చేస్తుంటాను. ఇవి చాలామందిని ఆకట్టుకుంటున్నాయి. సిరామిక్ అండ్ గ్లాస్ డిజైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను' అని వివరిస్తుంది రోసా శ్రుతి.

విజయపథం

'మోనా'ర్క్

* ఆత్మవిశ్వాసమే రాజసం
* సాధారణ స్థాయి నుంచి బిలియనీర్ వరకు

వరల్డ్స్ మోస్ట్ ప్రిస్టీజియస్, గ్లామరస్ ఫ్యాషన్ ఈవెంట్ 'మెట్ గాలా–2024'లో బ్రేకౌట్ స్టార్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది మోనా పటేల్. 'ఎవరీ మోనా?' అని సెర్చ్ చేసేలా చేసింది. వడోదర నుంచి అమెరికా వరకు ఫ్యాషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా మోనా ఎదిగిన వైనం స్ఫూర్తిదాయకం. ఫిలాంత్రపిస్ట్‌గా ఎన్నో రకాల సేవాకార్యక్రమాలు చేపడుతోంది...



మోడల్‌గా మోనా పటేల్

గుజరాత్‌లోని వడోదరలో పుట్టి పెరిగిన మోనా పటేల్ చాలామంది అమ్మాయిలలాగే స్కూల్, కాలేజీ రోజుల్లో రకరకాల వివక్షలు, సవాళ్లు ఎదుర్కొంది. 'ఆటలు మగవారి కోసమే','ఆడవారు ఇంట్లోనే క్షేమంగా ఉంటారు' 'లక్ష్యాలు అనేవి మగవారి కోసమే' ఇలాంటి ఎన్నో పురుషాధిక్య భావజాల ధోరణులకు సంబంధించిన మాటలు విన్నది మోనా.

అయితే అలాంటి మాటలకు ఎప్పుడూ విలువ ఇవ్వలేదు.

సవాలుకు సై అనడం తప్ప వెనక్కి తిరిగి చూసింది లేదు.

పన్నెండు సంవత్సరాల వయసు నుంచి బాయ్స్-స్టైల్ హెయిర్ కట్‌తో కనిపించడం ప్రారంభించింది. వస్త్రధారణ కూడా అచ్చం అబ్బాయిలలాగే ఉండేది.

'ఏమిటీ వేషం'లాంటి వెక్కిరింపులకు ముఖం మీదే సమాధానం చెప్పి నోరు మూయించేది.

'హెయిర్ కట్ అనేది రెబిలియన్ యాక్ట్. సెల్ఫ్-ఎంపవర్‌మెంట్‌కు సింబల్' అంటూ ఆనాటి రోజులను గుర్తు చేసుకుంటుంది మోనా.

ఇంటి నుంచి బయటి వెళ్లడమే సాహసంగా భావించే రోజుల నుంచి చదువు కోసం గుజరాత్ యూనివర్శిటీలో అడుగు పెట్టింది. హోమ్ టౌన్ తప్ప మరో టౌన్ తెలియని మోనా పైచదువుల కోసం న్యూజెర్సీలోని రాత్‌గర్స్ యూనివర్శిటీకి వెళ్లింది.

'ఔట్‌సైడ్ ఇండియా లైఫ్ గురించి ఎప్పటి నుంచో ఆసక్తి ఉండేది. చదువుల రూపంలో అది నెరవేరింది. ఒంటరిగా బయలుదేరినప్పటికీ ఆ ఒంటరితనమే ధైర్యాన్ని ఇచ్చింది. కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది' అంటుంది మోనా.

అమెరికాకు వెళ్లిన కొత్తలో అక్కడి వేషధారణ, ఆచార వ్యవహారాలు తనకు కొత్తగా అనిపించేవి.

'ఈ ప్రపంచంలో నేను ఇమడగలనా!' అని కూడా సందేహించేది.

అయితే ఆ ప్రపంచంలోనే ఎంటర్‌ప్రెన్యూర్‌గా విజయధ్వజం ఎగరేసింది మోనా పటేల్.

ఒక్కో మెట్టు ఎక్కుతూ హెల్త్‌కేర్, టెక్, రియల్ ఎస్టేట్... మొదలైన రంగాలలో ఎనిమిది కంపెనీలను నెలకొల్పింది.

వ్యాపార విజయాలే కాదు సామాజిక సేవాకార్యక్రమాలు కూడా మోనాకు ఇష్టం. జెండర్ ఈక్వాలిటీ, అమ్మాయిల చదువు, ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను దృష్టిలో పెట్టుకొని 'కౌచర్ ఫర్ కాజ్' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది.

'మూడు పెద్ద సూట్‌కేస్‌లతో తొలిసారిగా ఇండియా నుంచి డల్లాస్‌కు బయలుదేరాను' అని గతాన్ని గుర్తు తెచ్చుకుంటుంది మోనా.

ఆ సూటుకేసులలో విలువైన వస్తువులు ఉండచ్చు. అయితే వాటి అన్నిటికంటే అత్యంత విలువైనది... ఆమెలోని ఆత్మవిశ్వాసం. ఆ ఆత్మవిశ్వాసమే మోనా పటేల్‌ను తిరుగులేని ఎంటర్‌ప్రెన్యూర్‌గా మార్చింది. ఎంతోమందికి స్ఫూర్తి ఇచ్చేలా చేస్తోంది.

బంగారు రెక్కల సీతాకోకచిలుక

ప్రతిష్ఠాత్మకమైన మెట్‌గాలా 2024 ఎడిషన్‌ను న్యూయార్క్‌లోని 'మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్'లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెన్నిఫర్ లోపెజ్, సారా జెస్సికా, ఆలియా భట్, ఇషా అంబానీ, నటాషా పూనావాలా... మొదలైన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. మెట్ గాలా రెడ్ కార్పెట్‌పై కనిపించాలనేది ఎంతోమంది అమ్మాయిల కల. అయితే తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకులు 'వావ్' అనుకునేలా చేసి, మెట్ గాలాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పటేల్. 'ది గార్డెన్ ఆఫ్ టైమ్' థీమ్‌తో రూపొందించిన సీతాకోకచిలక ఆకారంలో ఉన్న గౌనుకు ఎంతోమంది ఫిదా అయ్యారు. 'నా వారసత్వాన్ని సెలబ్రేట్ చేసుకునేలా నా డెబ్యూ లుక్ ఉండాలనుకున్నాను' అంటుంది పటేల్. రెడ్ కార్పెట్‌పై పటేల్ బ్యూటీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ సెన్సేషన్‌గా మారింది.

బ్యూటిప్స్

కనురెప్పల సోయగం...



- ఆర్టిఫీషియల్ ఐ లాషెస్‌తో కళ్లను మీనాల్లా మెరిపించవచ్చని తెలిసినాకూడా వాటిని ఎలా అమర్చుకోవాలో అర్థం కాక ఇబ్బంది పడుతుంటే... ఒకసారి ఇలా ట్రై చేయండి.
- ఆర్టిఫీషియల్ ఐ లాషెస్ (సౌందర్య సాధనాల మార్కెట్‌లో దొరుకుతాయి) ఒక సెట్, వాటిని అమర్చడానికి ఐలాష్ గ్లూ తీసుకోవాలి. వీటితోపాటు కత్తెర, ట్వీజర్, ఐ లాష్ కర్లర్, ఐ లైనర్, మస్కారా తీసుకోవాలి.
- ఆర్టిఫీషియల్ ఐ లాషెస్ మరీ పొడవుగా ఉన్నట్లనిపిస్తే తగినంత మేర ట్రిమ్ చేయాలి.
- ట్వీజర్ సహాయంతో లాషెస్‌కు గ్లూ పట్టించాలి. ఇప్పుడు వాటిని జాగ్రత్తగా కనురెప్ప మీద అమర్చాలి. గ్లూ ఆరి లాషెస్ సెట్ అయ్యే వరకు ఆగాలి. స్కిన్‌కు అంటుకోకుండా గ్లూవిడిగా ఆరిపోతున్నట్లు అనిపించినా, ఆరాక ఊడి వచ్చేటట్లు అనిపించినా కనురెప్పల మీద ఆర్టిఫీషియల్ లాషెస్ కరెక్ట్‌గా సెట్ అయ్యేటట్లు మెల్లగా నొక్కాలి.
- గ్లూ ఆరిన తర్వాత లాషెస్‌కు డార్క్‌షేడ్ ఐ లైనర్ అప్లయ్ చేయాలి. ఇలా చేయడం వల్ల అసలు కనురెప్పలకు, ఆర్టిఫీషియల్ లాషెస్‌కు మధ్య తేడా కనిపించకుండా అంతా ఒకేలా ఉంటాయి.
- చివరగా ఐలాష్ కర్లర్‌తో వంపు తిప్పాలి. అవసరమనిపిస్తే (మరింతడార్క్‌గా కనిపించాలనుకుంటే) మస్కారా అప్లయ్ చేయాలి.

కోమలమైన పెదవుల కోసం...



- రోజూ ఉదయాన్నే బ్రష్ చేసిన తరువాత.. బ్రష్ మీద కొద్దిగా తేనె వేసి రెండు పెదవులపైన గుండ్రంగా ఐదు నిమిషాలపాటు రుద్దాలి. ఇలా రోజూ చేయడం వల్ల పెదవులపై పేరుకుపోయిన మృతకణాలు తొలగిపోతాయి. మర్దన వల్ల రక్తప్రసరణ సక్రమంగా జరిగి పెదవులు మృదువుగా మారతాయి.
- ఉదయం బ్రష్‌తో మర్దన చేసాక, రాత్రి పడుకునేముందు మాయిశ్చరైజర్ తప్పనిసరిగా రాయాలి. ఇందుకోసం.. కొద్దిగా బీట్‌రూట్ రసాన్ని వేడి చేయాలి. వేడిచేసిన రసంలో అర టీస్పూను కార్న్‌ఫ్లోర్ వేసి ఐదు నిమిషాలపాటు బాగా కలిపి దించేయాలి. తరువాత ఈ మిశ్రమంలో అర టీస్పూను గ్లిజరిన్, పావు టీస్పూను కొబ్బరి నూనె కలిపి ఎయిర్‌టైట్ కంటైనర్‌లో నిల్వచేయాలి. ఈ మిశ్రమం గట్టిపడిన తరువాత పెదవులకు రాసి మర్దన చేసి పడుకోవాలి. ఉదయం నీటితో కడిగేయాలి
- ఈ రెండింటిని ఒకదాని తరువాత ఒకటి క్రమం తప్పకుండా పాటిస్తే పెదవులు గులాబి రేకుల్లా కోమలంగా పింక్ కలర్‌లో ఆకర్షణీయంగా కనిపిస్తాయి.



రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సామ్సన్‌పై జరిమానా

ఐపీఎల్ నియమావళిని ఉల్లంఘించినందుకు రాజస్తాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ సంజూ సామ్సన్‌పై మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానాగా విధించారు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో సామ్సన్ తాను అవుటయ్యాక అంపైర్‌తో వాగ్వాదం చేశాడు. సామ్సన్ కొట్టిన షాట్‌ను బౌండరీ లైన్ వద్ద ఢిల్లీ ఫీల్డర్ షై హోప్ క్యాచ్ తీసుకున్నాడు. క్యాచ్ పట్టిన క్రమంలో షై హోప్ పాదం బౌండరీ లైన్‌ను తాకినట్లు భావించిన సామ్సన్ కొద్దిసేపు మైదానంలో ఉండి అంపైర్‌తో వాదించి వెళ్లిపోయాడు.

మూడేళ్ల తర్వాత స్వదేశంలో నీరజ్ చోప్రా బరిలోకి




ఒలింపిక్ చాంపియన్, ప్రపంచ చాంపియన్ అయిన భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా మూడేళ్ల తర్వాత స్వదేశంలో పోటీపడనున్నాడు. ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు భువనేశ్వర్‌లో జరిగే ఫెడరేషన్ కప్ టోర్నీలో నీరజ్ బరిలోకి దిగుతాడు. ఈనెల 10న దోహాలో జరిగే డైమండ్ లీగ్ మీట్‌తో నీరజ్ కొత్త సీజన్‌ను మొదలు పెట్టనున్నాడు. డైమండ్ లీగ్ మీట్ ముగిశాక అతను నేరుగా దోహా నుంచి భారత్ చేరుకుంటాడు. చివరిసారి నీరజ్ భారత గడ్డపై 2021 మార్చి 17న జరిగిన ఫెడరేషన్ కప్‌లో పోటీపడి స్వర్ణ పతకం నెగ్గాడు.

సన్‌రైజర్స్ విధ్వంసం

58 బంతుల్లోనే 166 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన హైదరాబాద్ ● 10 వికెట్లతో ఘనవిజయం

హెడ్, అభిషేక్ విశ్వరూపం ● 16 ఫోర్లు, 14 సిక్స్‌లతో ఊచకోత ● చిత్తుగా ఓడిన లక్నో ● ప్లే ఆఫ్స్ రేసు నుంచి ముంబై అవుట్


ట్రవిస్ హెడ్

250 పరుగుల లక్ష్యమైనా సన్‌రైజర్స్ ఛేదించేదేమో? ఓటమి తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కెప్టెన్ రాహుల్ వ్యాఖ్య... ప్రత్యర్థి బ్యాటర్ల వీర బాదుడుకు మైదానంలో మొదటి బాధితుడిగా అతను చెప్పిన మాట అక్షరసత్యం. తొలుత బ్యాటింగ్ చేస్తూ సీజన్‌లో రికార్డు స్కోర్లు సాధించిన హైదరాబాద్ ఇప్పుడు ఛేదనలోనూ విధ్వంసం సృష్టించింది. వీడియోగేమ్ తరహాలో ట్రవిస్ హెడ్, అభిషేక్ శర్మ విరుచుకుపడుతుంటే స్టేడియంలో పరుగుల ఉప్పెన వచ్చింది. 16 ఫోర్లు, 14 సిక్స్‌లంటే 148 పరుగులు బౌండరీలతోనే... లక్నో విధించిన 166 పరుగుల లక్ష్యం మరీ చిన్నదేమీ కాదు. కానీ 10 ఓవర్లకు ముందే కేవలం 52 నిమిషాల్లో రైజర్స్ ఛేదించి పడేసింది. రైజర్స్ ఛేజింగ్ రాత్రి 9 గంటల 23 నిమిషాలకు మొదలై 10 గంటల 15 నిమిషాలకు ముగిసింది. ఈ గెలుపుతో సన్‌రైజర్స్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. లక్నో పరాజయంతో ముంబై ఇండియన్స్ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది.


భువనేశ్వర్

సాక్షి, హైదరాబాద్: సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ బ్యాటింగ్ పవర్‌ను మరోసారి చూపించింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 10 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌ను చిత్తుగా ఓడించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లక్నో 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ఆయుశ్ బదోని (30 బంతుల్లో 55 నాటౌట్; 9 ఫోర్లు), నికోలస్ పూరన్ (26 బంతుల్లో 48 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. అనంతరం హైదరాబాద్ కేవలం 9.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 167 పరుగులు సాధించి గెలిచింది. ఓపెనర్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ట్రవిస్ హెడ్ (30 బంతుల్లో 89 నాటౌట్; 8 ఫోర్లు, 8 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (28 బంతుల్లో 75 నాటౌట్; 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) మరో అవకాశం ఇవ్వకుండా చెలరేగి కేవలం 58 బంతుల్లోనే మ్యాచ్‌ను ముగించారు. లక్నో ఓటమితో ముంబై ఇండియన్స్ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ముంబై తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గినా 12 పాయింట్లతో టాప్–4లో స్థానాన్ని దక్కించుకునే అవకాశం లేదు.

రాహుల్ విఫలం...

భువనేశ్వర్ చక్కటి బౌలింగ్ వల్ల లక్నో ఇన్నింగ్స్ పేలవంగా ప్రారంభమైంది. భువీ తన వరుస ఓవర్లలో డికాక్ (2), స్టొయినిస్ (3)లను పెవిలియన్ పంపించాడు. ఈ రెండు సందర్భాల్లో ఆంధ్ర క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి, సన్వీర్ సింగ్ అద్భుత క్యాచ్‌లు కారణంగా నిలిచాయి. పవర్‌ప్లే ముగిసేసరికి లక్నో 27 పరుగులకే పరిమితమైంది. ఈ దశలో రాహుల్, కృనాల్ ఆదుకునే ప్రయత్నం చేసినా వీరిద్దరూ నెమ్మదిగా ఆడటంతో పరుగులు రావడం మందగించింది. పదో ఓవర్ చివరి బంతికి రాహుల్ అవుట్ కాగా... లక్నో స్కోరు 57 పరుగులకు చేరింది. అవుటయ్యే వరకు కూడా ఏ దశలోనూ రాహుల్ స్ట్రయిక్‌రేట్ కనీసం 100 కూడా లేకపోవడం జట్టు అవకాశాలను దెబ్బ తీసింది. ఆ తర్వాత కొద్ది సేపటికే కృనాల్ రనౌట్ కావడంతో స్కోరు 66/4గా మారింది. ఇలాంటి స్థితిలో పూరన్, బదోని బ్యాటింగ్ లక్నో కాస్త గౌరవప్రదమైన స్కోరును అందించింది. చివరి 5 ఓవర్లలో 63 పరుగులు రాగా... వీరిద్దరు 52 బంతుల్లోనే అభేద్యంగా 99 పరుగులు జోడించారు.

మెరుపు వేగంతో...

8, 17, 22, 17, 23, 20, 19, 17, 14, 10... ఛేదనలో సన్‌రైజర్స్ ఒక్కో ఓవర్‌లో చేసిన పరుగులు ఇవి. తొలి ఓవర్ మినహాయిస్తే ఎక్కడా తగ్గకుండా హెడ్, అభిషేక్ చెలరేగిపోయారు. యశ్ ఓవర్లో అభిషేక్ 4 ఫోర్లు కొట్టగా, గౌతమ్ ఓవర్లో హెడ్ 3 సిక్స్‌లు, ఫోర్ బాదాడు. నవీనుల్ ఓవర్లో వరుసగా 4, 4, 6, 4, 4 బాదిన హెడ్... ఈ క్రమంలో 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. యశ్ ఓవర్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టిన అభిషేక్ హాఫ్ సెంచరీ 19 బంతులకు పూర్తయింది. పవర్‌ప్లేలో 107 పరుగులు చేసిన రైజర్స్ ఆట ముగించేందుకు ఎక్కువ సమయం పట్టలేదు. యశ్ వేసిన పదో ఓవర్ నాలుగో బంతిని అభిషేక్ సిక్స్‌గా మలచడంతో ఉప్పల్ స్టేడియంలో సంబరాలు మొదలయ్యాయి.


అభిషేక్ శర్మ

స్కోరు వివరాలు

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: కేఎల్ రాహుల్ (సి) నటరాజన్ (బి) కమిన్స్ 29; డికాక్ (సి) నితీశ్ (బి) భువనేశ్వర్ 2; స్టొయినిస్ (సి) సన్వీర్ (బి) భువనేశ్వర్ 3; కృనాల్ పాండ్యా (రనౌట్) 24; పూరన్ (నాటౌట్) 48; బదోని (నాటౌట్) 55; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 165. వికెట్ల పతనం:** 1–13, 2–21, 3–57, 4–66. **బౌలింగ్:** భువనేశ్వర్ 4–0–12–2, కమిన్స్ 4–0–47–1, షహబాజ్ 2–0–9–0, విజయకాంత్ 4–0–27–0, ఉనాద్కట్ 2–0–19–0, నటరాజన్ 4–0–50–0.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (నాటౌట్) 75; హెడ్ (నాటౌట్) 89; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (9.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 167. బౌలింగ్:** గౌతమ్ 2–0–29–0, యశ్ ఠాకూర్ 2.4–0–47–0, బిష్ణోయ్ 2–0–34–0, నవీనుల్ హక్ 2–0–37–0, బదోని 1–0–19–0.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
కోల్‌కతా	11	8	3	16	1.453
రాజస్తాన్	11	8	3	16	0.476
హైదరాబాద్	12	7	5	14	0.406
చెన్నై	11	6	5	12	0.700
ఢిల్లీ	12	6	6	12	-0.316
లక్నో	12	6	6	12	-0.769
బెంగళూరు	11	4	7	8	-0.049
పంజాబ్	11	4	7	8	-0.187
ముంబై	12	4	8	8	-0.212
గుజరాత్	11	4	7	8	-1.320

నోట్: ఆ–ఆడినవి, గె–గెలిచినవి, ఓ–ఓడినవి, పా–పాయింట్లు, నె.ర.రే–నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

పంజాబ్ X బెంగళూరు
వేదిక: ధర్మశాల
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

క్వార్టర్ ఫైనల్లో మనిక



జిద్దా: సౌదీ స్మాష్ వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) టోర్నమెంట్ మహిళల సింగిల్స్‌లో భారత స్టార్ మనిక బత్రా క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో మనిక 11–6, 11–9, 11–7తో ప్రపంచ 14వ ర్యాంకర్ నీనా మితెల్‌హమ్ (జర్మనీ)పై విజయం సాధించింది. నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో హినా హయాటా (జపాన్)తో మనిక తలపడుతుంది.

అర్జున్ మూడు గేమ్‌లు 'డ్రా'



వార్సా (పోలాండ్): గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జరుగుతున్న సూపర్‌బెట్ ర్యాపిడ్ టోర్నమెంట్‌లో తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ తన తొలి మూడు గేమ్‌లను 'డ్రా' చేసుకున్నాడు. నార్వే దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్‌తో జరిగిన తొలి గేమ్‌ను అర్జున్ 50 ఎత్తుల్లో... అనీశ్ గిరి (నెదర్లాండ్స్)తో జరిగిన రెండో గేమ్‌ను 56 ఎత్తుల్లో... వె యి (చైనా)తో జరిగిన మూడో గేమ్‌ను 47 ఎత్తుల్లో 'డ్రా'గా ముగించాడు. 10 మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య తొమ్మిది రౌండ్లపాటు ఈ టోర్నీ జరుగుతోంది. భారత్‌కే చెందిన యువ గ్రాండ్‌మాస్టర్ గుకేశ్ రెండు గేముల్లో ఓడి, ఒక గేమ్‌ను 'డ్రా' చేసుకోగా... ప్రజ్ఞానంద ఒక గేమ్‌లో నెగ్గి, ఒక గేమ్‌ను 'డ్రా'గా ముగించి, మరో గేమ్‌లో ఓడిపోయాడు.

భారత రెజ్లర్లకు ఆఖరి అవకాశం

ఇస్తాంబుల్: పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించేందుకు భారత రెజ్లర్లు ఆఖరి ప్రయత్నం చేయనున్నారు. నేటి నుంచి ఇస్తాంబుల్‌లో జరిగే వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీలో భారత రెజ్లర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పురుషుల ఫ్రీస్టయిల్ విభాగంలో 6 బెర్త్‌లు, గ్రీకో రోమన్ విభాగంలో 6 బెర్త్‌లు ఉన్నాయి. ఈ రెండు కేటగిరీల్లో ఇప్పటి వరకు భారత రెజ్లర్లకు ఒక్క బెర్త్ కూడా దక్కలేదు. మహిళల విభాగంలో 6 బెర్త్‌లకుగాను నాలుగు బెర్త్‌లు (అంతిమ్–53 కేజీలు, వినేశ్ ఫొగాట్–50 కేజీలు, అన్షు మలిక్–57 కేజీలు, రీతిక–76 కేజీలు) భారత రెజ్లర్లు సంపాదించారు.

సినిమా

అలాంటి సినిమాలు చేయాలన్నదే నా కల - సత్యదేవ్



"నటుడిగా వైవిధ్యమైన పాత్రలు చేయాలి. 'నాయగన్' సినిమాలో కమల్‌హాసన్‌గారిలా కొత్త గెటప్ ట్రై చేయాలని ఉంది. చిరంజీవిగారి 'ఆపద్బాంధవుడు' చిత్రం అంటే ఇష్టం. అలాగే 'బాహుబలి' కూడా. అలాంటి సినిమాలు చేయాలన్నదే నా కల. కొత్త తరహా కథతో రూపొందిన 'కృష్ణమ్మ' సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది" అని హీరో సత్యదేవ్ అన్నారు. వీవీ గోపాలకృష్ణ దర్శకత్వంలో సత్యదేవ్, అతీరా రాజ్ జంటగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. కొరటాల శివ సమర్పణలో కృష్ణ కొమ్మాలపాటి నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు ఈ నెల 10న 'కృష్ణమ్మ'ని రిలీజ్ చేస్తున్నాయి. ఈ సందర్భంగా సత్యదేవ్ చెప్పిన విశేషాలు.

● 'కృష్ణమ్మ' సినిమాకి నటీనటులు, సాంకేతిక నిపుణులందరూ ఓకే అయ్యాక నేను చివర్లో ఈ ప్రాజెక్టులోకి వచ్చాను. గోపాలకృష్ణగారు చెప్పిన కథ నిర్మాత కృష్ణగారికి నచ్చింది. ఆ తర్వాత ఈ కథను కొరటాల శివగారు విన్నారు. ఆయనకు బాగా నచ్చడంతో సమర్పకుడిగా మారారు. కొరటాలగారు కథలో ఒక్క మార్పు కూడా చెప్పలేదు. అంత పెద్ద డైరెక్టర్ అయిన కొరటాల గారు స్క్రిప్ట్‌లో మార్పు చెప్పకుండా సినిమాకు సపోర్ట్ చేయడం సంతోషం. ● విజయవాడ పేరు చెప్పగానే రాజకీయం, రౌడీయిజం గురించి చెబుతుంటారు. కానీ, విజయవాడ అంటే అవి మాత్రమే కాదని చెప్పే కథే 'కృష్ణమ్మ'. ముగ్గురు స్నేహితుల కథే ఈ మూవీ. మంచి ఫ్యామిలీ ఉండాలి, జీవితంలో బాగా సెటిల్ కావాలనుకునే ముగ్గురు ఫ్రెండ్స్ కల చెదిరిపోతుంది. అప్పుడు వాళ్లేం చేశారు? అనే కథాంశంతో ఈ సినిమా ఉంటుంది. ఈ చిత్రంలో వించిపేట భద్ర అనే పాత్ర చేశాను. విజయవాడ యాస, పొగరు, పగ.. ఇలాంటివన్నీ ఆ పాత్రలో చూపించడం సవాల్‌గా అనిపించింది. ● నిర్మాత కృష్ణగారికి సినిమా అంటే ప్యాషన్. ఆయన ఖర్చుకి వెనకాడకుండా షూటింగ్ అంతా విజయవాడలోనే చేయడానికి సపోర్ట్ చేశారు. కాలభైరవ చాలా ఇంటెన్స్ ఉన్న సంగీతం ఇచ్చాడు. 'కృష్ణమ్మ' మూవీతో సత్యదేవ్ స్టార్ అవుతాడనే నమ్మకం ఉందని రాజమౌళిగారు అనడం హ్యాపీగా అనిపించింది. ఈ మూవీ హిట్ అయి స్టార్‌డమ్ వచ్చినా నేను ఇప్పటిలాగే ఉంటాను. చిరంజీవిగారి 'గాడ్ ఫాదర్', అక్షయ్ కుమార్‌గారి 'రామసేతు' చిత్రాలతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఉత్తరాదిలోనూ నాకు మంచి గుర్తింపు వచ్చింది. మళ్లీ ఆ రేంజ్ పాత్రలు రాకపోవడంతో చేయడంలేదు. తమిళ్‌లో ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి.

ప్రేమ కబుర్లు


● సాయి పల్లవి

మొబైల్‌లో ప్రేమ కబుర్లు చెబుతున్నారు సాయి పల్లవి. 'లవ్‌స్టోరీ' చిత్రం తర్వాత హీరో నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'తండేల్'. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ లవ్‌స్టోరీ ఫిల్మ్‌కు చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో జాలరి రాజు పాత్రలో నాగచైతన్య, సత్యభామ పాత్రలో సాయి పల్లవి నటిస్తున్నారని తెలిసింది. కాగా నేడు (మే 9) సాయి పల్లవి బర్త్ డే. ఈ సందర్భంగా 'తండేల్' సినిమాలోని ఆమె కొత్త ఫొటోను బుధవారం విడుదల చేశారు మేకర్స్. సత్యభామ ఎవరితోనో ఫోన్‌లో నవ్వుతూ మాట్లాడుతున్నట్లు ఫొటోలో కనిపిస్తోంది. బహుశా రాజుతో ప్రేమ కబుర్లు చెబుతుందేమో! ఇక ఈ పాత్ర తాలూకు వీడియోను నేడు విడుదల చేయనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబరులో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది.


● మహేశ్‌బాబు

భైరవకి వాయిస్ ఓవర్?

ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'కల్కి 2898 ఏడీ' సినిమాలో మహేశ్‌బాబు భాగం కానున్నారా? అంటే అవుననే సమాధానమే ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. కానీ ఈ సైన్స్ ఫిక్షన్ అండ్ ఫ్యూచరిస్టిక్ ఫిల్మ్‌లో మహేశ్‌బాబు నటించరట. ఈ సినిమాలోని ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఓ ఎపిసోడ్‌కి మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇవ్వనున్నారనే ప్రచారం జరుగుతోంది. గతంలో 'జల్సా', 'బాద్ షా', 'ఆచార్య' వంటి చిత్రాలకు మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇచ్చిన సంగతి గుర్తుండే ఉంటుంది. మరి.. 'కల్కి 2898 ఏడీ' సినిమాలో మహేశ్ వాయిస్ వినిపిస్తుందా? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయక తప్పదు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం జూన్ 27న విడుదల కానుంది. ఈ సినిమాలో భైరవ పాత్రలో ప్రభాస్, అశ్వత్థామ పాత్రలో అమితాబ్ బచ్చన్ కనిపిస్తారు. కమల్‌హాసన్, దీపికా పదుకోన్, దిశా పటానీ ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్.

సెట్ అయ్యిందే...!


● కార్తికేయ


కార్తికేయ హీరోగా నటించిన 'భజే వాయు వేగం' చిత్రం విడుదల తేదీ ఖరారు అయింది. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. అలాగే ఈ సినిమాలోని 'సెట్ అయ్యిందే...' పాట లిరికల్ వీడియో నేడు విడుదల కానుంది. బుధవారం ఈ విషయాలను అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఐశ్వర్యా మీనన్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ నిర్మించింది. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సంగీతం: రధన్, సహ–నిర్మాత: అజయ్ కుమార్ రాజు .పి.

తాత... మనవడు

● రాజా గౌతమ్, బ్రహ్మానందం


నిజ జీవితంలో తండ్రీ కొడుకులైన బ్రహ్మానందం, రాజా గౌతమ్ 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రంలో తాత, మనవడిగా నటించనున్నారు. ఈ చిత్రానికి నూతన దర్శకుడు ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహించనున్నారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్లుగా నటించనున్న ఈ చిత్రంలో 'వెన్నెల' కిశోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ సమర్పణలో రాహుల్ యాదవ్ నక్కా నిర్మించనున్న ఈ సినిమాని ప్రీ–లుక్ పోస్టర్, వీడియోతో ప్రకటించారు. ''బ్రహ్మ ఆనందం' సినిమా పూర్తి స్థాయి వినోదాత్మకంగా ఉంటుంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 6న చిత్రాన్ని విడుదల చేయనున్నాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పిసపాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పి. దయాకర్ రావు.

పర్‌ఫెక్ట్ పార్ట్‌నర్‌షిప్



● జాన్వీ కపూర్, రాజ్‌కుమార్

రాజ్‌కుమార్ రావ్, జాన్వీ కపూర్ హీరో హీరోయిన్లుగా నటించిన స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ఫిల్మ్ 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'. క్రికెట్ నేపథ్యంలోని ఈ సినిమాకు శరణ్ శర్మ దర్శకత్వం వహించారు. ''యాన్ ఇంపర్‌ఫెక్ట్‌లీ పర్‌ఫెక్ట్ పార్ట్‌నర్‌షిప్' అనే క్యాప్షన్‌తో ఈ సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్స్‌ను విడుదల చేశారు. అలాగే ''క్రికెట్టే తమ జీవితంగా భావించే మిస్టర్ మహి అండ్ మిసెస్ మహిలను కలిసేందుకు సిద్ధంగా ఉండండి. క్రికెట్ తర్వాత మహి ఆ స్థాయిలో ప్రేమించేది ఒక్క తన భార్యను మాత్రమే'' అని చెబుతూ, ఈ సినిమాను ఈ నెల 31న రిలీజ్ చేయనున్నట్లుగా జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా వెల్లడించారు. ఈ చిత్రంలో మహేంద్ర పాత్రలో రాజ్‌కుమార్ రావ్, మహిమా పాత్రలో జాన్వీ కపూర్ నటించారు. కరణ్ జోహార్, జీ స్టూడియోస్, యశ్ జోహార్, అపూర్వా మెహతా ఈ సినిమాను నిర్మించారు.

కొత్త థగ్


● శింబు

'థగ్ లైఫ్' టీమ్‌లో జాయిన్ అయ్యారు శింబు. 'నాయగన్' (1987) సినిమా తర్వాత హీరో కమల్‌హాసన్, దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'థగ్ లైఫ్'. ఈ చిత్రంలో త్రిష, శింబు, ఐశ్వర్యా లక్ష్మి, జోజు జార్జ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. బుధవారం 'థగ్ లైఫ్' సినిమా టీమ్‌లోకి శింబు జాయిన్ అయినట్లుగా ఓ వీడియోను విడుదల చేసి, వెల్లడించారు మేకర్స్. కారును వేగంగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చి, గన్‌తో ఎవరిపైనో గురి పెట్టి శింబు కాల్చుతున్నట్లుగా ఈ వీడియోలో కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ ఢిల్లీలో జరుగుతోంది. కమల్‌హాసన్, శింబులతో పాటు కీలక తారాగణం పాల్గొంటుండగా ముఖ్య సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మణిరత్నం. ఈ ఢిల్లీ షూటింగ్ షెడ్యూల్ పూర్తవగానే 'థగ్ లైఫ్' టీమ్ లండన్ వెళుతుందని కోలీవుడ్ సమాచారం. రెడ్ జెయింట్ మూవీస్, మద్రాస్ టాకీస్ పతాకాలపై కమల్‌హాసన్, మణిరత్నం నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాదే విడుదల కానుందని సమాచారం. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ సంగతి ఇలా ఉంచితే... 'థగ్ లైఫ్' సినిమా నుంచి దుల్కర్ సల్మాన్ తప్పుకున్నారని, ఈ ప్లేస్‌లోనే శింబును ఎంపిక చేశారని టాక్. అలాగే 'జయం' రవి కూడా ఈ చిత్రం నుంచి తప్పుకోగా ఈ పాత్రను అశోక్ సెల్వన్ చేస్తారనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది.

గోమాత పై...


● అలేఖ్య, జీవన్ రెడ్డి

''మా నాన్న జయప్రకాశ్ రెడ్డిగారి జయంతి (మే 8) సందర్భంగా 'వృషభ' సినిమా ట్రైలర్‌ని, ఓ పాటని రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. ఇలాంటి మంచి చిత్రంలో నేను భాగమవడం సంతోషంగా ఉంది'' అని నటుడు జయప్రకాశ్ రెడ్డి కుమార్తె మల్లికా రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి, అలేఖ్య జంటగా అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'వృషభ'. గోమాత ప్రధానాంశంగా ఉమా శంకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. మల్లికా రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్, లిరికల్ సాంగ్ లాంచ్ వేడుకలో దర్శకులు రేలంగి నరసింహారావు, వి. సముద్ర, నిర్మాతలు కేఎల్ దామోదర్ ప్రసాద్, సాయి వెంకట్ అతిథులుగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ''నాలుగేళ్ల పాటు ఈ చిత్రకథ రాసుకున్నాం. 85 శాతం షూటింగ్ పూర్తయింది'' అన్నారు ఉమా శంకర్ రెడ్డి, అశ్విన్ కామరాజ్.

స్టాక్‌ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ
45	0
73,466	22,303

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

నాస్‌డాక్	16,279	▽	53
డోజోన్స్	38,934	△	50
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,354	△	40
డాక్స్	18,498	△	68
షాంఘై	3,128	▽	19
నికాయ్	38,202	▽	633

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (24 క్యారెట్)			
70,490	▽	100	
బంగారం (22 క్యారెట్)			
67,130	▽	100	
వెండి (కిలో)			
88,500		0	

ఫారెక్స్‌ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్‌ డాలర్	ఎస్‌బీఐ	83.10	84.12
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	103.14	105.68
€	యూరో	ఎస్‌బీఐ	91.01	88.56
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	53.30	54.48
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	53.99	55.91
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	59.28	63.95
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.38	22.93
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.85	23.64
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.44	12.51

బ్యాంకింగ్, ఐటీ షేర్లలో అమ్మకాలు

- లాభ, నష్టాల మధ్య ట్రేడింగ్
- ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



ముంబై: ట్రేడింగ్ ఆద్యంతం లాభ, నష్టాల మధ్య కదలాడిన స్టాక్ సూచీలు బుధవారం ఫ్లాటుగా ముగిశాయి. సెన్సెక్స్ 45 పాయింట్లు నష్టపోయి 73,466 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఎలాంటి లాభ, నష్టాలు లేకుండా ఫ్లాట్‌గా అక్కడక్కడే 22,303 వద్ద ముగిసింది. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయం నష్టాలతో మొదలయ్యాయి. ప్రైవేటు రంగ బ్యాంకులు, ఐటీ షేర్లలో అమ్మకాల తలెత్తడంతో ఒక దశలో సెన్సెక్స్ 438 పాయింట్లు పతనమై 73,074 వద్ద, నిఫ్టీ 71 పాయింట్లు క్షీణించి 22,231 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకాయి. తదుపరి ఇంధన, పారిశ్రామికోత్పత్తి, యుటిలిటీ, ఆటో, మెటల్, విద్యుత్, సర్వీసెస్ షేర్లకు కనిష్ట స్థాయిల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు కోలుకున్నాయి.

బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఆర్‌బీఐ ఊరట



న్యూఢిల్లీ: బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ)పై విధించిన ఆంక్షలను ఎత్తివేస్తూ ఆర్‌బీఐ ఊరట కలిగించింది. బీవోబీ వరల్డ్ మొబైల్ యాప్ ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకునేందుకు తాజాగా బీవోబీకు అనుమతినిచ్చింది. బీవోబీ వరల్డ్ యాప్ ద్వారా వినియోగదార్లను చేర్చుకోరాదంటూ 2023 అక్టోబర్ 10న ఆర్‌బీఐ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. వర్తించే మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా వినియోగదార్లను చేర్చుకుంటామని బీవోబీ తెలిపింది.

భారత్‌లో గూగుల్ వాలెట్



న్యూఢిల్లీ: టెక్ దిగ్గజం గూగుల్ తాజాగా భారత్‌లో తమ గూగుల్ వాలెట్ యాప్‌ను ప్రవేశపెట్టింది. బోర్డింగ్ పాస్‌లు, లాయల్టీ కార్డులు, ఈవెంట్ టికెట్లు, గిఫ్ట్ కార్డులు, మెట్రో వంటి ప్రజా రవాణా పాస్‌లు మొదలైనవన్నీ ఒకే చోట డిజిటల్ రూపంలో భద్రపర్చుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. ప్రస్తుతం గూగుల్ వాలెట్ 80 పైగా దేశాల్లో అందుబాటులో ఉంది. దేశీయంగా ఇది చెల్లింపుయేతర లావాదేవీల కోసం గూగుల్ పే (చెల్లింపుల యాప్)నకు అనుబంధంగా ఉంటుందని ఆండ్రాయిడ్ ఎట్ గూగుల్ జీఎం రామ్ పాపట్ల తెలిపారు.

జోస్ ఆలుక్కాస్ అక్షయ తృతీయ ఆఫర్లు



త్రిస్సూర్: ప్రముఖ జ్యువెలరీ రిటైల్ చైన్ జోస్ ఆలుక్కాస్ షోరూముల్లో అక్షయ తృతీయ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కస్టమర్లకు అత్యుత్తమ ఆఫర్లు ప్రకటించింది. ఉచితంగా బంగారు నాణేలు పొందేందుకు ముందస్తు బుకింగ్ అందిస్తోంది. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులతో కొనుగోలుపై రూ.5000 క్యాష్ బ్యాక్ పొందవచ్చు. గిఫ్ట్ కార్డులు అందిస్తుంది. వినియోగదారులు ఆకర్షణీయమైన ఈ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ జోస్ ఆలుక్కా కోరారు.

కెనరా బ్యాంక్ లాభం 18 శాతం అప్

- క్యూ4లో రూ. 3,757 కోట్లు
- రూ. 16.10 డివిడెండు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ కెనరా బ్యాంకు గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ. 3,757 కోట్ల నికర లాభం ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం క్యూ4లో నమోదైన రూ. 3,175 కోట్లతో పోలిస్తే ఇది 18 శాతం అధికం. ఆదాయం మెరుగుపడటం, మొండిబాకీలు తగ్గడం వంటి సానుకూలాంశాలు ఇందుకు తోడ్పడినట్లు బ్యాంక్ ఎండీ, సీఈవో కె. సత్యనారాయణ రాజు తెలిపారు. సమీక్షాకాలంలో బ్యాంకు మొత్తం ఆదాయం రూ. 28,685 కోట్ల నుంచి రూ. 34,025 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం రూ. 23,910 కోట్ల నుంచి రూ. 28,807 కోట్లకు ఎగిసింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను నికర లాభం 37 శాతం పెరిగి రూ. 10,604 కోట్ల నుంచి రూ. 14,554 కోట్లకు ఎగిసింది. 2023–24కి గాను రూ. 10 ముఖ విలువ గల ఒక్కో షేరుకు రూ. 16.10 డివిడెండ్ ఇవ్వాలని బ్యాంకు బోర్డు సిఫార్సు చేసింది. గతేడాది మార్చి ఆఖరు నాటికి స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) 5.35 శాతంగా ఉండగా, ఈ ఏడాది మార్చిలో 4.23 శాతానికి దిగివచ్చాయి. నికర ఎన్‌పీఏలు 1.73% నుంచి 1.27 శాతానికి తగ్గాయి.

భారత్‌కు మనవాళ్ల డబ్బేడబ్బు

ఐక్యరాజ్యసమితి: విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు స్వదేశానికి తమ సంపాదనను పంపడంలో (రెమిటెన్స్) రికార్డు సృష్టించారు. భారత్‌కు ఈ తరహా నిధులు 2022లో 111.22 బిలియన్ డాలర్లు వచ్చాయి. దీనితో ఇంత భారీ స్థాయిని అందుకున్న తొలి దేశంగా భారత్ రికార్డులకు ఎక్కింది. నిజానికి రెమిటెన్సులు 100 బిలియన్ డాలర్లు దాటిన తొలి దేశంగా కూడా భారత్ నిలిచింది. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం) ఈ మేరకు విడుదల చేసిన వరల్డ్ మైగ్రేషన్ రిపోర్ట్ 2024లో కొన్ని ముఖ్యాంశాలు పరిశీలిస్తే...

- రెమిటెన్సులకు సంబంధించి భారత్ తరువాతి నాలుగు స్థానాల్లో మెక్సికో(61 బిలియన్ డాలర్లు), చైనా (51 బిలియన్ డాలర్లు), ఫిలిప్పైన్స్, ఫ్రాన్స్ నిలిచాయి. 2021లో చైనా స్థానాన్ని 2022లో మెక్సికో ఆధిగమించింది.



- 2022లో 111 బిలియన్ డాలర్లు
- ఈ స్థాయిని అందుకున్న మొదటి దేశంగా రికార్డు

భారత్ పయనమిలా... (అంకెలు బిలియన్ డాలర్లలో)

2010	53.48
2015	68.91
2020	83.15
2022	111.22

- దక్షిణాసియా నుంచి చాలా పెద్ద సంఖ్యలో వలస కార్మికులు ఉన్నందున ఈ ప్రాంతం ప్రపంచవ్యాప్తంగా రెమిటెన్స్‌కు సంబంధించి అతిపెద్ద మొత్తాలను పొందుతోంది. దక్షిణాసియాలో భారత్‌తోపాటు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు రెమిటెన్సులకు సంబంధించి టాప్–10 దేశాల్లో ఉన్నాయి. అంతర్జాతీయంగా పాకిస్తాన్ 30 బిలియన్ డాలర్లతో ఆరవ స్థానంలో ఉండగా, బంగ్లాదేశ్ 21.5 బిలియన్ డాలర్లతో ఎనిమిదవ స్థానంలో నిలుస్తోంది.
- 44.8 లక్షల మంది వలసదారుల గమ్యస్థాన దేశంగా భారతదేశం 13వ స్థానంలో నిలిచింది.
- విద్యార్థులను ఆకర్షించడంలో తొలి దేశంగా అమెరికా (8,33,000) ఉంది. తరువాతి స్థానాల్లో బ్రిటన్ (దాదాపు 6,01,000), ఆస్ట్రేలియా (దాదాపు 3,78,000), జర్మనీ (3,76,000 పైగా), కెనడా (దాదాపు 3,18,000) ఉన్నాయి.

ఎల్‌అండ్‌టీ దూకుడు

- రూ. 4,396 కోట్లు లాభం
- షేరుకి రూ. 28 డివిడెండ్



న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్ ఇంజినీరింగ్ దిగ్గజం లార్సెన్ అండ్ టుబ్రో(ఎల్‌అండ్‌టీ) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి (క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 10 శాతం పుంజుకుని రూ. 4,396 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 3,987 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 59,076 కోట్ల నుంచి రూ. 68,120 కోట్లకు ఎగసింది. వాటాదారులకు షేరుకి రూ. 28 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. గతేడాదిని పటిష్ట ఫలితాలతో ముగించినట్లు ఎల్‌అండ్‌టీ చైర్మన్, ఎండీ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ పేర్కొన్నారు. ఈ కాలంలో 31% అధికంగా రూ. 3 లక్షల కోట్లకుపైగా కాంట్రాక్టులను పొందినట్లు తెలియజేశారు. వీటిలో 54 శాతం(రూ. 1,63,112 కోట్లు) అంతర్జాతీయ ఆర్డర్లుగా వెల్లడించారు. వెరసి ఆర్డర్ బుక్ విలువ రూ. 4.75 లక్షల కోట్లను తాకినట్లు తెలియజేశారు.

ఫలితాల నేపథ్యంలో ఎల్‌అండ్‌టీ షేరు ఎన్ఎస్ఈలో 1.5% బలపడి రూ. 3,485 వద్ద ముగిసింది.

బిర్లా ఫెర్టిలిటీ చేతికి ఏఆర్ఎంసీ ఐవీఎఫ్



న్యూఢిల్లీ: సీకే బిర్లా గ్రూప్‌లో భాగమైన బిర్లా ఫెర్టిలిటీ అండ్ ఐవీఎఫ్ సంస్థ దక్షిణాది మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఏఆర్ఎంసీ ఐవీఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్‌ను కొనుగోలు చేసింది. దీనితో కేరళ, కర్నాటక, తమిళనాడులో తమ కార్యకలాపాలు విస్తరించనుంది. క్లినిక్‌లను 100కు పెంచుకునేందుకు రూ. 500 కోట్లు వెచ్చించనున్నట్లు బిర్లా ఫెర్టిలిటీ వెల్లడించింది. ఏఆర్ఎంసీ ఐవీఎఫ్ 2009లో ఏర్పాటైంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

9-5-2024 ఫామ్ ధర...

విశాఖ	500–00
చిత్తూరు	573–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	485–00
విజయవాడ	485–00
రిటైల్ ధర (డజను)	66.00
హైదరాబాద్	490–00
వరంగల్	492–00
రిటైల్ ధర	5.50

భారత్ ఫోర్జ్ లాభం హైజంప్



న్యూఢిల్లీ: భారత్ ఫోర్జ్ చివరి త్రైమాసికం కన్సాలిడేటెడ్ నికర లాభం 78% దూసుకెళ్లి రూ. 227 కోట్లను అధిగమించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 3,629 కోట్ల నుంచి రూ. 4,164 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 3,469 కోట్ల నుంచి రూ. 3,844 కోట్లకు పెరిగాయి. వాటాదారులకు షేరుకి రూ. 6.5 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. కాగా.. పూర్తి ఏడాదికి భారత్ ఫోర్జ్ నికర లాభం రూ. 508 కోట్ల నుంచి రూ. 910 కోట్లకు దూసుకెళ్లింది.

టాటా పవర్.. ప్లస్



న్యూఢిల్లీ: టాటా పవర్ చివరి త్రైమాసికం కన్సాలిడేటెడ్ నికర లాభం 11% పుంజుకుని రూ. 1,046 కోట్ల ను తాకింది. మొత్తం ఆదాయం రూ. 13,325 కోట్ల నుంచి రూ. 16,464 కోట్లకు జంప్‌చేసింది. షేరుకి రూ. 2 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. ఇందుకు జులై 4 రికార్డ్ డేట్. పూర్తి ఏడాదికి టాటా పవర్ నికర లాభం రూ. 3,810 కోట్ల నుంచి రూ. 4,280 కోట్లకు బలపడింది. ఆదాయం సైతం రూ. 56,547 కోట్ల నుంచి రూ. 63,272 కోట్లకు ఎగసింది. ఇది కంపెనీ చరిత్రలోనే అత్యధికం.

టీవీఎస్ మోటార్స్ స్పీడ్



న్యూఢిల్లీ: భారీ అమ్మకాల దన్నుతో గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో టీవీఎస్ మోటర్ కంపెనీ నికర లాభాలు 15 శాతం పెరిగి రూ. 387 కోట్లకు చేరాయి. ఆదాయం రూ. 8,031 కోట్ల నుంచి రూ. 10,042 కోట్లకు చేరింది. ద్విచక్ర, త్రిచక్ర వాహనాల అమ్మకాలు 22% పెరిగి రూ. 8.68 లక్షల యూనిట్ల నుంచి 10.63 లక్షల యూనిట్లకు చేరాయి. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ. 1,686 కోట్ల లాభం, రూ. 39,145 కోట్ల ఆదాయం ప్రకటించింది.

హీరో మోటోకార్ప్.. పటిష్టం

- క్యూ4లో రూ. 943 కోట్లు
- షేరుకి రూ. 40 డివిడెండ్



న్యూఢిల్లీ: ద్విచక్ర వాహన రంగ దిగ్గజం హీరో మోటోకార్ప్ గత ఆర్థిక సంవత్సరం(2023–24) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 17 శాతం ఎగసి రూ. 943 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 811 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 8,434 కోట్ల నుంచి రూ. 9,617 కోట్లకు జంప్‌చేసింది. వాటాదారులకు షేరుకి రూ. 40 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. అంతక్రితం మధ్యంతర డివిడెండ్ రూ. 100 చెల్లించిన సంగతి తెలిసిందే. మొత్తం వ్యయాలు సైతం రూ. 7,509 కోట్ల నుంచి రూ. 8,427 కోట్లకు పెరిగాయి. ఈ కాలంలో 13.92 లక్షల వాహనాలను విక్రయించింది. 2022–23 క్యూ4లో 12.7 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. కాగా.. పూర్తి ఏడాదికి హీరో మోటో నికర లాభం రూ. 2,800 కోట్ల నుంచి రూ. 3,742 కోట్లకు ఎగసింది. మొత్తం ఆదాయం సైతం రూ. 34,158 కోట్ల నుంచి రూ. 37,789 కోట్లకు జంప్‌చేసింది. ఈ కాలంలో 56.21 లక్షల వాహనాలను విక్రయించింది. 2022–23లో 53.29 లక్షల యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి.

ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్ఈలో హీరో మోటో షేరు 2.5% ఎగసి రూ. 4,588 వద్ద ముగిసింది.

బ్రాహ్మణులు జగన్ వెంటే..

ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్



ఎంవీపీకాలనీ (విశాఖ తూర్పు): రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా సీఎం జగన్ వెంటే ఉన్నారని బ్రాహ్మణ సంఘం నాయకుడు, ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. విశాఖ పర్యటనలో భాగంగా ఆయన బుధవారం స్థానిక బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గం ప్రగతికి బాటలు వేసిన ఘనత వైఎస్సార్, సీఎం జగన్‌లకు మాత్రమే దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి ఆరుగురు ప్రభుత్వ సలహాదారులుగా ఉన్నారన్నారు. మరో 18 మంది కార్పొరేటర్లుగా, 6 కార్పొరేషన్ల చైర్మన్‌లుగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాలతోపాటు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ బాటలు వేసిందన్నారు. 40 ఏళ్ల చరిత్ర కలిగిన టీడీపీ బ్రాహ్మణులకు చేసిందేమీ లేదన్నారు.

జగన్‌ను గెలిపించేందుకు మేమంతా సిద్ధం

నాయీ బ్రాహ్మణ సంఘం స్పష్టీకరణ



కరపత్రాలను చూపుతున్న వేణుబాబు

పామర్రు: రానున్న ఎన్నికల్లో నాయీబ్రాహ్మణుల పూర్తి మద్దతు వైఎస్ జగన్‌కే అని ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని నాయీ బ్రాహ్మణ సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రాకర్ల వేణుబాబు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా పామర్రులోని వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాయీబ్రాహ్మణులకు సమాజంలో మంచి గుర్తింపు ఇచ్చిన జగన్‌కు నాయీబ్రాహ్మణులు ఎప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు.

దివ్యాంగుల మద్దతు జగన్‌కే

గుడివాడ టౌన్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు సీఎం జగన్ నాయకత్వానికే మద్దతు పలుకుతున్నారని వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్‌రాజు చెప్పారు. బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలోని వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలు చేసిన కుట్రకు దివ్యాంగులు పింఛన్ అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలని దివ్యాంగులు కోరుకుంటున్నారన్నారు.

చంద్రబాబు ట్రాప్‌లో షర్మిల, సునీత

వివేకాను హత్యచేశానన్న వ్యక్తిని ప్రోత్సహిస్తున్నారు

- 2021 నుంచి మానసికంగా ఇబ్బందిపాల్జేశారు
- సభ్యత, సంస్కారంవల్ల నేను విమర్శించను
- వైఎస్సార్, వివేకా మరణాల వెనుక కుట్రలు బయటపడతాయి
- ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి



ప్రజలతో మమేకమైన ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి

పులివెందుల/లింగాల: తన అక్కలైన షర్మిల, సునీతలు చంద్రబాబు ట్రాప్‌లోపడి తమపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి చెప్పారు. 2021 నుంచి వారిద్దరూ తనను మానసికంగా ఎంతో ఇబ్బందిపాల్జేశారన్నారు. చంద్రబాబు, ఏబీఎన్ రాధాకృష్ణ, ఎల్లో మీడియా ఏ స్క్రిప్ట్ ఇస్తే అది చదివి ఇష్టమొచ్చినట్లు నన్ను, జగనన్నను తిడుతున్నారని.. అయినా, వారిపట్ల తనకెలాంటి కోపంలేదని చెప్పారు. వైఎస్ వివేకాను హత్యచేశానన్న వ్యక్తిని వారు ప్రోత్సహిస్తున్నారని, అతడు పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నా.. అతడిని ఓడించాలని ఒక్కమాట కూడా అనడంలేదన్నారు. హంతకుడు అప్రూవర్‌గా మారడంతో అతడినే సోదరుడిగా భావిస్తున్నారన్నారు. వైఎస్సార్ జిల్లా లింగాల మండల కేంద్రంలో అవినాశ్‌రెడ్డి రోడ్ షో, బస్టాండులో బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

సభ్యతతో ప్రతి విమర్శలు చేయడంలేదు..

వారిద్దరూ తనను ఎన్ని విమర్శలు చేసినా అదే రీతిలో తాను చేయగలను. కానీ, సభ్యత, సంస్కారాలవల్ల చేయడంలేదు. మా నాన్నను తప్పుడు ఆరోపణలతో 385 రోజులు జైల్లో పెట్టారు. ఎవరికీ ద్రోహం చేయలేదు, మనకెందుకీ శిక్ష అని అంటూ ఆయన బాధపడ్డారు. దేవుడి దయ, మీ ఆశీస్సులు ఉన్నంతవరకు మేం ఎప్పటికీ ప్రజల మధ్యనే ఉంటాం. ఇక దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలకు కారణం ఎవరు? ఎక్కడ కుట్ర జరిగింది? ఎవరికి మేలు చేసేందుకు ఇలాంటివి చేశారన్న నిజాలను ఎన్నివేల అడుగుల లోతున దాచిపెట్టి ఉన్నా బయటికి వస్తాయి.

వారికి కడప కోర్టు జరిమానా..

వైఎస్సార్‌సీపీ ఓట్లను చీల్చి టీడీపీకి లబ్ధిచేకూర్చాలని చంద్రబాబు కాంగ్రెస్ పార్టీకి టార్గెట్ ఇచ్చారు. ఎంతమంది కలిసి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, వైఎస్ అవినాశ్‌రెడ్డిని ఏమీచేయలేరు. ఇక కొద్ది గంటలముందే కడప కోర్టు వీరుచేసే దుష్ప్రచారాలకు జరిమానా విధించింది. కేసు ట్రయిల్‌కు రాకముందే మీరెలా మాట్లాడతారని షర్మిలక్కకు, సునీతక్కకు, వారి సోదరుడు బీటెక్ రవికి రూ.10 వేలు జరిమానా విధించింది. న్యాయస్థానాలు కూడా వీరు చేసేది తప్పని చెబుతున్నాయి. వీరి టార్గెట్ కేవలం వైఎస్సార్‌సీపీ ఓటు బ్యాంకును చీల్చడమే. నా నిజాయితీని నూరు శాతం నిరూపించుకుంటా. ఇక ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లువేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థినైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి. మా కష్టకాలంలో మీరు చూపిన ప్రేమ నేను జీవితాంతం మర్చిపోలేను.

ఓటమి భయంతోనే టీడీపీ నేతల దాడులు

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి, ముళ్లపూడి బాపిరాజు ప్రోద్బలంతో టీడీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు
- వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల్ని తీవ్రంగా గాయపరిచారు
- దాడి వివరాలను వెల్లడించిన హోం మంత్రి తానేటి వనిత



ద్వారకాతిరుమలలో నిరసన వ్యక్తం చేస్తున్న హోం మంత్రి తానేటి వనిత

ద్వారకాతిరుమల/దేవరపల్లి: ఓటమి భయంతోనే గోపాలపురం టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, జెడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు రౌడీయిజం చేస్తూ తమపై భౌతిక దాడులకు తెగబడుతున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ గోపాలపురం అభ్యర్థి తానేటి వనిత ధ్వజమెత్తారు. దాడికి సంబంధించిన వివరాలను బుధవారం ద్వారకాతిరుమలలో మీడియాకు వెల్లడించారు. నల్లజర్లలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం ముగించుకుని తమ పార్టీ నేతలతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ వెల్లంకి సుబ్రహ్మణ్యం ఇంటికి వెళ్లామని ఆమె చెప్పారు. ఆ సమయంలో టీడీపీకి చెందిన కొందరు వ్యక్తులు తాము ఉన్న ఇంటిపై రాళ్లు రువ్వారని తెలిపారు. ఆ తరువాత ముళ్లపూడి బాపిరాజు, మద్దిపాటి వెంకట్రాజు అనుచరులతో వచ్చి తాము ఉన్న ఇంటిపైన, అక్కడున్న నాయకులపైన దాడికి పాల్పడ్డారని వివరించారు. అంతకుముందు రోడ్డుపై వెళుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని చెప్పారు. ఆ దాడిలో గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేర్పించినట్టు పార్టీ నాయకులు తనకు వివరించారన్నారు. ఈలోపే టీడీపీ శ్రేణులు సుబ్రహ్మణ్యం ఇంటిపై రాళ్లు విసరగా.. ఎవరూ తొందరపడొద్దని తమ నాయకులకు సూచించానన్నారు. ఇది జరిగిన 15 నిమిషాల లోపే బాపిరాజు, వెంకట్రాజు అనుచరులతో వచ్చి సుబ్రహ్మణ్యం ఇంటిపై దాడికి పాల్పడి కార్లు, బైక్‌లు, డీజే వాహనాలను ధ్వంసం చేశారన్నారు. తనను రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక రౌడీ రాజకీయం చేస్తున్నారని చెప్పారు. కాగా.. దాడిని ఖండిస్తూ తానేటి వనిత ద్వారకాతిరుమలలోని అంబేడ్కర్ విగ్రహ కూడలిలో బుధవారం నిరసన తెలిపారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విశాఖను రాజధాని చేస్తే ఎన్నో ప్రయోజనాలు

మేధావులతో సమావేశంలో ఎన్ఆర్ఐలు




మేధావులతో మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ

సాక్షి, విశాఖపట్నం: బస్సుయాత్రలో భాగంగా విశాఖపట్నం వచ్చిన ఎన్ఆర్ఐలు బుధవారం మేధావులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో రాజధానికి కావలసిన అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విశాఖను రాజధానిగా చేస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. విశాఖను రాజధాని చేస్తామంటే ప్రతిపక్షాలు ఎందుకు అడ్డుపడుతున్నాయో చర్చించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ రాజధాని అన్న ప్రతిసారి ఏదో ఒక గొడవ పెడుతున్నారని తెలిపారు. వ్యక్తిగత, స్వార్థపూరిత కారణాలతో అమరావతిని రాజధానిగా చేశారని, అందుకే ఇప్పుడు విశాఖ రాజధాని అంటే అడ్డుపడుతున్నారని వారు పేర్కొన్నారు.

చిన్నాచితకా నటులతో ప్రచారమెందుకు పవన్!

- పిఠాపురంలో ఓటమి పాలవుతున్నట్టు పవన్‌కు తెలిసిపోయింది
- నాపై వీడియోకు జన సైనికులు శిక్షణ ఇచ్చారు
- ముద్రగడకు కుమార్తె ఉందని తెలియదా
- పవన్‌పై కాపు ఉద్యమనేత ముద్రగడ ఫైర్



సాక్షి ప్రతినిధి, కాకినాడ: పిఠాపురంలో 3 లక్షల మెజార్టీతో గెలుస్తామని పదపదే చెప్పుకున్న పవన్‌కు ఇప్పుడు చిన్నాచితకా నటీనటులతో ప్రచారం చేయించుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రశ్నించారు. పవన్‌కు పిఠాపురంలో ఓటమి తప్పదని తెలిసిపోయిందని.. ఈ తరుణంలో వాళ్లని, వీళ్లని ఎందుకు ఇబ్బంది పెట్టాలని నిలదీశారు. బుధవారం కిర్లంపూడిలో మీడియాతో మాట్లాడుతూ.. కాపు ఉద్యమం వైఎస్సార్‌సీపీ ఒత్తిడితోనే చేశామనడం దుర్మార్గమన్నారు. 20 ఏళ్ల క్రితం ఉద్యమాన్ని వదిలేసిన తరువాత ఇద్దరు పెద్ద మనుషులు వచ్చి చంద్రబాబు మన కులానికి రిజర్వేషన్ ఇస్తానన్నాడని, పునరుద్ధరిస్తానని చెప్పడమే కాక.. ఈ విషయాలు మేనిఫెస్టోలో పెట్టాడని, అందువల్ల రిజర్వేషన్ల కోసం అడగాలని తనను రోడ్డు మీదకు లాగారన్నారు. ఉద్యమం కోసం తనను రోడ్డు మీదకు జగన్‌మోహన్‌రెడ్డి లాగలేదన్నారు.

ఆ రోజు అణచివేసిన విషయం నీకు తెలియదా!

'ఆ రోజు ఉద్యమాన్ని మీ స్నేహితుడు చంద్రబాబు ఉక్కుపాదాలతో అణచివేసిన విషయం తమకు తెలియదా పవన్' అని ముద్రగడ నిలదీశారు. ఆ రోజు అతను ఎందుకు రాలేదని, తనను వ్యతిరేకించే కాపులు, తనను విమర్శించే వారు కూడా ఈ విషయం అడగకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. తనకు కుమార్తె ఉందన్న విషయం తెలియదని పవన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజారాజ్యం పార్టీ గుర్తు కోసం తన కుమార్తె మామ సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ చుట్టూ తిరిగిన విషయం పవన్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఆ సమయంలో తన కోడలి మామ కడియం సీటు అడిగితే.. మీ కోడలు తరఫున ముద్రగడను తీసుకురావాలని అడిగిన విషయం గుర్తు లేదా అన్నారు. తన కుమార్తెతో తనకు వ్యతిరేకంగా వీడియో రిలీజ్ చేయించడం కోసం జనసేన కార్యకర్తలు రెండు రోజులు వారి ఇంటికి వెళ్లి ట్రైనింగ్ ఇచ్చి రోడ్డు మీదకు లాగారన్నారు. పవన్ ఈ విషయంలో తనకు ఏమీ తెలియనట్టు నటిస్తున్నారన్నారు.

ఆ హీరో ఆత్మహత్యకు కారణం మెగా ఫ్యామిలీ కాదా

మెగా ఫ్యామిలీలో పెళ్లి సంబంధం, ప్రేమ వ్యవహారాలు వచ్చినపుడు నాయీ బ్రాహ్మణ కులానికి చెందిన వాడనే ఉద్దేశంతో ఓ హీరోకు ఒక్క సినిమా బుకింగ్ కూడా లేకుండా చేసి చివరకు ఆత్మహత్య చేసుకుని చనిపోయేలా ప్రేరేపించిన ఘనులు మీ మెగా ఫ్యామిలీ కాదా అని ముద్రగడ నిలదీశారు. ఈ విషయం కూడా చెప్పవచ్చు కదా అని ముద్రగడ పేర్కొన్నారు. 'తమరు వదిలేసిన ఇద్దరు భార్యలు, ఇప్పుడు కాపురం చేస్తున్న భార్య కూడా ఉంది కదా. వచ్చేసారి మీకు ఎమ్మెల్యే సీట్లు మా ముఖ్యమంత్రిని అడగమంటారా' అన్నారు. పవన్ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతుంటే చూడలేకపోతున్నామని, అతడి ఆవేశం, ఉద్రేకాన్ని సహించలేకపోతున్నామని చెప్పారు. 'సినిమాలో నటన ఇక్కడ చూపించేస్తే మేమంతా జై కొట్టేయాలా' అని ముద్రగడ నిలదీశారు. చివరకు తన కుమార్తెకు చిన్న విషయం చెప్పదలుకున్నానంటూ 'అమ్మా.. దుష్టుల వల్ల దూరమైపోయామమ్మా. మళ్లీ జన్మలో మనం కలుసుకుందాం. అంతవరకు నా వద్దకు రావద్దు' అని సూచించారు.

బాబును సీఎం చేయడమే పవన్ టార్గెట్

రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర



తణుకు అర్బన్: చంద్రబాబును ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టేందుకు మాత్రమే జనసేన అధ్యక్షుడు పవన్ పనిచేస్తున్నాడని రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు వంగవీటి నరేంద్ర అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పవన్ 21 సీట్లతో సాధించేదేమీ లేదన్నారు. వంగవీటి రంగా అంటే పేద, బడుగు, బలహీన వర్గాల్లో ఒక చరిష్మా ఉన్న నేత అని, పవన్‌కు ఆ మహానేతతో పోలిక ఏమిటని ప్రశ్నించారు. తన కార్యకర్తలకు ఏదైనా కష్టం వస్తే పవన్ స్పందించడని, జనసేన అధికార ప్రతినిధి రాయపాటి అరుణపై దాడి అందుకు నిదర్శనమని గుర్తు చేశారు.

రంగా హత్యకు టీడీపీనే కారణం

తనకంటే ఎత్తుకు ఎదుగుతున్న వ్యక్తులపై కక్షపూరితంగా వ్యవహరించే నైజం చంద్రబాబుదని, ఆ నేపథ్యంలో వంగవీటి మోహనరంగాను అత్యంత కిరాతకంగా టీడీపీ హత్య చేయించిందని నరేంద్ర ఆరోపించారు. వంగవీటి రాధా తన స్వార్థం కోసం పార్టీ మారాడని, రాధా అడిగిన చోట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీటు ఇవ్వలేకపోయారని, వేరేచోట టికెట్ ఇస్తానంటే రాధా విభేదించాడని తెలిపారు. పేదల పక్షాన నిలిచిన సీఎం వైఎస్ జగన్ పెత్తందారులుగా ఉన్న మూడు పార్టీల కూటమితో పోరాడుతున్నారని, ఆయనకు అందరూ అండగా నిలబడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. తణుకు అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమా బాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని నరేంద్ర కోరారు.

నాడు తిట్లు.. నేడు కౌగిలింతలు!

మోదీ కరుడుకట్టిన ఉగ్రవాదంటూ చంద్రబాబు నిందలు

సాక్షి, అమరావతి: చంద్రబాబుకు అధికారమే పరమావధి. ఇందుకోసం ఎవరినైనా వెన్నుపోటు పొడుస్తారు.. విమర్శిస్తారు.. వ్యతిరేకిస్తారు. విలువలు, సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చేస్తారు. మళ్లీ అవసరమైతే తాను తిట్టినవారి ఒళ్లోనే చేరతారు. సరిగ్గా ఐదేళ్ల క్రితం 2019 ఫిబ్రవరి 10న ప్రధాని నరేంద్ర మోదీ గుంటూరులో ఎన్నికల ప్రచారానికి వచ్చారు. తాజాగా బుధవారం ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించిన విజయవాడ రోడ్డుపైనే నాడు టీడీపీ నేతలు ప్రధానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ నేతలు నల్ల జెండాలు ఎగరవేస్తూ 'గో బ్యాక్ మోదీ' అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనకు నాలుగైదు రోజుల ముందు చంద్రబాబు విజయవాడ బెంజి సర్కిల్‌లో నల్లచొక్కా తొడుక్కొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఘటనకు ఆరు నెలలు ముందే బీజేపీని వ్యతిరేకించి టీడీపీ ఎన్డీఏ కూటమి నుంచి బయటకు వచ్చింది. 2019 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన టీడీపీ మళ్లీ ఇప్పుడు 2024 ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు అదే బీజేపీతో పొత్తు పెట్టుకొని తిరిగి ఎన్డీఏ కూటమిలో చేరిపోవడం గమనార్హం. అధికారం కోసం చంద్రబాబు ఏ గడ్డిఅయినా కరుస్తారనడానికి ఈ ఉదంతం ఒక నిదర్శనం.

నాడు ఎన్నికల ముందు బాబు డ్రామా..

2014లో బీజేపీతో పొత్తు పెట్టుకుని చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంలో బీజేపీ కూడా చేరింది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ చేరి మంత్రి పదవులు కూడా తీసుకుంది. అయినప్పటికీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరంకు నిధులు, వెనుకబడిన జిల్లాలకు నిధులు, రైల్వే జోన్ ఇలా ఏ ముఖ్యమైన హామీని సాధించలేకపోయింది. ఇలా అయితే 2019 ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి టీడీపీ వైదొలగింది. రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వనందుకు తప్పుకుంటున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు కూడా బీజేపీ ప్రత్యేక హోదాపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. అయినప్పటికీ చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో చేరారు. అప్పట్లో 'నరేంద్ర మోదీ కరుడుకట్టిన ఉగ్రవాది. మంచివాడు కాదు. భార్యనే చూసుకోనివాడు, దేశాన్ని ఏం చూసుకుంటాడు' అంటూ చంద్రబాబు వ్యక్తిగతంగా తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. దీనికి తానేమీ తక్కువ తినలేదన్నట్టు ప్రధాని మోదీ సైతం 'చంద్రబాబు చేస్తున్నది అమరావతి నిర్మాణం కాదు.. అద్భుతమైన అమరావతి నిర్మాణమంటూ వ్యక్తిగత అభివృద్ధిలో బిజీ అయిపోయారు' అంటూ విమర్శించారు. అంతే కాకుండా 'పోలవరం ప్రాజెక్టును డబ్బులు డ్రా చేసిపెట్టే ఏటీఎం లాగానే చంద్రబాబు వాడుకుంటున్నారు' అని తీవ్ర విమర్శలు చేశారు. నాడు ప్రధాని మోదీపై చంద్రబాబు వ్యక్తిగతంగా దారుణమైన విమర్శలు చేసి.. ఇప్పుడు అధికారమే పరమావధిగా పొత్తు పెట్టుకోవడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

వివిధ సందర్భాల్లో మోదీ చంద్రబాబునుద్దేశించి చేసిన విమర్శలు..

- అమరావతి నుంచి పోలవరం వరకు తన ఆస్తులు పెంచుకోవడం కోసం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. సొంత ఆస్తులు పెంచుకునే ఆశ నాకు లేదు.
- ఎన్టీఆర్ ఏపీకి కాంగ్రెస్ నుంచి విముక్తి కావాలనుకున్నారు. అందువల్లే టీడీపీ ఆవిర్భవించింది. కానీ, ఈ రోజు కాంగ్రెస్ వారసత్వపు అహంకారాన్ని ఎదుర్కొవాల్సిన చంద్రబాబు అదే వంశపారంపర్య కుటుంబం ముందు మోకరిల్లారు. అప్పట్లో ఏపీని అవమానించిన కాంగ్రెస్‌ను దుష్టకాంగ్రెస్ అని ఎన్టీఆర్ అన్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి (చంద్రబాబు) అదే కాంగ్రెస్‌తో దోస్తీ కట్టారు.
- చంద్రబాబుకు ఏమైంది? ఆయన నా కంటే చాలా సీనియర్‌నని మళ్లీ మళ్లీ నాకు గుర్తు చేస్తుంటారు. ఇందులో వివాదం ఏముంది? మీరు (చంద్రబాబు) సీనియర్. అందువల్లే గౌరవమిచ్చే విషయంలో ఎప్పుడూ తక్కువ చేయలేదు. కానీ, మీరు సీనియర్.. కూటములు మార్చడంలో.. కొత్త కూటములు కట్టడంలో.. మీ సొంత మామకు వెన్నుపోటు పొడవడంలో.. ఈ రోజు ఎవరిని తిడతారో.. రేపు వారి ఒళ్లోనే కూర్చోవడంలో. నేనైతే ఈ విషయాల్లో సీనియర్‌ను కానే కాదు.

చంద్రబాబు చేస్తున్నది అమరావతి నిర్మాణం కాదు.. కూలిపోతున్న తన పార్టీ నిర్మాణం.
-2019 ఫిబ్రవరి 10న గుంటూరులో ప్రధాని మోదీ

- కేంద్రం అన్ని రకాల సహాయ సహకారాలు అందించినప్పటికీ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే చిత్తశుద్ధి మాత్రం ఈ ప్రభుత్వానికి లేదు. ఎప్పటికప్పుడు ప్రాజెక్టు ఖర్చు అంచనాలు పెంచుతూ, ఎక్కువ నిధులు పొందుతున్నారు. పోలవరం ప్రాజెక్టు ఇప్పుడు మనల్ని పరిపాలిస్తున్న నాయకుల (చంద్రబాబు)కు ఒక ఏటీఎం లాంటిది. అందులో నుంచి డబ్బులు తీసేసుకోవడమే. ఈ రకంగా పోలవరం ప్రాజెక్టు అంచనాలు పెంచడం ద్వారా ఎవరికి మేలు చేయాలని యూటర్న్ బాబు అనుకుంటున్నారో మీ అందరికీ తెలుసు.
- ప్రజలు రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించేవారైతే.. ఇక్కడి యూటర్న్ బాబు మాత్రం తన కుటుంబం మొదట, ఆ తర్వాత తన అనుయాయులు అన్నట్టు పాలన సాగిస్తున్నారు. ఏపీ ప్రజల హెరిటేజ్ (సంస్కృతి) మంచి పాలనతో అభివృద్ధి చెందాలని. కానీ యూటర్న్ బాబు నైజం మాత్రం తన సొంత హెరిటేజ్ (చంద్రబాబు కుటుంబీకుల సంస్థ పేరు) కంపెనీ బాగుంటే చాలన్న తీరు.
  - 2019 ఏప్రిల్ 1న రాజమండ్రి ఎన్నికల సభలో ప్రధాని మోదీ

మోదీని ఉద్దేశించి చంద్రబాబు విమర్శలు..

దేశ రక్షణ రంగంలో అతిపెద్ద కుంభకోణంగా పేర్కొంటున్న రూ.59,000 కోట్ల రఫెల్ ఒప్పందం, అందుకు సంబంధించిన నివేదికలు, ఇందులో నేరుగా ప్రధాని కార్యాలయ ప్రమేయం ఉండే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నాయి. దానిపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఇది బీజేపీ ప్రభుత్వ విధ్వంసక నిర్ణయాలను తెలియజేస్తోంది. మోదీ జీ మీరు దేశాన్ని మోసం చేసినప్పుడు సత్యాన్ని ఎక్కువ కాలం దాచలేరు.
- 2019 ఫిబ్రవరి 8న తన ట్విట్టర్‌లో

విభజన హామీలను నాలుగు బడ్జెట్‌లలో పట్టించుకోలేదు. చివరి బడ్జెట్‌లోనూ ఏపీ పేరు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం కనీస ప్రయత్నం చేయలేదు.
-2018 మార్చి 7న

రాష్ట్రం కోసం 29 సార్లు తలవంచుకొని ఢిల్లీ వెళ్లా. కేంద్రం ముందు చేయి చాచా. ఎలాంటి కనికరం లేదు. ప్రజలుగా మీరు చెప్పండి.
-2018 జూన్ 9న నెల్లూరు సభలో

బీజేపీకి ఒకటే చెబుతున్నా.. టీడీపీతో పెట్టుకుంటే ఖబడ్దార్.. మీ కుట్రలు ఏ రాష్ట్రంలోనైనా చెల్లుతాయోమో.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సాగవు.
- 2018లో శృంగవరపుకోటలో

మీకూ, బ్రిటిష్ వాళ్లకూ తేడా ఏమిటి? వాళ్లే నయం. కాటన్ దొర ఇచ్చిన నీళ్లయినా తాగుతున్నాం. మేం మీ బానిసలమా? రాజధానిని 50 ఏళ్లకు నిర్మిస్తారా? నాలాంటి సీనియర్ నాయకుడు నల్ల చొక్కా వేసుకున్నారంటే వీళ్లు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు అర్థం చేసుకోవాలి. 2002లో మోదీ, నిన్న అమిత్‌షా రాజకీయాల్లోకి వచ్చారు. నేను 1978లోనే ఎమ్మెల్యేనయ్యా. ప్రధాని మోదీని సార్ అంటూ గౌరవిస్తే అమరావతికి మట్టి, నీరు ముఖాన కొట్టిపోతారా?
-2019 ఫిబ్రవరి 2న శాసనసభలో ముఖ్యమంత్రి హోదాలో

నేను ఎవరికీ భయపడేది లేదు. నరేంద్ర మోదీ, ఎన్డీఏ ప్రభుత్వం ఇబ్బందులు పెడితే భయపడే పిరికి పందను కాను. ఒక్కో రాష్ట్రంలో నాయకత్వాన్ని బలహీనపరచడానికి ఇష్టమొచ్చినట్టు ఆడుకోవడం వీళ్లకు అలవాటైంది. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో సంక్షోభాలను చూశాను. ఎప్పుడు భయపడలేదు. భయమనేది నా జీవితంలో లేదు.
2018 మార్చి 6న విజయవాడలో

పాలిసెట్ ఫలితాలలో 'తిరుమల' ప్రభంజనం

రాజమహేంద్రవరం రూరల్/భీమవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు బుధవారం తెలిపారు. 120 మార్కులకు 120 మార్కులు సాధించి సీహెచ్‌ఎన్‌వీఎస్‌ఎస్ వర్షిణి, జే యశ్వంత్‌సాయి, పీఎం కృష్ణసాయి స్టేట్‌ఫస్ట్ ర్యాంకును సొంతం చేసుకున్నారని చెప్పారు. అలాగే డి.శ్రీవేద్, జి.ప్రభవ్‌తేజ 119 మార్కులు సాధించారని తెలిపారు. టాప్ 20లో 10 ర్యాంకులు, టాప్ 50లో 22 ర్యాంకులు, టాప్ 100లో 36 ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చూపారని పేర్కొన్నారు.

పాలిసెట్‌లో 87.61% ఉత్తీర్ణత

89.81 శాతం ఉత్తీర్ణతతో బాలికలదే పైచేయి

సాక్షి, అమరావతి: డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్-2024లో 87.61 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 86.16 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలికలు 89.81 శాతం ఉత్తీర్ణతతో పైచేయి సాధించారు. ఆరుగురు అభ్యర్థులు 120కి 120 మార్కులతో ప్రథమ ర్యాంకులో నిలిచారు. వీరిలో ఇద్దరు బాలికలు, నలుగురు బాలురున్నారు. ఇక 120కి 119 మార్కులు సాధించిన ఏడుగురికి ఏడో ర్యాంకు కేటాయించారు. బుధవారం మంగళగిరిలోని సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో కమిషనర్ చదలవాడ నాగరాణి పాలిసెట్-2024 ఫలితాలను విడుదల చేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రవేశ పరీక్షకు 1,42,035 మంది హాజరుకాగా, 1,24,430 మంది అర్హత సాధించినట్టు తెలిపారు. బాలికలు 56,464 మంది పరీక్ష రాయగా.. 50,710 మంది, బాలురు 85,561 మందికి గాను 73,720 మంది ఉత్తీర్ణులైనట్టు పేర్కొన్నారు. పాలిసెట్ ఉత్తీర్ణతకు కనీస అర్హత మార్కులు 120కి గాను 30 కాగా(25శాతం), ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీస అర్హత మార్కుల నుంచి మినహాయింపు ఇచ్చి ర్యాంకులు కేటాయించినట్టు వెల్లడించారు. అభ్యర్థులు ర్యాంకు కార్డులను https://polycetap.nic.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటిస్తామన్నారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో మొత్తంగా.. 267 కళాశాలల్లో 32 విభాగాల్లో 82,870 సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు.

120కి 120 మార్కులతో టాప్ ర్యాంకర్లు వీరే..

- చల్లా నాగవెంకటసత్య శ్రీవర్షిణి (తూ.గోదావరి)
- పులబంధం మోహిత్‌కృష్ణసాయి (ప.గోదావరి)
- జొన్నలగడ్డ యశ్వంత్‌సాయి (తూ.గోదావరి)
- శీలం శ్రీరామ్‌భావదీప్ (విశాఖపట్నం)
- పోతుల జ్ఞానహర్షిత (విశాఖపట్నం)
- కుమ్మరపురుగు లోకేశ్ శ్రీహర్ష (ప.గోదావరి)

గడిచిన విద్యా సంవత్సరంలో కోర్సు పూర్తి చేసిన వారిలో 11 వేల మందికి క్యాంపస్ ఉద్యోగాలు కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య శాఖ జేడీ వెలగా పద్మారావు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కవలలు @ 117

మామిడికుదురు : పోలికలే కాదు.. ఆ కవలలకు మార్కులూ ఒకేరకంగా రావడం విశేషం. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మాకనపాలేనికి చెందిన కవలలు భూపతి శ్రీనిశాంత్ పాలీసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 71వ ర్యాంకు(కోనసీమ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం), భూపతి శ్రీనిహాంత్ రాష్ట్ర స్థాయిలో 87వ ర్యాంకు (జిల్లాలో రెండో స్థానం) సాధించారు. ఇద్దరికీ సమానంగా 117 మార్కులు రావడం విశేషం.

ఈసెట్ పరీక్ష ప్రశాంతం

సాక్షి, అమరావతి/అనంతపురం: రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఈసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్టు ఉన్నత విద్యా మండలి బుధవారం తెలిపింది. జేఎన్‌టీయూ అనంతపురం ఆధ్వర్యంలో ఈసెట్ నిర్వహించినట్టు పేర్కొంది. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 37,767 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 36,369 (96.30శాతం) మంది పరీక్షకు హాజరైనట్టు సెట్ కన్వీనర్ పీఆర్ భానుమూర్తి వివరించారు.

నెలాఖరులోగా ఐపీహెచ్ ల్యాబ్స్ పనులు పూర్తవ్వాలి

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశం

సాక్షి, అమరావతి: ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ (ఐపీహెచ్) ల్యాబ్స్ పనులు పూర్తి చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు కూడా వేగవంతం చేయాలని తెలిపారు. మంగళగిరిలోని వైద్య శాఖ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, డీసీహెచ్ ఎస్‌లు, సెకండరీ హెల్త్ ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లతో బుధవారం వెంకటేశ్వర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా తలసేమియా రోగులకు అందించాల్సిన సేవలపై సమగ్ర విధానాన్ని తయారు చేయాలని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) పీవోకు సూచించారు. ఐపీహెచ్ ల్యాబ్‌లలో నిర్దేశిత 120 పరీక్షలు చేసేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

పోర్టు కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దు

ఆర్‌అండ్‌ఆర్ కార్మికులకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: అదానీ గంగవరం పోర్టు కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని పోర్టుకు చెందిన ఆర్‌అండ్‌ఆర్ ఉద్యోగులను హైకోర్టు ఆదేశించింది. పోర్టు కార్యకలాపాలను తిరిగి మొదలు పెట్టేందుకు పోర్టు అధికారులను అనుమతించాలని వారిని ఆదేశించింది. అంతేగాక ఆసక్తి ఉన్న కార్మికులు పోర్టు కార్యకలాపాల్లో పాల్గొనేందుకు, పోర్టులోకి వెళ్లి వచ్చేందుకు కూడా అనుమతించాలని ఆర్‌అండ్‌ఆర్ కార్మికులను ఆదేశించింది. స్టాక్‌యార్డ్‌లో ఉన్న సరుకును అప్‌లోడ్ చేసే విషయంలో కూడా విధులకు హాజరయ్యేవారిని అడ్డుకోవద్దని తేల్చిచెప్పింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వై.వి.రవిప్రసాద్ వాదనలు వినిపించారు.ఇదిలా ఉంటే.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు సరఫరా విషయంలో తగిన చర్యలు తీసుకోవాలంటూ కోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు కావడం లేదని స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ హైకోర్టులో కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాజ్యంపై విచారించిన జస్టిస్ జయసూర్య ప్రతివాదులకు నోటీసులు జారీచేశారు.

తోట త్రిమూర్తులు తదితరులకు హైకోర్టులో ఊరట

- శిరోముండనం కేసులో జైలుశిక్ష అమలును నిలిపేస్తూ ప్రత్యేకకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు జూన్ 20 వరకు పొడిగింపు
- ఈలోపు కౌంటర్లు దాఖలు చేయాలని బాధితులకు ఆదేశం

సాక్షి, అమరావతి: దళిత యవకుల శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులతో పాటు ఇతర దోషులకు హైకోర్టు ఊరటనిచ్చింది. వారికి ఏడాదిన్నర జైలుశిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పు అమలును నిలిపేస్తూ విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేకకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జూన్ 20 వరకు హైకోర్టు పొడిగించింది. ఈలోపు కౌంటర్లు దాఖలు చేయాలని బాధిత యువకుల న్యాయవాదులను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తెల్లాప్రగడ మల్లికార్జునరావు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు. దళిత యవకుల శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులతో పాటు మరికొందరిని దోషులుగా నిర్ధారిస్తూ విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేకకోర్టు వారికి ఏడాదిన్నర జైలుశిక్ష విధించింది. ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు వీలుగా తీర్పు అమలును ఈ నెల 15వ తేదీ వరకు నిలుపుదల చేసింది. తమకు విధించిన శిక్షను సవాలు చేస్తూ తోట త్రిమూర్తులు తదితరులు హైకోర్టులో వేర్వేరుగా అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై బుధవారం న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు మరోసారి విచారించారు. ఈ సందర్భంగా త్రిమూర్తుల తరఫున సీనియర్ న్యాయవాది కలిగినీడి చిదంబరం వాదనలు వినిపిస్తూ.. కింది కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఈ నెల 15వ తేదీ వరకు మాత్రమే అమల్లో ఉంటాయని చెప్పారు. తరువాత పిటిషనర్లను అరెస్ట్ చేసే అవకాశం ఉందన్నారు. దీంతో న్యాయమూర్తి.. కింది కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జూన్ 20వ తేదీ వరకు పొడిగిస్తానని చెప్పారు. ఈ ప్రతిపాదనను బాధిత యువకుల న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. తమ వాదనలు వినకుండా ఎలాంటి ఉత్తర్వులు జారీచేయవద్దని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను న్యాయమూర్తి తోసిపుచ్చారు. తానేమీ ఈ అప్పీళ్లపై తుది విచారణ జరిపి పరిష్కరించడం లేదని స్పష్టం చేశారు. కింది కోర్టు ఉత్తర్వులను పొడిగించడం వల్ల నష్టమేమీ లేదన్నారు. బాధిత యువకుల వాదనలు వినకుండా ఈ వ్యాజ్యాలను తేల్చబోనని స్పష్టం చేశారు. జూన్ 20వ తేదీ వరకు కింది కోర్టు ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులిచ్చారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి 2024



జైత్రయాత్ర



గురువారం
మే, 9

గుసగుస

పులుసు కారుతోంది



ఫేస్ ఈజ్ ద ఇండెక్స్ ఆఫ్ మైండ్.. అని ఆంగ్ల నానుడి. నాలుగైదు రోజులుగా పిఠాపురం కూటమి అభ్యర్థి పవన్‌కళ్యాణ్ ముఖాన్ని చూస్తే.. ఆయన పరిస్థితి ఏంటన్నది తెలిసిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఓటమి భయం పవన్‌ను నిలువెల్లా వణికిస్తోందట. టీడీపీ నేత వర్మ అనుచరులు పవన్‌కు సహకరించేది లేదని ఇప్పటికే వీడియోల ద్వారా సోషల్ మీడియాలో మోతెక్కిస్తున్నారు. మరోవైపు మహాసేన రాజేష్ కూడా జనసేన ఓటమే లక్ష్యంగా తమ సామాజికవర్గానికి పిలుపునిచ్చారు. ఇదంతా టీడీపీ అధినేత చంద్రబాబు ఆడిస్తున్న నాటకమని పవన్ అభిమానుల ఆరోపణ. పవన్‌ను ఎదగనిస్తే లోకేశం రాజకీయ భవిష్యత్తుకు గుదిబండలా మారతారన్న భయంతోనే ఇదంతా చేస్తున్నట్లు ఆక్రోశిస్తున్నారు. అందుకే చిరంజీవితో సహా పవన్ తన కుటుంబాన్ని, బుల్లితెర, సినీ పరిశ్రమలో తన అనుయాయుల్ని బతిమాలి మరీ ఎన్నికల ప్రచారంలోకి దింపారట.

గ్లాస్ గుచ్చుకుంది



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజుకు గ్లాసు గుర్తు గట్టిగానే గుచ్చుకుంటోందట. ఇప్పటికే జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ తన ఓట్లనే చీల్చుతారని తెగ ఇదైపోతున్నారట. దీనికి గ్లాసు గుర్తు తోడు కావడంతో భయపడ్డ ఆయన, గ్లాస్ గుర్తు దక్కిన స్వతంత్ర అభ్యర్థి ఇంటికెళ్లి మరీ బతిమాలుకున్నారట. తను గెలిచాక అధిక మొత్తం ముట్టజెప్తానని హామీ ఇచ్చారట. అయితే 2014లో ఆయన తీరు గుర్తుకొచ్చి తక్షణ బేరం మాట్లాడుకున్నారట. కాస్త 'భారీ'స్థాయిలో బతిమాలుకున్నాకే ఆ అభ్యర్థి వెనక్కి తగ్గినట్లు పార్టీ శ్రేణులు చెప్తున్నాయి. ఏది ఏమైనా ఈసారి పరువు తప్ప, అధికారం మాత్రం దక్కదన్న నమ్మకానికొచ్చేశారట..!

ఏంటిది సుజనా?



విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి తీరు స్థానిక ఓటర్లలో గుబులు రేపుతోంది. ఈ నియోజకవర్గంలో ముస్లిం, ఆర్య వైశ్య, నగర సామాజిక వర్గ ప్రాబల్యం ఎక్కువ. తాజాగా ఆయన వీరితో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో 'నా ఎదుగుదలకు మీరే కారణం.. మీ రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వండి'అంటూ తెగ ఊదరగొట్టారు. దీంతో సమావేశాలకు వెళ్లిన వారంతా ఒకటే మాట.. బ్యాంకులు లూటీ చేసి, ఆ డబ్బుతో ఎన్నికలకో పార్టీ మారే సుజనా ఎదుగుదలకు తామెలా కారణమవుతామని మిత్రులతో గుసగుసలాడుకుంటున్నారు. కొంపదీసి ఈయన ఎగ్గొట్టిన బ్యాంకు రుణాల బకాయిల్ని తమ నెత్తిన రుద్దుతారేమోనని భయపడుతున్నారట.

58.22 లక్షలు

ఇది రాష్ట్రంలో ఐదేళ్లలో ఉద్యోగాలు, ఉపాధి పొందిన వారి సంఖ్య

ఎన్నడూ లేని విధంగా ఐదేళ్లలోనే **2.31** లక్షల ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగాలు

తొలి 4 నెలల్లోనే **1.35** లక్షల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నియామకం

- కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా **28.92** లక్షల ఉద్యోగాలు
- ఇందులో భారీ పరిశ్రమల ద్వారా **6.85** లక్షలు..
  ఎంఎస్ఎంఈల ద్వారా **22.07** లక్షలు
- విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ద్వారా **4.51** లక్షల మందికి ఉద్యోగాలు
- 'వైఎస్సార్ చేయూత' ద్వారా **18.34** లక్షల మందికి స్వయం ఉపాధి
- సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు, ఉపాధితో యువత సంతోషం

-మిగతా III లో



బాబు హయాంలో ఉద్యోగుల వివరాలు	
2014-19 మధ్య	32,108
బాబు దిగిపోయే మే 2019 నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య	3,97,128

వైఎస్ జగన్ హయాంలో..	
2019 జూన్ నుంచి ఇప్పటిదాకా శాశ్వత ఉద్యోగాల భర్తీ	2,31,003
కాంట్రాక్టు ఉద్యోగాలు	43,923
ఔట్ సోర్సింగ్, ఇతర ఉద్యోగాలు	3,73,161
మొత్తం ఉద్యోగాల సంఖ్య	6,48,087

ఆ నా కొడుకులకు జీతాలివ్వడానికా జనం ట్యాక్సులు కట్టేది?

నువ్వు చెప్పేవన్నీ ముమ్మాటికీ నిజాలే

2019 ఎన్నికల సమయంలో ఏబీఎన్ రాధాకృష్ణ, చంద్రబాబుల సంభాషణ

- ఉద్యోగుల గురించి నీచంగా మాట్లాడిన రాధాకృష్ణ
- సీఎం హోదాలో సమర్థించిన చంద్రబాబు.. ఉద్యోగులకు చంద్రబాబు ఎప్పుడూ వ్యతిరేకమే



సాక్షి, అమరావతి : ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఇప్పుడు ఎనలేని ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వారిని ముప్పు తిప్పలు పెట్టారు. 2019 ఎన్నికల సమయంలో ఒక ఇంటర్వ్యూ సందర్భంగా ఏబీఎన్ చానల్ ఎండీ వేమూరి రాధాకృష్ణ, సీఎంగా ఉన్న చంద్రబాబు అవమానకరంగా మాట్లాడుకుంటున్న వీడియో ఒకటి అప్పట్లో లీకైంది. ఉద్యోగులకు కల్పించాల్సిన ప్రయోజనాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు రాధాకృష్ణ బూతు పురాణం మొదలు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను అవమానించేలా, కించపరుస్తూ మాట్లాడుతుంటే.. చంద్రబాబు ఆస్వాదిస్తూ ఉండిపోయారు. పైగా రాధాకృష్ణ చెప్పినవన్నీ నిజాలేనని కితాబిస్తూ.. ప్రభుత్వ ఉద్యోగులపై తనకున్న కక్షను పరోక్షంగా చాటుకున్నారు.

లీకైన వీడియోలో వారి సంభాషణ ఇలా..

చంద్రబాబు : ఉద్యోగులకు సెంట్రల్ పీఆర్సీ ఇస్తామని చెప్పాంగానీ...

రాధాకృష్ణ : ఏంది? ఉద్యోగులకు సెంట్రల్ పీఆర్సీనా? మీరందరూ కలిసి రాష్ట్రాన్ని ఎక్కడకు తీసుకెళదామనుకుంటున్నారు? నాన్ ప్లాన్ (ప్రణాళికేతర వ్యయం) ఇప్పటికే తడిసి మోపెడవుతోంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంతే. ఇది అంతే. రెండూ ఒకటే. ఆ నా కొడుకులకు (ఉద్యోగులకు) జీతాలివ్వడానికా.. జనం ట్యాక్సులు కట్టేది? అది వద్దు. వద్దే వద్దు. తీసేయండి.

చంద్రబాబు : అదేం కాదు. వాళ్లను కూడా లాగాలి కదా?

రాధాకృష్ణ: సరే అది మీ ఇష్టమనుకోండి. అది వేరే విషయం.

బాబు : కాదు కాదు. నేను చెబుతాను వింటావా? మీరు చెప్పినవన్నీ కరెక్టు. కానీ అధికారం లేకపోతే మనమేమీ చేయలేం. దాని కోసం.. ఇంట్రెస్టింగ్ అంశం చెబుతా. నేను ఎప్పుడూ ప్రజలకు డబ్బులు ఇచ్చేవాడిని కాదు. ఇది నా వ్యక్తిత్వానికి విరుద్ధం. కానీ ఇవ్వకపోతే చేతకానివాణ్ని అనుకుంటారు. ఇటీవల కాలంలో ఏమి చేశానంటే బిగినింగ్లో మరీ డిజాస్టర్స్‌గా ఉన్నప్పుడు (హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చేటప్పుడు) పది వేలిచ్చాను. ఆ తర్వాత అంతెందుకులే అనుకుని రూ.5 వేలిచ్చా. ఆ తర్వాత దాన్ని రూ.2,000 వేలకు తగ్గించా. ఇలా ఇచ్చింది 1,300 మందికే. నేనేమంటానంటే నాలాంటి వాడు కాస్త లిబరల్‌గా కనబడకపోతే చాలా ప్రాబ్లమ్స్ వస్తాయి. ఆ తర్వాత మేనేజ్ చేయడం, ఎడ్యుకేట్ చేయడం ఈజీగా వచ్చేస్తాయి.

రాధాకృష్ణ: ఇప్పుడు అడ్రస్ చేయగలిగింది కూడా ఏమీ లేదులే..

చంద్రబాబు: రుణమాఫీ చేస్తానన్నాను. ఎంత చేస్తాను.. ఎంత మందికి అన్నది తర్వాత డిసైడ్ చేసుకోవచ్చు. ముందు అట్లా చేయాలి.

బాబు–మోదీ ఇద్దరూ తోడు దొంగలే

హోదాను తాకట్టుపెట్టి..రాయలసీమకు బాబు తీరని ద్రోహం

బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ అమలులోనూ మోసం



- రూ.22,400 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. ఏడాదికి రూ.50 కోట్లు కేటాయింపు
- ఎన్డీఏలో భాగస్వామిగా ఉంటూ సీమ, ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేసిన బాబు
- 'ప్యాకేజీ' అంటూ మాటమార్చి రాయలసీమ అభివృద్ధిని బలిచేసిన వైనం
- ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే రతనాల 'సీమ'గా మారేదంటున్న ఆర్థికవేత్తలు
- ఇవన్నీ మరిచి ఇప్పుడు మళ్లీ జట్టు కట్టిన బాబు, మోదీ
- హోదాపై ఒక్క మాట మాట్లాడకుండా ప్రధాని రాష్ట్ర పర్యటన
- హోదా ఇవ్వక పోవడం వల్ల సీమకు నష్టంపై మోదీని ప్రశ్నించని బాబు

ఎన్నికల సాక్షిగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ప్రధాని మోదీ ఇద్దరూ తోడు దొంగలేనని స్పష్టమైంది. ప్రత్యేక హోదా ఇస్తామని 2014లో టీడీపీ, బీజేపీలు జట్టుకట్టి.. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజల్ని మోసగించారు. హోదాను అటకెక్కించారు. హోదా వస్తే రాయలసీమ భవిత బంగారం అవుతుందనుకున్న ఆ ప్రాంత ప్రజల ఆశలపై నీళ్లు చల్లారు. ప్రత్యేక ప్యాకేజీ అంటూ కొత్త రాగం అందుకున్న చంద్రబాబు హోదాను మోదీకి తాకట్టు పెట్టారు. 2019 ఎన్నికల ముందు కేంద్రం మోసం చేసిందంటూ దొంగ ఏడుపులు ఏడ్చారు.

ఇప్పుడు మళ్లీ ఎన్డీఏ కూటమిగా జట్టుకట్టిన ఆ రెండు పార్టీలు మళ్లీ రాయలసీమ ప్రజల్ని మోసగిస్తున్నాయి. ప్రధాని బుధవారం రాయలసీమలో ఎన్నికల ప్రచారానికి వచ్చి, ఆ ప్రాంత అభివృద్ధి గురించి ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. ప్రత్యేక హోదాపై, రాయలసీమకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీపై మోదీని చంద్రబాబు కనీసం ప్రశ్నించలేదు. హోదా ఇవ్వకుండా బీజేపీ మోసం చేసిందని అప్పుడు గగ్గోలు పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు మోదీతో కలిసి ప్రచారానికి ఎలా వచ్చారని రాయలసీమ వాసులు ప్రశ్నిస్తున్నారు.

సాక్షి ప్రతినిధి, కర్నూలు : రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారు. గుండెకాయ లాంటి రాజధాని పోయింది. హైదరాబాద్‌ను కోల్పోవడంతో కనీసం ప్రత్యేక హోదా ఇస్తే పరిశ్రమల స్థాపన వేగం పుంజుకుని రాష్ట్రం గాడిన పడుతుందని రాష్ట్ర ప్రజలు భావించారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయంపై మొరపెట్టుకుంటే ఐదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని ఆనాడు పార్లమెంటు సాక్షిగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ హామీనిచ్చారు. ప్రత్యేక హోదా వస్తే.. వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలో పరిశ్రమలు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే రాష్ట్ర ప్రజల ఆశల్ని చంద్రబాబు.. కేంద్రం వద్ద తాకట్టుపెట్టి తన స్వార్థం చూసుకున్నాడు. చివరికి ప్రత్యేక ప్యాకేజీ కూడా లేకుండా చేసి రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలను మోసగించారు. 'ప్రత్యేక హోదా సంజీవని కాదు. హోదాతో ఏం మేలు జరుగుతుంది. అంతకంటే ప్యాకేజీతోనే మేలు.. అవగాహన లేనివాళ్లే హోదా గురించి మాట్లాడుతున్నారు' అని 2017లో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు, చంద్రబాబు వ్యాఖ్యానించడం

-మిగతా III లో

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అసలు లక్ష్యం ప్రజల ఆస్తులు కాపాడటం, వాటికి పూర్తి భద్రత కల్పించడం. ప్రభుత్వమే గ్యారెంటీ సర్టిఫికెట్ ఇవ్వడం. భూ యజమానులకు నష్టం కలిగితే పూర్తి పరిహారం చెల్లించడం. భూములు లాక్కోవడం అనేది ఈ చట్టంతో సాధ్యం కాదు.

శ్రీశైలం మల్లన్న సాక్షిగా... కర్నూలు జిల్లాకు చెందిన ఈ టీడీపీ నేత నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చేశారు. నైతికంగా దిగజారిపోయాక నాకేంటి సిగ్గన్నట్టు అవినీతికి తెగించేశారు. పాలు తాగి రొమ్ము తన్నేసిన ఈ నేత చంద్రబాబు 23 సంఖ్యలో భాగస్వామి. 2014లో వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచి, నమ్మిన పార్టీకి వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీ పంచన చేరిపోయారు. తన నియోజకవర్గాన్ని అవినీతికి అడ్డాగా మార్చేశారు. రోడ్లు, డ్రైన్లు, ఎర్రమట్టి తవ్వకాలు, నీరు–చెట్టు, చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు... ఇలా చెప్పుకుంటూ పోతే శ్రీశైలం కొండంత. తన మాట వినని వారిపై దాడులు, బెదిరింపులకు పాల్పడడం అతనికి అతి సాధారణం.

ఓట్లా అభ్యర్థులు?

అవినీతి శ్రీశైలం కొండంత


- నీరు–చెట్టు పనుల్లో అవినీతి దందా
- నియోజకవర్గంలో ఏ పని చేయాలన్నా కమీషన్ ఇవ్వాల్సిందే
- ప్రతి పనికి రేటు... ముక్కుపిండి మరీ వసూలు
- అభివృద్ధిని అటకెక్కించి అక్రమాలకు తలుపులు తెరచిన నేత
- ఎర్రమట్టి తవ్వకాలతో కోట్లకు పడగలు.. చెరువుల పూడికతీతలోనూ చిలక్కొట్టుడు
- అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా సిఫార్సు లేఖ ఉండాల్సిందే
- నాటి రోజులు తలుచుకుని దడుసుకుంటున్న ప్రజలు
- ఈ నేత మాకొద్దు బాబోయ్ అంటున్న నియోజకవర్గ ప్రజలు

సాక్షి, టాస్క్‌ఫోర్స్: తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నన్నాళ్లు ఈ నేత ఇంట్లో సిరుల వర్షం కురిసింది. ప్రధానంగా నీరు– చెట్టు పనులు ఈ నేతకు కల్పతరువులా మారాయి. ప్రతి పనికి 10 నుంచి 15 శాతం కమీషన్లు చెల్లిస్తేనే పనులు మంజూరు అయ్యేవి. నీరు–చెట్టు పనులకు మండలానికి రూ.50 కోట్లు మంజూరయ్యేవి. ఆత్మకూరు, బండి ఆత్మకూరు, మహానంది, వెలుగోడు మండలాల్లో ఈ పనులు చేయాలంటే ఈ నేతకు కప్పం కట్టాల్సిందే. నియోజకవర్గంలో చీమ చిటుక్కుమన్నా సార్ గారికి నచ్చదు. ఇతన్ని కాదని అధికారులు ముందుకు వచ్చేవారు కాదు. ఒక్క నీరు–చెట్టు పనుల్లోనే దాదాపు రూ.30 కోట్ల మేర దండుకున్నారు.

నాసిరకం పనులు...

ఆత్మకూరు మండలంలో ఈ అవినీతి తారస్థాయికి చేరింది. కురుకుంద, ముష్టపల్లి, సిద్ధపల్లి, కృష్ణాపురం తదితర గ్రామాల్లో దాదాపు రూ.60 కోట్లకు పైగా పనులు జరిగాయి. రైతుల పచ్చని పొలాల్లో పంటలను ధ్వంసం చేసి రహదారులు ఏర్పాటు చేశారు. సిద్ధపల్లి గ్రామంలో

-మిగతా III లో





వాళ్లు మాత్రమే బాగు పడాలన్నది పెత్తందారుల సూత్రం
అందరూ బాగుండాలన్నది జననేత తాపత్రయం

ఓట్ల 'బ్యాండ్' బాజా!

ఎన్నికల ప్రచారంలో ఎవరి గోల వారిదే! అభ్యర్థులు ఎడాపెడా హామీలతో ఓటర్లకు గాలం వేస్తుంటే, ఎన్నికల అధికారులేమో పోలింగ్ శాతం పెంచేందుకు 'బ్యాండ్' బాజా మోగిస్తున్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు, ముఖ్యంగా యువ ఓటర్లను బూత్‌లకు రప్పించేందుకు హర్యానా ఎన్నికల అధికారులు వినూత్నంగా మ్యూజికల్ బ్యాండ్లను రంగంలోకి దించుతున్నారు. ఎన్నికల థీమ్ సాంగ్స్‌తో మాంచి సంగీత విభావరుల ద్వారా వారిలో చైతన్యం పెంచే పనిలో పడ్డారు. ఈ బ్యాండ్‌లు ఓటర్లను, ముఖ్యంగా యువత ఓటేసేలా జోష్ నింపడంతో పాటు ఎన్నికలకు సంబంధించి ఓటర్లలో అవగాహన కూడా పెంచుతాయని హర్యానా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనురాగ్ అగర్వాల్ చెబుతున్నారు. పంచ్‌కులలో తొలి ఎలక్షన్ థీమ్ మ్యూజిక్ షో నిర్వహించనున్నట్లు తెలిపారు. తర్వాత యువ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రతి జిల్లాలో ఇలాంటి మ్యూజిక్ బ్యాండ్స్ అలరిస్తాయని పేర్కొన్నారు. హర్యానాలో మొత్తం 10 లోక్‌సభ స్థానాలకు మే 25న ఆరో విడతలో పోలింగ్ జరగనుంది.



దాదాపు రెండు కోట్ల మంది ఓటర్లు ఈవీఎం బటన్ నొక్కనున్నారు. ఇక్కడ 18–19 ఏళ్ల ఓటర్లు 3.65 లక్షల మంది ఉండగా 20–29 వయస్సున్న ఓటర్ల సంఖ్య 39 లక్షలు. మ్యూజిక్ అంటే ఫిదా అయిపోయే యువతను లక్ష్యంగా చేసుకునే ఈసీ బ్యాండ్ మోగిస్తోంది. లోక్‌సభ ఎన్నికల కోసం భారత ఎన్నికల సంఘం 'చునావ్ కా పర్వ్ – దేశ్ కా గర్వ్' (ఓట్ల సంబరం – దేశానికి గర్వకారణం) నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోందని అగర్వాల్ చెప్పారు. ప్రజాస్వామ్యానికున్న పవర్‌ను, ఓటు ప్రాధాన్యాన్ని తెలుసుకోవడానికి యువత, ముఖ్యంగా తొలిసారి ఓటేసే యువతరం పోలింగ్ కేంద్రాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో హర్యానాలో 70 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కనీసం 75 శాతాన్ని టార్గెట్‌గా పెట్టుకున్నారట!

– సాక్షి, నేషనల్ డెస్క్

ఎన్నికల చరిత్రలో ఏకగ్రీవాలు

సూరత్ ఏకగ్రీవంతో సర్వత్రా చర్చ

బీజేపీ కుట్రేనంటున్న ప్రతిపక్షాలు ● లోక్‌సభ చరిత్రలో 29 ఏకగ్రీవాలు



గుజరాత్‌లో అన్ని లోక్‌సభ స్థానాలకూ మే 7న మూడో విడతలో భాగంగా పోలింగ్ జరిగింది. అయితే అంతకుముందే ఒక సీటు అధికార బీజేపీ ఖాతాలో పడింది! సూరత్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ 'తిరస్కరణ'కు గురవడం, ఆ వెంటనే పోటీలో ఉన్న మిగతా 8 మంది అభ్యర్థులూ నామినేషన్లు ఉపసంహరించుకోవడమే అందుకు కారణం. దాంతో పోలింగ్‌తో పని లేకుండా బీజేపీ అభ్యర్థి ముఖేశ్ దలాల్ ఏకగ్రీవ ఎంపీగా ఎన్నికైపోయారు! అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి నీలేశ్ కుంభానీ మీడియాకు ముఖం చాటేయడంతో ఇదంతా బీజేపీ స్క్రిప్టేనంటూ ఆరోపణలొచ్చాయి. లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఏకగ్రీవాలను ఓసారి చూస్తే...

– సాక్షి, నేషనల్ డెస్క్

లోక్‌సభ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికవడం అసాధారణమైన విషయం. తొలి లోక్‌సభ ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఇప్పటిదాకా ఇలా పోటీ లేకుండా గెలిచిన 29వ ఎంపీ దలాల్. బీజేపీ నుంచైతే ఏకగ్రీవంగా ఎన్నికైన తొలి ఎంపీ ఆయనే. 1952, 1957, 1967 ఎన్నికల్లో ఐదేసి మంది చొప్పున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1952లో ఏకగ్రీవమైన ఐదుగురు ఎంపీల్లో ఒక్క జమ్మూ కశ్మీర్ నుంచే నలుగురుండటం విశేషం! ఆంధ్రప్రదేశ్, అసోం, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ సహా ఎనిమిది రాష్ట్రాలు ఒకరికంటే ఎక్కువ మంది ఎంపీలను పోటీ లేకుండా లోక్‌సభకు పంపాయి. పార్టీలపరంగా చూస్తే ఏకంగా 20 మంది ఏకగ్రీవ ఎంపీలతో ఈ జాబితాలో కాంగ్రెస్ అగ్ర స్థానంలో ఉంది. నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ), సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)ల నుంచి ఇద్దరేసి ఏకగ్రీవమయ్యారు. లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇప్పటిదాకా ఒకే ఒక్క స్వతంత్ర అభ్యర్థి ఏకగ్రీవంగా నెగ్గారు. సిక్కిం, శ్రీనగర్ లోక్‌సభ స్థానాలకు ఒకటి కంటే ఎక్కువసార్లు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఏకగ్రీవ ప్రముఖులు..

ఏకగ్రీవంగా గెలుపొందిన ఎంపీల్లో పలువురు ప్రముఖులున్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైబీ చవాన్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా, నాగాలాండ్ మాజీ సీఎం, మాజీ గవర్నర్ ఎస్సీ జమీర్, ఒడిశా తొలి సీఎం హరేకృష్ణ మహతాబ్, రాజ్యాంగ పరిషత్ సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు టీటీ కృష్ణమాచారి, కేంద్ర మాజీ మంత్రులు పీఎం సయీద్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే విజయవాడ నుంచి కేఎల్ రావు పోటీ లేకుండా గెలిచారు.

రాజ కుటుంబీకుల నుంచి మొదలు...

లోక్‌సభకు ఏకగ్రీవాలు రాజ కుటుంబీకుల నుంచి మొదలయ్యాయి. 1952 తొలి ఎన్నికల్లో లోక్‌సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటి నాయకునిగా ఆనంద్ చంద్ రికార్డులకెక్కారు. అంతేగాక ఏకగ్రీవమైన ఏకైక స్వతంత్ర అభ్యర్థి కూడా ఆయనే! బిలాస్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన గెలుపొందారు. నిధుల కొరతను కారణంగా చూపుతూ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకోవడమే అందుకు కారణం. ఆయనకు చంద్ లంచం ఇచ్చినట్టు కాంగ్రెస్ ఆరోపించింది. చంద్ ఎన్నికను కోర్టులో సవాలు కూడా చేసింది. అయితే తీర్పు చాంద్‌కే అనుకూలంగా వచ్చింది. ఇక ఒడిశా తొలి సీఎం హరేకృష్ణ మహతాబ్ 1962లో అంగుల్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనపై బరిలో ఉన్న గణతంత్ర పరిషత్ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకోవడమే అందుకు కారణం. అదే ఏడాది తెహ్రీ గఢ్వాల్ నుంచి మానవేంద్ర షా కాంగ్రెస్ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1967లో లద్దాఖ్ కాంగ్రెస్ అభ్యర్థి, బౌద్ధ ఆధ్యాత్మిక నాయకుడు చోగ్నోర్ పోటీ లేకుండా గెలుపొందారు. 1971లోనూ ఆయన విజయం సాధించారు. 1977లో సిక్కిం స్థానంలో ఏకంగా ఏడుగురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలు చెల్లకపోవడంతో ఛత్ర బహదూర్ ఛెత్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరుణాచల్ వెస్ట్ స్థానంలో రించిన్ ఖండూ క్రీమే ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయనా పోటీ లేకుండా నెగ్గారు. 1989లో కశ్మీర్లో మూడు లోక్‌సభ స్థానాలకు జరిగిన పోలింగ్‌లో కేవలం 5 శాతం ఓటింగ్ నమోదైంది. కశ్మీర్ లోయలో తిరుగుబాట్లు, ఉగ్రవాదం పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన మహమ్మద్ షఫీ భట్ శ్రీనగర్ నుంచి పోటీ లేకుండా గెలిచారు!

కన్నౌజ్ నుంచి డింపుల్

దలాల్‌కు ముందు చివరిసారిగా ఏకగ్రీవంగా గెలిచిన ఎంపీ సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు డింపుల్ యాదవ్. కన్నౌజ్ ఎంపీగా ఉన్న ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ 2012లో యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సీఎం అయ్యారు. దాంతో ఖాళీ అయిన కన్నౌజ్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన భార్య డింపుల్ బరిలో దిగారు. కాంగ్రెస్, బీఎస్పీ, రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్డీ)తో సహా ప్రధాన పార్టీలు ఉప ఎన్నికకు దూరంగా ఉన్నాయి. కొందరు స్వతంత్రులతో పాటు బీజేపీ, పలు చిన్న పార్టీలు బరిలో దిగాయి. కానీ అంతా నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో డింపుల్ ఏకగ్రీవంగా నెగ్గారు. తమ అభ్యర్థులు నామినేషన్ వేయకుండా ఎస్పీ అడ్డుకుందని బీజేపీ, పీస్ పార్టీ వంటివి ఆరోపించడం విశేషం!

చివరి నిమిషం ఉపసంహరణలు...

1985 సిక్కిం లోక్‌సభ స్థానం సిట్టింగ్ ఎంపీ నార్ బహదూర్ భండారీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. దాంతో లోక్‌సభకు రాజీనామా చేశారు. ఉప ఎన్నికలో ఆయన భార్య దిల్ కుమారి భండారీ సిక్కిం సంగ్రామ్ పరిషత్ నుంచి ఏకగ్రీవంగా నెగ్గారు. కాంగ్రెస్‌తో సహా ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడమే అందుకు కారణం. అధికార పార్టీ వారిపై బెదిరింపులకు పాల్పడిందంటూ ఆరోపణలొచ్చాయి!

ఇస్తినమ్మా తాంబూలం.. వస్తినమ్మా ఓటింగ్‌కు!

ఛత్తీస్‌గఢ్‌లో వినూత్న కార్యక్రమం | **అదే బాటన జార్ఖండ్, ఒడిశా!**

లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు దేశవ్యాప్తంగా వినూత్నమైన కార్యక్రమాలెన్నో జరుగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో బలరామ్‌పూర్ జిల్లా స్వయం సహాయక మహిళా సంఘాలు చేసిన 'సంప్రదాయ' కృషి వీటన్నింట్లో ఎంతో ఆసక్తికరం. మూడో దశలో భాగంగా ఈ నెల 7న రాష్ట్రంలో ఏడు లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. బలరామ్‌పూర్ జిల్లాలోని సర్గూజా లోక్‌సభ స్థానంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు చింతాకులు, అక్షితలు అందించారు. తప్పకుండా ఓటేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. స్థానిక సంప్రదాయాలను ఇలా వినూత్నంగా వాడుకున్న తీరు అందరినీ ఆకర్షించింది. 'చింతాకులు, అక్షితలు అందించడం మా సంస్కృతిలో భాగం. పెళ్లిళ్లకు, మా సంఘం కార్యక్రమానికి ఇలాగే ఆహ్వానిస్తాం. అదే పద్ధతిలో విధిగా ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాం. దీనికి స్పందన కూడా చాలా బాగా వచ్చింది'' అని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యురాలు విమలా సింగ్ హర్షం వెలిబుచ్చారు. కార్యక్రమానికి జిల్లా అధికారులు పూర్తి సహాయ సహకా



రాలు అందించినట్టు జిల్లా నోడల్ అధికారి రైనా జమీల్ పేర్కొన్నారు. ఓటర్లను ఇలా వినూత్నంగా పోలింగ్ బూత్‌లకు తరలాల్సిందిగా కోరిన తీరు పొరుగు రాష్ట్రాలైన జార్ఖండ్, ఒడిశాలను కూడా ఆకట్టుకుంది. ఆ రాష్ట్రాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం మే 13న నాలుగు విడతలో మొదలై జూన్ 1న ఏడో విడత దాకా కొనసాగనుంది. అక్కడ కూడా ఇలా ఓటర్లను సంప్రదాయ పద్ధతిలో ఓటేసేందుకు ఆహ్వానించాలని పలు జిల్లాల ఎన్నికల అధికారులు భావిస్తున్నారు. అందుకోసం ఇప్పటినుంచే ఏర్పాట్లు కూడా చేస్తున్నారట!

– సాక్షి, నేషనల్ డెస్క్


బీజేపీకి సవాలు

మధ్యప్రదేశ్‌లో 8 స్థానాలకు 13న పోలింగ్
అన్నీ బీజేపీ సిట్టింగ్ స్థానాలే
ఇండోర్‌లో కాంగ్రెస్‌కు షాక్

నాలుగో విడతలో భాగంగా మధ్యప్రదేశ్‌లో ఎనిమిది లోక్‌సభ స్థానాలకు ఈ నెల 13న పోలింగ్ జరగనుంది. దీంతో రాష్ట్రంలో పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. 29 స్థానాల్లో మూడు విడతల్లో 21 సీట్లకు ఎన్నిక ముగిసింది. 2019లో బీజేపీ ఏకంగా 28 సీట్లు సొంతం చేసుకోగా కాంగ్రెస్ ఒక్క స్థానంతో సరిపెట్టుకుంది. ఈసారి మాత్రం బీజేపీకి గట్టి పోటీ ఇస్తోంది...

– సాక్షి, నేషనల్ డెస్క్

ఇండోర్



శంకర్ లల్వానీ

పోలింగ్‌కు ముందే ఇక్కడ కాంగ్రెస్‌కు షాక్ తగిలింది. పార్టీ అభ్యర్థి అక్షయ్ కాంతి బామ్ నామినేషన్ ఉపసంహరించుకుని బీజేపీలో చేరిపోయారు! దాంతో బీజేపీ సిట్టింగ్ ఎంపీ శంకర్ లల్వానీ విజయం ఖాయమైపోయింది. కంగుతిన్న కాంగ్రెస్ ఇక్కడ నోటాకు ఓటేయాలంటూ ప్రజలకు పిలుపునిస్తోంది! ఎందుకంటే ఇక్కడ బరిలో ఉన్న 14 మంది అభ్యర్థుల్లో కాంగ్రెస్ మద్దతివ్వడానికి స్వతంత్రులెవరూ లేరు. మధ్యప్రదేశ్ వాణిజ్య రాజధాని అయిన ఇండోర్ బీజేపీ కంచుకోట. 35 ఏళ్ల నుంచి ఇక్కడ కాషాయ జెండానే ఎగురుతోంది. 1989 నుంచి 2014 దాకా లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్ గెలుస్తూ వచ్చారు. ఎన్నికల వేళ ముగ్గురు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలతో పాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు కూడా బీజేపీలో చేరారు. ఇక్కడ ఫలితం యువత చేతుల్లోనే ఉంది. 30–39 ఏళ్ల ఓటర్లు 6.71 లక్షలు, 20–29 వయసు వారు 5.26 లక్షల మంది, తొలిసారి ఓటర్లు 62,000 మంది ఉన్నారు.

ఉజ్జయిని



మహేశ్ పర్మార్

ఈ ఎస్సీ స్థానంలో గత రెండు ఎన్నికల నుంచి బీజేపీదే విజయం. 2014లో ప్రొఫెసర్ చింతామణి మాలవీయ, అనంతరం 2019లో అనిల్ ఫిరోజియా మూడున్నర లక్షల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచారు! ఫిరోజియాపై కాంగ్రెస్ నుంచి మహేశ్ పర్మార్ తలపడుతున్నారు. బీజేపీ ప్రధానంగా ఇంటింటి ప్రచారాన్నే నమ్ముకుంది. మరోవైపు పర్మార్ మాత్రం ప్రసిద్ధ క్షిప్రా నది కాలుష్యంపై వినూత్న తరహాలో నిరసన చేపట్టారు. నదిలో కలుస్తున్న మురుగు నీటి ప్రవాహంలో కూర్చోవడమే గాక అందులో మునకలు వేశారు. కాలుష్యం నుంచి నదిని రక్షించేందుకు తుదికంటా పోరాడతానని ప్రకటించారు. ఇందుకు నియోజకవర్గ ప్రజల నుంచి మంచి స్పందన కూడా వస్తుండటం విశేషం.

ధార్



సావిత్రి ఠాకూర్

ఈ ఎస్టీ స్థానం నుంచి బీజేపీ తరఫున సావిత్రి ఠాకూర్ బరిలో ఉన్నారు. ఆమె 2014లోనూ బీజేపీ అభ్యర్థిగా ఇక్కడ గెలిచారు. కాంగ్రెస్ నుంచి రాధేశ్యామ్ ముజెల్ పోటీ చేస్తున్నారు. ముజెల్‌ను మార్చాలని ఓ దశలో పార్టీ భావించినా చివరికి ఆయన్నే కొనసాగించింది. ఈ లోక్‌సభ స్థానం పరిధిలో 8 అసెంబ్లీ స్థానాల్లో ఐదింట కాంగ్రెసే గెలిచింది. దాంతో ఈసారి బీజేపీ గెలుపు సునాయాసంగా కన్పించడం లేదు. అందుకే సిట్టింగ్ ఎంపీని కాదని సావిత్రికి బీజేపీ టికెటిచ్చింది. రాహుల్‌గాంధీ, ప్రధాని మోదీ ఇప్పటికే ఇక్కడ ప్రచారం చేశారు.

ఖాండ్వ



నరేంద్ర పటేల్

ఎన్నికల సంఘం రెడ్ అలెర్ట్ ప్రకటించిన స్థానమిది. 11 మంది అభ్యర్థుల్లో నలుగురిపై క్రిమినల్ కేసులున్నాయి. వారిలో బీజేపీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ పాటిల్, కాంగ్రెస్ అభ్యర్థి నరేంద్ర పటేల్ కూడా ఉన్నారు! 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ నుంచి నందకుమార్ సింగ్ చౌహాన్ విజయం సాధించారు. 2021లో ఆయన కరోనాతో మరణించారు. ఉప ఎన్నికలో బీజేపీ నేత జ్ఞానేశ్వర్ పాటిల్ గెలిచారు.

చరిత్ర సృష్టించిన బామ్మ

ధార్ నియోజకవర్గం పరిధిలోని 113 ఏళ్ల బామ్మ ఇంటి నుంచే తన ఓటు హక్కు వినియోగించుకుని చరిత్ర సృష్టించింది. ఏకలేదున గ్రామానికి చెందిన భవార్ బాయి ఇంటి నుంచే ఓటు వేసేందుకు ముందే దరఖాస్తు చేసుకోవడంతో.. అధికారులు ఆమె ఇంటికి వెళ్లి ఇందుకు అవకాశం కల్పించారు. ఈ నియోజకవర్గ పరిధిలో 85 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న 900 మంది ఓటర్లు, 343 మంది దివ్యాంగులు సైతం ఇంటి నుంచి ఓటేశారు. అంజేరా గ్రామానికి చెందిన సాఫియాన్ జుల్ఫికర్ హుస్సేన్ అనే 109 ఏళ్ల వృద్ధుడు కూడా ఈ జాబితాలో ఉన్నారు.

దేవాస్



రాజేంద్ర మాలవీయ

దేవాస్ లోక్‌సభ స్థానంలో ఈసారి భిన్నమైన రాజకీయ వాతావరణం నెలకొంది. బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ మహేంద్రసింగ్ సోలంకి (40) మరోసారి బరిలో ఉన్నారు. ఆయన సివిల్ జడ్జి పదవికి రాజీనామా చేసి మరీ 2019 ఎన్నికల్లో పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి, పద్మశ్రీ గ్రహీత, ప్రముఖ జానపద గాయకుడు ప్రహ్లాద్ సింగ్ తిపానియా (65)పై ఘన విజయం సాధించారు. ఈసారి కాంగ్రెస్ నుంచి రాజేంద్ర మాలవీయ పోటీ చేస్తున్నారు. ఇక్కడ 2014లోనూ బీజేపీయే గెలిచింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు.

నికమ్ వర్సెస్ వర్షా

ముంబై నార్త్ సెంట్రల్‌లో టఫ్ ఫైట్ ● హ్యాట్రిక్ కోసం బీజేపీ, పట్టు కోసం కాంగ్రెస్

ముంబై నార్త్ సెంట్రల్. మినీ ముంబైగా పేరొందిన లోక్‌సభ స్థానం. ఆకాశాన్నంటే హార్మ్యాలతోపాటు మురికివాడలు ఇక్కడి ప్రత్యేకత. సెలబ్రిటీలతో పాటు వలస కార్మికులకూ నివాస స్థానం. మే 20న ఐదో విడతలో ఇక్కడ పోలింగ్ జరగనుంది. బీజేపీ నుంచి ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికమ్, కాంగ్రెస్ నుంచి పార్టీ ముంబై చీఫ్ వర్షా గైక్వాడ్ బరిలో ఉన్నారు. గత రెండుసార్లూ గెలిచిన బీజేపీ హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తుండగా, తిరిగి పట్టు సాధించేందుకు కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది...



రాజ్యాంగ రక్షణ పోరాటం

ముంబై నార్త్ సెంట్రల్ కాంగ్రెస్ అభ్యర్థి వర్షా గైక్వాడ్ తండ్రి ఏక్‌నాథ్ గైక్వాడ్ గతంలో ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి వర్ష ప్రచారం ప్రారంభించారు. 2014, 2019 ఎన్నికల్లో ఇక్కడ బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించిన శివసేన సభ్యులు పార్టీలో చీలిక తర్వాత ఉద్ధవ్ వెంటే ఉండటం కలిసొచ్చే అంశమని వర్షా అంటున్నారు. "ముంబై నార్త్ సెంట్రల్ తొలినుంచీ కాంగ్రెస్ కంచుకోట. ఈసారి నా విజయాన్ని పార్టీకి కానుకగా అందిస్తా" అని ఆమె ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వలస ప్రజల నిలయం...

ముంబై 'మినీ ఇండియా' అయితే ముంబై నార్త్ సెంట్రల్ లోక్‌సభ స్థానం 'మినీ ముంబై'. ఇందులో విలే పార్లే, చండీవలి, బాంద్రా, కలీనా, కుర్లా వంటి ప్రాంతాలున్నాయి. బాంద్రా, ఖర్‌లలో సినీ తారలు, ప్రముఖులు నివసిస్తారు. కుర్లాలో వలస కుటుంబాలు, కార్మికులు ఎక్కువ. సుమారు 3 లక్షలమంది ఉత్తరాది రాష్ట్రాలవారు, లక్ష మంది దక్షిణాది ప్రజలు, 1.9 లక్షల మంది గుజరాత్, రాజస్థాన్ వాసులు నివసిస్తున్నారు. 3 లక్షలకు పైగా ముస్లింలున్నారు. ట్రాఫిక్, మౌలిక సదుపాయాలు, కాలుష్యం ఇక్కడి ప్రధాన సమస్యలు...

చట్టాలను సవరిస్తా..



ఇక బీజేపీ సిట్టింగ్ ఎంపీ పూనం మహాజన్‌ను పక్కన పెట్టిన మరీ ప్రఖ్యాత లాయర్ ఉజ్వల్ నికమ్‌కు టికెటిచ్చింది. పూనం తండ్రి, బీజేపీ దిగ్గజం ప్రమోద్ మహాజన్ హత్య కేసును వాదించింది ఉజ్వలే కావడం విశేషం! "ఆ సమయంలో పూనంను దగ్గరగా చూశా. ఇక్కడ రెండుసార్లు గెలిచిన ఆమె ఈసారి నా విజయంలోనూ కీలక పాత్ర పోషిస్తారు'' అని నికమ్ చెబుతున్నారు. 1993 ముంబై వరుస పేలుళ్లు, 26/11 ముంబై దాడి వంటి హై ప్రొఫైల్ కేసుల్లో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నికమ్ వాదించిన తీరును బీజేపీ ప్రచారంలో హైలైట్ చేస్తోంది. "రాజకీయాలు నా సెకండ్ ఇన్నింగ్స్. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి సాధించింది. అదే నన్ను గెలిపిస్తుంది'' అని నికమ్ ధీమాతో ఉన్నారు. "ప్రజల కోసం మేలైన చట్టాలను రూపొందించడానికి కృషి చేయాలనుకుంటున్నా. పారిపోయిన నేరగాళ్లను భారత్‌కు తీసుకువచ్చేలా అప్పగింత చట్టాలను సవరించాలనుకుంటున్నా'' అని చెబుతున్నారు. వంచిత్ బహుజన్ అగాడీ, మజ్లిస్ అభ్యర్థులు కూడా ముంబై నార్త్ సెంట్రల్‌లో పోటీలో ఉన్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఇవిగో నవరత్నాల వెలుగులు

ఒంటరి బతుక్కి సర్కారు అండ



నాకు భర్త, పిల్లలు లేరు. తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో ఒంటరిగా జీవిస్తున్నాను. దేవాలయం వద్ద దేవుడి సేవ చేస్తూ జీవనం సాగించేదాన్ని. అయితే కంటి సమస్య తలెత్తడంతో ఆ పనిచేయలేక మానేశాను. ఇంటికే పరిమితమైన నాకు మహానేత రాజశేఖరరెడ్డి హయాంలో అభయహస్తం పింఛన్ వచ్చేది. గత ప్రభుత్వం ఆ పింఛన్ సక్రమంగా ఇచ్చేది కాదు. దానికోసం కార్యాలయం వద్ద ప్రతి నెలా ఎదురు చూడాల్సి వచ్చేది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వలంటీర్ ద్వారా సామాజిక పింఛన్ ఇవ్వడంతో రెండూ కలిపి ఇప్పుడు రూ.3,500 వస్తోంది. ప్రతి నెలా రేషన్ ఉచితంగా వస్తోంది. దాంతో జీవనం సాగిస్తున్నాను. ఇటీవల మా గ్రామంలో నిర్వహించిన వైఎస్సార్ ఆరోగ్య సురక్ష శిబిరంలో కళ్ల తనిఖీ చేయించుకోగా సమస్య ఉందని తేలింది. నాకు ఉచితంగానే వారు కంటికి శస్త్ర చికిత్స చేశారు. ఇప్పుడు చూపు వచ్చింది.

– సిరపరపు నారాయణమ్మ, పందలపాక

> ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వల్ల భూ పత్రాలు ప్రభుత్వం చేతిలో ఉండవు. మీ వద్ద ఉన్న పత్రాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకోదు. కేవలం రికార్డులు పరిశీలించి, ప్రజలకు గ్యారెంటీ సర్టిఫికెట్ ఇస్తుంది. ఇదే తుది కాపీ అవుతుంది. భవిష్యత్తులో 30 రకాల పత్రాల అవసరం ఉండదు.

58.22 లక్షలు

ఇది రాష్ట్రంలో ఐదేళ్లలో ఉద్యోగాలు, ఉపాధి పొందిన వారి సంఖ్య

సాక్షి, అమరావతి : రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి కల్పనలో రికార్డు సృష్టించింది. ఐదేళ్ల క్రితం వరకు చదువు పూర్తి చేసుకున్న యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాల కేసి చూసే పరిస్థితి. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 58.22 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే ఇందుకు నిదర్శనం. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా వైఎస్ జగన్ సీఎంగా పదవి చేపట్టిన కేవలం నాలుగు నెలల కాలంలోనే గ్రామ వార్డు సచివాలయాల్లో 1,35,110 శాశ్వత ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేసి రికార్డు సృష్టించారు. వైద్య ఆరోగ్య రంగంలో 54 వేల పోస్టులను భర్తీ చేశారు. చంద్రబాబు నాయుడు ఐదేళ్ల కాలంలో కేవలం 32,108 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తే, సీఎం జగన్ 2.31 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు. అదే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, వలంటీర్లను కలుపుకుంటే ప్రభుత్వ రంగంలో 6,48,087 మందికి ఉద్యోగాలు కల్పించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో నుంచి దిగిపోయే నాటికి 3.97 లక్షల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారంటే ఏ స్థాయిలో ఉద్యోగ కల్పన జరిగిందో ఇట్టే తెలుస్తోంది. తాను అధికారంలోకి వస్తే కోటి ఉద్యోగాలు ఇస్తామని చంద్రబాబు 1999 మేనిఫెస్టోలో చెప్పారు. 2014లో ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం.. ఉద్యోగం రాకపోతే ఒక్కొక్కరికి నెలకు రూ.2,000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి, ఇవ్వకుండా మోసం చేశారు. ఈ పరిస్థితిలో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్.. రాష్ట్రంలో చదువుకున్న యువత ఇక్కడే ఉద్యోగం చేయాలన్న ఏకైక లక్ష్యం దిశగా వేగంగా అడుగులు వేశారు. అందుకే ప్రభుత్వ రంగం కంటే నాలుగు రెట్లు అధికంగా ప్రైవేటు రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించగలిగారు.



పారిశ్రామిక రంగం ద్వారా 28.92 లక్షల ఉద్యోగాలు

- గతంలో ఎన్నడూ లేని విధంగా పారిశ్రామిక దిగ్గజ గ్రూపులు టాటాలు, బిర్లాలు, అదానీ, అర్సెలర్ మిట్టల్, సంఘ్వీ, భజాంకా, భంగర్‌లతో పాటు విదేశీ సంస్థలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయి. దీనికితోడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధికంగా ఉపాధి కల్పించే ఎంఎస్‌ఎంఈ రంగానికి పెద్ద పీట వేశారు. ఫలితంగా గడచిన ఐదేళ్లలో పారిశ్రామిక రంగంలో 28.92 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయి. ఇందులో భారీ పరిశ్రమల ద్వారా 6.85 లక్షల ఉద్యోగాలు వస్తే ఎంఎస్‌ఎంఈల ద్వారా 22.07 లక్షల ఉపాధి కల్పన లభించింది.
- ఉత్తరాంధ్రలోని అచ్యుతాపురం వద్ద జపాన్‌కు చెందిన యకహోమా టైర్స్ (అలయన్స్ టైర్స్ గ్రూపు), అదానీ డేటా సెంటర్, ఇన్ఫోసిస్, రాండ్‌స్టాడ్, లారస్ ల్యాబ్ వంటి దిగ్గజ సంస్థలు, విజయనగరంలో శారదా మెటల్స్ ఉత్పత్తిని ప్రారంభించాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కోస్తాంధ్రలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలభద్రపురంలో ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన గ్రాసిం ఇండస్ట్రీస్, కాకినాడలో ప్రపంచంలోనే అతిపెద్ద పెన్సులిన్ తయారీ సంస్థ లూఫిస్ ఫార్మా, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఐటీసీ స్పైసెస్ పార్కు, పిడుగురాళ్ల వద్ద శ్రీ సిమెంట్స్, నెల్లూరు జిల్లాలో ఇండోసోల్ సోలార్ ప్యానల్స్ తయారీ, క్రిభ్‌కో ఇథనాల్, గ్రీన్‌లామ్ సొల్యూషన్స్, గోకుల్ ఆగ్రో ప్రారంభం అయ్యాయి.
- రాయలసీమలోని చిత్తూరులో బ్లూస్టార్, డైకిన్, హావెల్స్, యాంబర్, ఎన్‌జీసీ ట్రాన్స్‌మిషన్స్, టీసీఎల్, వైఎస్సార్ జిల్లాలో డిక్సన్, సెంచురీ ప్లైవుడ్స్, బిర్లా గార్మెంట్స్, కర్నూలు జిల్లాలో రాంకో సిమెంట్స్, జేఎస్ డబ్ల్యూ సిమెంట్స్ వంటి భారీ పెట్టుబడులు వచ్చాయి. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో రాష్ట్రంలో ఒక్క ఎంఎస్‌ఎంఈ యూనిట్ మూత పడకుండా రీస్టార్ట్, వైఎస్సార్ నవోదయం వంటి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించడంతో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం పెరిగింది.
- గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈల సంఖ్య 1,93,530గా ఉంటే అది ఇప్పుడు ఏడు లక్షలు దాటింది. ఈ ఐదేళ్లలో కొత్తగా ఏర్పడిన ఎంఎస్‌ఎంఈల ద్వారా 22.07 లక్షల మందికి ఉపాధి లభించింది. ఐటీ రంగంలో ఏకంగా ఇన్ఫోసిస్, రాండ్‌స్టాడ్ బీఈఎల్, విప్రో వంటి దిగ్గజ ఐటీ కంపెనీలను రాష్ట్రం ఆకర్షించింది. చంద్రబాబు దిగిపోయేనాటికి 27,643 మంది ఐటీ ఉద్యోగులు ఉంటే గత ఐదేళ్లలో ఈ సంఖ్య 75,551 దాటిందంటే ఏ స్థాయిలో ఉద్యోగ కల్పన జరిగిందో ఇట్టే తెలుస్తోంది.

నైపుణ్య శిక్షణతో ఉద్యోగాలు

- రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో 75 శాతం స్థానికులకే ఉద్యోగావకాశాలు ఇవ్వాలన్న చట్టం తీసుకురావడమే కాకుండా దానికి అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి నైపుణ్య శిక్షణలో సంస్కరణలను అమలు చేస్తున్నారు. అంతర్జాతీయంగా నైపుణ్య శిక్షణ అంటే ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
- వృత్తి, సాంకేతిక విద్యలను ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్‌ఎస్‌డీసీ) పరిధిలోకి తీసుకొస్తూ నైపుణ్య శిక్షణను అందిస్తోంది. ఎంఎస్‌ఎంఈలకు అవసరమైన నైపుణ్య శిక్షణ దగ్గర నుంచి అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి అవసరమైన నిపుణులైన మానవ వనరులు అందించేందుకు వీలుగా ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసింది. ఎంఎస్‌ఎంఈలకు అవసరమైన నైపుణ్య శిక్షణను అందించడానికి ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో స్కిల్ హబ్స్.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి ప్రతీ పార్లమెంట్ పరిధిలో స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేసింది.
- 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం ఒకటి ఉండే విధంగా మొత్తం 192 స్కిల్ హబ్స్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడ లెవల్–4 లోపు కోర్సుల్లో శిక్షణనిస్తారు. అలాగే, ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటికి తక్కువ కాకుండా మొత్తం 26 స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేసింది. హై ఎండ్ టెక్నాలజీలో శిక్షణ ఇవ్వడానికి తిరుపతిలో 50 ఎకరాల విస్తీర్ణంలో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు అందుకునే విధంగా స్కిల్ ఇంటర్నేషనల్ పేరుతో ప్రత్యేక శిక్షణనిస్తోంది. ఇందుకోసం పలు పరిశ్రమలు, విదేశీ సంస్థలతో ఒప్పందం చేసుకుని నైపుణ్య శిక్షణ కోర్సులను ఏపీఎస్‌ఎస్‌డీసీ అందిస్తోంది. ఈ చర్యలతో నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ యువకులు 4.51 లక్షల మందికి పలు కంపెనీల్లో ప్లేస్‌మెంట్స్ లభించాయి.

వైఎస్సార్ చేయూతతో స్వయం ఉపాధి

- దేశంలోనే ఇప్పటిదాకా ఏ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టని విధంగా మధ్య వయస్సు ఉండే పేదింటి మహిళలకు చేయూతను అందించడం ద్వారా కుటుంబ భారం భరించడంలో కొంత అనుభవం ఉండే ఆ మహిళలు ప్రభుత్వం అందజేసే ప్రతి రూపాయి సద్వినియోగం చేసుకుంటారనే సదుద్దేశంతో సీఎం వైఎస్ జగన్.. వైఎస్సార్ చేయూత పేరుతో వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నారు. 45–60 ఏళ్ల మధ్య వయస్సు ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు వరుసగా నాలుగేళ్ల పాటు ఒక్కొక్కరికి రూ.18,750 చొప్పున ఈ పథకం ద్వారా రూ.75 వేలు అందజేసింది.
- ఈ మహిళలు ప్రభుత్వం అందించిన లబ్ధి ద్వారా శాశ్వత జీవనోపాధి కల్పించుకుంటూ వివిధ వ్యాపార, వృత్తులలో పెట్టుబడులు పెట్టుకునేలా హిందూస్థాన్ యూనీ లీవర్, ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్, ఐటీసీ, రిలయెన్స్, అమూల్, అజియో వంటి ప్రముఖ అంతర్జాతీయ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది.
- ఆయా కంపెనీలు ఆ పేద మహిళలకు అవసరమైన శాశ్వత జీవనోపాధుల కల్పనలో తమ వంతు తోడ్పాటు అందించాయి. ప్రభుత్వ లక్ష్యం కూడా ఆశించిన దానికన్నా గొప్పగానే నెరవేరింది. గత నాలుగేళ్ల కాలంలో ఏకంగా రాష్ట్ర వ్యాప్తంగా 18.34 లక్షల పేద కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రతి నెలా కచ్చితమైన ఆదాయం పొందేలా శాశ్వత జీవనోపాధులు ఏర్పాటు చేసుకోగలిగాయి.

పెరిగిన పీఎఫ్ ఖాతాలే సాక్ష్యం

- రాష్ట్రంలో భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయనడానికి భారీగా పెరిగిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్‌ఐ ఖాతాలే సజీవ సాక్ష్యం. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా 2018–19లో రాష్ట్రంలో 44,85,974 పీఎఫ్ ఖాతాలు ఉంటే అవి 2022–23 నాటికి 60.73 లక్షలకు చేరుకున్నాయి. అంటే నాలుగేళ్లలోనే రాష్ట్రంలో పీఎఫ్ ఖాతాల సంఖ్య 15.88 లక్షలకు పెరిగాయి.
- 2023–24 గణాంకాలు కూడా అందుబాటులోకి వస్తే ఈ సంఖ్య మరింత పెరగనుంది. ఇదే సమయంలో జాతీయ స్థాయిలో 2018–19లో 22.91 కోట్లుగా ఉన్న పీఎఫ్ ఖాతాలు 2022–23 నాటికి 29.88 కోట్లకు చేరుకున్నాయి. జాతీయ స్థాయిలో ఐదేళ్లలో 30.38 శాతం ఖాతాలు పెరిగితే మన రాష్ట్రంలో 35 శాతం పైన పెరిగాయి. అంటే జాతీయ స్థాయి కన్నా మన దగ్గరే పీఎఫ్ ఖాతాల పెరుగుదల ఎక్కువగా ఉంది.
- ఇదే సమయంలో పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో ఐదేళ్లలో 31 శాతం, కర్ణాటకలో 32 శాతం, తమిళనాడు, పుదుచ్చేరిలో 27 శాతం మేర ఖాతాలు పెరిగాయి. ఓ వైపు ప్రభుత్వ రంగంలో ఉద్యోగాల భర్తీ చేపడుతూనే మరో వైపు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమల ఏర్పాటుకు సీఎం జగన్ ప్రభుత్వం పెద్ద పీట వేయడమే ఈ వృద్ధికి కారణం. ఈ గణాంకాలు రాజ్యసభ సాక్షిగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి ఇచ్చినవే.

మీకు తెలుసా?

విశాఖ వేదికగా గతేడాది మార్చిలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రూ.13,11,465 కోట్ల విలువైన 386 పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. ఇప్పటికే రూ.3.02 లక్షల కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపంలోకి వచ్చాయి. రూ.78,514 కోట్ల విలువైన పెట్టుబడులు వాణిజ్యపరంగా ఉత్పత్తి ప్రారంభించగా మరో రూ.2.23 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ దశల్లో ఉన్నాయి.

ఆ పరిమితి దాటితే నో ఈవీఎం

పోటీలో ఉన్న అభ్యర్థులు 64 మంది కంటే తక్కువగా ఉంటేనే ఈవీఎంలు వాడతారు. అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులు బరిలో ఉంటే బ్యాలెట్ పేపరు ఉపయోగిస్తారు. కేరళ రాష్ట్రంలోని పరూర్ శాసనసభ నియోజకవర్గంలో 1982లో జరిగిన ఉప ఎన్నికల్లో మొట్ట మొదటిసారిగా ఈవీఎం ఉపయోగించారు. వీటిని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే రెండు ప్రభుత్వ రంగ సంస్థలు తయారు చేస్తాయి. విద్యుత్తు సరఫరా లేని చోట్ల కూడా వీటిని ఉపయోగించవచ్చు. ఇవి ఆల్కలైన్ బ్యాటరీ సహాయంతో పనిచేస్తాయి. ఒక్కో ఈవీఎం 3,840 ఓట్లను నిక్షిప్తం చేసుకోగలదు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 1400లోపు మంది ఓటర్లనే ఎన్నికల కమిషన్ అనుమతిస్తుంది.

స్వాతంత్య్ర సమరం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి

శ్రీకాకుళం జిల్లాకు చెందిన సర్దార్ గౌతులచ్చన్న స్వాతంత్య్ర సమర యోధునిగా ఎంతో గుర్తింపు పొందారు. కొన్నాళ్లు అజ్ఞాతంలోనూ... పలుమార్లు జైలు జీవితాన్ని గడిపారు. స్వాతంత్య్రానంతరం ప్రత్యక్ష రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి శాసనమండలి సభ్యునిగా, ఒకసారి ఎంపీగా ఎన్నికై రాష్ట్ర మంత్రిగా, ఏపీ శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.

అవినీతి శ్రీశైలం కొండంత

▶ మొదటి పేజీ తరువాయి

సాగులో ఉన్న వరి, మిరప, ఆముదాలు లాంటి పంటలను ప్రొక్లెయిన్లతో ధ్వంసం చేసి మట్టి రోడ్లు నిర్మించారు. కళ్ల ముందర చేతికి వచ్చిన పంటలను నాశనం చేయొద్దని రైతులు అధికార పార్టీ నాయకుల కాళ్లు పట్టుకుని బతిమాలినా ఏమాత్రం చలించలేదు. కురుకుంద గ్రామంలో చెరువు పూడిక తీత పనుల్లో అనుమతికి మించి మట్టిని కొల్లగొట్టి రూ.10 లక్షల బిల్లులు మంజూరు చేయించుకున్నారు. అదే చెరువులో మరోసారి పూడిక తీసి మరికొన్ని లక్షలు దండుకున్నారు.

- వెలుగోడు మండలంలో ఈ మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఒకరు రూ.10 లక్షల పనికి లక్షకు రూ.15 వేల చొప్పున కమీషన్ వసూలు చేశారు. పంట పొలాలకు వెళ్లే రహదారులు, పంట కాల్వల్లో పూడిక తీత పనులు, మట్టి రోడ్ల మరమ్మతులు, తెలుగు గంగ పరిధిలో రాస్తా పనులు, కేసీ కెనాల్ పరిధిలో చేపట్టిన ప్రతి పనిలోనూ కమీషన్లు దండారు.
- బండి ఆత్మకూరు మండలంలో రూ.50 కోట్లకు పైగా పనులు మంజూరు అయ్యాయి. కేసీ కెనాల్, కుందు ఆయకట్టు రోడ్ల అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేయించుకొని దాదాపు 20 నుంచి 30 శాతం కమీషన్లు వసూలు చేశారు. కుందు నది వెడల్పు 50 మీటర్లు ఉంటే మొత్తం పూడిక తీసినట్లు కొలతలు వేసి బిల్లులు స్వాహా చేశారు. మద్దిలేరు, పోతుల వాగు, సంకలవాగు, అభివృద్ధి పనులు కూడా తూతూ మంత్రంగా చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టారు.
- మహానంది మండలంలో సీసీ రోడ్లు, ఎర్రమట్టి తవ్వకాలతో ప్రభుత్వ ఖజానాను గుల్ల చేశారు. రహదారులు, చెరువులు, కుంటల పూడికతీతకు రూ.11.62 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు చేసిన స్థానిక టీడీపీ నాయకులు తమ నేతకు 15 నుంచి 20 శాతం ముడుపులు చెల్లించారు. గాజులపల్లి అంకిరెడ్డి చెరువులో ఎర్రమట్టి తరలింపులో స్థానిక ఎమ్మెల్యే 60 శాతం, అప్పటి జిల్లా మంత్రిగా ఉన్న నేత 40 శాతం మేర డబ్బులు పంచుకున్నట్లు సొంత పార్టీ నేతలే ఆరోపణలు చేశారు. అన్ని అర్హతలున్నా రెండు నెలల మొత్తం ముందుగా ఇస్తేనే పింఛను మంజూరు చేస్తామని జన్మభూమి కమిటీ సభ్యులు బహిరంగంగానే వసూలు చేశారు. ఆదరణ పథకం కింద కుల వృత్తి దారులకు సబ్సిడీపై ప్రభుత్వం ఇచ్చే వాషింగ్ మిషన్లు, ఇతర పరికరాలపై కూడా కమీషన్లు వసూలు చేశారు. నాటి పరిస్థితి తలుచుకుంటేనే భయమేస్తుందని నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటారు.

క్రిమినల్ కేసులు

ఆత్మకూరు, వెలుగోడు, నంద్యాల పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులున్నాయి. బెదిరింపులు, దాడులు తదితర నేరాలపై ఐపీసీ 504, 506 సెక్షన్ 155(3), ఐపీసీ 143, 341, 149, 324, 506, 34, సీఆర్‌పీసీ 151 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

..ఇద్దరూ తోడు దొంగలే



▶ మొదటి పేజీ తరువాయి

అందరికీ గుర్తుండే ఉంటుంది. 2014లో కేంద్రంలో టీడీపీ మిత్రపక్షం బీజేపీ అధికారంలో ఉండడంతో రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని అంతా ఆశపడ్డారు. ఆ సమయంలో కేంద్రంపై ప్రత్యేక హోదా కోసం ఒత్తిడి తేవాల్సిన చంద్రబాబు పూర్తిగా కేంద్రానికి లొంగిపోయారు. హోదాతో ఒరిగేదేమీ లేదని, ప్యాకేజీతో అంతకంటే మేలు జరుగుతుందని కొత్త పల్లవి ఆలపించారు. ఆ ప్రకటనతో ఏపీ ప్రజలు అవాక్కయ్యారు. అతన్ని వ్యతిరేకించిన వారిని జైల్లో పెడతానని బెదిరించారు.

సీమకు తీరని అన్యాయం

రాయలసీమలో 69 శాతం భూమి సాగు ప్రాంతం కాగా.. మిగతా 31 శాతం భూమి పరిశ్రమల స్థాపనకు అనుకూలం.

1. పరిశ్రమల స్థాపనకు తక్కువ ధరలో భూములు అందుబాటులో ఉన్నాయి.
2. సమీపంలో బెంగళూరు, కర్నూలు, కడప, తిరుపతి ఎయిర్‌పోర్టులు ఉన్నాయి.
3. ఎగుమతులు, దిగుమతులకు చెన్నై, గోవా, కృష్ణపట్నం పోర్టులు అందుబాటులో ఉన్నాయి.
4. కృష్ణా, తుంగభద్ర నదుల్లో పుష్కలంగా నీరు ఉంది. హంద్రీ–నీవాతో వైఎస్సార్ రిజర్వాయర్లు నిర్మించారు.

పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూల పరిస్థితులు ఉన్నాయి. 'హోదా' వచ్చుంటే 'సీమ' రూపురేఖలే మారిపోయేవి. 'సీమ' అభివృద్ధితో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కేవి. నిజానికి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలో కొన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు, గరుడ స్టీల్స్, కియా మినహా పరిశ్రమల జాడ లేదు. ఇవి మినహా 2019 వరకూ వెయ్యి మంది ఉద్యోగులు పనిచేసే ఒక్క పరిశ్రమ కూడా లేదు. ప్రస్తుత ప్రభుత్వం చొరవతో గ్రీన్‌కో రూ.15 వేల కోట్ల పెట్టుబడితో ప్రపంచంలోనే అతి పెద్ద రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంటు నిర్మిస్తోంది. దీంతో 25 వేల ఉద్యోగాలు రానున్నాయి.

బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీలోనూ మోసమే..

విభజన చట్టంలో రాయలసీమతో పాటు వెనుకబడిన ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని విభజన చట్టంలో 46(ఏ), 46(బి)లో పేర్కొన్నారు. ఈ లెక్కన రూ.22,400 కోట్లు ఈ ప్రాంతాలకు 2014–19లో మంజూరు చేయాలి. సెక్షన్ 46లో బుందేల్‌ఖండ్ అనే మాట తీసేసి ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ పేరుతో జిల్లాకు రూ.50 కోట్ల చొప్పున ఏటా రూ.350 కోట్లు మాత్రమే విడుదల చేశారు. మనకు హక్కుగా రావాల్సిన బుందేల్‌ఖండ్ ప్యాకేజీ ఇస్తే ప్రత్యేక ప్యాకేజీతో పనిలేకుండా సీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధి బాట పట్టేవి. ఈ విషయంలో కూడా చంద్రబాబు కేంద్రంతో రాజీపడ్డారు.

అపారమైన ఖనిజం 'సీమ' సొంతం

రాయలసీమలో డోలమైట్, ఐరన్‌ఓర్, గ్రానైట్, యురేనియం, సిలికా, బెరైటీస్, లైమ్‌స్టోన్, క్వార్జ్‌తో పాటు ఎన్నో విలువైన ఖనిజ నిక్షేపాలున్నాయి. రామగిరి, జొన్నగిరి ప్రాంతంలో గోల్డ్ మైన్స్, వజ్రకరూర్, తుగ్గలి మండలాల్లో వజ్ర నిక్షేపాలున్నాయి. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే సీమలో ఖనిజ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటయ్యేవి. తాడిపత్రి, బేతంచెర్ల, కొలిమిగుండ్లలో నాపరాయి గనులు ఉండడంతో సిమెంట్ పరిశ్రమల స్థాపన పెరిగేది.

హోదాతో వ్యవసాయాధారిత పరిశ్రమలకూ ఊతం

'సీమ'కు హంద్రీ–నీవాతో ఏటా 40 టీఎంసీల జలాలు వస్తాయి. దీంతో వ్యవసాయాధారిత పరిశ్రమలు ఎక్కువ స్థాపించే అవకాశం ఉంది. వేరుశనగ, పత్తి, పొద్దుతిరుగుడుతో పాటు హార్టికల్చర్ అభివృద్ధి చెందిన ప్రాంతం ఇది. ఆపిల్ మినహా అన్ని రకాల పంటలు పండిస్తున్నారు. దీంతో ప్రాసెసింగ్ ప్లాంటు, కాటన్ పరిశ్రమలు, చీనీ జ్యూస్ తయారీ పరిశ్రమ, వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్లతో పాటు వ్యవసాయ, ఉద్యానపంటల ఆధారిత పరిశ్రమలు ఎక్కువగా స్థాపించే అవకాశం ఉంది. దీంతో రైతులు పండించే పంట సులభంగా మార్కెట్‌కు చేరుతుంది. ధర్మవరం, హిందూపురం, పెనుగొండ, నగరి, ఎమ్మిగనూరు, ఉరవకొండ, మాధవరం ప్రాంతాల్లో నేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఈ ప్రాంతాల్లో టెక్స్‌టైల్ పార్కులు నిర్మిస్తే, చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. హోదా వస్తే సంబంధిత పరిశ్రమలకు ఎక్కువగా ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

మానవ వనరులు పుష్కలం

రాయలసీమలో జేఎన్‌టీయూతో పాటు ఎస్కేయూ, ఎస్వీ, రాయలసీమ, యోగి వేమన విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వీటితో పాటు పుట్టపర్తి సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ ఉంది. ఈ వర్సిటీల ద్వారా ఏటా వేలాదిమంది విద్యార్థులు ఉద్యోగాల వేటలో ఉంటున్నారు. వీరికి వృత్తినైపుణ్య శిక్షణ ఇస్తే పరిశ్రమలకు అవసరమైన మానవవనరులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

రాయలసీమకు బాబు ద్రోహం

2014–19 మధ్య కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏలో టీడీపీ భాగస్వామిగా ఉంది. చంద్రబాబుతో పాటు టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఏ ఒక్కరు కూడా ఆ ఐదేళ్లలో ప్రత్యేక హోదా వాణి విన్పించలేదు. చంద్రబాబు ఏం చెబితే దానికి సీమకు చెందిన ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు తలూపారు. 'సీమ' భవిష్యత్తును బలిపెట్టారు. హోదా వస్తే పరిశ్రమలు స్థాపించిన వారికి మేలు జరుగుతుంది, నిధుల స్వాహాకు అవకాశం తక్కువ! ప్యాకేజీ వస్తే అంతా స్వాహా చేయొచ్చు! ఇదే సూత్రాన్ని చంద్రబాబు నమ్మి హోదాను కేంద్రం ముందు తాకట్టుపెట్టి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు.

ప్రత్యేక హోదా వచ్చుంటే..

1. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలకు ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాల్లో పూర్తి మినహాయింపు ఇస్తారు.
2. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్80(సి) కింద కార్పొరేట్ ఆదాయపు పన్ను పూర్తి మినహాయింపు ఉంటుంది. కేంద్రం కూడా 25–30 శాతం రాయితీ ఇస్తుంది.
3. పరిశ్రమల కోసం తీసుకునే వర్కింగ్ క్యాపిటల్‌పై 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుంది.
4. 20 ఏళ్లకు తగ్గకుండా విద్యుత్‌చార్జీలపై 50 శాతం రాయితీ ఇస్తారు.
5. పరిశ్రమలకు రవాణా సబ్సిడీ లభిస్తుంది. ముడిసరుకు తీసుకెళ్లేందుకు, తయారీ వస్తువుల ఎగుమతి ఖర్చును కేంద్రం భరిస్తుంది. పరిశ్రమల ప్లాంట్లు, యంత్రాలపై పెట్టుబడిలో 30 శాతం రాయితీ వస్తుంది. కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమలతో పాటు ఇప్పటికే ఉన్న పాత పరిశ్రమలకు ఇది వర్తిస్తుంది. పరిశ్రమలు స్థాపించినవారికి 25–55 శాతం వెసులుబాటు ప్రత్యేక హోదాతో లభిస్తుంది. ఇలాంటి అవకాశాలతోనే ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. హోదా ప్రకటిస్తే భూములు, పారిశ్రామికీకరణకు యోగ్యంగా ఉన్న 'సీమ'లో వదుల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పడతాయి. లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలు కూడా అభివృద్ధి చెందేవి.

మా ఊళ్లో అభివృద్ధికి ఫిదా


ఎన్నారై ప్రొఫెసర్ అత్తోట విద్యాసాగర్, ఆస్ట్రేలియా



తెనాలి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జెడ్పీ హైస్కూలు విద్యార్థులు ఐక్యరాజ్య సమితిలో మాట్లాడిన విషయం సోషల్ మీడియాలో చూసి ఆశ్చర్యపోయాను. నమ్మశక్యం కాలేదు. అదొక్కటే కాదు, చాలా రంగాల్లో రాష్ట్రంలో పెనుమార్పులు జరిగాయని తెలిసి సంతోషమేసిందని ఆస్ట్రేలియాలోని నోట్రడేమ్ యూనివర్సిటీకి సిడ్నీలోని స్కూల్ ఆఫ్ లా అండ్ బిజినెస్ ప్రొఫెసర్, డిపార్టుమెంట్ హెడ్‌గా చేస్తున్న తెనాలికి చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ అత్తోట విద్యాసాగర్ అన్నారు. కొద్ది నెలల క్రితం తెనాలిని సందర్శించిన ఆయన సొంత ఊరిలో జరిగిన మార్పు గురించి ఆస్ట్రేలియా నుంచి 'సాక్షి'తో పంచుకున్న సంతోషం ఆయన మాటల్లోనే...

నేను ఆస్ట్రేలియాలో ప్రొఫెసర్‌గా చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాల విద్యపై నాకు దీర్ఘకాలంగా అసంతృప్తి ఉండేది. గతంలో శిథిలమైన భవనాలు, అత్తెసరు చదువులు అన్నట్టుగా ఉండేది.

- సొంతూరుకు ఏదైనా చేయాలని, 2015 నుంచి తెనాలిలో ఇంగ్లిష్ మీడియం స్కూల్ నిర్వహిస్తున్నా.
- జనవరిలో తెనాలిని సందర్శించా. పట్టణం, సమీప గ్రామాల్లో పర్యటించాను.
- వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో పరిపాలన ప్రజల ఇంటి ముంగిటకే వచ్చింది.
- పట్టణ ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు ప్రగతికి చిహ్నాలుగా కనిపించాయి.
- ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధికి నేను ఫిదా అయ్యాను.



పెద్దోళ్ల పిల్లలకే పెద్ద చదువులట
కాదంటే కుర్చీ దిగిపోవాలట

మహిళలకు పట్టం కట్టిన జగనన్న



గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు పనిచేసినప్పటికీ మహిళలకు పట్టం కట్టిన ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే. పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో, ప్రభుత్వ పనుల నామినేషన్లలో సగభాగం ఇచ్చిన గొప్ప నాయకుడు జగనన్న. కొన్ని ప్రభుత్వాల క్యాబినెట్‌లో మహిళలు ఒక్క మంత్రి పదవికీ నోచుకోలేదు. జగనన్న మాత్రం నారీ శక్తిని గుర్తించి వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చారు. డిప్యూటీ సీఎం, హోం, హెల్త్ మినిస్టర్లు మహిళలే. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్న సీఎం కావడం ఖాయం.

- స్వర్ణ సంధ్య, టీచర్, అద్దంకి, బాపట్ల జిల్లా

మీరూ స్పందించండి — పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను **73867 92224** నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.

మీ భూములపై మీకు ఉన్న హక్కులను కొత్తగా నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. కొత్త చట్టం ప్రకారం ప్రభుత్వం వద్ద ఆ వివరాలు ఉంటాయి. ఆ వివరాల ప్రకారమే గ్యారెంటీ సర్టిఫికెట్ జారీ చేస్తారు. అందులో అభ్యంతరాలు ఉంటే రెండేళ్ల పాటు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ అప్పీళ్లను పరిశీలించి శాశ్వత రిజిస్టర్‌లో నమోదు చేస్తారు.

ప్రకాశంలో ఫ్యాన్ గాలి ఉధృతం

క్లీన్ స్వీప్ దిశగా వైఎస్సార్‌సీపీ

- సామాజిక సమీకరణలో సీట్ల కేటాయింపు
- ఎన్నికల క్షేత్రంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ నేతలు
- ఏ ప్రాంతానికి వెళ్లినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు బ్రహ్మరథం
- జనం చీదరించుకున్నా టీడీపీ పాత నేతలతోనే బరిలోకి

సాక్షి, ఒంగోలు ప్రతినిధి

కురిచేడులో జనానికి అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్ (ఫైల్)



ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ సీపీ క్లీన్‌స్వీప్ దిశగా దూసుకుపోతోంది. సామాజిక సమీకరణలను బేరీజు వేసుకొని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభ్యర్థులను రంగంలోకి దింపారు. ఐదేళ్లలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు వైఎస్సార్‌సీపీ విజయానికి పునాదులుగా మారాయి. సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో వందల కోట్లు జమయ్యాయి. అదే సమయంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టనున్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు పనులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పూర్తయ్యాయి.

విజయ 'భాస్కరు'డే

చెవిరెడ్డి భాస్కరరెడ్డి వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి విస్తృతంగా పర్యటిస్తున్నారు. అందరినీ కలుపుకుంటూ మండలాల వారీగా ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరో పక్క టీడీపీ తరఫున బరిలో ఉన్న మాగుంట శ్రీనివాసులరెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఒక్కో ఎన్నికల్లో ఒక్కో పార్టీ తరఫున పోటీ చేయడం మాగుంటకు రివాజుగా మారింది. తరచూ పార్టీలు మారడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. దీనికి తోడు దేశాన్ని కుదిపేస్తున్న మద్యం కుంభకోణంలో ఈయన కుమారుడు అప్రూవర్‌గా ఉన్నారు. ప్రజల మనిషిగా పేరొందిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఎంపీగా భారీ విజయం దిశగా దూసుకుపోతున్నారు.

దర్శి బూచేపల్లి అడ్డా

దర్శి టీడీపీ తరఫున నరసరావుపేటకు చెందిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని బరిలోకి దించింది. కానీ రెండు దశాబ్దాలుగా దర్శిని అడ్డాగా మార్చుకున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి గొట్టిపాటి లక్ష్మి ఏ మాత్రం పోటీ ఇచ్చే పరిస్థితి లేదు. ఏడాదిగా దర్శిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న బూచేపల్లి ఏ ఇంటికి వెళ్లినా తమ కుటుంబ సభ్యునిగా భావిస్తారు. నిజాయితీకి మారుపేరుగా ఉన్న బూచేపల్లి కుటుంబం ఈ విడత భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందంటున్నారు. గొట్టిపాటి లక్ష్మి కొత్త అభ్యర్థి కావడం, జనసేన, టీడీపీల నుంచి పలువురు టికెట్లు ఆశించి భంగపడిన వారు వెన్నుపోటుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

సంతనూతలపాడులో నాగా'అర్జునుడే'


సంతనూతలపాడు నుంచి మంత్రి మేరుగు నాగార్జున బరిలో దిగుతున్నారు. ఇక్కడ మేరుగు కొత్త అయినా మంత్రిగా ఆయన అనుభవం మరోసారి విజయాన్ని అందించనుంది. 24 సంవత్సరాలుగా టీడీపీ జెండా ఎగురలేదని ఇటీవల చీమకుర్తిలో జరిగిన యువగళంలో కూడా లోకేశ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.టీడీపీ నుంచి బరిలోకి దిగుతున్న బీఎన్ విజయకుమార్ ఇప్పటికే రెండు సార్లు ఓటమి పాలయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మంత్రి మేరుగు అనుభవం మరోసారి విజయాన్ని అందించనున్నాయి.

ఆదిమూలపు సురేష్ దూకుడు

కొండపి నుంచి ఈ సారి మంత్రి ఆదిమూలపు సురేష్ బరిలో దిగుతున్నారు. ఓటమి ఎరుగని నేతగా ఆయనకు పేరుంది. విద్యావంతుడిగా పేరుగాంచిన సురేష్‌కు కొండపిలో విజయం నల్లేరుపై నడకేనంటున్నారు. మరో వైపు టీడీపీ నుంచి ఎమ్మెల్యే స్వామి బరిలోకి దిగుతున్నారు. మరుగుదొడ్లు, నీరు–చెట్టు, ఇంకుడుగుంతల పథకాల్లో వందల కోట్ల అవినీతికి పాల్పడిన డోలా బాల వీరాంజనేయస్వామికి ఈ విడత ఘోరంగా ఓటమి ఖాయమంటున్నారు. ఇటీవల ఎన్నికల ప్రచారం సందర్భంగా అనంతవరం, కొణిజేడు గ్రామాల్లో ఎదురైన చేదు అనుభవాలే స్వామి ఓటమిని ఖరారు చేశాయి.

బాలినేనికి సిక్సర్ ఖాయం

బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నుంచి విడదీయరాని బంధం. ఇప్పటికే ఒంగోలు నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండు విడతలు మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.230 కోట్లతో 25 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చరిత్రలో నిలిచిపోనుంది. బాలినేనికి టీడీపీ అభ్యర్థి దామచర్ల ఏమాత్రం పోటీ ఇచ్చే పరిస్థితి లేదు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన దామచర్ల ఆ ఐదేళ్లలో చేసిన అరాచకాలు, అవినీతి, అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. ఎవరు పిలిచినా పలికే నేతగా పేరు తెచ్చుకున్న బాలినేని మళ్లీ విజయం సాధించి సిక్సర్ కొట్టనున్నారు.



గిద్దలూరు గెలుపు తథ్యం

వైఎస్సార్‌సీపీకి గిద్దలూరు కంచుకోట. 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో 80 వేల మెజార్టీతో రాష్ట్రంలో గిద్దలూరు నియోజకవర్గం సంచలనం సృష్టించింది. 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున గెలిచిన ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ ఫిరాయించి పార్టీకి నమ్మకద్రోహం చేశాడని నియోజకవర్గంలో అతనిపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ విడత ముత్తుముల బరిలో ఉన్నా అతన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. వైఎస్సార్ సీపీ నుంచి బరిలో ఉన్న కేపీ నాగార్జునరెడ్డి ఉన్నత విద్యావంతుడు, మృదుస్వభావి. వైఎస్సార్‌సీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరాయి. దీంతో కేపీ నాగార్జునరెడ్డి గెలుపు నల్లేరుపై నడకే.

మార్కాపురంలో ప్రభంజనమే

గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబు మార్కాపురం నుంచి బరిలో దిగుతున్నారు. గత ఎన్నికల్లో 80 వేల మెజారిటీ సాధించిన చరిత్ర ఆయనది. విద్యాదాతగా అన్నా రాంబాబు పేరుగడించారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు సేవ చేస్తున్నారు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. 13 క్రిమినల్ కేసులతో పాటు భూకబ్జాలు, అనేక ఆరోపణలు ఉండటంతో ఆయన 2014, 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యాడు. దీంతో అన్నా రాంబాబుకు మరోసారి భారీ మెజార్టీ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కనిగిరిలో కొత్త చరిత్ర

దద్దాల నారాయణ యాదవ్ వైఎస్సార్‌సీపీ కనిగిరి నుంచి చరిత్ర సృష్టించనున్నారు. సామాన్యుడికి టికెట్ కేటాయించి జగనన్న టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిపై పోటీకి దించారు. దద్దాలపై కనిగిరి ప్రజలకు ఎనలేని అభిమానం ఉంది. టీడీపీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి అధికారంలో ఉన్న సమయంలో పాల్పడిన కక్ష సాధింపు చర్యలను ప్రజలు మరిచిపోలేకపోతున్నారు. దీనికి తోడు టీడీపీ బీజేపీ కూటమిలో ఉండటంతో ముస్లింలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారు. నియోజకవర్గంలో సుమారు 22,500 ఓట్లు ఉన్న ముస్లింలు దద్దాల వైపే ఉన్నారు. దీంతో ఇక్కడ ఆయన విజయం తథ్యమంటున్నారు.

యర్రగొండపాలెం ఏకపక్షం

యర్రగొండపాలెం ఎప్పుడూ ఏకపక్షమే. 2014, 2019 ఎన్నికల్లో ఇక్కడ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. సొంత పార్టీ నేతల నుంచే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న టీడీపీ ఎరిక్షన్‌బాబు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఏమాత్రం పోటీ ఇచ్చే అవకాశం లేదు. లిడ్‌క్యాప్ చైర్మన్‌గా పనిచేసిన కాలంలో ఎరిక్షన్‌బాబుపై తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్నాయి. తాటిపర్తి చంద్రశేఖర్ కొత్త వ్యక్తే అయినప్పటికీ గత మూడు నెలలుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు చాలా దగ్గరయ్యారు. ఈ పరిస్థితుల్లో తాటిపర్తి భారీ మెజారిటీతో విజయం సాధించనున్నారు.

సలాం బాబా సాహెబ్

అంబరాన్ని తాకేలా అంబేడ్కర్ స్ఫూర్తి విగ్రహం

- ప్రపంచంలోనే ఎత్తయిన కాంస్య విగ్రహం.. అతి పెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా 'సామాజిక న్యాయ మహా శిల్పం' ప్రాంగణం
- బౌద్ధం, మయన్, ఈజిప్ట్ సంస్కృతుల సమ్మిళితంతో 'కాలచక్ర మహా మండపం'
- పునాదిలోతు వంద అడుగులు.. పీఠం 81 అడుగులు.. దానిపై 125 అడుగుల 'సామాజిక న్యాయ మహా శిల్పం'
- పలు దేశాల ఆహార పదార్థాలతోపాటు సంప్రదాయ వంటకాలు అందించేలా అతిపెద్ద ఫుడ్ కోర్టు
- చిన్నారులకు అంబేద్కరిజంపై అవగాహన కల్పించేలా చిల్డ్రన్ ప్లే ఏరియా




'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్వరాజ్ మైదాన్' ప్రాంగణం అడుగడుగునా అద్భుతమైన ఆవిష్కరణలతో సందర్శకులను ఆకట్టుకుంటోంది. అణగారిన వర్గాల ఆత్మగౌరవ సూర్యుడు అంబేడ్కర్ స్ఫూర్తి అంబరమంత ఎత్తున నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంతో రూపుదిద్దుకున్న సామాజిక న్యాయ మహా శిల్పం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. 18.81 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 206 అడుగుల ఎత్తయిన సామాజిక న్యాయ మహా శిల్పంతో పాటు ప్రతి నిర్మాణం ఒక్కో ప్రత్యేకతను సంతరించుకుంది. రూ.404.35 కోట్లతో చేపట్టిన నిర్మాణంలో ఎన్నో అద్భుత ఆవిష్కరణలు సందర్శకులకు గొప్ప అనుభూతిని పంచుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జాతికి అంకితమిచ్చిన ఈ సామాజిక మహా శిల్పం, అంబేడ్కర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ప్రపంచంలోనే అతి పెద్దవిగా రికార్డు సొంతం చేసుకున్నాయి. నాలుగేళ్లకు పైగా పట్టే ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధతో, ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏడాదిన్నరలోనే పూర్తి చేసినట్టు ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్(డీజెడ్‌ఎం) మహ్మద్ అబ్దుల్ రహీమ్ సాక్షికి తెలిపారు.

తుపాను... భూ కంపాలు తట్టుకునేలా 'మహా స్తూపం'

125 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మహా స్తూపం (కోర్ వాల్) తుపాను గాలులు, భూ కంపాల తీవ్రతను తట్టుకునేలా డిజైన్ చేశారు. భూ కంపాలతో పాటు 250 కిలోమీటర్ల వేగంతో వీచే తుపాను గాలుల తీవ్రతను తట్టుకునేలా దీన్ని నిర్మించారు. వంద అడుగుల లోతు పునాదితో పాటు 81 అడుగుల పీఠం, దానిపై 510 మెట్రిక్ టన్నుల బరువు, 125 అడుగుల ఎత్తుతో, విగ్రహాన్ని ఠీవిగా నిలబెట్టారు.

కాలచక్ర మహా మండపం

నీటి కొలను మధ్యలో కాలచక్ర మహా మండపం డిజైన్‌తో 81 అడుగుల ఎత్తు, 3,481 చదరపు అడుగుల వెడల్పుతో పీఠం నిర్మించారు. బౌద్ధం, మయన్, ఈజిప్ట్ నాగరికతలను సమ్మిళితం చేసి 50 డిగ్రీల వంపుతో ఇది ఉంటుంది. పింక్ శాండ్ స్టోన్ (ఇసుక రాయి)తో తాపడం చేయించారు. కలర్ స్టోన్ నిర్మాణం దక్షిణ భారతదేశంలో మరెక్కడా లేదు. పీఠం లోపల జీ+2 అంతస్తులను ఐసోసిలెస్, ట్రెపీజియం ఆకారంలో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి అంబేడ్కర్ విగ్రహం పాదాల వద్దకు వెళ్లేందుకు రెండు లిఫ్టులున్నాయి.



అంబేడ్కర్ చైత్య

అంబేడ్కర్ చైత్య (బౌద్ధంలో చైత్య అంటే పవిత్ర క్షేత్రం) పేరుతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఆ మహనీయుని జననం నుంచి మరణం వరకు అన్ని ప్రధాన ఘట్టాలు ఇందులో డిజిటల్ టెక్నాలజీతో ఆవిష్కరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని ఉపయోగించుకుని మనం ఏదైనా ప్రశ్న అడిగితే అంబేడ్కర్ బదులిచ్చినట్టు అనుభూతిని కలిగించేలా వీడియో సిస్టమ్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నారు.

'విహార' థియేటర్

గ్రౌండ్ ఫ్లోర్‌లో 75 మంది కూర్చొని సినిమా చూసేలా విహార థియేటర్‌ను నిర్మించారు. అంబేడ్కర్ జీవిత చరిత్ర తెలుసుకునేందుకు, విజ్ఞానం, భౌగోళిక, సంస్కృతి, చరిత్ర వంటి అనేక అంశాలకు సంబంధించిన సినిమాలు ప్రదర్శించనున్నారు. సినిమా టైమింగ్స్, టికెట్ ధర నిర్ణయించాల్సి ఉంది.

దక్షిణ భారత్‌తో అంబేడ్కర్ అనుబంధం

దక్షిణ భారత్‌తో అంబేడ్కర్ అనుబంధానికి సంబంధించిన ఘట్టాలతో మొదటి అంతస్తును తీర్చిదిద్దారు. దక్షిణ భారత దేశంలో అంబేడ్కర్ తిరిగిన ప్రదేశాలు, సభలు, సమావేశాలకు సంబంధించిన ఘట్టాలకు అద్దం పట్టేలా మ్యూజియం ఏర్పాటు చేశారు. ఒక భాగంలో ఉన్న స్టడీ రూమ్‌లో ఆయన కూర్చున్న మైనపు బొమ్మను పెట్టారు. మరొక భాగంలో 50 మంది విద్యార్థులు కూర్చొని అంబేడ్కర్ జీవిత చరిత్రపై స్టడీ చేసేందుకు ఇంటరాక్షన్ క్లాస్ రూమ్, మరో భాగంలో లైబ్రరీ ఉన్నాయి.

మరెన్నో ప్రత్యేకతలు

ఈ ప్రాంగణంలో ధ్యాన మందిరం, కుడ్య చిత్రాలు, అతి పెద్ద మల్టీపర్పస్ కన్వెన్షన్ సెంటర్, చిల్డ్రన్ ప్లే ఏరియా, యువత కోసం మల్టీ ప్లే విభాగాలు, అవుట్‌డోర్ జిమ్, రెండు క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్(ఎరీనా), అతి పెద్ద ఫుడ్ కోర్టులను తీర్చిదిద్దారు. భూమిపై రెండు నెమలి (పీకాక్) ఆకారంలో తీర్చిదిద్దిన పచ్చదనం, ఆగ్రాలోని మొఘల్ గార్డెన్ తరహాలో తీర్చిదిద్దిన పూలవనం, సాహిత్య, కళారూపాల ప్రదర్శనకు యాంఫీ థియేటర్, కిలోమీటరున్నర మేర కాలిబాట.

సందర్శన వేళలు: ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు.
ఎంట్రీ ఫీజు: రూ.5

యిర్రింకి ఉమా మహేశ్వరరావు, సాక్షి, అమరావతి



దేశంలో ఎవరూ ప్రవేశ పెట్టని పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ ఫోటోలను ఎవరెస్ట్ శిఖరంపై ప్రదర్శిస్తున్న గుల్లమర్సు సురేష్‌బాబు.

ఎవరెస్టుపై నవరత్న కీర్తి



-ఎస్.పి.యూసఫ్, సాక్షి, మచిలీపట్నం

వైఎస్ జగన్ పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నవరత్న పథకాల కీర్తి ఇప్పుడు ఎవరెస్టుపై రెపరెపలాడుతోంది. కర్నూలు జిల్లా గోనెగండ్లకు చెందిన గుల్లమర్సు సురేష్‌బాబు ఎవరెస్టు బేస్ నుంచి ఒక్కో శిఖరాన్ని అధిరోహిస్తూ.. ఒక్కో పర్వతంపై ఒక్కో పథకం ఫ్లెక్సీల్ని ఎగురవేసి సీఎం జగన్ ఖ్యాతిని చాటిచెప్పాడు. వాస్తవాన్ని ఖండాంతరాలకు తెలియజేయాలనుకున్న అతని వజ్ర సంకల్పాన్ని సీఎం జగన్ గతంలో ట్వీట్ ద్వారా అభినందించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. మా తండ్రి హమాలీ. నేను ఇంటర్‌లో ఉండగా ప్రభుత్వం పర్వతారోహణకు ఆసక్తి ఉన్న వారి పేర్లను కోరింది. ప్రిన్సిపల్ ప్రోత్సాహంతో దరఖాస్తు చేశా. అంతకుముందు అరికెర హాస్టల్‌లో చదువుకునే రోజుల్లో సీతాఫలం, తేనె కోసం అక్కడున్న 200–300 మీటర్ల ఎత్తయిన కొండలు అవలీలగా ఎక్కేవాడిని. ప్రిన్సిపల్ పేర్ల జాబితా పంపాక.. ప్రభుత్వం ఎంపిక చేసి, విజయవాడలో శిక్షణ ఇచ్చింది. అందులో ప్రతిభ చూపిన 35 మందిని ఎంపిక చేసి, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ కొండలపై మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతల్లో 35 రోజులు శిక్షణ ఇచ్చింది. ఆ తర్వాత పర్వతారోహణను నా హాబీగా మార్చుకున్నా. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నవరత్న పథకాలు నన్ను అమితంగా ఆకర్షించాయి. ఆయన ప్రవేశపెట్టిన వలంటీర్లు, సచివాలయ వ్యవస్థలు అద్భుతం. మా మామ అనారోగ్యంగా ఉంటే రూ.1.50 లక్షల ఖరీదైన వైద్యం ప్రైవేటు ఆసుపత్రిలో ఉచితంగా చేశారు. అందుకే నవరత్న పథకాల కీర్తిని చాటిచెప్పాలని భావించా. ఎవరెస్టు బేస్ నుంచి ఒక్కో శిఖరంపై ఒక్కో పథకం ఫ్లెక్సీని ప్రదర్శించారు. ప్రదర్శన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2023 మే 27న నన్ను ఉద్దేశించి 'నీ అంకిత భావం స్ఫూర్తిదాయకం' అని ట్వీట్ చేశారు. అదే సంవత్సరం జూన్ 1న కర్నూలు జిల్లా పత్తికొండకు వచ్చినప్పుడు సీఎం జగన్‌ను కలవగా అభినందించారు. మరింత ముందుకు సాగాలని వెన్నుతట్టారు. పర్వతారోహణకు సుమారు రూ.35 లక్షలు ఖర్చవుతుంది. నా ఆర్థిక పరిస్థితి తెలిసిన దాతలు, సిల్వర్ జూబ్లీ కళాశాల పూర్వ విద్యార్థులు, మిత్రులు సహకారం అందించారు. ఐఏఎస్ అధికారి సత్యనారాయణ కూడా సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థి కావడంతో చేయూత లభించింది. ఇప్పుడు నా వయసు 24 ఏళ్లు. ఐదేళ్లలోనే దేశంలోని 25 శిఖరాలు అధిరోహించిన తొలి దక్షిణ భారతీయుడిగా పేరుపొందడం గర్వకారణం. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించా. పర్వతాలు అధిరోహించేటప్పుడు ఐదు సార్లు చావు అంచుదాకా వెళ్లి వచ్చా. 2019 మే 23న మౌంట్ లోత్సే ఎక్కుతూ చాలా ఇబ్బంది పడ్డా.



ఒక్క ప్రాంతమే అభివృద్ధి కావాలన్నది పెత్తందారుల పంతం
అన్ని ప్రాంతాల సమానాభివృద్ధే జననేత లక్ష్యం

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు సంబంధించి ఇప్పటికే ఉన్న భూమి వివరాలతో ఒక టైటిల్ రిజిస్టర్ మీ గ్రామానికి లేదా పట్టణానికి వస్తుంది. ఆ రిజిస్టర్‌లోని రికార్డులకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తుంది. ఒకవేళ మీకు నష్టం కలిగితే ప్రభుత్వమే పూర్తి నష్ట పరిహారం చెల్లిస్తుంది. మీకు అధికారుల ద్వారా జరిగిన మార్పుల్లో అభ్యంతరాలుంటే కోర్టుల్లో సవాల్ చేయొచ్చు. వారసత్వంగా సంక్రమించే ఆస్తులను టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ద్వారా మీ పేరు మీద బదిలీ చేసుకోవచ్చు. వారసత్వం విషయంలో వివాదాలు ఉంటే కోర్టుకు వెళ్లాలి. కోర్టు తీర్పు ఆధారంగా రిజిస్టర్లో మీ పేర్లను నమోదు చేస్తారు.

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



అవినీతి, లంచాలకు తావులేకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగన్ మామయ్య ప్రభుత్వమే రావాలి. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సాయంతోనే నేను, నా బ్రదర్ డిగ్రీ పూర్తి చేశాం. మాలాంటి విద్యార్థులకు అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ఎంత గానో ఉపయోగపడుతున్నాయి. ప్రతి పేద కుటుంబానికి కనిపించే దేవుడు సీఎం జగన్. ప్రతి కుటుంబానికి కనీసం రెండు మూడు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతోంది. జగన్ మామయ్యను మళ్లీ గెలిపించాల్సిందిగా చేతులెత్తి వేడుకుంటున్నా.

– నీలాపు ధీరజ్ సూర్యకుమార్ రెడ్డి, విద్యార్థి, పాత గైగోలుపాడు, కాకినాడ


విశ్వసనీయత.. మోసం... దేనికి ఓటు?

పింఛను... 4వేలిచ్చెయ్...
అర్హత వయసు... 50కి తగ్గించేయ్...
ఏప్రిల్ నుంచే అమలు చేసెయ్...
ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికీ ఇచ్చేయ్...
.. ఇవీ చంద్రబాబు నాయుడు పింఛన్లపై అవలీలగా ఇచ్చేసిన హామీలు. ఎందుకిచ్చాడంటే.. హామీల అమలు ఆయన చరిత్రలో లేదు. మోసం ఆయన రక్తంలో ఉంది. పైగా ఈసారి ఎలానూ గెలవడు. అబద్ధం ఆడితే తప్పేముంది.. మరింత దిగజారడం తప్ప. ఎన్నికలవగానే మేనిఫెస్టోని చింపేసే చంద్రబాబునాయుడు హామీలు నమ్మితే అవ్వాతాతలు నట్టేట మునిగినట్టే.

మరోవైపు
విశ్వసనీయతే ప్రామాణికంగా, మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లుగా భావిస్తూ హామీలను అమలు చేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై అవ్వాతాతలు అపార నమ్మకముంచారు. గత ఐదేళ్ల పాలనలో పింఛన్ల అంశంలో జగన్‌మోహన్ రెడ్డి చిత్తశుద్ధిని కళ్లారా చూశారు. మాట ఇచ్చాడంటే చేసి తీరుతాడనే విశ్వాసాన్ని చూరగొన్నారు. ప్రతి నెలా ఠంచనుగా ఒకటో తారీఖున, ఇంటి ముంగిటకే వలంటీరు ద్వారా పింఛను అందుకున్నారు. 58 నెలల పాటు నిరాటంకంగా సాగిన ఈ క్రతువుకు ఎన్నికల కోడ్ పేరిట ఆటంకాలు సృష్టించిన ఎల్లో బ్యాచ్ ఆగడాలను చవిచూశారు. హామీలు అమలు చెయ్యని బాబు గత చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. ఆయనకు అధికారమిస్తే భవిష్యత్తు ఏమిటో కూడా ఊహించుకుని భయపడుతున్నారు.

అందుకే..
నాలుగు వేలా.. మూడు వేలా అన్నది పింఛనుదారులు చూడడం లేదు.
జగన్ చెప్పింది చేస్తాడు. బాబు నిలువునా ముంచేస్తాడు.
ఈ రెండింటి మధ్యే చర్చ నడుస్తోంది.
విశ్వసనీయతదే గెలుపని చరిత్ర చెబుతున్న సత్యం.

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ కనీస అర్హత వయస్సు తగ్గింపు కారణంగా కలిగిన ప్రయోజనం..



బాబు రూ.4000 పింఛన్‌పై అవ్వాతాతల అనుమానాలు

- ఎన్నికల ముందు ఇచ్చే హామీలు బాబు ఎప్పుడూ అమలు చేయలేదు
- గత 58 నెలలుగా రాష్ట్రంలో అవ్వాతాతలకు స్వర్ణయుగమే
- అధికారంలో ఉన్నప్పుడు నెలకు కనీసం రూ.1000 కూడా పింఛను ఇవ్వని బాబు
- 2014-19 మధ్య ఒక్కొక్కరికి ఇచ్చిన పింఛను మొత్తం రూ.58 వేలే
- అంటే సరాసరి నెలకు రూ. 966
- జగన్ ప్రభుత్వంలో 58 నెలల్లో ఒక్కొక్కరికి ఇచ్చిన పింఛను మొత్తం 1.59 లక్షలు
- అంటే సరాసరి నెలకు రూ. 2,750
- ప్రస్తుతం ప్రతి నెలా రూ.3,000
- జన్మభూమి కమిటీలు పెట్టిన కష్టాలు ఇప్పటికీ మరచిపోని పెన్షన్ లబ్ధిదారులు
- అప్పట్లో ప్రతి నెలా పెన్షన్ డబ్బులు తీసుకోడానికి రోజుల తరబడి నిరీక్షణ
- జగన్ సర్కార్‌లో వలంటీర్లు ఠంచన్‌గా ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కొత్తగా రూ.10 వేల చొప్పున పింఛను మంజూరు
- గత 55 నెలల్లో అదనంగా 29.51 లక్షల మందికి పెన్షన్లు
- ఇంటికి ఒకే పెన్షన్ ఆదేశాలిచ్చింది చంద్రబాబు ప్రభుత్వ



సాక్షి, అమరావతి

డబ్బులు ఇస్తే కచ్చితంగా తిరిగి ఇవ్వడని తెలిసిన వ్యక్తికి ఎవరైనా అప్పు ఇస్తారా!. అలాగే, ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడం అలవాటే లేని చంద్రబాబు నాయుడును ఇంకోసారి ఎందుకు నమ్ముతారు? అందుకే నిన్ను నమ్మం బాబూ అంటూ అవ్వాతాతలు నిశ్చయించేసుకున్నారు.

- చంద్రబాబు 2014 ఎన్నికల ముందు 600కి పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయని వైనాన్ని కళ్లారా చూసి కూడా ఇప్పుడు ఓట్ల కోసం రూ.4000 పింఛనుగా ఇస్తామంటే అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు, వివిధ రకాల చేతి వృత్తిదారులు నమ్మం బాబోయ్ అంటున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రతి నెలా పింఛను డబ్బుల కోసం జన్మభూమి కమిటీలు తమ చుట్టూ తిప్పించుకున్నాయి.
- జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక.. ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్లు ఠంచన్‌గా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను డబ్బులు అందించారు. చంద్రబాబు, ఆయన మనుషులు అడ్డుకోనంత వరకు అవ్వాతాతలందరూ ప్రతి నెలా ఇంటి వద్దనే పింఛను డబ్బులు తీసుకున్నారు.



దివ్యాంగులకు..

- చంద్రబాబు ప్రభుత్వంలో ఒక్కో లబ్ధిదారుడికి ఐదేళ్లలో కేవలం రూ.58,500 పింఛను రూపంలో అందింది. అంటే సరాసరి నెలకు దక్కింది రూ.975.
- జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక గత ఐదేళ్లలో ఒక్కో దివ్యాంగ లబ్ధిదారునికి రూ.1,94,000 పింఛనుగా అందజేసింది. అంటే నెలకు రూ.3,344లు. అంటే అప్పటి చంద్రబాబు ప్రభుత్వంతో పోల్చితే జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల కాలంలో ఏకంగా మూడు రెట్లు అదనంగా రూ.1.35 లక్షల లబ్ధి చేకూరింది.




ఇప్పుడు అర్హులందరికీ.. బాబప్పుడు అరకొరే

- జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సంతృప్త స్థాయిలో (అంటే ఎంత మంది అర్హులు ఉంటే అంతమందికీ) పింఛన్ల మంజూరు చేసే విధానం తీసుకొచ్చారు. పింఛను మంజూరులో వివక్ష, లంచాలు, పైరవీలకు తావే లేదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి వద్దకు వలంటీరే వచ్చి దరఖాస్తు తీసుకోవడంతో పాటు ప్రక్రియ పూర్తి కాగానే మంజూరు పత్రాన్ని కూడా ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నారు.
- చంద్రబాబు హయాంలో ఎవరైనా చనిపోతేనే కొత్తవారికి పింఛను మంజూరయ్యేది. పింఛన్ల మంజూరు సహా అన్నింటా జన్మభూమి కమిటీదే పెత్తనం. జన్మభూమి కమిటీలు కేవలం తమ వర్గం, తమ పార్టీ, తమకు లంచాలు ఇచ్చే వారికే పెన్షన్లు మంజూరు చేసేవి. వాటికి సైతం జన్మ భూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. రాష్ట్రంలో ప్రతి పెన్షన్‌దారు జన్మ భూమి కమిటీ పేరును ఇప్పటికీ గుర్తు తెచ్చుకుని గజగజ వణికిపోతున్నారు.



- చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో సగటున నెలనెలా రూ.400 కోట్లు లబ్ధిదారులకు అందజేస్తే ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నెలనెలా రూ.1,968 కోట్లు అందజేస్తోంది.
- 2019 అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు చంద్రబాబు ప్రభుత్వం కేవలం 39 లక్షల మంది లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు ఇస్తే.. ప్రస్తుతం 65.49 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు.
- చంద్రబాబు ప్రభుత్వంలో పింఛను కోసం ఏడాదికో, రెండేళ్లకో మొక్కుబడిగా నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలి. ఆ దరఖాస్తులు మండలాఫీసుల పాత ఫైళ్ల గదుల్లో కుప్పలు తెప్పలుగా పడేసి ఉండేవి. అప్పటికే పెన్షన్లు తీసుకుంటున్న వారు మరణించిన సందర్భాల్లోనే కొత్త వారికి మంజూరు చేసే దౌర్భాగ్య పరిస్థితులు నాడుండేవి. తమ దరఖాస్తు ఏమైందని ఏళ్ల తరబడి జన్మభూమి కమిటీ సభ్యుల ఇళ్ల చుట్టూ తిరిగినా జవాబు చెప్పే వారే ఉండేవారు కాదు. అప్పుడప్పుడూ ఊళ్లోకి వచ్చే ఎమ్మెల్యేని అడిగినా దిక్కూమొక్కు ఉండని పరిస్థితి.
- జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మొదటి నుంచీ (58 నెలల్లో) సంతృప్త స్థాయిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఇంటికీ వలంటీరు వెళ్లి దరఖాస్తు తీసుకొని, సచివాలయంలో అందజేసి, మంజూరు కాగానే తిరిగి లబ్ధిదారుడి ఇంటికే వచ్చి మంజూరు పత్రం అందజేసి వెళ్తున్నారు. ఎక్కడన్నా ఏదైనా కారణంతో అర్హత ఉండీ పెన్షన్ మంజూరు కాని పరిస్థితి ఉంటే.. ప్రతి ఆరు నెలల కొకసారి ప్రత్యేక డ్రైవ్ విధానంలో అర్హులకు పెన్షన్లు మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.
- 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో 43.11 లక్షల పెన్షను లబ్ధిదారులు ఉండే వారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 3 నెలల తరువాత కొత్తగా జన్మభూమి కమిటీలను ప్రవేశపెట్టి పింఛన్ల ఏరివేత పేరుతో ఒకేసారి 4 లక్షల పెన్షన్లకు కోత పెట్టారు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు కూడా రాష్ట్రంలో కేవలం 39 లక్షల మంది లబ్ధిదారులు మాత్రమే ప్రతి నెలా పెన్షన్ డబ్బులు తీసుకుంటుండేవారు. ఇప్పుడు.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 29,51,760 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింది.





అప్పుడూ, ఇప్పుడూ పెన్షన్ల స్వరూపం...


అంశం	2019 ఎన్నికలకు ఆరు నెలల ముందు పరిస్థితి..	ప్రస్తుత పరిస్థితి..
నెలనెలా ఇచ్చే పెన్షన్ మొత్తం	రూ.1000 (2019 ఎన్నికలకు రెండు నెలల ముందు వరకూ)	రూ. 3000
నెలనెలా పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులు	39 లక్షల మంది	65.49 లక్షల మంది
లబ్ధిదారులకు పంపిణీ చేసిన మొత్తం	(నెలకు)సరాసరి రూ. 400 కోట్లు	రూ. 1968 కోట్లు (నెలకు)
పెన్షన్లకు ఖర్చు చేసిన మొత్తం	రూ. 27,687 కోట్లు(టీడీపీ ఐదేళ్ల కాలంలో)	రూ. 93,532 కోట్లు

(జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం58 నెలల కాలంలో)



అప్పుడు దక్కింది రూ.966

- 2014–19 మధ్య వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్ కేటగిరీలో ఒక్కో లబ్ధిదారుడు ఐదేళ్ల కాలంలో మొత్తం రూ.58,000 మేర పింఛను డబ్బులు పొందారు. అంటే ఐదేళ్ల కాలంలో సరాసరి ప్రతి నెలా ఒక్కో లబ్ధిదారునికి పింఛను రూపంగా దక్కింది కేవలం రూ.966 మాత్రమే.
- జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కో లబ్ధిదారుడు గత 58 నెలల కాలంలో రూ.1,59,500 మొత్తం అందుకున్నాడు. అంటే సరాసరి ఒక్కో లబ్ధదారుడికి రూ.2,750 చొప్పున చేరింది. ఇప్పుడూ, ప్రతి నెలా రూ.3000 చొప్పున పింఛను పంపిణీ చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వంతో పోల్చితే జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల కాలంలో ఒక్కో లబ్ధిదారునికి రెండు రెట్లు అదనంగా అంటే.. రూ.1.01 లక్షల లబ్ధి చేకూరింది.



ఇంటికొక పెన్షన్ బాబు తెచ్చిన నిబంధనే

2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే పెన్షన్ పొందేందుకు అర్హులంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు 2014 సెప్టెంబరు 18న (అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కూడా పూర్తవలేదు) సెర్ప్ కార్యాలయం సర్క్యులర్ జారీ చేసింది. దాని ప్రకారం 80 శాతానికి పైగా తీవ్రస్థాయి అంగవైకల్యం ఉండే వారికి మాత్రమే రెండో పెన్షన్ మంజూరు అయ్యేది. జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగుల కేటగిరీలో పెన్షన్లు పొందే అందరికీ, రెండో పెన్షన్ మంజూరుకు వీలు కల్పించింది. కొత్తగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూడా రెండో పెన్షన్ మంజూరుకు వీలు కల్పించారు. ఈ వెసులుబాటుతో రాష్ట్రంలో 3,53,645 మంది ఒకే ఇంట్లో రెండో పెన్షన్ పొందుతున్నారు. ఒక లబ్ధిదారుడు వరుసగా మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోని పక్షంలో ఆ పెన్షన్‌ను తాత్కాలికంగా రద్దు చేసే నిబంధనను చంద్రబాబు ప్రభుత్వమే ప్రవేశపెట్టింది.



మంచి జరిగితేనే ఓటెయ్యమనే నాయకుడు ఈ వైపు
ముంచిన చరిత్ర తప్ప మరేమీ లేని వంచకుడు ఆ వైపు

నాడు- నేడు పెన్షన్ల మంజూరు, పంపిణీ తీరు..

అంశం	టీడీపీ ప్రభుత్వంలో	జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో
వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సు	కనీసం 65 ఏళ్లు	కనీసం 60 ఏళ్లు
మంజూరు చేసే విధానం	జన్మభూమి కమిటీల సభ్యుల అవినీతి, పక్షపాతం, వివక్ష	అవినీతికి అవకాశమే లేకుండా సంతృప్త స్థాయిలో అర్హులందరికీ
వ్యవసాయ భూమి అర్హత	మాగాణి రెండున్నర ఎకరాల లోపు, మెట్ట 5 ఎకరాల లోపు	మాగాణి, మెట్ట కలిపి పది ఎకరాల లోపు
కుటుంబ ఆదాయం అర్హత	గ్రామాల్లో రూ. 5 వేల లోపు, పట్టణాల్లో రూ.ఆరు వేల లోపు	గ్రామాల్లో రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు

VI సాక్షి

గురువారం
మే, 9

జైత్రయాత్ర 2024

విశ్వసనీయతకి మరో పేరు జగన్



కేవలం అధికారం కోసమే ఇచ్చే హామీల కంటే, మన బడ్జెట్ కొలమానంగా చూసుకుని అమలు చెయ్యగలిగే హామీలు మాత్రమే ఇచ్చిన దార్శనికుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా, ప్రజలకు అవసరమైన అదనపు పథకాలనూ అమలు చేసిన గొప్ప నేత జగన్. పేదల కష్టసుఖాలు పంచుకునే కుటుంబ పెద్దగా వారి గుండెల్లో చిరస్థాయిగా ఉంటారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా జగనన్న ప్రభుత్వానికి ఢోకాలేదు. జగన్ పక్షాన మేమంతా సిద్ధం.

- మాతంగి రత్నకుమార్, చినపులివర్రు, వేమూరు, బాపట్ల జిల్లా

దేశానికి ఆదర్శం ఏపీ



మన రాష్ట్రంలో గత ఐదేళ్లలో విద్య, వైద్య రంగాల్లో జరిగిన అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై సామాన్య ప్రజలు, ఉద్యోగులు, మధ్యతరగతి, ఉన్నత వర్గాల్లో ఓ నమ్మకం ఉంది. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏవీ అమలుకు నోచుకోలేదు. రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం ఊసేలేదు. ఇప్పుడు అంతకు మించిన హామీలు గుప్పిస్తున్నారు. ప్రజల నమ్మకం జగన్.

- పిడపర్తి పేరిరెడ్డి, హెచ్‌ఎం, ఇంకొల్లు, బాపట్ల జిల్లా

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో పొరపాట్లను అప్పిలేట్ అథారిటీ పరిష్కరిస్తుంది. అక్కడ న్యాయం జరగకుంటే హైకోర్టులోని ప్రత్యేక బెంచ్‌ని ఆశ్రయించవచ్చు. ఆ బెంచ్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చు. కోర్టు ఇచ్చిన తుది తీర్పునే అప్పిలేట్ అథారిటీ అమలు చేస్తుంది. దీనిని మార్చే అధికారం మళ్లీ కోర్టుకే ఉంటుంది.

పద్నాలుగేళ్ల నగుబాటు..
ఐదేళ్ల వెలుగుబాట..!

వేసిన దారంట నడవడం సులువే.. కొత్తదారులను అన్వేషించడంలోనే గొప్పదనముందని గురజాడ విరచిత 'కన్యాశుల్కం' నాటకాన్ని సమీక్షిస్తూ శ్రీశ్రీ ప్రశంసిస్తారు.. అలాంటి కొత్త అన్వేషణలు చేసిన నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీల చరిత్రగతినే సామాజిక కోణంలో విప్లవాత్మకంగా తిరగరాశారు. రాష్ట్ర ఉజ్వలభవితకు సంక్షేమం అనే రంగవల్లులతో అన్ని వర్గాల ఇళ్ల ముంగిళ్లనూ వర్ణరంజితం చేశారు.. మాటలు చెప్పడం వేరు.. చేతల్లోకి తీసుకురావడం వేరు.. నిరాకారాన్ని సాకారం చేయడమే అద్భుతం..

అపూర్వం...అలాంటి అద్భుతాలను జగన్ ప్రభుత్వం కేవలం అయిదంటే అయిదేళ్లలోనే చేసి చూపింది...అందరి మనసులనూ గెలుచుకుంది...

ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా? ...బీసీల తోకలు కత్తిరిస్తా... అంటూ దూషణలు చేసి, వర్గవైషమ్యాలకు తెరతీసిన చంద్రబాబు నాయుడు ఈ కాలపు రాజకీయాలకే ఓ వర్ణదురహంకార ప్రతీక... పెద్దోళ్ల పక్కన పేదలుంటే సామాజిక అసమతుల్యత (డెమోగ్రాఫిక్ ఇన్‌బ్యాలెన్స్) ఏర్పడుతుందన్న నీచపు ఆలోచనాధోరణికి ఓ విషబీజంగా ఆంధ్రావనికే తలవంపు...

ఈ దురాలోచనలకు భిన్నంగా... బీసీలంటే వెనుకబడిన కులాలు కాదు.. దేశానికే వెన్నెముకలు..అంటూ వారిని ఉన్నతస్థాయికి తెచ్చే తపనతో వారికి రాజకీయ, ఆర్థిక, సామాజికంగా 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేసిన సంస్కరణశీలి అయిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంబేడ్కర్, గాంధీజీ వంటి మహాత్ములు కోరుకున్న ఆదర్శవాదానికి అచ్చమైన పోలిక. ఈ పోలికను బట్టి ఇద్దరిలో ఎవరు విలనో, ఎవరు హీరోనో నవ్యాంధ్ర ఇప్పటికే గ్రహించింది...గమనించింది..తన పథాన్నీ జగన్ ఆలోచనల దిశగా నిర్దేశించుకుంటోంది...

–సాక్షి, అమరావతి

అయిదేళ్ల సాయం అనంతం... పద్నాలుగేళ్ల మోసం ఆసాంతం..	బీసీలకు జగన్	ఎస్సీలకు జగన్	ఎస్టీలకు జగన్ సాయం	మైనార్టీలకు జగన్ సాయం
	రూ.1.28 లక్షల కోట్ల సాయం	రూ.68,881 కోట్ల లబ్ధి..	రూ.19,352.64 కోట్లు	రూ.21,158.57 కోట్లు
	రూ.20 వేల కోట్లయినా ఇవ్వని బాబు...	బాబు ఇచ్చింది రూ.24 వేల కోట్లే...	బాబు విదిల్చింది రూ.12,450 కోట్లే...	బాబు పాలనలో కేవలం రూ.2,665 కోట్లే

ఈ ప్రభుత్వంలోనే గిరిజనులకు ప్రత్యేకంగా 2 జిల్లాల ఏర్పాటు

ఈ ఐదేళ్ల ప్రగతికి -ఆ పద్నాలుగేళ్ల దగాకు కొండంత తేడా..



ఉన్నతాసనంపై బీసీలు....

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలందరికీ అన్ని అవకాశాలనూ కట్టబెట్టి... తమకు దక్కిన అవకాశాలతో ఈ వర్గాలు తలెత్తుకుని తిరిగే గొప్ప వరాన్ని జగన్ ఇచ్చారు...బీసీ వర్గాలకు ఏటా రూ.15 వేల కోట్ల చొప్పున అయిదేళ్లలో రూ.75 వేల కోట్లను ఇస్తామని బాసలు చేసి, చెప్పినదానికి మించి డీబీటీ (ప్రత్యక్ష నగదు బదిలీ), నాన్ డీబీటీ (పరోక్షంగా సాయం) కింద 1.80 లక్షల కోట్లను అందించి సంస్కరణాంధ్రకు తెరతీసి విశ్వసనీయతకు పర్యాయపదమైన నాయకుడు సీఎం జగన్. ఇది పద్నాలుగేళ్ల బాబు వంచనకు- అయిదేళ్లలో జగన్‌పై జనం పెంచుకున్న నమ్మకానికి మధ్య జరిగే పోరాటం.. బీసీలకు మాత్రమే కాదు... సమాజంలో ఎస్సీ, ఎస్టీలకు ఈ అయిదేళ్లలో దక్కిన అన్ని ప్రయోజనాలూ వారిని ఉన్నత దశకు తీసుకెళ్లాయి...ఇంకా తీసుకెళ్తూనే ఉన్నాయి...ఇదొక నిరంతర సంక్షేమ ప్రవాహం... ఈ మూడు వర్గాల్లో ఎవరెవరికి ఎంతెంత లబ్ధి చేకూరిందో ఈ గణాంకాలే సూటిగా, స్పష్టంగా చెబుతాయి...

2019 జూన్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు బీసీలకు నేరుగా డీబీటీ ద్వారా అందించిన నవరత్నాల లబ్ధి ఇలా.. (రూ.కోట్లలో)

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న అమ్మ ఒడి	19,67,749	11,817.39
జగనన్న వసతి దీవెన	12,19,431	2,023.48
జగనన్న విద్యా దీవెన	14,40,209	5,671.02
జగనన్న విదేశీ విద్యా దీవెన	94	10.80
వైఎస్సార్ రైతుభరోసా	25,66,658	15,516.81
వైఎస్సార్ సున్నా వడ్డీ		
పంట రుణాలు (రైతులు)	38,87,380	826.84
వైఎస్సార్ ఉచిత పంటలబీమా	20,77,891	3,137.10
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	13,33,316	1,112.26
మత్స్యకార భరోసా	2,35,876	522.18
వైఎస్సార్ సున్నా		
వడ్డీ (ఎస్‌హెచ్‌జీ)	61,31,191	2,614.49
వైఎస్సార్ పెన్షన్ కానుక	30,50,731	42,548.34
వైఎస్సార్ చేయూత	16,58,550	11,816.29
వైఎస్సార్ ఆసరా	38,34,743	12,211.69
వైఎస్సార్ బీమా	48,579	802.80
వైఎస్సార్ నేతన్న నేస్తం	71,980	882.94
జగనన్న చేదోడు (రజక,		
టైలర్, నాయీబ్రాహ్మణ)	2,52,553	937.98
వైఎస్సార్ లా నేస్తం	2,255	16.40
వైఎస్సార్ వాహన మిత్ర	1,30,864	598.63
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	12,70,530	750.53
ఎంఎస్ఎంఈ రీస్టార్ట్	3,293	285.85
అగ్రిగోల్డ్	5,10,536	444.54
తెల్ల రేషన్‌కార్డుదారులకు		
ప్రత్యేక కోవిడ్ సాయం	69,44,445	694.44
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	21,74,508	6,665.50
వైఎస్సార్ కళ్యాణమస్తు	30,033	162.48
ఇళ్ల లబ్ధిదారులకు		
నేరుగా చెల్లింపు	10,35,360	5,972.50
జగనన్న తోడు (వడ్డీ)	8,32,411	35.93
మొత్తం	**4,27,11,166**	**1,28,079.21**

నగదేతర బదిలీ పథకాల ద్వారా సాయం ఇలా..

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న తోడు	8,77,550	1,528.63
జగనన్న గోరుముద్ద	19,24,829	3,005.21
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	15,68,638	4,346.59
జగనన్న విద్యా కానుక	20,93,009	1,538.37
ఇంటి స్థలాల సేకరణ		
చదును వ్యయం	16,70,286	41,757.15
వైఎస్సార్ కంటి వెలుగు	40,45,467	54.69
8వ తరగతి పిల్లలకు		
బైజూస్‌తో ట్యాబ్‌లు	4,75,636	653.53
మొత్తం	1,26,55,415	52,884.18
నగదు, నగదేతర మొత్తం	**5,53,66,581**	**1,80,963.38**



ఎస్సీలకు ఊతకర్రగా ....

నవరత్నాల పథకాల ద్వారా ఎస్సీ వర్గాలకు గతంలో ఏ ప్రభుత్వం అందించనంత ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన అయిదేళ్ల పాలనలో అందించారు. మేనిఫెస్టోలో చెప్పిన దానికి మించి ఎస్సీలకు ఐదేళ్లలో రూ.68,881 కోట్ల సాయం అందించారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ ఉప ప్రణాళికలకు ఏటా కోతలే తప్ప అమలు అరకొరగానే సాగింది. ఐదేళ్ల బాబు పాలనలో ఎస్సీల కోసం రూ.24 వేల కోట్లను మాత్రమే వ్యయం చేశారు. జగన్ హయాంలో బాబు కంటే మూడింతలు ఎక్కువగా ఎస్సీ వర్గాల సంక్షేమానికి వ్యయం చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు.

2019 జూన్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఎస్సీలకు నేరుగా డీబీటీ ద్వారా అందించిన నవరత్నాల లబ్ధి ఇలా.. (రూ.కోట్లలో)

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న అమ్మ ఒడి	8,84,131	5,335.70
జగనన్న వసతి దీవెన	5,06,390	834.96
జగనన్న విద్యా దీవెన	5,93,926	2,409.76
జగనన్న విదేశీ విద్యా దీవెన	38	5.43
వైఎస్సార్ రైతు భరోసా	5,63,700	3,559.08
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు	4,76,494	98.13
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	2,60,345	393.06
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	2,81,115	228.33
మత్స్యకార భరోసా	3,624	6.10
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ)	18,45,293	817.61
వైఎస్సార్ పెన్షన్ కానుక	12,17,820	15,504.05
వైఎస్సార్ చేయూత	6,39,159	4,551.79
వైఎస్సార్ ఆసరా	16,88,523	5,146.20
వైఎస్సార్ బీమా	24,390	449.40
వైఎస్సార్ నేతన్న నేస్తం	852	10.61
జగనన్న చేదోడు	27,176	101.77
వైఎస్సార్ లా నేస్తం	1,213	8.85
వైఎస్సార్ వాహన మిత్ర	67,513	310.28
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	4,35,843	251.12
ఎంఎస్ఎంఈ రీస్టార్ట్	6,256	346.79
అగ్రిగోల్డ్	1,65,464	144.07
తెల్లరేషన్ కార్డుదారులకు		
కోవిడ్ సాయం	26,17,335	261.73
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	6,95,541	2,063.03
వైఎస్సార్ కల్యాణమస్తు	17,153	173.85
ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా చెల్లింపు	4,13,557	2,385.61
జగనన్న తోడు (వడ్డీ)	3,39,688	14.81
నేరుగా నగదు బదిలీ మొత్తం	**1,37,72,539**	**45,412.12**

నాన్ డీబీటీ ద్వారా సాయం ఇలా..

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న తోడు	3,58,108	585.69
జగనన్న గోరుముద్ద	10,24,065	1,508.49
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	7,50,271	2,078.95
జగనన్న విద్యా కానుక	9,40,412	702.80
ఇంటి స్థలాల సేకరణ,, చదును వ్యయం	6,36,732	15,918.30
వైఎస్సార్ కంటి వెలుగు	15,40,193	20.01
8వ తరగతి పిల్లలకు బైజూస్‌తో ట్యాబ్‌లు	2,12,551	292.72
ఎస్సీలకు ఉచిత విద్యుత్ 2024 జనవరి వరకు	15,29,017	2,361.95
మొత్తం	69,91,349	23,468.91
నగదు, నగదేతర మొత్తం	**2,07,63,888**	**68,881.04**



గిరిపుత్రులకు శిఖర సమాన సాయం..

నవరత్నాల పథకాల ద్వారా గిరిజనులకు గతంలో ఏ ప్రభుత్వం చేయనంత భారీ ఆర్థిక సాయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో చేసి చూపించారు. ఎస్టీ వర్గాలకు మేనిఫెస్టోలో చెప్పిన దానికి మించి ఐదేళ్లలో రూ.19,352.64 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. చంద్రబాబు పాలనలో ఎస్టీల కోసం కేవలం రూ.12,450 కోట్లనే వ్యయం చేశారు. మేనిఫెస్టోలో గిరిజనులకు ప్రత్యేకంగా ఒక జిల్లా ఏర్పాటు చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. దాన్ని మించి పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు పేరుతో రెండు జిల్లాలను ఏర్పాటు చేసి గిరిజనుల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. ఎస్టీ ఉప ప్రణాళికను పారదర్శకంగా అమలు చేశారు. చంద్రబాబు పాలనలో ఎస్టీ ఉప ప్రణాళికలకు ఏటా కోతలే తప్ప అమలు అరకొరగానే సాగింది. 1.54 లక్షల గిరిజనులకు 3.22 లక్షల ఎకరాల పోడు భూములను అందించడం ద్వారా సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో గిరిజనులకు అండగా నిలిచారు.

2019 జూన్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఎస్టీ వర్గాలకు నేరుగా డీబీటీ ద్వారా అందించిన నవరత్నాల లబ్ధి ఇలా.. (రూ.కోట్లలో)

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న అమ్మఒడి	2,86,379	1,714.76
జగనన్న వసతి దీవెన	83,044	135.66
జగనన్న విద్యా దీవెన	1,22,495	383.43
విదేశీ విద్యా దీవెన	1	0.05
వైఎస్సార్ రైతు భరోసా	3,60,082	2,317.32
సున్నా వడ్డీ పంట రుణాలు	1,99,394	51.70
ఉచిత పంటల బీమా	70,618	106.61
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1,02,026	77.32
మత్స్యకార భరోసా	1,301	2.37
సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ)	3,96,002	162.2
వైఎస్సార్ పెన్షన్ కానుక	3,96,511	5,050.70
వైఎస్సార్ చేయూత	1,76,888	1,208.26
వైఎస్సార్ ఆసరా	3,01,828	687.11
వైఎస్సార్ బీమా	7,921	145.37
వైఎస్సార్ నేతన్న నేస్తం	316	3.46
జగనన్న చేదోడు	3,661	15.89
వైఎస్సార్ లా నేస్తం	288	1.93
వైఎస్సార్ వాహన మిత్ర	11,497	51.41
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	1,04,626	54.11
ఎంఎస్ఎంఈ రీస్టార్ట్	1,228	65.90
అగ్రిగోల్డ్	46,800	40.75
కోవిడ్ సాయం	7,76,557	77.66
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	1,62,805	403.59
వైఎస్సార్ కల్యాణమస్తు	2,877	29.64
ఇళ్ల లబ్ధిదారులకు చెల్లింపు	1,03,839	599.00
జగనన్న తోడు (వడ్డీ)	71,533	3.00
నేరుగా నగదు బదిలీ	37,90,517	13,389.21

నాన్ డీబీటీ సాయం ..

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న తోడు	75,412	124.38
జగనన్న గోరుముద్ద	3,84,745	592.36
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	3,15,170	873.32
జగనన్న విద్యా కానుక	3,04,609	242.34
ఇంటి స్థలాల సేకరణ, చదును	1,41,496	3,537.40
వైఎస్సార్ కంటి వెలుగు	5,16,788	5.77
విద్యార్థులకు బైజూస్‌తో ట్యాబ్‌లు	75,299	103.91
ఉచిత విద్యుత్ 2024 జనవరి వరకు	4,57,586	483.95
మొత్తం	22,71,105	5,963.43
నగదు, నగదేతర సాయం మొత్తం	**60,61,622**	**19,352.64**



మైనార్టీలకూ కొండంత భరోసా...

2014-19లో చంద్రబాబు పాలనలో మైనార్టీలకు మంత్రి పదవే ఇవ్వలేదు. కేవలం నాలుగు నెలల ముందు ఎన్.ఎం.డి. ఫరూక్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేసి మైనారిటీల పట్ల తనకు చిత్తశుద్ధి లేదని చంద్రబాబు నిరూపించుకున్నారు. సీఎం జగన్ మైనారిటీకి ఏకంగా ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారు. నవరత్నాల ద్వారా గతంలో ఏ ప్రభుత్వంలో పొందని ఆర్థిక సాయాన్ని సీఎం జగన్ ప్రభుత్వంలో మైనార్టీలు పొందారు. జగన్ ఐదేళ్లలో మైనార్టీ సంక్షేమం, అభివృద్ధికి రూ.21,158.57 కోట్లు వెచ్చించారు. అంతకుముందు బాబు ఐదేళ్ల బాబు పాలనలో ఈ వర్గానికి కేవలం రూ.2,665 కోట్లే వ్యయం చేశారు. మైనారిటీ నిరుద్యోగులకు రూ. 5 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత బాబు మొండిచేయి చూపించారు.

2019 జూన్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు మైనార్టీ వర్గాలకు నేరుగా డీబీటీ ద్వారా అందించిన నవరత్నాల లబ్ధి ఇలా.. (రూ.కోట్లలో)

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న అమ్మ ఒడి	3,06,078	1,806.28
జగనన్న వసతి దీవెన	1,99,527	302.05
జగనన్న విద్యా దీవెన	2,02,053	808.53
జగనన్న విదేశీ విద్యా దీవెన	31	6.81
వైఎస్సార్ రైతు భరోసా	66,979	1,068.21
వైఎస్సార్ సున్నా వడ్డీ		
పంట రుణాలు (రైతులు)	1,18,032	29.85
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	54,903	82.88
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	23,060	18.70
మత్స్యకార భరోసా	71	0.07
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ)	4,21,462	317.29
వైఎస్సార్ పెన్షన్ కానుక	3,49,442	4,911.03
వైఎస్సార్ చేయూత	2,24,334	1,613.25
వైఎస్సార్ ఆసరా	1,69,412	583.01
వైఎస్సార్ బీమా	349	131.46
వైఎస్సార్ నేతన్న నేస్తం	57	22.66
జగనన్న చేదోడు		
(రజక, టైలర్, నాయిబ్రాహ్మణ)	17,434	74.9
వైఎస్సార్ వాహన మిత్ర	25,507	129.32
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	1,21,938	72.91
అగ్రిగోల్డ్	43,680	38.04
ఇమామ్‌లు మౌజమ్‌లు	43,487	20.74
తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రత్యేకకోవిడ్ సాయం	8,10,320	81.03
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	2,10,113	693.29
వైఎస్సార్ షాదీ తోఫా	4,997	51.53
ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా చెల్లింపు	1,29,787	748.68
జగనన్న తోడు (వడ్డీ)	9,944	0.37
నేరుగా నగదు బదిలీ మొత్తం	**35,52,997**	**13,612.89**

నగదేతర బదిలీ పథకాల ద్వారా సాయం ఇలా..

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న తోడు	10,483	14.30
జగనన్న గోరుముద్ద	2,16,339	227.32
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	2,63,785	730.93
జగనన్న విద్యా కానుక	3,25,562	225.47
ఇంటి స్థలాలు సేకరణ,, చదును వ్యయం	2,52,232	6,305.80
వైఎస్సార్ కంటి వెలుగు	4,56,465	6.48
8వ తరగతి పిల్లలకు బైజూస్‌తో ట్యాబ్‌లు	26,546	35.38
మొత్తం	**15,51,412**	**7,545.68**
నగదు, నగదేతర కలిపి మొత్తం	**51,04,409**	**21,158.57**